THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Eighteenth day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Sunday the 8th August, 1971.

The House met at Half-Past-Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

ORAL ANWER TO QUETIONS

SIMPLIFICATION OF VILLAGE REVENUE ACCOUNTS

525—

*1689 Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri):—Will the Hon. Minister for Revenue be pleased to state:

(b) whether the Government propose to simplify the village revenue accounts which are in vogue at present; and

(b) if so, when?

The Minister for Revenue (Sri P. Thimma Reddy):—

ANSWER:

(a) & (b):— Sir the proposal is under consideration of Government.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం):— ఈ Simplification ఎంతకాలంలో జరుగుతుంది? ఈ ఎకౌంట్స్‌వల్ల రైతాంగానికి అన్యాయం జరుగుతున్నది. పరిపాలనా యంత్రాంగంలో జాప్యం జరుగుతున్నది కనుక ఒక కమిటీవేసి ఒక పరిష్కారమార్గం పెడతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అవసరం లేదు. I will be glad to discuss in the Revenue Consultative Committee. The officers are on the job. Within five months' time I shall be able to do.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్):—మైసూరులో రైతులకు పాస్ పుస్తకాలు ఇచ్చారు. వాటిలో లెక్కలు cleai గా వుంటున్నాయి కనుక ఇక్కడ కూడా ఆ పద్ధతి అనుసరిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఒక్క మైసూరులోనే కాదు, మిగిలిన రాష్ట్రాలనుండి కూడా వివరాలు తెప్పించాము. ఏది బాగుంటుందో దానిని adopt చేయబోతున్నాము. రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను కూడ దృష్టిలో పెట్టుకొంటాము.

PATTADAR PASS BOOKS TO RYOTS

526—

*678 Q.—Sarvasri S. Vemayya, Dhenenkula Narasimham and P. Gnnnayya (Pathapatnam) :—Will the Hon. Minister for Revenue be pleased to state:

(a) the time by which the Government will issue Pattadar Pass Books to all the ryots in the State;

(b) whether the pattadars pass books were distributed to the ryots in any part of the State so far; and

(c) if so, name of the district in which the pass books have been supplied to the ryots?

Sri P. Thimma Reddy

(a) Sir, in G.O. Ms. No. 617, Revenue, dt. 6–7–1971 orders were issued to complete the work relating to issue of pattadar pass books or land revenue pass books which ever are available in the district to the ryots by 15–8–71. It is expected that the books available will be supplied to the ryots by 15–8–1971.

(b) The pattadar pass books were supplied to some of the ryots in each one of the districts of the State.

(c) A Stasement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE VIDE ANSWER TO CLAUSE (C) OF THE L. A. Q. NO. 678

(Starred) 526 GIVEN NOTICE OF BY SRI S. VEMAYYA, M.L.A.
NAME OF THE DISTRICT IN WHICH THE PASS BOOKS SUPPLIED TO RYOTS

Name of the District (1)	No. of Pattadars Pass Books sold in the Dist. (2)	No. of L.R. Pass books sold in the District (3)
1. Srikakulam	66,694	
2. Visakhapatnam	4,483	
3. East Godavari	6 235	
4. West Godavari	23,074	
5. Krishna	7,147	504
6. Guntur	56,970	
7. Nellore	6,392	
8. Chittoor	7,614	
9. Cuddapah	8,466	

(1)	(2)	(3)
10. Kurnool	15,860	
11. Anantapur	15,382	
12. Hyderabad	23,855	
13. Mahabubnagar	38,586	
14. Nizamabad	16,640	
15. Adilabad	55,622	
16. Medak	35,539	
17. Warangal	53,105	
18. Nalgonda	34,724	
19. Karimnagar	23,757	1,35,475
20. Khammam	37,264	

6-7-71 న గల 617 గవర్నమెంటు ఉత్తర్వులో పట్టేదారు పాస్ పుస్తకాల పని పూర్తి చేయవలసిందని ఉత్తర్వులు ఇవ్వబడ్డాయి. ఈ పుస్తకాలన్నీ 15-8-71 కి ఇచ్చిన పిదప పని కొంచెం ప్రారంభమవుతుంది. ఈమధ్య వచ్చిన స్ట్రయిక్‌వల్ల కొంత ఆలస్యమైంది. జిల్లాలలో కొంతమందికి పాస్ పుస్తకాలు ఇవ్వటం జరిగింది. జరిగిన పని గురించి statement బల్లమీద వుంచబడింది.

శ్రీ డి. నరశింహం:—ఈ పుస్తకాలు కొన్ని జిల్లాలలో తక్కువగా, కొన్ని జిల్లాలలో ఎక్కువగా పంపిణీ చేశారు. తక్కువగా అమ్ముడుపోవటానికి కారణం ఏమిటో తెలుసుకున్నారా? పుస్తకాలను తయారుచేసేముందు రైతుల, ప్రజా ప్రతినిధుల సలహాలను తీసికొన్నారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—సలహా తీసికొనే పుస్తకాలు తయారుచేయటం జరిగింది. వున్న పుస్తకాలు పంపినారు. చాల లేదు. యింకా Print చేయవలసి వుంది. వాటిలో వున్న సాధక బాధకాలు చూసుకొని పుస్తకాలు Print చేయించి we will try to Complete the work.

శ్రీ ప్రతాపరుద్రరాజు (నాగూరు):—ఇంతకుముందు మీ పట్టేదారు పాస్ పుస్తకాలు ఇచ్చినవి తాలూకా ఆఫీసునుండి రైతులకు సక్రమంగా చేరలేదు. చేరినవాటిలో తహసిల్దారు, కరణము సంతకాలు చేసి, ముద్రవేసి పంపలేదు. అవి ఇప్పటివరకు అలాగే వున్నాయి. ఎవరిభూమో, ఆ నెంబరుకట్టే శిస్తూ అన్నీ enter చేసి క్రింద కరణం సంతకం పెడితేకాని Value కాదు కనుక అలా చేయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—Record of rights సెపరేట్‌గా వుంది.

శ్రీ ప్రతాపరుద్రరాజు:—చెల్లించిన సొమ్ము దానిలో జమకట్టాలి. అలా కాక seperate slips ఇస్తే అందులో enter కాకపోతే ఇబ్బంది కదా!

శ్రీ పి. తిమ్మారెడ్డి:—సర్వే నెంబరు రైతుకు ఎంత భూమి ఉంది, లాండ్ రెవెన్యూ యెంత pay చేసినదీ దానిలో వ్రాయాలి.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు):—ఇక్కడ పెట్టిన statement లో details లేవు. ఉత్త పుస్తకాలు ఇచ్చారు. మాకు సరిగా అర్థంకావటానికి ఒక copy అంద చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—Head quarters లో వుంటే I will try to get immediately a copy to each member. లేకపోతే జిల్లాలనుండి తెప్పించి ఇప్పించే ప్రయత్నం చేస్తాను.

శ్రీ జి. శివయ్య:—Sold అన్నారు. ఉత్తవి అమ్మారా లేక, fillup చేసి అమ్మారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—పుస్తకం ఖరీదు రూపాయి. fillup చేసి రూపాయి తీసి కొంటున్నారో లేక తీసుకొని fillup చేస్తున్నారో cannot straight away say. But every book will be filled. That is distributed.

శ్రీ ఆర్. మహానంద (దర్శి):—ఈ నెం. 18 రసీదును గ్రామాధికారులు ఫిలప్ చేయడానికి ఆక్షేపణ తెలుపుతున్నారు. రైతులకు అది చాలా అవసరము. వివరాలు అన్ని వుంటాయి, పట్టా నెంబరు, సర్వే నెంబరు, ఎంత శిస్తు చెల్లించాలని-అది లేకుండా గుండు గుత్తగా 476-19 అంటున్నారు. వారు యిష్టము వచ్చినట్లు అంటున్నారు, అది లేకుండా వివరాలు వుండేట్లు ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—వివరాలు యివ్వాలనే వుద్దేశము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—బుక్స్ ప్రింట్ చేసేటప్పుడు ఒక డిస్ట్రిక్టుకు యిన్ని కావాలని ఒక అలోచన వుంటుంది గదా, మరికొన్ని స్థలాలలో దొరుకుతున్నాయి, కొన్ని స్థలాలలో దొరకడము లేదు. ప్రింటు ఎక్కడ అయినాయి?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—బోర్డు మెంబర్స్‌తో ఆలోచనచేసి వున్న పుస్తకాలను వెంటనే డిస్ట్రిబ్యూట్ చేయడము అవుతుంది. దే షుడ్ కమూన్స్ దివర్క్. అందులో ఎస్టేట్స్ యినామ్స్‌లో జాగీర్ ఏరియాస్‌లో చాలా యిబ్బందులు వున్నవి. ముందు జాగీర్ ఏరియాస్‌లో, ఎస్టేట్ యినామ్స్ ఏరియాల్‌లో పుస్తకాలు డిస్ట్రిబ్యూట్‌చేసి, మిగిలిన పుస్తకాలను రైత్వారీలోచేసి, చాలని పుస్తకాలను ప్రింటుచేసి డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నము జేస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య:—పాసుబుక్స్ యిస్తున్నారు, నెంబరు 18 రసీదు దగ్గర పేచి వస్తున్నది. వారు యివ్వడము లేదు, రెఫ్యూజ్ జేస్తున్నారు, దాని విషయము తేల్చారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అన్నీ తేల్చాము. కొంత రెసిస్టెన్స్ వస్తుందని వారికి తెలుసు....చేస్తున్నారు.

శ్రీ కె. అంజనరెడ్డి:—ఈ జాయింట్ పట్టాలు వుండడమువల్ల ఎప్పుడో పట్టాలు రిజిష్టరు అయినా ట్రాన్స్‌ఫర్ గాకుండా అట్లాగే వుండిపోయినవి. అకౌంట్ లేదు. ఒకరి పేరు మీద పట్టా వుంటే యింకొకరి పొసెషన్‌లో ఉంటుంది. దానిని పరిశీలన చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—సేల్-ట్రాన్జాక్టు అయి డాక్యుమెంట్‌లో పేర్లు మారక పోయినా అనుభవములో మారి ఉంటుంది. అనుభవాన్ని ప్రధానంగా తీసుకోవడము జరుగుతుంది. ఎవరు సాగుజేస్తున్నారు, ఎవరు పన్ను కడుతున్నారు అనేది చూడడము జరుగుతుంది. రిజిస్ట్రేషన్‌లో ప్రకారముగా పేర్లు మార్చేదానికి—We are taking separate action with the Registration and Revenue Departments.

EXEMPTION OF BUILT UP AREA FROM LAND REVENUE

527—

2276 Q—Sri R. Mahananda:— Will the Hon. Minister for Revenue be pleased to state:

Whether there is any proposal before the Government to exempt the built up area on patta lands from land revenue assesssment?

Sri P. Thimma Reddy

Ans :—No, Sir

శ్రీ ఆర్. మహానంద:— రైతులు పట్టా భూములలో యిండ్లు కట్టకుంటే, విలేజ్ పోరంబోక్‌లో చేర్చకుండా వారి నుండి ల్యాండ్ రెవిన్యూ వసూలు చేస్తున్నారు. విలేజ్ పోరంబోక్స్‌గా డిక్లెర్ చేయకుండా They are continuing land revenue collections for the lost 30 or 40 years.

శ్రీ పి తిమ్మారెడ్డి:— నాదగ్గర వివరాలు పున్నాయి. I should have done well if I had given G. Os. and other particulars to the House. బి. ఎస్. ఓ. 21 (4) ప్రకారము స్వంతంగా యిండ్లు కట్టుకుంటే 35 సెంట్లవరకు పన్ను లేదు.

Sri P. Subbayya :— That exemption is in operation.

Sri P. Thimma Reddi :—Permit me, Sir, to read: "Occupation and cultivation of village sites: In conformity with the long established practice according to B.S.O. 21 (4) the Government permits the occupation of village site held as private property without assessment, subject to the following conditions.

The total extent of site that may be held free of assessment inclusive of the area covered by buildings and other structures is 35 cents.

Within this area, cultivation with flowers, vegetables and fruits will not be charged. The cultivation of crops other than flowers, vegetables and fruits will be charged at the highest dry rate of the village.

Any area in excess of 35 cents under the private ownership of any person is liable to a charge at the highest dry rate of the village, whether it is cultivated or not and whether the cultivation is with flowers, vegetables and fruits or with other crops.

In order to avoid the necessity for measurement of paddy extent, the minimum charge for cultivation within the permitted extent of 35 cents 'or for cultivation beyond 35 cents shall Re. 1/-. The charge should be entered in village Account No. 1, The forms of notice applicable to encroachments should not be used for the Imposition of assessment of land under this sub-paragraph.

In Telengana area, it is laid down that no tax is leviable on house sites in the villages under the proviso to Rule 72(2) of Hyderabad Land Revenue 'Rules. When land is acquired for the extension of .village site and when such extension is intended for the agricultural classes 'or agricultural labour or scheduled castes, no assessment whatever shall be levied.

శ్రీ బి. నిరంజనరావు:— ఒక రెజుల్యూషన్ మూవ్ చేయాలనుకున్నాము దీని మీద, మంత్రిగారు విలేజ్ సైట్ అంటున్నారు. ఇక్కడ క్వశ్చన్ పట్టా ల్యాండ్స్ గురించి. అసలు బి. ఎస్. ఓ. చాలాబూజుపట్టినది, చదువుతున్నారు. జనాభా పెరిగింది, రిక్వయిర్‌మెంట్స్ పెరుగుతున్నాయి. అనేకమంది పట్టా భూములలో, మిగతా భూములలో యిండ్లు కట్టుకుంటున్నారు. వీటి అన్నిటిచి టోటల్‌గా ఎందుకు ఎగ్జెమ్ట్ చేయకూడదు, మీరు హరిజనులకు చేశారుగదా, మిగతావారికి ఎందుకు చేయకూడదు?

Sri P. Thimma Reddi :—I think it would be useful for the Members; I will get these rules distributed to all the Members tomorrow.

Sri B. Niranjana Rao :— (Malleswarrm) That is not my point. మన రిక్వయిర్‌మెంట్స్ పెరుగుతున్నాయి.

Mr. Speaker :—The Minister is answering your question.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— అవి వుంటే చాలా వుపయోగంగా వుంటుంది. ఎందుకంటే చాలా మైన్యూట్ డిటేల్స్ వున్నాయి. రెండవది, సభ్యులు చెప్పినట్లు వ్యవసాయ భూములలో యిండ్లు కట్టుకోవలసిన అగత్యము ఏర్పడింది, దానికి ఏమి చేస్తారు అంటే That is a separate question to be considered by the Government.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— (నక్రేకల్) ఇదివరకు ఒకసారి యీ శాసనసభలో. యీ అగ్రికల్చరల్ ల్యాండ్స్‌లో యిండ్లు కట్టుకుంటే, తెలంగాణ ప్రాంతములో నుజువులు అని వసూలు చేస్తున్నారు, అంటే వాటిని రద్దుచేయడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఇప్పుడు కన్సిడరేషన్ బైది గవర్నమెంటు అని చెబుతున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:- జి. ఓ. అందరికి తెలుసు, యీ షెడ్యూల్డు కాస్ట్స్, షెడ్యూల్డు ట్రైబ్స్ కట్టుకునేదానికి సంబంధించి....అయితే మిగతా రైతాంగము కూడా పట్టాభూములలో కట్టుకుంటున్నారు, పన్ను ఎట్లాగా అనేదాని గురించి అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ప్రతి గ్రామము విస్తరించింది. పట్టాభూములలో కట్టుకుంటే నుజువులు అని యిక్కడ వసూలు చేస్తున్నారు, అదొక పెనాల్టి. అలాంటిది ఎందుకు రద్దు చేయకూడదు? వాడి భూమిలో వాడు యిల్లు కట్టుకుంటే కూడా వదలి పెట్టకపోతే ఎట్లా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— దట్ యీజ్ ఎ సెపరేట్ క్వశ్చన్ సార్.

మిస్టరు స్పీకరు:— పట్టా ల్యాండ్స్‌లో యిండ్లు కట్టుకుంటే పన్ను లేకుండా చేస్తారా అని వారు అడుగుతున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— నో అని చెప్పాను. ఎగ్జిస్టింగ్ ఎగ్జమ్షన్స్ ఏమిటి అనేవి తమ నోటీసుకు తీసుకువచ్చాను.

సి. హెచ్. రాజేశ్వరరావు:- (సిరిసిల్ల) అధ్యక్షా, సర్వసాధారణముగా, ముఖ్యంగా చిన్న పట్టణాలలో పెద్ద గ్రామాలలో. ప్రక్కన వున్నటువంటి పట్టా భూములల్లోకి గ్రామము విస్తరించింది.పట్టా భూములు యితరులు కొనుక్కోవడమో లేక పట్టాదారే పుంచుకోవడమో జరిగింది. వందల యిండ్లు కట్టుకోవడము అమ్ముకోవడము జరుగుతున్నది. పట్టాదారును భూమిశిస్తు చెల్లించుమంటున్నారు, అగ్రికల్చరల్ ల్యాండ్ నాన్ అగ్రికల్చరల్ లాసంద్‌గా యూజ్ చేస్తున్నందుకు నుజుపులు కట్టమంటున్నారు. తరువాతనేమో హౌజ్ టాక్స్‌ను వసూలు చేస్తున్నారు. వారిపైన మూడు పన్నులు పడుతున్నాయి. భూమి అమ్మినతడు భూమిశిస్తు కట్టాలి, అతనేమో కొనుక్కొన్నేవాడిపైన వేస్తున్నాడు. అనేక విధాల భాధలు పడుతున్నారు. మా సిరిసిల్లా పట్టణములోనే కొన్ని వేల యిండ్లు కట్టుకున్నారు. ఈ మూడు రకాల పన్నులు యివ్వలేక ప్రతి సంవత్సరము బాధపడుతున్నారు. కాబట్టి దాని గురించి ఏదైనా ఆలోచన చేస్తారా?

శ్రీ. పి. తిమ్మారెడ్డి:— ఇది గౌరవసభ్యులకు తెలిసిన విషయమే. After the enforcement of the Andhra Pradesh Non-Agricultural Assessment Act, 1963, non-agricultural assessment is leviable if agricultural land is used for non-agricultural purposes including residential purposes. This assessment is leviable in all local areas with a populations of 15,000 and above and above and ranges between half naya pice per square yard to one naya pice per square yard, depending upon the density of the population of the local area.

The position is that no tax is levied on house sites below 35 cents in Andhra. In all villages in the State non-agricultural asses ment is leviable on all house sites in towns with a population of 15,000 and above on all sections of the people throughout the State from 1-10-1963. According to Section 6 (1) of the Andhra Pradesh Land Revenue Enhancement Act, 1971, every pattadar who is liable to pay from 1-7-1967 an aggregate amount of Rs. 10 and less of land revenue and additional land revenue on lands held by him is exempt from payment of land revenue and additional land revenue only. In respect of dry lands held by him, however, there may be cases in villages where Harijans and non-Harijans might have constructed houses for residential purposes beyond patta land and arable land liable for payment of land revenue. In such cases, these sites are liable to payment of land revenue.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ప్రాబ్లంసుకు ఆనర్సు చెప్పండి. ఆంధ్ర ఏరియాలో ఒక రూలు తెలంగాణ ఏరియాలో ఒకరూలు అంటె ఎలాగ? మూడు రకాల రూల్సు ఉన్నవి.

Sri P. Thimma Reddy :—It is in his own name. If it comes under BSO 21 (4), then it is exempt. హవుసురెంటు మునిసి పాలిటిలకు పంచాయితీలకు వేసుకుంటారు. మిగతావి ఉన్నవి. రయితులు పట్టాభూమిలోఅంటె తన భూమిలోతాను పెట్టుకుంటెదానికి ఎక్జెంషను డి. యస్.ఓ. 51-ఎ 4లో ఉన్నది. మిగతా వారుగాని ఇళ్ళుకడితే సైటు అతని పేరుతో ఉండాలి. 5-6 సెంట్లు అయినా అది డి. యస్. ఓ. 21-4 అయితే అది ఎగ్జెంప్షను అవుతుంది.

శ్రీ టి. వి. రాఘవులు :—మంత్రిగారు బోర్డు స్టాండింగు ఆర్డరు చెబుతున్నారు. అదిరైటు. ఎందుకంటె 35 సెంట్లు నివేశనస్థలాలు రైతులు ఇతరులకు అమ్మితె వారు నివేశన స్థలాలుగా ఉపయోగిస్తె ఎగ్జెంప్షను ఉంది. వచ్చిన చిక్కు ఏమంటెరెవిన్యూ బోర్డు ఒకటె ఎగ్జెంప్షను ఇవ్వడానికి కాంపిటెంటు. కలెక్టరులకు పవర్సులేవు. అందు కని యీ ఇళ్ళుకట్టుకొని చేసుకునేవారు కాగితాలు అవి వ్రాసుకునలేరు. వారు మాతోటి చెప్పుకుంటారు. మేము ఇక్కడ చెప్పడం ధర్మం. కలక్టరులకు పవర్సు ఇస్తె స్పెషల్ ఐటముగా దీనిని చూచి ఇటువంటి ఎగ్జెంప్షన్సు ఇదివరకిచ్చారా లేదా ఇవ్వచ్చునా లేదా బాగా చూస్తారు.

Sri P. Thimma Reddy :—If it is so, I must thank the hon' member, becauae those things did not come to my notice. I wil reduce it to the lowest level even Tahsildar or Revenue Inspector and then subject to its being rectified in jamabandi.

శ్రీ టి. వి. రాఘవులు :—తరువాత పెరువృత్రవ్వితె ఆ ఏరియాకు ఎక్స్‌క్లుడు చేయాలి. డి. యస్. ఓ. ఉందంటారు. దానికి ప్రొసీజరు ఎక్కువగా ఉ... తమరు ఒక జి. ఓ. ఇచ్చారు. అదిచూచి ఆశ్చర్యపోయాను. హరిజనులకు ఎగ్జెంప్షను ఇచ్చారు. ఇచ్చేపనిలేదు అవసరంలేదుకూడ. ఏందుకంటె నూటికి 90 మంది లాండు ఎక్విజషను ఆక్టుక్రింద ఇళ్ళస్థలాలిచ్చి ఆక్విజషను ప్రొసిడింగ్సు అయేసరికి నీటి పన్ను తీశారు. మామూలుగా పోరంబోకుగా కన్‌వర్టుచేసి విలేజి అడంగులో ఎక్కించి హవుసు సైట్సుగా మార్చి ఇస్తున్నారు. కనుక గ్రామకంటంలో చేరుతుందితప్ప దానికి మాత్రం పన్నులు చేయనక్కరలేదు. ఎవరికయినా 5-6 సెంటులు ఇండివిడ్యులుగా ఉంటె వారు కట్టవలసి ఉంటుందితప్ప ఈ కోన్నవాడు కట్టవలసిన పనిలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—హరిజనులకు గవర్నమెంటు భూమిపయిన ఉంటె అలో చనలేదు. ఎక్కడయినా పట్టాభూములు తీసుకొన్నవారుంటె కన్‌సిషను అప్లయిచేస్తారు.

Sri T. V. Raghavulu :—The concession will not apply to them unfortunately. They will go on paying. The area is not excluded.

శ్రీ కె. మునుస్వామి :—ఇప్పుడు ఆంధ్ర ఏరియాలో ఎకరం అర ఎకరం బంళ్ళ మార్గాలున్నాయి. తెలంగాణలో బూట్‌కుర్ సర్వే అని భూమిని ఎగ్జెంప్ట్ చేస్తున్నారు. ఆంధ్రలోకూడ అలాగ ఎగ్జెంప్టుచేస్తే బాగుంటుంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—తెలంగాణలో ఉన్నది నాకుతెలియదు. ఎగ్జామిన్‌చేయిస్తాము.

శ్రీ ఆర్. మహానంద :—రయితులు పట్టాభూములు ఉండిస్వంతంగా ఇళ్ళుకట్టినా ఇతరులు కట్టినా పోరంబోకుగా డిక్లేరుచేసి భూమిపన్ను కట్టరాదనిఉంది.లోగడ యీవిషయం చెపితె ఆలోచిస్తామన్నారు. 40-50 సంవత్సరాల క్రితం ఇళ్ళుకట్టుకున్నవారు భూమి పన్ను చెల్లిస్తున్నారు. అటువంటప్పుడు డి.యస్. ఒ. 21-4 will strictly apply to all these cases, ఇదిపరకు వసూలుచేసిన పన్నులు ఇతరపన్నులక్రింద జమకట్టతారా

Sri P. Thimma Reddy :—Those details the member will be kind enough to discuss with me. రెండవది పట్టాభూమి పోరంబోకుగా డిక్లేరుచేయడాని ప్రొవిజరు ఉంది,

శ్రీ బి. నిరంజనరావు :—ఒకచోట ఫామిలి ఒక పది ఏకరాలు కొన్నవారు కడితె వారివద్దకూడ పన్నులు వసూలుచేస్తున్నారు కాబట్టి ఇళ్ళుకట్టినచోట్ల ఎగ్జెంప్షను ఇచ్చి క్లాసిఫికేషను మారిస్తె ఎవరిని ప్రాధేయపడనవసరంలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పది ఇళ్ళుకడితె భూమి వారి హక్కులో ఉందో లేదో చూడాలి. లెక పట్టాదారుకు రెంటు ఇస్తున్నారా అనేదిచూడాలి.

శ్రీ నిరంజనరావు :— కొన్నభూములండి.

Sri P. Thimma Reddy :—Each man gets his own 10 or 15 cents. That comes under this BSO exemption.

శ్రీమతి జె. ఈశ్వరిబాయి :—భూమికొన్న తరువాత రెవిన్యూ కట్టాలి. ఉజూలు కట్టాలి మునిసిపల్ లెవెల్సులో కట్టితె యీ రెండు పన్నులు లేకుండా చూస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూస్తాము.

IRRIGATION OF DRY LANDS UNDER PROJECT

528—

1674 Q.— Sri Dhanenkula Narasimham :— Will the Hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Government have taken any decision previously, to treat the dry lands being irrigated for 10 years under

any of the project or tank, as wet lands and include the same in the ayacut of the respective projects and tanks; and

(b) if so, when the same will be implemented?

Sri P. Thimma Reddy :—

Ans : Clauses (a) and (b) :

The answer is placed on the table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE—VIDE L. A. Q. (STARRED) NO. 1674 (528) GIVEN NOTICE BY SRI DHANENKULA NARASIMHAM, M.L.A.,

Clauses (a) and (b):

No Sir. However, instructions have been issued to the Collectors to examine in consultation with the Public Work Department authorities, the feasibility of including all non-localised dry lands which have been under continuous wet cultivation for more than three years in the regular ayacut of the concerned irrigation project, in the light of the principles of localisation laid down for the respective irrigation projects. It has also been clarified that mere irrigation of dry lands for more than three years cannot result in their automatic inclusion in the regular ayacut to the detriment of the lands originally localised under the project but not yet developed. The Collectors are taking necessary action in this regard

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పి.డబ్లు.డి. వారితో ఆలోచించి నిర్ణయించాలని సూచించారు. పది సంవత్సరములవరకు మెట్టభూములు నీటితోపారుతుంటె ఆయకట్టుకు ఇబ్బంది లేకుండా ఆలోచించాలనిచెప్పారు. నీరు పారింది కాబట్టి యీభూమిని అందులో చేర్చడానికి వీలులేదు.

శ్రీ డి నరసింహం :—చాల గ్రామాలలో ఆయకట్టులో చేర్చినభూమి సాగుకు లాయికి లేనందువలన చేర్చకుండాఉన్నభూములు సాగుకు అనుకూలంగా ఉన్నందున యీ రైతులు సాగుచేసె భూముల పయిన పెనాలిటీలు విధిస్తున్నారు. అందువలన ఇలాంటి భూములు పి. డబ్లు డి. గాని రెవిన్యూవారుగాని ఇన్‌స్పెక్టుచేసి జాయింటుగా అయకట్టును మించకుండా అయకట్టులో చేర్చడానికి ప్రయత్నిస్తారా? వీటిగురించి పిటిషనులుకూడ పెట్టినారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆయకట్టులు అని ఫిక్స్ చేసినదానిని నీటి సౌకర్యంఉంటె ఎక్కువచేయడానికి అభ్యంతరంలేదు. ఫిర్యాదులు ఏమయినా వస్తేచూస్తారు.

శ్రీ పి. సుబ్బయ్య :—ఫిర్యాదులు కోకొల్లలుగా వచ్చాయి కె సి. కెనాలు మూడు సంవత్సరములు సర్వె నెంబర్లలలో వారి పి. డబ్లు. డి. రూలు ప్రకారం అయకట్టులో చేర్చాలని ఉంది. దానికి రెవిన్యూవారు ఒప్పకొనడంలేరు. రెవిన్యూ వారు పి.డబ్లు. డి. వారు కలిసి యీ మూడు సంవత్సరములు నీరుపారెసర్వెనంబర్సు ఆయకట్టులో చేర్చడం సులభం.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—దానికి చిక్కులున్నవి కె. సి కెనాలు క్రింద లోకలైజు చేసిన ఆయకట్టు అంతా డ్రయి అని వెట్ అని నీరుసరిగా పారకపోవడం ఉంది. ఎక్కడ యినా కొంతభూమి 8 సంవత్సరములు సాగుచేసినంత మాత్రాన వెట్‌గా మార్చడం కష్టం.

శ్రీ పి.వి రాఘవులు (గోపాలపురం) :—సుబ్బయ్యగారు చెప్పింది ఒకవిధంగా రైటు. మూడు సంవత్సరాలు కనుక నీరు పారిస్తె చేర్చుకొవచ్చును అనిరూలుఉంది. చేర్చు కోవచ్చును అంటె ప్రతిది చేర్చుకొనడానికివీలులేదు. అనాథరయిజుడుగా ఉపయోగించు కోవచ్చు. చేర్చుకొనమని అప్లికేషను పెట్టాలి. దానికి ఫీజు కట్టాలి. వారువాగా ఆలో చించి బద్ధకంలెకుండా యీ ఇస్యు తీసుకోవాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లోకలైజేషనులో సెకండు క్రాప్‌చేయడానికి అటుప్రక్క ఇటుప్రక్క కొంత కొంత వదిలేసి మధ్యలో లేకుండా చేశారు, అందుకని పెనాలిటీస్ బడ్డాయి, కొన్ని లక్షలుపెనాలిటిస్ ఉన్నవి. We have asked the feasibility of relocalising the second crop land also.

Sri P Thimma Reddy:—We have asked about the feasibility of relocalising the second crop also.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—ఇప్పుడు యీ మంత్రిగారు చెప్పారు. ఇదివరకు యీ అన్ ఆథరైజ్డు అనే సమస్యకాకుండా ఒక్కొక్క చెరువు క్రింద 40 ఏళ్ళ క్రింద యీ ఆయకట్టు నిర్ణయము జేశారు. ఆ తరువాత మధ్యలో ఉన్నటువంటి బంజరు భూములు అన్నీ కూడా పట్టాలై నీరు దానిలో నుండి పోతున్నది. ఆ నీరు అన్ ఆథరైజ్డు ఎట్లా అవుతుంది. అట్లాంటివి 3 ఏళ్ళు పారితే ల్యాండు రెవిన్యూ రూల్సు క్రింద డిఫాల్టు అవుతుంది. దానివల్ల ఇతర ఆయకట్టు కనుక ఎఫెక్టు కాకపోతే ఆటోమేటిక్‌గా వాని క్రింద జేర్చవలసి ఉన్నది. ఎందువల్ల ఆ విధంగా జేర్చకూడదు?

Sri P. Thimma Reddy:—There is some difficulty in Telangana sources. జాగీరు హయాములో 200 ఎకరాలు ఉంటే 100 ఎకరాలకు నీరు పారినట్టు దానికే పన్ను వసూలుజేసి, జమకట్టడం జరిగింది. అది గవర్నమెంటు తీసుకొన్న తరు వాత దీని క్రింద రెండు ఎకరాల సాగా, 100 ఎకరాల సాగా అని అంటే లెక్కల ప్రకారం 100 ఎకరాలు సాగు. అసలు నూరు ఎకరాలకంటే యెక్కువ సాగు అవు తున్నది. ఆ ఎక్కువగా ఉన్న భూమిని ఆయకట్టు క్రిందకు జేర్చలేదా అంటే అవి పి.డబ్ల్యు.డి. వాళ్ళ మీమాంస పెద్దగా కనబడుతుంది. దానిని గురించి ప్రభుత్వం కలెక్ట ర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇది చూసి ఒక్కొక్క ఆయకట్టుకు ఒక్కొక్క చెరువు క్రింద ఎంత సాగుకు లాయకంగా ఉందో అంతా అయకట్టుక్రింద జేర్చి పెనాల్టీస్ లేకుండా చేయమనిసలహా ఇవ్వడం కూడా జరిగింది.

శ్రీ రంగయ్యచెట్టి (సింగనమల): —ఇప్పుడు ఆయకట్టులో జేరకుండా ఉండే భూమికి వేస్టువాటర్‌తో వెట్‌గా 3 సంవత్సరాలు కల్టివేట్ చేసుకొన్నప్పుడు వెట్‌గా కన్ వర్టు జేయడానికి అభ్యంతరం ఏమైనా ఉన్నదా ప్రభుత్వానికి ? అప్లికేషను పెట్టినా కూడా వాళ్ళు పర్మిషన్ ఇవ్వడంలేదు.

Sri P. Thimma Reddy: — Tnat is a technical affair. ఈ వేస్టువాటర్ డ్రై కల్టివేషన్‌కు ఉపయోగం లేకుండా భూమిని పాడుచేస్తున్నది. వాళ్ళు

డ్రైగా జేసుకొనేందుకు లేదు. వెట్‌గావేస్తే పెనాల్టీ వేయడం జరుగుతున్నది. It has come up specially as a big issue in Tungabhrar High Level Canal–the question of seepage. దాన్ని చూస్తున్నాము.

శ్రీ కె. ప్రభాకరరావు:—ప్రాజెక్టు క్రింద ముఖ్యంగా ఆధరైజ్డు ఆయకట్టు కన్నా యెక్కువగా సాగు అవుతున్న మాట నిజం. మీ ఆర్డర్సు ప్రకారం మూడు ఏళ్ళకుమించి సాగు అవుతుంటే దాన్ని జేర్చమన్న మాట కూడా నిజమే. కాని 1,000 ఎకరాలకు డిజైను జేసిన కాలువగాని స్లూయిస్‌గాని 2,000 యెకరాలకు నీళ్లు ఇవ్వలేదు. అందుచేత పి.డబ్లు.డి. వాళ్ళు చేయడంలేదు. అయితే మీరు ప్రస్తుతం కనీసం పెనాల్టీలేకుండా చేయాలి. అంత మటుకు జేస్తేచాలు. తరువాత సమగ్రమైన పథకంవేసి యీ కెనాల్సు అన్నీ రిడైజనుజేసి వాటికి కావలసిన పద్ధతిలో ఏర్పాటు చెయడం చెయాలి.

Sri P. Thimma Reddy :—That G. O. is being issued While levying penalties, where it does not affect the existing ayacut, water has been taken–that is exempt from penalty and is shall not be taken as a rule also.

Sri K. Prabhakara Rao:—Where it does not affect assured ayacut, they are utilising it to levy penalty. అసలు ఏమౌతుందంటే 10 ఏళ్ళనుంచి తీసుకొంటున్నారు. ఇద్దరు పండించుకొంటున్నారు. అలా సందేహాస్పదంగా వదిలిపెడితే దానిని వాళ్ళు తప్పుగా అర్థం జేసుకుంటారు.

Sri P. Thimma Reddy:—Government does not find it to be so free.

GOLD COINS BELONGING TO VIJAYANAGAR EMPIRE

529—

1961 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) :—Will the Hon' Minister for Revenue be pleased to state :

(a) whether some rare coins of gold belonging to the Vijayanagara Empire were found by a villager in Vikarabad taluk, Hyderabad district during the first week of May, 1971 ; and if so, how many coins were intact and how many were melted ; and the historical importance of the same ; and

(b) whether any amount was given to the villager as a reward?

Sri P. Thimma Reddy :—

Clause (a) :—Two hundred gold coins pertaining to Vijayanagara Empire were found by Sri Waddar Yelliah in the limits of Gubedfathepur village of Vikarabad taluk in the first week of May, 1971. One hundred coins are said to have been melted by the finder and remaining hundred are intact. The gold coins belonged to the period of Vijayanagara Empire of 14th and 15th Century. Therefore the coins are of immene historical and archaeological importance.

Clause (b) :—As the treasure trove was seized while it was being sold to a Gold Merchant by the person who had found it, the question giving reward to him does not arise.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—గోల్డుకాయిన్సు షెల్టు చెసినందుకు ఎంతమందికి పనిష్‌మెంటు ఇచ్చారు? ఏమి ప్రాసిక్యూషను జేశారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—దాన్ని కరిగించి టౌనుకు తీసుకొని వచ్చి అమ్మేదానికి ఒక వర్తకుని దగ్గరకు పోయాడు. ఆ వర్తకుడు పోలీసులకు ఇన్‌ఫారం జేసినాడు. అతనిని అరెస్టు జేశారు. తరువాత అతనిద్వారా ఇట్లా దొరికిందని తెలుసుకొని అతని ఇంటికి పోతే ఇంకా 100 కాయిన్సు ఉన్నాయి. అవి తీసుకున్నారు. కంసాలి ఇంటిలో ఇంకో చిన్న ముక్క ఉంటే దానిని కూడా తీసుకొన్నారు. అతని మీద కేసు పెట్టారు. The accused Yelliah who was arrested on 5-5-1971 was remanded to judicial custody by the 4th city Criminal Magistrate holding additional charge of the 3rd City Magistrate. On 10-5-1971, after the expiry of the police remand inasmuch as no non-bailable offence was made out by the police to proceed with the accused, they have dropped the case and the accused was released from custody in the city Magistrate's Court on 10-5-1971. Thereafter since the seized matter was the subject matter of Treasure Troves Act further action has to be pursued under the provisions of the Indian Treasure Troves Act, 1878. The Police has therefore requested the Hon'ble Court, 3rd Magistrate, City Criminal Court, to transfer the seized property to the Collector, Hyderabad, to take further action under the Indian Treasure Troves Act, 1878.

శ్రీ టి.వి. రాఘవులు:—చాలా సంతోషము. ఇప్పుడు అయినా అతనిని విడిచి పెట్టారు. వాడు అమాయకుడు. పెన్నిధి పేదలకు దొరికితే దొంగ సొమ్ము అంటారని హరిశ్చంద్రలో చెబుతారు. ప్రజల దృష్టిలో అది దొంగసొమ్ము క్రింద రావచ్చును. అతడు అజ్ఞాని. అంతమాత్రంచేత అతనిని పెద్ద నేరస్థుడుగా చూడకుండా ప్రభుత్వం ఉదారంగా ఏదన్నా కొంత ఎవార్డు ఇస్తే బాగుంటుందని ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఈ బంగారం దొరికి ఇన్ని ఏతనలు వచ్చాయి. కాని చట్టానికి సంబంధించినది అయినప్పుడు ముందుగా నేను ఎస్యూరెన్సు ఇవ్వడం న్యాయం కాదు.

EXPANSION OF TOWN PLANNING DEPT.

530—

1772 Q.— Sri Dhanenkula Narasimham :— Will the Hon. Minister for Municipal Administration be pleased to state:

(a) whether any proposal is under consideration of Government to expand the Town Planning Department in the State; and

(b) if so, when it will be expanded?

The Minister for Municipal Administration,

(Sri N. Chenchurama Naidu)

(a) & (b) While there is no general proposal for expansion of the Town Planning Department, the Director of Town Planning's proposal for sanction of certain additional staff to attend to the work relating to Industrial, Commercial and Residential areas is under consideration of Government.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:-టౌను ప్లానింగు శాఖను విస్తృతపరిచే ప్రతిపాదనలు ఏవీ లేనప్పటికీ టౌను ప్లానింగు డైరెక్టరు పంపిన పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాలకు సంబంధించిన పనికి కావలసిన అదనపు సిబ్బంది మంజూరుకైన ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నవి.

శ్రీ డి. నరసింహం:—ఈ పట్టణాలు పెరుగుతున్న దృష్ట్యా యీ ప్రణాళికా శాఖను కూడా విస్తరింపచేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి యెందుకు కలుగలేదు. ఒక వేళ ఇంతవరకు అటువంటి ఆలోచన లేకపోతే ఇప్పుడు అయినా ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:—ప్రస్తుతం ఇప్పుడు విస్తృతంచేసే ప్రొపోజల్ ఏమీ లేదు. వారు చెప్పినట్లు ప్రపోజల్సు వచ్చాయి. అవి పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ టి.వి. రాఘవులు:—ఈ టౌను దగ్గర కాస్త 20, 30 మైళ్ళ దగ్గరగా స్కేటర్ లైట్ టౌన్సు ఏమైనా ప్లాను చేయడానికి ఇప్పటినుంచే దూరదృష్టితో ఆలోచిస్తారా? సమగ్రమైన ప్రణాళిక ఇప్పటినుంచే అన్ని కోణాలనుంచి ప్లాను చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:—స్కేటర్‌లైట్ టౌన్సు చేయడం సాధ్యంకాదు అది చాలా ఖర్చుతో కూడుకున్నది. టౌనుకు 20, 30 మైళ్ళ దూరంలో చేయడం అది పెద్ద ఖర్చుతోకూడిన సమస్య. అది ప్రస్తుతం ఆలోచనలో లేదు.

REBATE TO HANDLOOM CO-OPERATIVE SOCIETIES

531—

1931Q.—Sarvasri S. Vemayya (Sarvepalli) and Dhanenkula Narasimham:—Will the Hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state :

(a) the amount of rebate outstanding payment to the Handloom Co-operative Societies for the years 1969–70 and 1970–71 and upto the end of May, 1971; and

(b) the reasons for the delay in the payment of rebate to the Societies ?

The Minister for, Handloom and Co-operative Factories (Sri A. Bhagavantha Rao) :—

(a)	1969–70	Rs. 16.90 lakhs
	1970–71	Rs. 25.60 ,,

Upto the end of May, 1971 tentatively Rs. 50.50 lakhs.

(b) The delay is mainly due to inadequacy of funds.

శ్రీ ఎ. భగవంతరావు:— 1969-70 లో రు. 16,90,000. 1970-71 లో రు. 25,60,000 ఈ 1971 మే వరకు టెంటటీవ్‌గా రు. 50,50,000 లు. బి. ఫండ్సు సరిగా లేకపోవడంచేత పూర్తిగా చేయలేదు.

శ్రీ డి. నరసింహం:—నెల్లూరుజిల్లాలో ఎన్ని సహకార సంఘాలు ఉన్నాయి. ఆ సంఘాలకు యెంత రిబేటు చెల్లించాలో సెలవిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:—అది సపరేటుగా అడగండి.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం):—ఈ రిబేటు అనేది గత సంవత్సరము వచ్చినప్పుడు కూడా వెంటనే 5, 6 మాసాలలో ఇస్తామని కూడా ఎసెంబ్లీలో ప్రామిస్ చేశారు. అయితే నిన్నటి సందర్భంలో 1972 ఏప్రియల్ అన్నారు. మరి యెప్పటికప్పుడు వాయిదాలు వేయడంవల్ల సొసైటీలన్నీ చాలా క్రైసిస్‌లో ఉన్నాయి. కనుక వాటికి వెంటనే ఇవ్వడం అవసరం. దానిని గురించి తీవ్రంగా ఆలోచిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:—పోయిన సంవత్సరం రు. 59,57,000లు ఇచ్చాము. ఈ సంవత్సరానికి 35, 50 లక్షలు ప్రొవైడ్ చేశాము. తరువాత మొత్తంమీద 1972 లో పూర్తి చేయించాలనే అభిప్రాయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇది ఆకలి అంతా తీరిన తరువాత అన్నం పెట్టినట్లు ఉంటుంది. వాళ్ళదగ్గర గుడ్డ నిల్వ ఉండి మొత్తుకుంటూంటే అసలు ఇవ్వవలసిన రిబేటు ఇవ్వకుండా ఉంటే అసలు మొత్తం మగ్గాలు మూలకు పెట్టించి పని వాళ్ళకు పని లేకుండా పోతుంది. ఇటువంటి చిన్న ఎమౌంటు ఇతరులకు వృత్తి కల్పించేటటువంటిది మీరు అలా చేస్తే ఎలా చెప్పండి?

శ్రీ ఎ. భగవంతరావు:—అసలు ఇవ్వకుండా ఉండాలనే ప్రశ్న లేదు. ఇది యెప్పటిదో 67 నుంచి ఎక్కుములేటు అవడంచేత కొంచెము ఆలస్యం అయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—బట్ట నిల్వ ఉన్నదని నిన్ననే వారి దృష్టికి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:—డబ్బు లేనటువంటి కారణంచేత ఆలస్యం జరిగింది. పోయిన సంవత్సరం కొంచెం ఈ సంవత్సరం 30 లక్షలు ఇవ్వబోతున్నాము 1972 లోపుల అంతా పూర్తి చేస్తాము అంటున్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— The amount of the day outstanding అని అన్నారు. వారు యిచ్చిన లేఖల ప్రకారం May వరకు 90 లక్షలు వరకు ఉందా?

శ్రీ ఎ. భగవంతరావు :— 71 మే వరకు 50 లక్షలు out standing ఉన్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— ఈ 50 లక్షలలో ఎంత యివ్వబోతున్నారు.

శ్రీ ఎ. భగవంతరావు:— 35 లక్షలు బడ్జెటులో Provide చేసాము.

శ్రీ కె. అంజనరెడ్డి:— ఈ రిబేటుల సంబంధించి కొన్ని బోగస్ సంఘాలు ఉన్నాయి. చాలా మంది ఆ రకంగా సంపాదించే వారు ఉన్నారు. మీరు ఎంక్వయిరీ చేసి నిజమైన వాటికి యీ రిబేటు ముట్టేట్లు చేస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:— ఈ బోగస్ సంఘాలు ఉన్నాయన్న సంగతి కడప జిల్లాలో మాదృష్టికి వచ్చింది. దానిమీద ఎంక్వయిరీ జరుగుతోంది. ఆ జిల్లాకు సంబంధించి యింత వరకూ ఏమీ చేయలేదు. మిగాతా జిల్లాలలో స్వయంగా మా దృష్టికి ఏమీరాలేదు.

HYDROSULPHITE OF SODA FACTORY

532—

*717 Q.—Sri Pragada Kotaiah (Chirala):— Will the Hon' Minister for Handlooms and Co-operative Factories be pleased to state:

(a) whether the proposal for starting a factory in the State for manufacturing Hydrosulphite of soda has been finalised;

(b) if so, what is the capacity of the Plant and which is the location of the Plant; and

(c) whether the Government has applied for grant of an industrial licence, if so, at what stage it is?

Sri A. Bhagavantha Rao:—

(a) The matter is still under consideration of the Goveroment

(b) and (c): Does not arise.

DISTRIBUTION OF POWER LOOMS

533—

*1740 Q.—Sarvasri Dhanenkula Narasimham and S. Vemayya:- Will the Hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state;

(a) the number of Powerlooms distributed in the state during 1969-70 and 1970-71;

(b) the number of them proposed to be distributed during this year i.e., 1971-72; and

(c) the basis on which they are being distributed?

Sri A. Bhagavanta Rao:—

(a) Powerlooms are not actually distributed by Government. Government have only been assisting Weavers Cooperative Societies in the purchase of Powerlooms by sanctioning loans. During the year 1969-70 a sum of Rs. 3.75 lakhs has been sanctioned and disbursed for the purchase of 122 Powerlooms During the year 1970-71, a sum of Rs. 4.75 lakhs has been sanctioned and disbursed for the purchase of 68 powerlooms and the balance as additional assistance to societies which have been sanctioned at the rate of Rs. 3,000/- in the previous years;

(b) During the year 1971-72, a provision of Rs 9.5 lakhs has been provided in the budget and it is adequate for the sanction of loans to purchase 190 Powerlooms.

(c) There is no criteria adopted for the sanction of assistance to societies for the purchase of Powerlooms since the Powerlooms are permitted to be installed in the Co-operative Sector only. The applications of all societies which applied for the installation of Powerlooms and for financial assistance are being considered in order of receipt of permits by them.

ఎ. ప్రభుత్వము వారు యీ power looms స్వయంగా distribute చేయడం లేదు. అయితే Weavers Society వారు ఎవరుఅయినా power looms పెట్టుకుంటే కొంత వారికి Assistance సొసైటీల ద్వారా యిస్తున్నారు. 1969-70లో 3.75 లక్షలు ఇచ్చారు. 122 power looms పెట్టుకున్నారు. ఆ సంవత్సరం, 1970-1971లో 14 లక్షల 75 వేలు యిచ్చాము. 68 power looms పెట్టుకున్నారు. మిగతా balance 3 వేలు యిచ్చేమొత్తం కంటే 5 వేలు ఇవ్వాలనే నిర్ణయం జరగడంచేత అది 5 వేలకు సరి చేసాము.

బి. 1971-72లో 9 లక్షల 5 వేలు Provide చేయబడింది. అది 190 power looms కి వస్తుంది.

సి. ప్రత్యేకంగా ఒక Criteria అంటూఏమీలేదు. సొసైటీవారు అప్లికేషనులు పెట్టుకుంటే, అప్లికేషనులు వచ్చిన తరువాత విచారించడం జరుగుతుంది.

శ్రీ డి. నరసింహం:— ఈ పవరులూమ్సు కావాలని మొత్తం రాష్ట్రం అంతటి నుంచీ ఎన్ని దరఖాస్తులు అందాయి. ఎన్ని దరఖాస్తుల పైన వాటిని మంజూరు చేయడం జరిగింది. సొసైటీల ద్వారా కూడా పంపకాలు జరుగుతున్నాయా? వ్యక్తిగతంగా పంపకాలు ఇస్తున్నారా?

శ్రీ ఎ. భగవంతరావు:— ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న నిర్ణయం ఏమిటంటే మాష్టర్ సొసైటీల ద్వారానే ఇవ్వాలని, తరువాత 600 పర్మిట్ అప్లికేషన్లు పెన్డింగ్ లో ఉన్నాయి.

శ్రీ డి. నరసింహం:— మొత్తం వచ్చిన అప్లికేషన్లు ఎన్ని.

శ్రీ ఎ. భగవంతరావు:— 600 వచ్చాయండి.

శ్రీ కోన ప్రభాకరరావు:— ఈ పవర్ లూమ్సుకి ఎంత అవుతుంది. దానిలో హౌసింగు అకామిడేషన్‌కి ఏమయినా ఇస్తున్నారా? రెండింటి కేనా యీమొత్తం?

శ్రీ ఎ. భగవంతరావు:— ప్రత్యేంగా 5 వేలు ఇస్తున్నాము. హౌసింగ్ క్వశ్చన్ ఇందులో లేదు.

శ్రీ బి. రత్నసభాపతి:— (రాజంపేట) రాయలసీమ బోర్డువారు ఇండస్ట్రీ పైన సబ్ కమిటి ఏర్పాటు చేసినపుడు వారు ఒక రికమెండేషన్ చేసారు. అది యీ రాయలసీమలో యీ పవర్ లూమ్సు ఎక్కువ పెట్టుకోవాలని, ఆ రికమెండేషన్సు గవర్నమెంటు వారు అమలు జరుపుతున్నారా?

శ్రీ ఎ. భగవంతరావు:— ప్రత్యేక రిజల్యూషన్ ఏదీ కన్సిడిరేషన్‌కు రాలేదు. గవర్నమెంటు పాలసి ఒక ప్రయివేట్ సెక్టర్‌లో ఇవ్వాలా లేదా అనేది నిర్ణయం తీసుకోవాలి. ఇపుడు తీసుకున్న నిర్ణయం ప్రకారంగా కోఆపరేటివ్ సెక్టర్‌లోనే యీ పవర్ లూమ్ ఇవ్వాలనే ఉంది. అందుచేత అట్లాగే చేస్తున్నాము.

శ్రీ టి. నాగేశ్వరరావు:— (మంగళగిరి) ఈ కోఆపరేటివ్ సెక్టర్ మాస్టర్ వీవర్సు కూడా చాలా పర్‌సిస్‌టెన్ట్‌గా యీ పవర్ లూమ్సు విషయంలో డిమాండు చేస్తున్నారు. ప్రభుత్వంవారు వీరి విషయంలో కూడా extend చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ.భగవంతరావు:— ఈ పవర్ లూమ్సు విషయంలో తర్జన భర్జనలు జరుగుతున్నాయి. తొందరగా ఇన్‌ట్రడ్యూస్ చేయడం మంచిదే అన్--ఎంప్లాయిమెంటు క్రియేట్ అవుతుందనే వాదము ఉంది. సమయంవచ్చినపుడు ఇన్‌ట్రడ్యూస్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె. అంజనరెడ్డి:— పవర్ లూమ్సు సెంట్రల్ కోటాలు మొత్తం మైసూరు, మద్రాసు ఉపయోగించు కుంటున్నవి. చాలాబాగుపడుతున్నాయి. ఇక్కడ కోఆపరేటివ్ సెక్టర్‌లో ముందుకు రావడం లేదు. మన స్టేట్‌లో ఇవి ఇన్‌డివిడ్యుల్ గా యిస్తే చాలా అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఆ పాలసీని చేన్‌జి చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:- అది ప్రభుత్వం ఆలోచించింది. మద్రాసులో, మైసురులో, మహారాష్ట్రలలో, కేరళాలో అట్లా Private Sector లో ఇచ్చారు. ప్రభుత్వం వాటి రిపోర్టు తెప్పించి. మనంవద్దన్నా. కాదన్నా ఇతర రాష్ట్రలలో తయారయిన ఈ గుడ్డ మనరాష్ట్రంలోకి రావడం జరుగుతుంది. అందువల్ల ప్రభుత్వం ఏమి చేయాలన్నది చూస్తున్నాము.

శ్రీ కె. సి. రంగయ్యశెట్టి:— ఈ సొసైటీల ద్వారా పవరు లూమ్‌లో తయారైన సరుకును ఎక్స్‌పోర్టు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తారా? ఇప్పటి వరకు యీ సొసైటీల వారే స్వయంగా యీ మార్కెట్ విషయం చూసుకుంటున్నారు. దానివిషయంలో ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఎ. భగవంతరావు:— దానికే మీ ప్రత్యేకమైన మార్కెటు ప్రభుత్వం తరపున ఏమిలేదు.

శ్రీ టి. వి, రాఘవులు:—ఈ పవర్ లూమ్ పెట్టడంలో ఏమైనా రూల్స్ ఉన్నాయా? ఇవి పెట్టడంవల్ల నిరుద్యోగం వస్తుందని వాదం ఉన్నది. అట్లాకాకుండా Phased programme లో అమలు చేయడానికి చూస్తారా? Co-operative, Non-co-operative సెక్టర్లలో యీ విషయం పరిశీలిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:-మామూలు loom మీద produce చేసే cloth కంటే ఈpower loon మీద రోజుకు 8, 10 పంతులు ఎక్కువ produce చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే ఒక family లో 5 గురు ఉండి 5 గురూ ఆ పని Hand loom మీద చేసేదానికంటె power loom మీదచేస్తే కొంత ecnomic conditions మెరుగు అవుతాయి. ఒక భార్యా భర్తా ఉండి మిగతా ముగ్గురు పిల్లలను చదువులకో వేరే ఉద్యోగాలకో పంపుకోవచ్చును. అటువంటి liberlised out look వారిలో రావాలి.

అంతేగాని 5 మంది దీనిమీద బ్రతుకుతున్నాము. మిగతా ముగ్గురు విషయం ఏమిటి? ఇది un-employment సమస్య కాదా అనేటటువంటి వాదనకూడా ఉంది కాబట్టి దీనిని నిదానించి ఆలోచించవలసి వచ్చింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—Power loomకు Hand loomకుconfflct, contorversy పెట్టేకంటే మనము power loomను ఆపలేము కాబట్టి, private sector లో అప్పుడే వస్తున్నాయి కాబట్టి, ఈ Co-oparative sector లో యీ power loom ను కేంద్రప్రభుత్వంనుంచి సహాయం తీసుకొని ఈ sectcr ను అభివృద్ధి పరచాలి. ప్రత్యేకముగా private sector లో తయారు చేసేటప్పుడు వారికి ప్రత్యేకంగా కేటాయించి కొన్ని రకాలయిన రంగుచీరలు యీ Co-operative సెక్టరుకు కేటాయిస్తే బాగుంటుంది. private sector మీద కొన్ని ఆంక్షలుపెడితే బాగుంటుంది.

శ్రీ ఎ. భగవంతరావు:—Power lcom లో ప్రత్యేకమైన design, ప్రత్యేకమైన colour saries తయారు చేయడానికి వీలులేదు. ప్రత్యేకమైన design Hand loom లో తయారు చేయడానికి అవకాశం ఉంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అట్లా చేస్తున్నారు.

శ్రీ ఎ. భగవంతరావు:—Defniteగా అట్లా చేయడానికి లేదని నా అభిప్రాయం· Major centres లో ఎక్కువగా ధోవతులు, తెల్లగుడ్డలు ప్రొడ్యూస్‌చేసి మార్కెటులోకి దించడంచేత యిదంతా effect అవుతుందని నా అభిప్రాయం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి: వందలాది యీ private weavers మిల్లులు పెట్టుకున్నారు. ఈ power looms villages లో పెట్టడంవల్ల Hand loom వారు పోటీకి నిలబడలేక పోతున్నారు. ఈ power looms ను బాగా production తీసుకు రావడం జరుగుతోంది. ఇటీవల నల్గొండ తాలూకాలో production ఎక్కువగా తీసుకు రావడం జరిగింది. అందుకని అసలు యీ నేసేవాటికి licence యిచ్చే పద్ధతి రూపొందిస్తారా?

శ్రీ ఎ. భగవంతరావు:—ఇపుడు Co-operative sector లో యిస్తున్నాము. నేసేవారికే యిస్తున్నాము. తెలంగాణా; రాయలసీమలలో కూడా ఎక్కువగా power looms యీ Co-operction sector లో యిస్తున్నాం. Private sector లో కూడా యివ్వాలని ఉన్నది. కాని ఎక్కువగా weavers లో un-enployment వస్తుంది అనేటటువంటి భయం ఉండడంవల్ల కొంచెం ఆలోచించడం జరుగుతోంది. స్లోగా పోవడం జరుగుతోంది ఈ un-authorised power looms మొత్తం state అంతటా 43 ఉన్నాయని మా అంచనా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మొత్తం నల్గొండజిల్లాలోనే 300, 400 దాకా ఉన్నాయండి.

STOCK OF SUGAR

534—

*909 Q.—Sri Dhanenkula Narasimham :— Will the Hon. Minister for Handlooms and Co-operative Factcries be pleased to state :

(a) whether it is a fact that the Central Government is taking steps to set up a sugar pool by purchasing more quantity of sugar; and

(b) if so, the quantity of sugar to be purchased in our State for the said purpose ?

Sri A. Bhagavantha Rao :-

(a & b) The State Government have written to the Central Government in December 1970 for the creation of a national buffer stock of sugar. The Government of India have not taken a decision to form such a buffer stock. 1970 డిసెంబరులో National buffer stock create చేయడానికి మన ప్రభుత్వం ఒక్క ప్రతిపాదన కేంద్రప్రభుత్వానికి పంపించింది. వారు decision తీసుకోలేదు. ఇప్పుడు De-control చేయడం decision తీసుకోవలసిన అవసరంలేదు.

శ్రీ డి. నరసింహం:—అధ్యక్షా, అలా ఉత్పత్తి కాబడినటువంటి చక్కెర అనేక టన్నులు నిలువ ఉన్నటువంటి విషయము వాస్తవమే అయినప్పుడు చక్కెర ఫ్యాక్టరీ యజమానులు నష్టపడుతున్నారనేటటువంటి విషయము ప్రభుత్వ దృష్టికి రాలేదా?

శ్రీ ఎ. భగవంతరావు:—ఇప్పుడు మేలోనే షుగర్ డీకంట్రోల్ చేసినారు గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు. అంతకు క్రితము, లెవీ షుగర్, ఫ్రీ షుగర్ అని రెండు పెట్టడముచేత, రాష్ట్రములో ఉన్నటువంటి కోఆపరేటివ్ సెక్టరులోనే దగ్గర దగ్గర ఇప్పటికి రకు 7 కోట్లు విలువ గల షుగర్ నిలువ ఉన్నదన్నమాట నిజము. అందుచేత మేము బఫర్ స్టాక్సు నిలువచేయాలి అనేటటువంటి ప్రతిపాదన పంపించాము. కాని డీకంట్రోలు అవడం చేత ఇప్పుడు ఆ ప్రతిపాదన యొక్క అవసరం ఉండదు.

NAXALITES INJURED IN VISHAKHAPATNAM CENTRAL JAIL

535—

*2058 Q.—Sri S. Vemayya :—Will the. Hon. Minister for Handlooms and Co-operative Factories be pleased to state :

(a) whether it is a fact that there was a trouble in Visakhapatnam Central Jail on 13-5-1971 as a result of which some Naxalities were injured; and

(b) if so, the reasons therefor ?

The Minister for Handloom and Co-operative Factories deputised the Chief Minister and answered the question

(Sri A. Bhagavantha Rao)

(a) Yes, Sir.

(b) The incident appears to have occurred due to some ideological differences between the Naxalite Prisoners.

Sri Sivayya :—The answer is in terms of "seems to be". It is vague ; such types of answers as "seems to be" "likely to be" are not helpful.

శ్రీ ఎ. భగవంతరావు:—అది అస్సర్టెయిన్ చేసిన తరువాత కూడ తప్పనిసరిగా అట్లా వారికి వీరికి డిఫరెన్సస్ ఉంటే 277 మంది నక్సలైట్లు విషయంలో 257 మంది ప్రిజనర్సు. ఈ నక్సలైట్లు లీడరు సి.పి.ఐ. లీడరు దామోదరం అండ్ జంగా అప్పారావు వారితో ఒక క్లాష్ వచ్చినందువల్ల అక్కడ ఈ తగాదా జరిగినట్లు రిపోర్టు వచ్చింది.

JOINT MANAGEMENT IN THE INDUSTRIES

536—

*2047 Q.—Sri S. Vemayya :-Will the Hon. Minister for Labour be pleased to state :

(a) the names of Industries in which the workers participation in Managements were introduced so far in the state; and

(b) if answer to class (a) is nil the reasons therefor?

The Minister for Labour (Sri G. Sanjeeva Reddy)

(a) Joint Management Councils were established in Tirupathi Cotton Mills, Renigunta & Nutrine Confectionary, Chittoor by conversion of the Emergency Production Committees established in the wake of Chinese aggression in 1962.

(b) Does not arise in view of answer to (a).

NO. OF MANDAYS LOST DUE TO STRIKES, ETC.

537—

*2048 Q.—Sri S. Vemayya :-Will the Hon. Minister for Labour be pleased to state:

(a) the number of mandays lost due to the strikes and lock-outs in the State for the year ending 31-3-1971; and

(b) whether the days have increased or decreased from that of the previous year?

Sri G. Sanjeeva Reddy

(a) 4,11,266.

(b) There is an increase in the mandays lost.

శ్రీ సిహెచ్. ప్రభాకరచౌదరి:—ఇప్పుడు చేసినటువంటి సమ్మెలలో ముఖ్యమైన కారణాలు ఏమిటండి? ఈ మ్యాన్‌డేసు లాస్‌కు ముఖ్యమైన కారణాలు ఏమిటండి?

శ్రీ జి. సంజీవరెడ్డి:—గత సంవత్సరంలో చాలా వేజ్‌బోర్డ్సు వచ్చినాయి. ఇంజనీరింగు వేజ్‌బోర్డు, షుగర్ వేజ్‌బోర్డు, టొబాకో వేజ్‌బోర్డు, ఇటువంటివన్నీ ఇంప్లిమెంటేషన్ గురించి అక్కడక్కడ కొన్ని స్ట్రయిక్సు జరిగినాయి. ఆ మధ్యలో మనము అనుకోకుండానే యీ రెండు మూడు ఇండస్ట్రీసులో సమ్మెలు వచ్చినాయి. సింతటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీలో సమ్మె రావడంతో 1,17,363 మ్యాన్‌డేసు లాస్ అయింది. రెండవది, భారత్ హెవీ ఎలెక్ట్రికల్స్‌లో కూడ ఒక సమ్మె రావడంతో 46,000 మ్యాన్‌డేస్ లాస్ అయింది.

ఆంధ్ర పేపర్‌మిల్సు, రాజమండ్రిలో, అక్కడ ఉండే తగాదావల్ల సమ్మె వచ్చినందుకు 60 వేలు మ్యాన్‌డేస్ లాస్ అయింది.

Sri G. Sivayya:—Sir, the Government and the factory management are responsible for the loss of so many days due to lock-outs and strikes. What action Government will take to prevent such strikes and correct the management ?

శ్రీ జి. సంజీవరెడ్డి:—అధ్యక్షా, గవర్నమెంటు మరి మేనేజ్‌మెంటును కరెక్టు చేసుకొనే బదులు శివయ్య పార్టీ కరక్షన్ చేసుకొని సహకారము ఇస్తే, తప్పకుండా యీ మ్యాన్‌డేస్ పోకుండా ఉంటుంది.

Sri G. Sivayya:—We are for the right cause and for the uplift of the workers.

Sri G. Sanjeeva Reddy:-What the Government is doing is proof that it is safeguarding the rights of the workers and whatever question you are putting-it is just to ruin the cause of workers.

శ్రీ జి. శివయ్య:—ఆ ఉద్దేశము కాదండి. I am genuinely interested in the cause of workers: in the interests of the nation something must be done to improve and correct the state of affairs.

Sri G. Sanjeeva Reddy:-I am submitting, our Government has proposed a Bill. If Mr. Sivayya and his party and other parties cooperative with us, definitely Government will go ahad.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):—ఈ లాస్ ఇలాగే ఉంచకుండా రిక్యూప్ చేసేటటువంటి ప్రపోజల్ ఉన్నదా?

శ్రీ జి. సంజీవరెడ్డి:—ఇప్పుడు కొత్తగా ఏదైతే శాసనము ప్రవేశపెట్టామో ఇందులో సమ్మెలకు వీలులేకుండా, సమ్మెలు చేయకుండానే పరిష్కారము చేయడానికి కొత్త మిషినరిని క్రియేట్ చేయడం జరిగింది. అది శాసనసభ ముందు ఉన్నది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఈ సమ్మెలు కావడానికి, ఈ మ్యాన్‌డేస్ లాస్ కావడానికి శివయ్యగాని, సి.పి.ఐ. గాని కారణమని మినిష్టరుగారు అనుకొంటే మంత్రి గారికి ట్రేడ్ యూనియన్సులో అనుభవము చాలా తక్కువగా ఉన్నదేమో అనిపిస్తుంది. సరే రాష్ట్రమంతటా వారికి అనుభవము ఉన్నదనుకోండి. ఈ మ్యాన్‌డేస్ లాస్‌కు కారణాలు పెట్టుబడుదారులే. ఆ పెట్టుబడిదారులు ఆ పరిశ్రమలను సరిగా నడిపించలేక పోవడానికి, కార్మికులకు కనీస వేతనాలు ఇప్పించలేకపోవడానికి కారణము ప్రభుత్వము. అందుకు యీ ఇద్దరూ కూడ కూర్చొని సమస్య పరిష్కారముచేసి మ్యాన్‌డేస్ లాస్ కాకుండా చూడాలి. ఏదో చట్టములో మెషినరీ పెట్టినంతమాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

శ్రీ జి. సంజీవరెడ్డి:—నేను వారు కారకులు అని చెప్పలేదు. ఈ సమస్యను పరిష్కారముచేసి ఇటువంటి మ్యాన్‌డేస్ లాస్ కాకుండా ఏదైతే ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నదో, అందులో వారి సహకారము రావడంలేదు అని నేను చెప్పాను. రెండవది, ఇప్పుడు రాజేశ్వరరావుగారిని ఏదైనా స్కీము చెప్పమనండి. ఈరోజు కార్మికులు తమ

న్యాయమైన హక్కులను సంపాదించుకోడానికి సమ్మె కాకుండా ఇంకేవిధంగానైనా వీలు పడుతుందేమో సూచనలు చేయమనండి. మ్యాన్‌డేస్ లాస్ కాకుండా వారి హక్కులు, కోర్కెలు పరిష్కారము అయ్యేటట్లు సూచనలు చెప్పమనండి.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు:—లాస్ అవుతుంది. లాస్ కాకుండా అని మేము చెప్పడంలేదు. దానికి కారకులు ఎవరని వారు చూచుకోవాలి.

శ్రీ జి. సంజీవరెడ్డి:—కారకులు ఎవరు అనేది ఈరోజు ప్రశ్న కాదండి. దేశము నష్టపడుతున్నది. కార్మికుల హక్కులు రక్షించడానికి దారి చెప్పమని నేను అడుగుతున్నాను. మేము చేసేది బాగలేదని, మీరు వేరే మార్గము చెప్పకుండా ఉంటే మరి యీ దేశము ఎట్లా ముందుకు వస్తుంది. కార్మికుల సంఘాలను నడిపే అనుభవము మాకు లేకుంటే, మరి మీకు అనుభవము ఉంటే చెప్పండి. మరి సమ్మెలు చేసే అవసరంలేకుండా ప్రయత్నం చేస్తే దానికి మీరు సహకరించరు. మరి సమ్మెచేసేటట్లు ఉంటే, ఇన్ని మ్యాన్‌డేస్ లాస్‌కు కారణము ఏమని అడుగుతున్నారు. రెండు విధాలుగా మాట్లాడితే ఎట్లా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—సమ్మె చేయకుండా గెరావ్ చేస్తే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:—అసలు సమ్మెలకే అవకాశం లేకుండా వారి హక్కులను రక్షించడానికి ఏవిధంగా మనము జేయగలుగుతాము అనేదాన్ని గురించి మీరేదైనా సలహా చెప్పండి, తప్పకుండా ఆలోచిస్తామంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మ్యాన్‌డేస్ లాస్ కాకుండా గెరావ్ చేస్తే తప్పనిసరిగా పరిష్కారం అవుతుందని మనవిచేస్తున్నాను. అది లీగలైజ్ చేస్తే తప్పకుండా ఇది పరిష్కారము అవుతుంది.

మిస్టర్ స్పీకర్:—అసలు ఈ సమ్మెలుచెసేదానికి అవకాశము లేకుండా వారి హక్కులు రక్షించేదానికి ఏదైనా కన్‌స్ట్రక్టివ్ స్కీము ఆలోచించండి దానిని మేమి కన్సిడర్ చేస్తామని అంటున్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి:—నేను ఒకటే మనవిచెస్తున్నాను. అనుభవముద్వారా చెప్పతాము. ఈదారి ఉన్నది, దీని ద్వారా నడవండి; 1, 2 సంవత్సరాలు దీనిని ట్రయల్‌గా చెయండి అని మేము చెప్పుతున్నాము. అది కాదంటున్నారు. కార్మికుల రంగములో నాకు 20 సంవత్సరాలు అనుభవము ఉన్నది. కనుక నేను ప్రశ్నిస్తున్నాను. యీరోజు ఆంధ్ర ప్రభుత్వము చెప్పిన దారి తప్పితే రెండవదారి ఉన్నట్లయితే చెప్పమనండి. ఇది మంచిది కాదు అని చెప్పడం తప్పితే ఇంకొకదారి చెప్పడం వారికి చేతకావడంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు చెప్పే దారి కార్మికుల కాళ్ళుచేతులు కట్టి యజమానుల ముందు పడివేయడం తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ జి. సంజీవరెడ్డి:—మీరు ఆ బిల్లు చదివారా? ఏ సెక్షన్‌లో ఉన్నదో చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—చదివాము.

Mr. Speaker:–You are converting the question hour into discussion.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఇంత తీవ్రమైన సమస్యను ఈ క్వశ్చన్ అవర్‌లో పరిష్కారం చేస్తామని మాకు కూడ నమ్మకంలేదు. అది అనుభవంలో పరిష్కారం జరుగుతుంది. కాని, కార్మికులకు సమ్మె అవసరంలేకుండా సమ్మె మేన్‌డేస్ లాస్‌కాకుండానే వారి దైనందిన సమస్య తక్షణ సమస్య పరిష్కరించె ఏర్పాటు ఉంటే తప్పనిసరిగా కమ్యూనిస్టుపార్టీ కార్మికసంఘాలు మంత్రులతో ఇతరులతో బార్గెన్ చెయటానికి సంసిద్ధమే. మనం ఆ మెకానిజమ్ ఏర్పాటుచేసుకొన్నా, మనచెతులు మనము కట్టివేసుకొని ఆచరణలో సమస్య పరిష్కారము కాకుండా ఇబ్బందులు పడే ప్రమాదానికి దారితీస్తుంది అనే భయము వల్లనే యీ బిల్లుకు వ్యతిరేకత వస్తున్నది. మనము అనుభవములో చూసుకోవాలిగాని ముందే మనము నిర్ణయము చేసుకోవటము కార్మిక ఉద్యమము ముందడుగు వేయటానికి ఆటంకాలు వస్తాయని కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయము.

BHARAT HEAVY PLATES AND VESSELS AT VISAKHAPATNAM

538—

*254 Q.—Sri P. Sanyasi Rao (Visakhapatnam) :—Will the Hon. Minister for Labour be pleased to state :

(a) the number of Units in the Bharat Heavy Plates and Vessels at Visakhapatnam;

(b) whether any agreement pertaining to the demands of the labourers has been arrived at between the Management and the Union; and

(c) whether a copy of the agreement will be placed on the Table of the House?

Sri G. Sanjeeva Reddy

(a) Two Unions Sir. (Obviously the member refers to Union & not Unit).

(b) The management and the two Labour Unions entered into an agreement on 17-8-1970; and

(c) A copy of agreement is placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE LEGISLATIVE ASSEMBLY (See Answer to L.A Q. (Starred) NO. 254 (538)

BHARAT HEAVY PLATE AND VESSELS LIMITED

(A Government of India Undertaking)

Visakhapatnam

MEMORANDUM OF SETTLEMENT dt. 17-8-70

Representatives of the Management:

1. Sri S.Y. Govindarajan, FA & CAO.
2. Sri N. Ghose, Works Manager.

3. Sri N. Krishnaswamy, Personal Manager.

Representatives of the BHPV Employees Union:

1. Sri K. Balaram, President.
2. Sri D.V.N. Raju, Secretary.
3. Sri T.G. Sarma, Assistant Secretary.

Representatives of the BHPV Staff & Workers' Union:

1. Sri Habibullah, President.
2. Sri N. Vijayakumar, Secretary.
3. Sri P.R.G. Ranganadha Gupta, Vice-President.

PREAMBLE:

Discussions were held on the subject of implementation of a revised wage structure for the employees of the Company with reference to the recommendations of the Chairman and the Independent Member of the Engineering Wage Board constituted by the Government of India, bearing in mind the resolution of the Government of India and the Guide Lines arrived at the Meeting taken by the Commissioner of Labour, Government of Andhra Pradesh on the above subject. The revised wage structures introduced in the Public Sector Undertakings like, Hindustan Aeronautics Limited, Hindustan Machine Tools Limited and Bharat Heavy Electricals Limited in the State of Andhra Pradesh consequent on the recommendations of the Wage Board were also borne in mind. As a result of the above discussions the following agreement was arrived at between the Management and the Unions.

1. This will be a settlement arrived at by agreement between the employer and the unions under the Industrial Disputes Act 1947 and the rules framed thereunder.

2. It was agreed to revise the existing wage scales as shown in Annexure 'A'.

3. It was agreed that the revised wage structure should come into force with effect from 1st January, 1969.

4. It was agreed to fix the pay of all the employees on point to point basis.

5. The D.A. for all the employees will be as shown in Annexure 'B' with effect from 1st January, 1969. The D.A. will be linked to the cost of living index at Visakhapatnam for December 1968 with base year 1960 = 100 points. The cost of living index figures will be those supplied by the Andhra Pradesh Chamber of Commerce.

6. The D.A. rates will be reviewed twice in a year in January and July taking into consideration the average rise or fall in the consumer price index during preceding six months and the D.A. will be made plus or minus Re. 1/- (Rupee one only) per point for all categories.

7. Duration of Settlement : This settlement shall come into force as from 1st January, 1969 and shall remain in force for a period of five years and thereafter it shall continue to be inforce until it is terminated by the service of the notice in writing by either party to the settlement by giving two months.

8. Any recommendation of the Third Pay Commission of the Central Government will not effect the wage structure entered into in this agreement.

Sd/-S.Y. Govindarajan Sd/-N. Ghosh Sd/-N. Krishnaswamy

Sd/-K. Balaram Sd/-D.V.N. Raju Sd/-T G. Sarma

Sd/-Habibullah Sd/-N. Vijayakumar

Sd/-P.R.G. Ranganatha Gupta

ANNEXURE 'A'

BHARAT HEAVY PLATE & VESSELS LIMITED

VISAKHAPATNAM

Present Scale of Pay	Revised Scale of Pay
1. Rs. 70-1-85	Rs. 100-3-130
2. Rs. 85-3-106-4-110	Rs. 115-3-145
3. Rs. 110-3-140	Rs. 140-4-180
3. (A) Rs. 100-3-130	Rs. 140-4-180
4. Rs. 110-3-131-4-139	Rs. 140-4-180
5. Rs. 110-3-140-4-180	Rs. 140-4-180-5-210
6. Rs. 130-4-170	Rs. 160-5-210
7. Rs. 130-5-210-10-300	Rs. 160-5-210-330
8. Rs. 160-5-200	Rs. 190-6-250
9. Rs. 200-6-260	Rs. 230-7-300
10. Rs. 210-10-290-15-530	Rs. 240-10-290-15-560
11. Rs. 350-25-650	Rs. 380-25-680

ANNEXURE 'B'

BHARAT HEAVY PLATE & VESSELS LIMITED

VISAKAPATNAM

Slab Rs.	Present Dearness Allowance Rs.	Revised Dearness Allowance Rs.
(1)	(2)	(3)
100-109	71/-	80/-
110-114	98/-	80/-
115-139	98/-	85/-
140-149	98/-	105/-
150-179	122/-	105/-

(1)	(2)	(3)
180–209	122/-	130/-
210–239	146/-	130/-
240–399	146/-	155/-
400–429	160/-	155/-
430–449	160/-	170/-
450–499	164/-	
Above 499/- but below Rs. 543/-	Amount by which falls short of Rs. 663/-	Rs. 170/-
Rs. 543 and above but below Rs 1,000/-	120/-	
Rs. 1,000/- and above	100/-	

Sd/- (S.Y. Govindarajan)	Sd/- (N. Ghose)	Sd/- (N. Krishnaswamy)
Sd/- (K. Balaram)	Sd/- (D.V.N. Raju)	Sd/- (T.G. Sarma)
Sd/- (Habibullah)	Sd/- (M. Vijayakumar)	Sd/- (Prg. Ranganatha Gupta)

PURCHASE OF DAMAGED PADDY FROM THE PRODUCERS

539—

*1179 Q.—Dr. T.V.S. Chalapati Rao and Sri Dhanenkula Narasimham:—Will the Hon. Minister for Civil Supplies be pleased to state:

(a) what were the arrangements made by the Government to purchase the damaged paddy from the producers of Guntur, Krishna and Godavari districts during the year 1969-70;

(b) what are the prices fixed by the Government for the purchase of the various varieties of the damaged rice during the said period from these districts;

(c) whether the Government are aware that the paddy producers are forced to sell their grain at a price lesser than the one fixed by the Government: and

(d) if so, what are the steps taken by the Government for payment of the maximum price fixed by the Government to the producers?

The Minister for Civil Supplies (Sri A. Sanjeeva Reddy)

(a), (b), (c) and (d) A statement is placed on the table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE, VIDE ANSWER TO L.A.Q. NO. 1179 (*539) GIVEN NOTICE OF BY Dr. T.V.S. CHALAPATI RAO AND Sri D. NARASIMHAM, M.L.As.

Owing to cyclones in the districts of Guntur, Krishna and West Godavari during 1969-70, the paddy crops suffered extensive damage; with the result the paddy had become damaged and discoloured. There was no demand for this paddy locally nor the millers came forward to purchase the same from the producers. The Food Corporation of India too did not accept the stocks as they were not in conformity with the specifications laid down by the Government. So, the State Government, in consultation with the Central Government, had authorised the District Collectors to issue export permits to the millers in respect of discoloured rice milled out of damaged paddy. This incentive worked well and the millers purchased paddy and rice stocks from producers and they were allowed to export these stocks outside the State on production of rejection certificates issued by Food Corporation of India. Thus, the problem of clearing the accumulated stocks of paddy with the producers was solved by the Government.

No separate prices were fixed by the Government for damaged rice. The Food Corporation of India, purchaged rice from the millers at the notified prices minus refraction cuts. If the quality of rice was beyond rejection limits prescribed in the specifications, the Food Corporation of India rejected the stocks and these rejected stocks were allowed to be exported outside the State to avoid accumulation of stocks with the producers.

The prices fixed by the Government were applicable for fair average quality paddy/rice only. As such, the damaged and discoloured paddy/rice could not attract the Government support prices. However, when the millers were given incentive by allowing export of damaged and discoloured rice outside the State, they even offered higher prices than the procurement prices in some cases.

PRICE OF MOLAGOLUKULU PADDY

540—

*1285Q.—Sri P. Venkata Subbaiah :—Will the Hon. Minister for Civil Supplies be pleased to state :

(a) whether there is any proposal to increase the price of Molagolukulu paddy; and

(b) when will it materialise?

Sri A. Sanjeeva Reddy.

(a) No, Sir.

(b) Does not arise.

MULKI RULES

521—

*309 Q.—Sri Agarala Easwara Reddy (Tirupathi) :—Will Hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the High Court of Andhra Pradesh up-held the Mulki Rules; and

(b) if so, whether they are affecting the Andhras now serving in Telangana ?

The Chief Minister (Sri K. Brahmananda Reddy).

(a) Yes, Sir.

(b) The administrative steps that should be taken for implementing the judgment are being examined by the State Government in consultation with the Government of India. It is too early to say whether any person will be affected.

Sri A. Eswara Reddy :— Speaker Sir. what are the steps the Government is proposing to take to protect rights of Andhras working in Telengana ? గవర్నమెంట్ తీసుకొన్న స్టెప్స్ చెప్పండి.

Shri K. Brahmananda Reddi :— All that is a part of those steps Sir.

సి. హెచ్. రాజేశ్వరరావు:— ముల్కీ రూల్సు పునరుద్ధరింప బడతాయి అనే హైకోర్టు నిర్ణయం ప్రకారం తెలంగాణా ప్రాంతంలో ఎంతమంది గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు దీని క్రిందకు వస్తున్నారు? ఈ సమస్య కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సమాలోచనలో ఉన్నది కదా. ఎంతకాలంలో యీ సమాలోచన పూర్తిచేసి యీ నిర్ణయం అమలు జరుపుతారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ ఫిగర్స్ నా దగ్గరలేవు. మేము డ్రాఫ్ట్ చేసినటువంటి స్కీమును గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఏప్రియల్‌లో పంపించటం జరిగింది. అది వారి కన్‌సిడరేషన్‌లో ఉంది. కొన్ని క్లారిఫికేషన్స్ అడిగితే అవి కూడా జులైలో మళ్ళీ నంపించడం జరిగింది.

Smt. J. Iswari Bai :— When do you expect to get the instructions from the Government of India. No. 2 is about the appeal in the Supreme Court against tho judgment of the High Court. Thirdly in the absence of the enforcement of mulki rules how many Telangana people are deprived of postings and promotions etc. ?

Sri K. Brahmnanda Reddy :— We are expecting the instructions of the Government of India within a short time. Secondly the Government as such has not appealed to the Supreme Court. Thirdly the figures are not available with me.

శ్రీ కె. మునుస్వామి:— అధ్యక్షా, మన సభానాయకులు తెలంగాణా సెపరేట్‌గివప్ అయినది అన్నారు. వారుకూడ ఒప్పుకున్నట్లు ఉంది. ఇంటిగ్రేటెడ్ పెటప్ అను

నపుడు ముల్కీ నాన్‌ముల్కీ అన్నది లేకుండా కామన్ రిలీఫ్ ఇచ్చి అందరికి సమన్వయ పరచే అలోచన ఉన్నదా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఈ ప్రశ్నకు వారు అడిగినదానికి సంబంధంలేదు.

శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ:— (భోన్‌గిరి) హైకోర్టు నిర్ణయం తర్వాత-స్టేటులో ముల్కీ రూల్సు యాజ్‌ఎలా-ప్రోమల్‌గేట్ అయిఉన్నదా? అది ఉన్నట్లయితే లా ఇంప్లి మెంటేషన్‌కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను కన్‌సల్ట్ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:-ఇది వచ్చిన తర్వాత దీనిమీద సీరియస్ డౌట్స్ వచ్చాయి, ఇది ఎంతవరకు లీగల్, ఎంతవరకు ఇల్లీగల్--మనం ఏది చేసినా మళ్ళీ కోర్టు కొట్టివేసే టటువంటి ఒక భెయాటిక్ కండిషన్ తీసుగురాకూడదు అనేటటువంటిది. అందువల్ల దీని లీగల్ అదర్ యాస్పెక్ట్సు.

శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ:--హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తర్వాత కూడ లీగాలిటీ విషయంలో మీకు డౌట్ ఉన్నది అంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— హైకోర్టు జడ్జిమెంట్‌కదా దీనికి బేస్, హైకోర్టు జడ్జి మెంట్ ఎంతవరకు లీగల్, కాదు........

శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ:-- ఫుల్ బెంచి జడ్జిమెంట్ ఇచ్చింది. Mulki Rules are valid law అన్నారు. ఫుల్‌బెంచి జడ్జిమెంట్ ఇచ్చిన తర్వాత-- That stands as a law. Is it the position? Do you admit or not that Mulki Rules is a law?

Sri K. Brahmananda Reddy :— That the High Court has given the judgment is there Sir. Certain grave doubts are expressed about the legality or otherwise. That is under the correspondence with the Government of India.

శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ:— హైకోర్టు జడ్జిమెంట్ ఇచ్చిన తర్వాత వారు సుప్రీమ్ కోర్టులో అపీల్ ప్రిఫర్ చేయలేదు అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ లెవల్‌లో సుప్రీమ్ కోర్టులో అపీల్ ప్రిఫర్ చేయనపుడు-The Executive has no right to have any doubt about the High Court's judgement when they have not challenged with in the specified time in the Supreme Court. While it is the legal position, is it not the position that the Government is willfully putting the Telengana persons into loss by not implementing the mulki Rules and law?

Sri K Bramhananda Reddy :— No Telangana personnel is put to loss or inconvenience Sir. But the feeling of the Government of India is that this has got to be examined thoroughly legally.

సి. హెచ్. రాజేశ్వరరావు:— హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన వెంటనే-24 గం.లో, 48 గం.లో యీ శాసనసభావేదిక మీద ముఖ్యమంత్రిగారు సుస్పష్టమైన ప్రకటన చేశారు.

తక్షణమే హైకోర్టు నిర్ణయం ఇంప్లిమెంట్ చేసి ముల్కీరూల్సు ప్రకారంగా అవసరమైన చర్యలు తీసుకొంటామన్నారు. అప్పుడు దీనికి సంబంధించిన లీగల్ సాధక బాధకాలు ఎగ్జామిన్ చేయకుండానే ఆ ప్రకటన చేశారా? తర్వాత ఎగ్జామిన్ చేయించారా? లేక దీనిని వాయిదా వేసి పరిశీలించమని కేంద్రప్రభుత్వం సలహా ఇచ్చిందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— స్టేటుమెంట్ చేసినమాట వాస్తవమే, పాలసీ స్టేటు మెంట్ చేశాము. లోకల్ ఏరియా పీపుల్‌కు ఉద్యోగం వస్తుంది అన్న సందర్భంగా మేము స్టేట్మెంట్ చేసిన మాట వాస్తవమే. దాంట్లో అనుమానం లేదు. It was also stated that the implementation of the judgement will necessarily involve certain administrative difficulties such as the regionalisation of categories of services including the Gazetted Services. A series of meeting's by the Cabinet and its sub-committee were held and proposals were drawn up for the implementation of Mulki Rules A copy of the scheme was sent to the Government of India in April 1971 and their views have been sought for. Their views were awaited. They were also enlightened on certain points on 14-7-71.

Sai G. Raja Ram :– May I know whether this Government is competent to keep in abeyance the judgement of the High Court? If so, under what law?

Sri Brahmananda Reddy :— There is no question of keeping it in abeyance or otherwise. We are examining in consultation with the Government of India, the legal and other complications that arise therefrom.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ:—అధ్యక్షా, ఎపాయింట్‌మెంట్స్ యాజ్ పర్ ముల్కీరూల్సు ఎవైతే రీజినల్ బేసిస్ మీద తెలంగాణావారికి ఎపాయింట్స్‌మెంట్స్ ఇవ్వవలసి ఉన్నవో, సీట్సు రిజర్వు చేయవలసిఉన్నవో అవన్నీ మీరు ఫిలప్ చేయకుండా తెలంగాణాలో వేకెంట్‌గా ఉంచారా? హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాతకూడ అలాగే అపాయింట్ మెంట్స్ జరుగుతున్నాయా? These posts which will come under the mulki rules category, Whether these posts are kept vacant or being filled up?

Sri K. Brahmananda Reddy :— I want a separate question, Sir. Hyderabad City being in the Telangana area, what should Secretariat Service be, does it mean that there can be no Andhra employee in the Secretariat?

Sri Konda Lakshman Bapuji :— You said already 1/3 and 2/3. It is already there except... ..

Sri K. Brahmananda Reddy :— No. Mulki rule will mean that everybody in the Secretariat must be a mulki. Therefore, there are some complications and they are being examined.

Sri Konda Lakshman Bapuji :— But, that was in practice for the last fifteen years.

Sri K. Brahmananda Reddy :— Practice or otherwise, when once the judgement comes, it has its own effects as he said.

శ్రీ బి. నిరంజనరావు :—గవర్న మెంట్ ఆఫ్ యిండియా అభిప్రాయాలు అట్లా ఉంచండి. స్టేట్ గవర్న మెంటే ఆ జడ్జిమెంట్ లీగాలిటి మీద, కరెక్టెనెస్‌మీద డౌట్స ఉన్నట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పారు. అటువంటప్పుడు స్టేట్ గవర్న మెంట్ ఎందుకు అప్పీల్ ప్రిఫర్ చేయలేదు. కారణాలు ఏమిటి ?

Sri K. Brahmananda Reddy :—Sir, it was felt at that time that in view of the fact that local people may get employment in the local area, no appeal need be made. But, in any case now that the Government of India are examining it, let us await the result,

శ్రీ బి. నిరంజనరావు :—అదర్ కన్‌సిడరేషన్స్ కాదు. జడ్జిమెంట్ ఎప్పుడైతే తప్పుఅని అనుకున్నారో వారు అప్పీల్ ఎందుకు చేయలేదు ? లోకల్‌గా ఎవరికో ఉద్యోగాలు వస్తాయని చెపితే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—లోకల్‌గా ఉండేటటువంటి వారికి అవకాశాలు యిచ్చేదానికి వీలు ఉంటుందనే అభిప్రాయంతో అప్పీల్ చేయలేదు అంటున్నారు.

Sri B. Niranjana Rao :—If that is the case, it should be implemented, Sir.

Mr, Speaker :—Yes. They are trying to implement it. They are getting it examined and they want to implement it.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ముల్కీ రూల్ నిబంధనలను మొట్టమొదట హైకోర్టు కొట్టివేసినప్పుడు లోకల్‌గా రిక్రూట్‌మెంట్ చేయాలని నిర్ణయం చేశారు. హైదరాబాద్ సిటికి క్రొత్తగా హైకోర్టు జడ్జిమెంట్ ముల్కీ-రూల్సు నిబంధనలను అమలు పరచాలనిగాని మూడు నాలుగువందలు కాన్‌డిడేట్స్‌ను సెక్రటేరియట్‌లోగాని డైరక్టరేట్‌లోగాని రిక్రూట్ చేసినారట. లోకల్ ఉన్నప్పటికి అదర్ డిస్ట్రిక్ట్సలో ఉన్నవారికి ఎవరికి యిక్కడ ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్‌లో రిజిష్టర్ చేసుకోడానికి అవకాశంలేదు. ఎంప్లాయిమెంట్ పొందడానికి అవకాశంలెదు. వెంటనే దాని విషయంలో నిర్ణయంతీసుకొని regarding the recruitment in directorate and Secretariat ఏదైనా చేయడానికి అవకాశం ఉన్నాదా? ఇదివరకు జరిగివుంటే దానిని క్లెయర్‌గా రెక్టిఫైచేయడానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇంతవరకు రిక్రూట్ చేయలెదని అంటున్నారు.

I.A.S. OFFICERS WORKING AS HEADS OF DEPARTMENTS

522—

*2287 Q. —Sri B. Ratnasabhapathy ;— Will Hon. the Chief Minister be pleased to state :

(a) the number of I. A. S. Officers working as Heads of Departments ;

(b) the number of them working in the same place for more than three years ; and

(c) since how many years the head of the department of Municipal Administrations is in the same post ; and what are the special reasons for allowing him to continue in the same post ?

Sri K. Brahmananda Reddy.

(a) 19 I.A.S. Officers.

(b) 2 I. A. S. Officers.

(c) The present incumbent has been holding the post since 28-1-1966. Since he is due to retire from service in 1972, the Government considered that it was no necessary to disturb him from the post even though he has served in that capacity for 5 years.

శ్రీ బి. రత్నసభాపతి:—వీరు 51/2 సంవత్సరాలనుంచి యిక్కడ ఉన్నారు. ఇంతకాలం ఒక డిపార్ట్‌మెంట్‌లో ఉంటే అక్కడ వెస్టెడ్ యింటరెస్టు క్రియేట్ అవుతుంది. రిజిడిటి ఏర్పడుతుందనే ఉద్దేశ్యంతో మూడు సంవత్సరాలకంటె ఎక్కువ ఉండకూడదని రూల్ పెట్టినప్పుడు యీ వ్యక్తి అక్కడ ఉన్నందువల్ల ప్రత్యేకించి ఉద్దేశ్యం ఏమిటి? కడప డిస్ట్రిక్టులో ఒక ప్రత్యేకమైన పరిస్థితి ఏర్పడింది. ఈ డిపార్ట్‌మెంట్‌లో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ పరిపాలన చేస్తున్నాడా? బషీర్‌బాబా పరిపాలన చేస్తున్నారా అనే అనుమానం వచ్చినది. కడపజిల్లాలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫర్స్ అప్పాయింట్‌మెంట్ అవి బషీర్‌బాబాగారి సంతకంతో డిఫాక్టాగా జరుగుతున్నాయనే అభిప్రాయం ఏర్పడింది. ఈ దృష్ట్యా అయినా అడ్మినిస్ట్రేషన్ ఒక సైంటిఫిక్ పద్ధతిలో నడపడానికి యీ రిజిడిటిని తీసివేయడానికి యీ వ్యక్తిని మార్చడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—బషీర్‌బాబాగారు మా ఉద్యోగంలో లేరు. ఇక్కడ ఉన్నది లోకనాధం. వారు డైరక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్. కారణాలు కూడ మనవి చేసినాను. కొద్దిమాసాలలో ఆయన రిటైర్ కాబోతున్నారు. ఈ మధ్యలో ఆయనను షిఫ్ట్ చేయడం అనవసరం.

మిష్టర్ స్పీకర్:—లోకనాధం బషీర్‌బాబాగారి శిష్యుడేమో?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రత్నసభాపతిగారు ఎవరి శిష్యులో.

శ్రీ బి. రత్నభభాపతి:—తమరి శిష్యులు మాత్రం కాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది కాకూడదని మా కోరిక.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:—ఇప్పుడు డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ యిన్‌స్ట్రక్షన్ యిటువంటి టెక్నికల్ పోస్టులు ఉన్నాయి. అక్కడ ఎవరినైనా జాయింట్ డైరక్టర్‌ను ప్రమోట్ చేస్తే బాగా ఉంటుంది. గాని ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ను వేసి జనరల్‌గా వాళ్ళ అకౌంట్ తీసుకోవడం బాగా లేదు, అది ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అది లేదు. ఇవన్నీ కాడర్ పోస్ట్సు, కాడర్ ఉద్యోగస్థులు కావాలి. ఎక్కడైనా జాయింట్ డైరక్టర్‌ను ప్రమోట్ చేయడానికి అవకాశం ఉంటే అది మామూలుగా చూస్తూనే ఉంటాము.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి:—పెన్సిలిన్ యింజక్షన్ మాదిరి యున్నది. ఐ.ఎ.ఎస్. వారికే యివ్వడమా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఐ.ఎ.ఎస్. ఉంటే ఫరవాలేదు.

శ్రీ జి. శివయ్య:—మెడికల్ దానిలో పెన్సిలిన్ యింజక్షన్ సర్వరోగ నివారిని అంటున్నారు. అట్లాగే ఏ డిపార్టుమెంట్ అయినాసరే ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ స్యూట్ అవుతారని అభిప్రాయమా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అన్నిటికి కాదు. డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీస్ ఉన్నారు. ఆయన ఐ.ఎ.ఎస్. కాదు. డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఉన్నాడు. ఒక ఆయన ఐ.ఎ.ఎస్. అసలు రెగ్యులర్‌గా అగ్రికల్చర్‌కు సంబంధించి చూచేటటువంటి ఉద్యోగం అంతా డిపార్టుమెంట్ మాన్ ఎవరో ఉన్నారు. ఇవన్నీ పరిస్థితులు గమనించి చేయవలసి వుంటుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ముఖ్యమంత్రిగారు చెపుతూ కొన్ని రోజులే ఉన్నది రిటైర్‌మెంట్ గురించి అని అన్నారు. సెంటర్‌కు ప్రపోజల్స్ ఉన్నాయా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రిటైర్ అవుతున్నారు కాబట్టి సెంటర్‌కు వారిని తీసుకోరేమో? వేరేవిధంగా పోతాను అంటే నాకేమి ఆక్షేపణ లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ పరిపాలన నైపుణ్యత కలిగిన వారు కావచ్చు. అటువంటివారు ఉన్నారు. సందేహంలేదు. కాని సాంకేతిక సందర్భాలలో కూడ, పరిశ్రమల నిర్వహణ విషయాలలో లేక విద్యావిషయక సంస్థల నిర్వహణలో, యింకా యితర సాంకేతిక సందర్భమైన విషయాలలో ఐ.ఎ.ఎస్, ఆఫీసర్స్‌ను పెట్టి మనం సంతృప్తిపడితే వచ్చిన ఫలితాలు రెవ్యూ చేసినట్లయితే అవి అభివృద్ధికావడంలేదని ఋజువు అవుతున్నది. కాబట్టి ఈ అనుభవాన్ని గుర్తు ఉంచుకొని అవసరమైన సవరణలు చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అంతా వారే తగుదురు అని చెప్పడానికి వీలులేదు. వారు తగరు అని చెప్పడానికి వీలులేదు. మనం పరిస్థితులను చూచుకొని మనకు ఉన్నటువంటి శక్తినిబట్టి చూచుకోవాలి.

శ్రీ కె. ప్రభాకరరావు:—ఐ.ఎ ఎస్. ఆఫీసర్స్‌ను డిస్ట్రిక్టు హెడ్స్‌గా వేసినప్పుడు సాధారణంగా మూడు సంవత్సరాలు ఉంచాలని అంటున్నారు. కాని అమాత్యశేఖరులకు అనుగ్రహం వున్నట్లయితే 6 సంవత్సరాలు ఉంచుతున్నారు. వారికి ఆగ్రహం వచ్చినట్లయితే 6 నెలలలో పంపించేస్తున్నారు ఈ ఆఫీసర్ సక్రమంగా పనిచేస్తున్నాడు. వారిని మూడు సంవత్సరాలు ఉంచండి అంటే నొ నొ అని త్రోసిపారేస్తున్నారు. అందుచేత అడ్మినిస్ట్రేటివ్ కన్‌వీనియన్స్ అనేమాటకు కరెక్టు డెఫినిషన్ వ్రాయిస్తే బాగా ఉంటుంది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—అడ్మిస్ట్రేటివ్ కన్‌వీనియన్స్ అంటే పరిపాలనా సౌలభ్యము.

శ్రీ పి. సుబ్బయ్య:—పరిపాలనా సౌలభ్యం అంటే మంత్రిగారి యిష్టం అన్న మాట. అంతకంటె ఏమి లేదు. గుంటూరు కలెక్టరు వున్నారు. 5 సంవత్సరాలు అక్కడ వున్నారు. ఒంగోలు కలెక్టరుగారు సంవత్సరం కూడ లేరు. ఇది అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ అంటే మంత్రిగారి యిష్టంగాక యింకేమిటో శెలవిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి:— ముఖ్యమంత్రిగారి యిష్టం కూడ దీనిలో యిమిడి యున్నది. కేవలం అదే కాదు అట్లా అనుకోడానికి లేదు. యెవరు యెక్కడ చేస్తున్నారు, బాగా చేస్తున్నారా లేదా? ఏమైనా కంప్లయింట్స్ వున్నాయా లేదా? గౌరవసభ్యులకు వారి యెడల ఏమి అభిప్రాయం యున్నది, ఏమి అభిప్రాయంలేదు. వారి సహకారం బాగా తీసుకుంటున్నారా లేదా? వారిని డెవలప్‌మెంట్‌లో బాగా యిముడుస్తున్నారా లేదా? అనేక విషయాలు వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—బాగా చేస్తున్నవాళ్ళనే తీసివేస్తున్నారు.

శ్రీ కె. అంజినిరెడ్డి:—అదర్ స్టేట్స్‌నుంచి వచ్చే ఐ ఎ.ఎస్. ఆఫీసర్స్ సెంటర్ అలాట్ చేసినటువంటి వారిని తీసుకొనేటప్పుడు తెలుగుభాష పూర్తిగా రాకపోవడంవల్ల పరిపాలనా సౌలభ్యానికి యిబ్బంది కలుగుతూ యున్నది. వారిని రెస్పాన్సిబిల్ పోస్టులో వేసినప్పుడు ప్రజలతో సంబంధం లేకుండా మిస్‌గైడ్ కావడానికి అవకాశం వున్నది. పూర్తి తెలుగు వచ్చేంతవరకు వారిని అటువంటి పోస్టులో పెట్టకుండా చూస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి;—ఐ ఎ ఎస్ పరీక్షలు కుర్రవాడు పాస్ అయిన తరువాత అలాట్‌మెంట్ అంతా సెంట్రల్ గవర్నమెంటు చేస్తుంది. వారికి ఏవో పద్ధతులు ఉన్నాయి. ఆ నిబంధనల ప్రకారం అనేక రాష్ట్రాలకు డివైడ్ చేస్తారు. నిజమే. వచ్చిన తరువాత కొద్దికాలం యిబ్బంది ఉంటుంది. తెలుగు నేర్చుకోడానికి. వాళ్ళు తెలుగు నేర్చుకుంటూనే ఉన్నారు.

SELECTION TO I, A. S. CADRE FROM THE R. D. Os.

523—

*126 Q.—Sri Buragadda Niranjana Rao:—Will Hon. the Chief Minister be pleased to state :

(a) what is the percentage of selection to I. A. S. Cadre from the Revenue Divisional Officers ; and

(b) what is the percentage fixed for other Departments to the I. A. S. Cadre ?

Sri K. Brahmananda Reddy.

(a) & (b) : 25% of the senior posts under the State Government and Central Deputation Reserve in the I. A. S. Cadre of Andhra Pradesh, shall be filled by promotion or selection to the I. A. S. Cadre. Out of the above quota, 85% is to filled by promotion from State Civil Service Officers and the remaining 15% of the posts may be filled by selection or other officers not belonging to State Civil Service.

శ్రీ బి. నిరంజనరావు : – ఇతర డిపార్టుమెంట్సునుండి మాకు యీ ఐఏయస్ కాడ్రకు రిక్రూట్‌మెంట్ చేయడంలేదని గ్రీవన్స్ వున్నదా ? అట్లా ప్రభుత్వానికి రీప్రజెంట్ చేసుకొన్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఉన్నది. అయినప్పటికి, ఇప్పుడు చెప్పినట్లుగా 15% వారికి వున్నది. 85% స్టేట్ సివిల్ సర్వీస్ నుండి ప్రమోషన్ వున్నది. ఆ 15% మాత్రం యితర డిపార్టుమెంట్స్ కు వున్నది. అయితే యిదిచాలదు అనడం మనకు తెలుసు. నేనుకూడా మనరాష్ట్రంతరపున యీ ప్రమోషన్స్ 25% నుండి ఎక్కువ చేయాలని 40% అయినా చేయాలని కోరడం కొంతమంది ముఖ్యమంత్రులు 50% వుండాలని, కొంతమంది 33 1/3 వుండాలని నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో చెప్పడం జరిగింది. అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్సుకమిటీ 40% చేయాలని అన్నారు. దానిని మేము బలపరచాము.

ANDHRA SCIENTIFIC COMPANY AT MACHILIPATNAM

524—

*891 Q.—Sri Poola Subbaiah :—Will Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Andhra Scientific Company at Machilipatnam was taken over by the Government of India ; and

(b) if so, whether the state Government have accepted the conditions imposed by the Central Government ?

Sri K Brahmananda Reddy.

(a) No, Sir. Government of India are yet to take a decision.

(b) Does not arise.

శ్రీ పి. సుబ్బయ్య :—దినేష్‌సింగ్‌గారు మంత్రిగా వుండగా దీనిని మేము తప్పకుండా తీసుకుంటాము, ఈ స్టేట్‌లో దీనిని నడిపే ఎజన్సీ కావాలి అనిచెప్పారు. ఆఎజన్సీని మన రాష్ట్రప్రభుత్వం కల్పించలేకపోయిందా ? కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎజన్సీ క్రియేట్ చేయలేకపోవడానికి గల కారణమేమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మేము కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా సిఫార్సు చేశాము ఇదిచాలా ముఖ్యమైనఇండస్ట్రి. చాలావుపయోగకరమైన ఇండస్ట్రి బాగారిచెర్చి జరుగుతున్నది. డిఫెన్స్‌కు ఉపయోగపడే ఇండస్ట్రి కాబట్టి మీరు దీనిని తప్పకుండా తీసుకోవాలి అనిమేము సిఫార్సు చేసిన సంగతి గౌరవసభ్యులకు తెలుసు. తరువాత గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా వారు ఒక కమిటీని యీ కంపెని యొక్క డిటయిల్స్‌లోకి పోవలసిందిగా అపాయింట్ చేశారు '70 సెప్టెంబర్‌లో ఆ కమిటీ తమ రిపోర్టు సబ్‌మిట్ చేశారు. Ministry of Defence, Government of India యీ recommendations ను ఆలోచించి Industrial Development Ministry కి దీనిని control and direct management of the company acquire చేయవలసినదిగా రేఫర్‌చేయడం వారుఒక full and complete investigation into the consideration of the case చేయమని ఒక కమిటీని నియమించారు. మన electricity Board chairman

A. Krishnamurthy Chairman, A.S. భండారి, ఫైనాన్షియల్ ఎడ్వయిజర్ వి. సుబ్రమణ్యం మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ యిన్‌స్ట్రుమెంట్స్ లిమిటెడ్, జాదవపూర్, కలకత్తా వీరినివేశారు. వీరియొక్క డిసిషన్ యింకా రావాలి. మళ్ళీమేము యీ మ్యాటరును Pursue చేశాము నేను జనవరిలో వారికి ఉత్తరం వ్రాసాను ఈ నెలలోకూడా మళ్ళీ వారికి యీ రిమైండర్ చేసినఉత్తరం వ్రాశాను నేను ఎప్పుడు ఢిల్లీకి పోయినా This is one of the items on which I speak to the ministers concerned.

Mr. Speaker :—Questions and answers are over.

శ్రీ బి. నిరంజనరావు :—కేంద్రప్రభుత్వానికి మన ప్రభుత్వం దీనిని తీసుకోవాలనే విషయంలో ఏ వయినా నిర్దుష్టమైన సూచనలుచెనిందా ?

Sri K. Brahmananda Reddy :—We are asking that it should be taken up by the Government of India either by the Ministry of Defence or the Ministry of Industrial Development, Then only it will have a great future.

ANNOUNCEMENT RE : RELEASE OF SRI C JANGA REDDY

Mr. Speaker :—I am to announce to the House that Srī C. Janga Reddi. M. L. A. was released from the jail at Delhi on 6-8-1971.

BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—There is one Call Attention Notice of Srī Satyanarayanaraju.

Sri C.V.K. Rao :—I have given a notice.

Mr. Speaker :—It will be taken up tomorrow. Notice was sent to the concerned Minister. Shrimati J. Iswari Bai also has given notice. It is just now received at 9-10 A.M. I sent it to the concerned Minister. It will be taken up to-morrow.

(Interruption)

Because she had given a notice at 9-10 A.M. I said that it will be taken up to.morrow. In the meanwhile I sent it to the concerned Minister so that he would come prepared and in a position to make a statement.

Shri Konda Lakshman Bapuji ;—I raise a point of order. Smt. Iswari Bai gave notice half an hour earlier to raise it on the floor of the House. Therefore it is not in order to postpone it for tomorrow. She has a right to raise and after raising the issue, if at all Minister wants time on the floor of the Assembly, he must say and the Speaker may allow. Raising of the question on the floor of the House must be allowed when it is in perfect order.

Mr Speaker :—It is in conformity with the procedure laid down under the Rules The Speaker cannot allow it to be raised now according to the rules. She must have given half an hour before the commencement of the p.oceeedings of the day. She gave notice at 9–20 A. M. not half-an-hour before.

Shri Konda Lakshman Bapuji :—Proceedings means actually the Zero hour time.

Mr. Speaker :—No. Before the commencement of the proceedings for the day i. e., 8–30 A.M.

Shri Konda Lakshman Bapuji :—I don't think that it is the condition as you yesterday said. Half-an hour before the time of the Zero hour. Zero hours tarted at about 10 minutes to 10'o Clock. We understood that way i. e., half an hour before the time of the Zero hour.

Mr. Speaker :—Let me read the rule for your benefit.

The Rules reads as follows :

"No matter, however important and urgent may be, shall be raised by any Member, without having given atleast half-an hour's notice to the Speaker before the commencement of the sitting for the day......"

శ్రీ సి. వి. కె. రావు:— (కాకినాడ) నామనవి వినండి, తమరు ఒక్కొక్క సారి రిలాక్స్ చేస్తున్నారు.

Mr. Speaker :— You might say that I have yesterday relaxed the rule. Even yesterday I did not want to allow when that lady has given notice about the discuss on on Telangana issue before the House. It is not so, now there is no question of relaxing.

శ్రీ సి. వి. కె. రావు:— మీరు రిలాక్స్ చేయ్యడం మంచిదే, కాదనడంలేదు. Some of us are groaning under difficulties ఆ విషయం మీరు అర్థం జేసుకుంటే బాగుంటుంది. కాని, దీనిని ఏవిధంగా మేము మీకు అర్థంచేయగలమో నాకు అర్థంకావడం లేదు,

మిస్టర్ స్పీకర్:— మీరు అర్థంజేసుకోవలసింది స్పీకర్ గారిని ఒక్కరినే. కాని నేను........

శ్రీ సి. వి. కె. రావు:— మీ చేతుల్లో చాలా ఆయుదాలు వున్నాయి.

Mr. Spcaker :— You have given notice of breach of privilege Against Mr. Anguraj.

Sri C. V. K. Rao :— I don't know why you are specifically mentioning.

Mr. Speaker :— This is a very serious allegation, against a member. I will consider it and say whether it should be allowed or not or whether it should be sent to the Privileges Committee or not.

CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

RE-ABANDONING OF 19TH DISTRIBUTORY OF THE NAGARJUNASAGAR LEFT BANK CANAL

Sri P. Subbayya :— The statement may be made by Minister for Irrigation.

నీటిపారుదల శాఖా మంత్రి (శ్రీ ఎస్. సిద్ధారెడ్డి):— 19వ డిస్ట్రిబ్యూటరీ ఉంది. ఎబాండన్ చేయడంలేదు.

BUSINESS OF THE HOUSE

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :— Sir, a matter given notice of by Sri Badri Vishal Pitti was to have come in the House today before the Call Attention Motion was taken up. I was about to make a statement about that.

Mr. Speaker : — I think it is about non-payment of salaries ; he has given notice yesterday.

Sri P. V. Narasimha Rao :— I am prepared to make the statement. I want to know whether it is coming up or not.

Mr. Speaker :— The Member (Sri Badri Vishal Pitti) is not in the House. We will take it up tomorrow.

Sri P. V, Narasimha Rao :— Not tomorrow, Sir. I have got work in the Council. On the next day when I am having questions, we can take it up.

Mr. Speaker :—.

(To Mr. C. V. K. Rao) I will look into the matter.

(Mr. Deputy Speaker in the Chair)

THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1971-72

GENERAL DISCUSSION

ఆర్థికశాఖమంత్రి (శ్రీ కె. విజయభాస్కరరెడ్డి):— అధ్యక్షా, ఆరు రోజులు జరిగిన ఈ చర్చలో గౌరవ సభ్యులు చాలామంది పాల్గొనడం జరిగింది. మన శాసన సభ రూల్సును మార్చుకొని మరొక రోజు ఎక్కువ అవకాశం ఇచ్చినప్పటికి చాలా మంది సభ్యులకు అవకాశం దొరకలేదని బాధపడిన విషయం తమకు తెలుసును. ఏమైనా సాధ్యమైనంతవరకు గౌరవ సభ్యులు చెప్పిన విషయాలపై సమాధానాలు తెప్పించాలని ప్రయత్నం చేయడం

జరిగింది. ఈ సంవత్సరంలో బడ్జెటు ఉపన్యాసానికి సంబంధించినంతవరకు ఒక క్రొత్త విధానాన్ని అవలంబించడం జరిగిన విషయం తెలిసినదే. ఇదివరలో బడ్జెటు ఉపన్యాసాలలో ఒక హెడింగ్ కూడా మార్చే విధానం లేదు. అందువల్ల ఒక ఫంక్షనల్ బడ్జెటు ప్రవేశ పెట్టడం ప్రభుత్వం అలవాటు చేయాలని సభ్యులు సలహా ఇస్తూవచ్చారు. నేను గత సంవత్సరం మాట్లాడినప్పుడు ఈ విధానంలో మార్పుచేసి ఫంక్షనల్ బడ్జెటు స్వరూపం మీ ముందు పెడతాను అని చెప్పాను. అదే ఉద్దేశంతో ఈ నాడు ప్రభుత్వం అనుసరించే విధానాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెటును సభవారికి నివేదించడం జరిగింది. చాలామంది సభ్యులు, మాపార్టి వారు అటుప్రైపున్న వారు కూడా, ఈవిధానాన్ని హర్షించారు. ప్రత్యేకంగా నాతో మాట్లాడినప్పుడు కూడా చాలామంది ఈ విషయాన్ని హర్షించారు. సభా వేదికపై గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఇది ఒక ఎలక్షన్ మేనిఫెస్టో, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన వుపన్యాసమని చాలామంది ప్రతిపక్షంలోని గౌరవ సభ్యులు చెప్పడం విన్నాము. రానున్న ఎన్నికలను గురించి చెప్పవలసిన అవసరం మాకులేదు. గత ఎన్నికలలో....

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— మీకే వుంది, మాకు లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— గత ఎన్నికలలో కొద్ది సంవత్సరాలుగా ఈ సంస్థ చేస్తున్న పనులు గురించి కాని చేయనున్న పనులు గురించి కాని చెప్పినందువల్ల ప్రజానీకం ఏ వైపు మొగ్గింది తెలియని విషయం కాదు. మొన్న జరిగిన మధ్యంతర ఎన్నికలు మా విధానానికి ఎంత బలం ఇచ్చింది తెలియనిదికాదు. అటువంటి బలం ఇచ్చినప్పుడు మేము చెప్పిన కార్యక్రమాలను చేసి చూపడం మావిధి. అందువల్ల చెప్పిచేయగలిగిన స్థోమత కలిగిన పార్టి కార్యక్రమాలు చెప్పి చేసిన తరువాత వచ్చే ఎన్నికలను గురించి ఆలోచించవలసిని అవసరం లేదు. బహుశా మొన్న ఎన్నికల ఫలితాలు చూసిన తరువాత వచ్చే ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉంటాయో తెలిసిన సభ్యులు ఆ ఎన్నికలను దృష్టిలో పెటుకుని చెప్పిన మాటలు తప్ప వేరేంకాదు. వారుకూడా ఈ విధానాన్ని హర్షిస్తారని నేను అనుకుంటాను. గత 20 సంవత్సరాలుగా పెద్దపెద్ద కార్యక్రమాలు సాధించింది ప్రభుత్వం. ఈ నాటి పరిస్థితులలో ఇంకా తీవ్రతరంగా కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం గురించి గత రెండు సంవత్సరాలుగా చూస్తున్నాము. అదే విధానం దృష్టిలో ఉంచుకుని గత ఒకటి రెండు సంవత్సరాలుగా పెద్దమార్పులు తేవడం జరుగుతోంది. చేయనున్న కార్యక్రమాలు అదేదృష్టితో చెప్పడం జరిగింది. సామ్యవాదం గురించి ఈ నాడు క్రొత్తగా మేము చెప్పేదేమీ లేదు. మొదటినుంచి మాపార్టి విధానం అందరికి తెలిసినదే.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— మీ సామ్యవాదానికి అర్థం ఏమి చెబుతారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మీ సామ్యవాదానికి మా సామ్యవాదానికి భేదం ఉన్నవిషయం అందరికి తెలుసు. ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేని సామ్యవాదం కాదు మాది. ప్రజలచేత ఎన్నుకొబడిన ప్రభుత్వాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే ప్రభుత్వం మాది, అదే మాపార్టి ఆశయం. ఈ వాదన మేమూ విన్నాము. 1952 నుంచి ఏ పరిస్థితులలో ఉన్నారో ప్రజలు ఏ విధంగా మా కార్యకలాపాలు హర్షించారో అందరికి తెలుసు. సామ్యవాదం అంతరార్థం తెలకోకుండా పోతే ప్రజల అభిప్రాయాలు తెలుసుకోలేకపోతే మనం చేసేది లేదు. చెప్పిన మాటలు కార్యరూపంలో జేయాలనే ఈ నాగ-

క్రమం జేపట్టాము. గత రెండు సంవత్సరాలుగా చూడండి. ఈ వ్యత్యాసాలు తగ్గించ డానికి సంఘంలో అట్టడుగున ఉండేవారికి సహాయం జేసి పైకిలాగడానికి ప్రభుత్వం జేసిన కార్యక్రమాలు ఈ వేదికనుంచి ఎన్నో సార్లు చెప్పడం జరిగింది 27 లక్షల ఎకరాలు పేద ప్రజానీకానికి పంచలేదంటారా? 1967 నుంచి క్రాష్‌ప్రోగ్రాం పెట్టి పది లక్షల ఎక రాలు పంచలేదంటారా?

శ్రీమతి జె. ఈశ్వరీభాయి:— పంచలేదనే నేను అంటాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ఈ యధార్థాన్ని కాదనలేరు. అక్కడక్కడ కొన్ని ఇబ్బందులున్న మాట వాస్తవమే. పట్టాలు ఇచ్చిన చోట భూమి చూపించలేదని వార్తలు రావడం, వాటిపై చర్య తీసుకోవాలని ఆలోచించడం జరుగుతోంది. హరిజనుల ఇండ్లస్థలాలు గురించి రెండింతలు పెరగలేదా? 1959 నుంచి 75 లక్షలయితే ఇప్పుడు 150 లక్షలు చేయలేదా? గిరిజనులకు కూడా చెప్పుకోతగినంత జరుగలేదా? గిరిజన కార్పొరేషను పెద్ద ఎత్తున కార్యక్రమాలు జేపట్టి గత సంవత్సరం 25 లక్షలతో రొటేటింగ్ ఫండు పెట్టి షార్ట్‌టరం, మీడుయంటరం, లాంగ్‌టరం లోన్సు ఇవ్వడం లేదా? లాండ్ మార్టుగేజ్ బాంకులద్వారా మీడియము టరము లోన్సు ఇవ్వడానికి పూచీ ఇవ్వలెదా? రిజర్వు బాంకు వారిని తీసుకువచ్చి అదనంగా 15 లక్షలు ఈ సంవత్సరం కలుపుకొని మొత్తము 45 లక్షల వరకు ఇవ్వడానికి ఏర్పాటు చేయలెదా? ఆదేవిధంగా ఫారెస్టు ప్రొడ్యూస్‌కు సరియైన ధర లేకుండా మధ్య దళారీలు తీసుకునే విధానాన్ని మార్చి కార్పొరేషను బాగా ఎఫెక్టివ్‌గా పని జేసి న్యాయమైన ధర ఇచ్చినప్పుడు వచ్చే నష్టాన్ని ప్రభుత్వం ఇస్తుందని చెప్పి వారికి ఆర్థి కంగా అభివృద్ధి చెందే అవకాశం కలిగించలేదా? చెప్పిచేయకుండా పోయిన విషయాలు కావు. గత సంవత్సరం చెప్పిన విషయాలన్నీ అమలుజేసాము. ఈ సంవత్సరం చెప్పినవి కూడా అమలు జేస్తాం. ఏల్. ఐ. సి. నుంచి పదికోట్లు అప్పుకె తీసుకొని హరి జనులకు గిరిజనులకు ఇండ్లు కట్టడానికి హౌసింగ్ కార్పొరేషను ఏర్పాటు చేసే ప్రయత్నం తొందరలోనే పూర్తి అవుతుంది ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని చెప్పవలసిన అవసరం లేదు. ఆ విధమైన భావం ఉండడము న్యాయము కాదని వినయపూర్వకముగా కోరు తున్నాను. అదే విధముగా అధ్యక్షా. లాండ్ రిఫారమ్సు గురించి గౌరవసభ్యులందరికీ తెలుసును. మనము యింతకుముందున్న చట్టాన్ని టెనెన్సీ బిల్లును గాని సీలింగు బిల్లును గాని అమెండు చేయలేదా? ఎగ్జెమ్షన్సు ఉన్నవాటిని తగ్గించలేదా? కష్టపడి పనిచేసే రైతు లకు కావలసిన వాటిని హెచ్చించడానికి ఈ సభ........

శ్రీ పి. సుబ్బయ్య:— సీలింగు బిల్లు ఉపసంహరించుకున్నారు కాదా?

Sri K. Vijayabhaskara Reddy :— You can ask me later on and I shall tell you......

Mr. Deputy Speaker :— The interruptions will detract him.

Sri K. Vijayabhaskara Reddy :— The exemptions were withdrawn

శ్రీ పి. సుబ్బయ్య :— ఇప్పుడు కేంద్రము సూచించిన భూసంస్కరణలైనా చేయకుండా చెప్పేమాటలు చూస్తేవిడ్డూరంగా ఉన్నాయి.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ప్రజలు కూడా వారు చెప్పే విడ్డూరపు మాటలు విని జవాబు యిస్తూంటారు.

శ్రీ పి. సుబ్బయ్య :— వారికి కూడా యిస్తారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— 25 సంవత్సరాలు యిచ్చారు. ఇకముందు కూడా అదే విధముగా యిస్తారు. అది కాదు ప్రశ్న. ఈ సంవత్సరము సీలింగు బిల్లులో ఎగ్జెంప్షన్సు యివ్వబడినవి విత్‌డ్రా చేసి అదనంగా పోలంలేనివారికి యిచ్చే ప్రయత్నము చేయలేదా? దానికి ప్రయారిటీ యిచ్చి వెంటనే స్వాధీనం చేసుకుని పొలం వారికి యివ్వాలని చెబుతున్నాం. పొలము యిచ్చినవారికి అప్పులు యిప్పించదానికి ప్రయత్నం జరుగుతున్నది. అప్పులు ఇచ్చే ప్రయత్నములో రాష్ట్రములోని. మొట్టమొదటిగా ఏ రాష్ట్రములోనూ లేని విధముగా కోఆపరేటివ్ చట్టాన్ని సవరించి నూటికి 80 భాగము స్టేట్లు బ్యాంక్సు ద్వారా బీదవారికి ఒక ఫ్యామిలీ హోల్డింగ్ కంటె తక్కువ ఉన్నవారికి యివ్వాలనే ఉద్యేశ్యము లేదా? అధి అమలు పరచడానికి ప్రయత్నాలు జరగడం లేదా? అదీ కాకుండా నిన్న మొన్న బ్యాంకర్సును పిలిపించి గౌరవసభ్యులను ప్రతిపక్ష సభ్యులను మా పక్ష సభ్యులను పిలిచి మాట్లాడడము జరిగింది. భూములు లేనివారికి భూమిలిచ్చినవారికి అప్పులు ఇచ్చే విధానంలో ఖచ్చితంగా పాల్గొన వలసినదని ఇది మాపార్టి విధానమని ముఖ్యమంత్రిగారు చెప్పినప్పుడు ఒప్పుకోలేదా? ఒకవేళ ఆశించినంత పెద్ద ఎత్తున జరగక పోయినా కార్యక్రమం పెద్ద ఎత్తున జరిపించాలనే ప్రయత్నం జరుగుతోంది. దానికి రిజర్వుబ్యాంక్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాను సారం కొంత రిడంప్షన్ ఫండ్ పెట్టారు. చిన్నవారికి అప్పులు యిస్తే నష్టము వస్తే శూరిటీ నిలబడి రిజర్వ్ బ్యాంక్‌ను యిన్‌వాల్వ్ జేసి యిప్పించ డానికి ప్రయత్నము జరుగుతున్నది.

శ్రీ సి. వి. కె. రావు:— ప్రతిపక్షాలను పిలిపించి ఆడిగాము అన్నారు. మరి అది ఎప్పుడు జేశారో ఎవరిని పిలిపించారో?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— పార్టినాయకులను శ్రద్ధతీసుకున్న గౌరవసభ్యులను పిలవడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు:— నాయకులను పిలవవద్దనను. కాని డిస్కషను చేసి పాల్గొనే వారిని అహ్వానిస్తే అరిగిపోతారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— తమరు స్వపక్షం అనుకుంటున్నారా?

శ్రీ సి. వి. కె. రావు: - వీలయితే స్వపక్షం కాకపోతే పరపక్షం.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ఇవి జరుగుతున్న సంగతులు. బడ్జెటులో చెప్పిన సంగతులు అవే చేసిన కార్యాలు, గత సంవత్సరం జేసిన కార్యాలు జేసి చూపించిన కార్యాలు యికముందు పెద్ద ఎత్తున చేస్తున్నామని చెప్పడం కంటె వేరే ఉద్దేశ్యము కాదు. ఎలక్షను ఉద్దేశ్యం కాదు. అధ్యక్షా, గౌరవసభ్యులు నేను బడ్జెటు నివేదికను ప్రవేశపెట్టినప్పుడు కొన్నింటిని హర్షించారు. అంతకుముందు ఎన్. జీ. ఓస్ స్ట్రయికు పీరియడులో జీతాలు యిచ్చినందుకు ఎలక్ట్రిసిటీ రేట్సు తగ్గించి నందుకు అన్నిపక్షాలవారు హర్షించారు. ఎన్. జీ. ఓల గురించి ప్రభుత్వానికి

ఎన్.జీ.ఓస్‌కు గల సంబంధాలను గురించి గౌరవసభ్యులకు తెలియనిది కాదు. ఏదో కొందరు పెడదారిని పట్టించడానికి ప్రయత్నం చేసినా మామూలుకు రావడం, వారు మేము చూపిన జెన్సురును అప్రీషియేటు చేసి మేము తలపెట్టిన చిన్న చిన్నవారికి సహాయంచేసే కార్యక్రమాలకు బాగా సహాయం చేయవలసినదిగా కూడా చెప్పడం జరిగింది. తెలంగాణాకు ఆంధ్రకు ప్రత్యేకముగా లెక్కలు చూపించమని ప్రెసిడెంటుగారి ఆదేశానుసారంగా గత వోట్ అన్ ఆకౌంట్‌నుంచి యీనాటివరకు అదే విధానాన్ని అవలంబిస్తున్నాం. ఇందులో గౌరవసభ్యులు శ్రీ నరసింగరావుగారు కొన్ని అనుమానాలు లేవదీశారు. దానికి యిది ఉందా, దీని సర్‌ప్లస్ యెంత అని అనడం జరుగుతూనే ఉంది రెండు సంవత్సరాలుగా. కాని కేంద్రప్రభుత్వము భార్గవ కమిటీని వేయడం వారు చెప్పిన సూచనలను కేంద్రప్రభుత్వము ఒప్పుకోవడమే కాకుండా రాష్ట్రప్రభుత్వాన్నికూడా ఒప్పుకోమని చెప్పడము జరిగింది. దీనికి ఏదో నిధముగా ఒక హద్దు పెట్టి సమస్యలు తీర్చుకొనడానికి ప్రయత్నం చేయడానికి యిది ఉపయోగపడుతుంది. అదే విధముగా అక్కౌంట్సు ప్రెసిడెన్షియల్ ఆర్డరును దృష్టిలో పెట్టుకుని ఆ విధముగా విభజించడం జరిగింది. రెండు మూడు సూచనలు చేశారు. లోన్సు సర్వీసింగ్ గురించి సరిగా చెప్పలేదు, యిది తెలంగాణాకు నష్టం అవుతుందనే వాదన చెప్పారు. నాలుగు మూడు సూచనలు భార్గవా కమిటీవి తెలంగాణాకు నష్టం కావచ్చు, ఆంధ్రకు నష్టం కావచ్చు. నేను వినయపూర్వకంగా రీజియనల్ కమిటీవారిని కోరేది ఏమిటంటే ఒక తెలంగాణా గురించి ప్రత్యేకముగా ఆలోచన చేయడము న్యాయము కాదు. రాష్ట్రాన్నికూడా దృష్టిలో ఉంచుకుని ఏవయితే వ్యతిరేకంగా ఉన్నాయో తడివి అనుకూలంగా యితర ప్రాంతాలకు యిబ్బంది కలిగించే వాటిని మనం తడమకపోవడం మంచిది కాదు. సమగ్రదృష్టితో తీసుకుని అంత్యం చెసుకుని కలిసి వుండడానికి ప్రయత్నం చేయడము మంచిదని నా వినయపూర్వకమైన సలహా. కొత్తగూడెం గురించి వారికి బాధకలుగవచ్చు. అదే విధముగా నాగార్జునసాగర్ గురించి బాధపెట్టేటటువంటి ఐటెమ్సు భార్గవా కమిటీలో వున్నాయి అని తెలంగాణా ప్రతినిధులు గాని ఆంధ్ర ప్రతినిధులు గాని చెప్పారు. చెప్పిన తరువాత అది వచ్చింది, న్యాయము చేశారు. దానిని అనుసరించి సమస్య తీర్చుకోవడం మంచిది. ఇందులో కొన్ని సమస్యలు హెడ్స్ ఆఫ్ అక్కౌంట్స్ అన్నీ కూడా డివైడ్ జేయలేదు. ఇంకా కొన్ని లెక్కలు సరిగా చేయలేదని చెప్పారు. ఇందులో కొన్ని మా సూచనలు రీజియనల్ కమిటీవారికి చెప్పడము జరిగింది. వారు కూడా ప్రభుత్వానికి యింటెరిం రిపోర్టు పంపించారు. ప్రభుత్వము ఆలోచన చెస్తున్నది. ఏదయినా కూర్చుని మనం ఆలోచన జేసుకుని ఒక నిర్ణయానికి రావచ్చు. ప్రెసిడెన్షియల్ ఆర్డరులో ఒక విషయము వుంది. దాని ప్రకారం చెసుకోవచ్చు. డెట్ సర్వీస్ క్యాపిటల్ ఔట్‌లే మొత్తం ఆంధ్రకు, తెలంగాణాకు విభజించిన తరువాత మొత్తముపైన యింటరెస్టు కాల్‌క్యులేటు చేయడము అనేది కూడా యాన్యువల్ ఔట్‌లే పైన కాల్‌క్యులేటు చేయాలనే ఒక వాదన ఉంది. భార్గవ కమిటీ వర్కింగ్ పేపర్సు యాన్యువల్ క్యాపిటల్ ఔట్‌లే గురించి చెప్పారు. అదే విధానము అవలంబించాము కాని టోటల్ క్యాపిటల్ ఔట్‌లే యిన్ ది స్టేట్, డెట్ గురించి ఆలోచన చేయలేదు. వేస్ అండ్ మీన్స్ పొజిషన్ గురించి రిజర్వు బ్యాంక్‌వారు యింటరెస్టు గురించి ఓవర్‌డ్రాఫ్టు గురించి the Bhargava Committee has reported that during the period covered by the report, the deficit in Andh-a and the interest should be charged to the Revenue Account. In respect of the years when the deficit or surplus exists in both the areas, no

formula has been evolvd దీని గురించి బడ్జెటులో 2:1 నిష్పత్తి పెంటెటివ్‌గా పెట్టాం. సబ్‌కమిటీవారు ఆలోచన చేస్తున్నారు. రిపోర్టు వచ్చిన తరువాత మాట్లాడుకుని సెటిల్ చేసుకోవచ్చు. తరువాత రీజియన్ వైస్ స్టేటు (గ్రేడింగ్ ఆర్గనై జేషనుకు సెప రేటు హెడ్స్ చూపించలేదన్నారు. మనకు భార్గవ కమిటీ రికమెండేషన్సులో లేవు. రీజియనల్ కమిటీ మేము కూర్చుని ఆలోచన చేసుకోవచ్చు. గవర్నమెంట్ ఆఫ్ యిండియా వారి అభిప్రాయంకోసము మా సూచనలు చెప్పాము. అవన్నీ వచ్చిన తరువాత తక్కిన సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు. భార్గవ కమిటీని దృష్టిలో ఉంచుకుని చేయడం జరిగింది. కొన్ని విషయాలు రీజియనల్ కమిటీ ప్రభుత్వం కలిసి చేయవలసినవి వున్నాయి. ఈ సంవత్సరమే వోట్ ఆన్ అక్కౌంట్ ప్రవేశపెట్టినప్పుడు అక్కడక్కడ కొన్ని పొరపాట్లు ఉండవచ్చు. వారి సూచనలు తెలంగాణా రీజియనల్ కమిటీ భావాలను తెలిపి సమగ్రమైన అభివృద్ధికోరే ఉద్దేశ్యంతో జరుగుతున్నవి. అందువల్ల తొందరలోనే యివన్నీ కూడా పూర్తి అవుతాయని మా ఉద్దేశ్యం. తెలంగాణాకు సంబంధించి హైకోర్టు జడ్జిమెంట్సు 16 హైకోర్టు జడ్జిమెంట్సు గురించి వచ్చినా అమలులో పెట్టలేదు. ఆంధ్ర ఆఫీసర్సువేస్తే కేసులలో యింప్లిమెంటు చేశారు అనే వాదన వచ్చింది. ఈ వేదికమీదనే మొన్న గవర్నరు ఉపన్యాసంపైన ముఖ్యమంత్రిగారు హైపవరు కమిటీ ఏ విధముగా పని చేస్తున్నదో చెప్పారు. అప్పుడు మేము విచారించగా తెలిసినది జూలైలో రిట్ వేస్తే డిస్పోజ్ కాలేదు. **It is an interim order from the High Court that it should be implemented.** అవి కూడా యీ హైకోర్టు జడ్జిమెంటు ప్రకారం మరీ టెక్నికాలిటీస్‌కు పోయి నోటీసు యివ్వడమో చేయవలసిన ఫార్మాలిటీస్ వున్నాయి కాని వేరే వుద్దేశ్యం కాదు. నా దగ్గర స్టాటిస్టిక్స్ కూడా వున్నాయి. రానురాను ఉపన్యాసంలో చెప్పదలచుకున్నాను. వర్షాభావమువల్ల ఏర్పడిన పరిస్థితులు, రాష్ట్రాన్ని కలవరపెడుతున్న విషయము గౌరవసభ్యులద్వారా తెలియడమే కాకుండా ప్రభుత్వానికి కూడ తెలుసు. వెంటనే అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు యివ్వడము జరిగింది. కేంద్రప్రభుత్వానికి కూడ తెల్పడము జరిగింది. పెద్ద యెత్తున సహాయము అందించవలసి వుంటుందని చెప్పడము జరిగింది.

శ్రీ పూల సుబ్బయ్య:—ఆదేశాలు యివ్వడము జరిగింది అని ఈ మంత్రిగారు అంటున్నారు. ఇంతవరకు కలెక్టర్సునుంచి రిపోర్ట్సు రాలేదు. వారి రిపోర్టుకోసము చూస్తున్నట్లు రెవెన్యూ మినిష్టరుగారు చెప్పారు. కలెక్టరు రిపోర్టు వచ్చిన తరువాత కరువు గురించి చూడాలంటే కరువు అయిన తరువాత కార్యక్రమాలు జరుగుతాయి 28 మంత్రులు వున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్కజిల్లాకు వెళ్ళి స్వయముగా పరిస్థితులను గమనించి, ఇక్కడకు వచ్చి జరిగే విధంగా కార్యక్రమాలు తీసుకొంటారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— నేను ఈల్డు కావడము లేదు అధ్యక్షా, నేను చెప్పిన తరువాత సభ్యులు వారికి వున్న సందేహాలను గూర్చి అడగవచ్చును. ఈ విధానమును మార్చుకొనడము మంచిదని మనవి చేస్తున్నాను. ఇదే విధంగా చాల మంది సభ్యులు బడ్జెటులో మేము చెప్పిన విషయాలను గురించి కొన్ని అనుమానాలను వెలిబుచ్చారు.

(Mr. Speaker in the Chair)

వ్యవసాయరంగములో గాని, పశుగణాభివృద్ధిలో గాని, విద్యారంగములో గాని,

ఇర్రిగేషను శాఖలోగాని పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరుగుతున్న విషయాన్ని నివేదించాను. మిల్క్ ప్రాజక్టుకు సంబంధించి ఇక్కడ, ఆంధ్ర, రాయలసీమ 3 ప్రాంతాలలో పెద్ద యెత్తున కార్యక్రమము చేయడానికి ఈ సంవత్సరము పెడుతున్న కార్పొరేషను ఉపయోగ పడుతుందని ఆశిస్తున్నాను. ఇక ఇండస్ట్రీలు వెనుకపడ్డ ప్రాంతములో పెట్టకుండా 1,2 చోట్లలోనే కాన్‌సెన్‌ట్రేట్ చేస్తున్నారు, వాటిని డిస్‌పర్సల్ చెయవలసిన అవసరము వుందని చెప్పారు. వెనుకపడిన ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టేవారికి కొంత ప్రోత్సాహము యివ్వాలని యీ ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నది. ఈ మధ్య సెంట్రల్ సెక్టారులో వచ్చే ప్రాజక్టులు గాని, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను తరపున పెట్టే పరిశ్రమలు గాని, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ చేసే కార్యక్రమాలు గాని, రాష్ట్రవ్యాప్తముగా చేయడానికి ప్రయత్నము చేస్తున్నాము.

తెలుగును యూనివర్శిటీ స్థాయిలో ప్రవేశపెట్టినపుడు తెలుగులో చదువుకొన్న వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత యివ్వాలని, అది చేయకపోతే వుపయోగము లేదని ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది. ఏ విధముగా ప్రాధాన్యత యివ్వాలో ఆలోచనచేసి ఆదేశాలు యివ్వాలనే ప్రభుత్వము చూస్తున్నది. యూనివర్శిటీ గ్రాంట్సుకు సంబంధించినంతవరకు యూనివర్శిటీస్ ఆర్ స్టార్‌వ్డ్ అంటున్నారు. 3 యూవర్శిటీలను సమానముగానే చూడడము జరుగుతున్నది. పి.జి. సెంటర్స్‌కు ఆంధ్రలో 9 కోట్లు యిస్తే తెలంగాణాలోని పి.జి. సెంటర్లకు 7 కోట్లు యిచ్చారని టి.యస్. మూర్తిగారు చెప్పారు. ఆ యూనివర్శిటీ పి.జి సెంటర్స్ ఎంత కావాలని అడిగితే అంత యివ్వడము జరిగింది. బ్లాక్ గ్రాంట్సు 5 సం.లకు ఒకసారి ఒక కమిటీని ఏర్పాటుచేసి ఆ కమిటి చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకొని చేస్తూంటాము. రాష్ట్రాభివృద్ధికి వెనుకబడిన కులాలు, హరిజనులు, గిరిజనులు విషయమే కాకుండా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేసే వుద్దేశ్యముతో, వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేక చూపుచూడాలనే వుద్దేశ్యముతో గత సంవత్సరమునుంచి ప్రత్యేకముగా కేటాయించి డెవలప్ చేస్తున్నాము. వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికి కాని, గిరిజనుల అభివృద్ధికి కాని ఈ ప్రభుత్వము తీసుకొన్న చర్యలు యే ప్రభుత్వము తీసుకొన లేదని మనవిజేస్తున్నాను. అన్ని ప్రాంతాలలో ఖర్చుపెట్టే విధంగా ఖర్చుపెడితే వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధి సక్రమముగా జరగదు అనే వుద్దేశ్యముతో గత సంవత్సరమునుంచి వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికిగాను 10 కోట్లు వుంచి ఖర్చు పెడుతున్నాము. ఈ విధముగా మేము చేసే కార్యక్రమాలు మొత్తముమీద పెద్దగా లేకపోయినా దీనిలో ఒక ప్రిన్సిపుల్ ఇమిడి వుందని, వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చూపు అవసరమని కొత్త విధానమును ప్రవేశపెట్టడానికి ముందంజ వేశామని చెప్పడానికి గర్వపడుతున్నాను. వెనుకపడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకచూపు అవసరమనే అభిప్రాయముతోనే కేంద్ర ప్రభుత్వము కూడ ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినది. రూరల్‌వర్క్స్ ప్రోగ్రామ్ క్రింద మన రాష్ట్రములో పోయిన సంవత్సరము దాదాపు 2 కోట్లు రూపాయలు ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరము 4 కోట్లు ఖర్చు పెట్టాలని ప్రయత్నము చేస్తున్నాము. యీ విధంగా మారుతున్న పరిస్థితులలో చిన్న రైతులకు సహాయము చేయడానికి ఒక్కొక్క ప్రాంతములో 50 వేల కుటుంబాలకు కావలసిన అప్పు యివ్వడానికి స్కీము వుంది. శ్రీకాకుళం, నల్గొండ, కడప, విశాఖపట్టణము జిల్లాలలో అమలు చేయబడుతోంది. మహబూబ్‌నగర్, కర్నూలు, కడప, చిత్తూరుజిల్లాలు వున్నవి. ఒంగోలు, నల్గొండ ఇందులో

చేర్చాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడము జరిగింది. ఇక పరిశ్రమలలో ఆ ప్రాంతము వారినే చేర్చుకోవాలని కేంద్రప్రభుత్వానికి చెప్పడము జరుగుతోంది. సభ్యులు అదే వుద్దేశ్యముతో కొన్ని సూచనలు చేశారు. పరిశ్రమలలో రు. 500/లు లోపు జీతాలు వచ్చే క్రింది పోస్టులు అన్నీ మన ప్రాంతమువారికే వున్నవి. పై పోస్టులుకూడ మనకు రావాలని అంటున్నాము. పెర్సొనల్ ఆఫీసరును యీ రాష్ట్రమువారిని వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాము. వుద్యోకావకాశాలు కల్పించాలనే వుద్దేశ్యముతోనే యీ చర్యలు తీసుకొంటున్నాము. నేషనల్ సెక్టారులో ఇతర రాష్ట్రాలలో వుండే పరిశ్రమలలో కూడ పై స్థాయిలో వుండే పోస్టులలో మన రాష్ట్రమువారు వుండే అవకాశాలు కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాము. నిరుద్యోగ సమస్య చాల విపరీతమయిన సమస్యగా వుందని చాలమంది సభ్యులు చెప్పారు. దానికిగాను ఎన్ని కార్యక్రమాలు తీసుకొన్నా వెంటనే నివారణ అవుతుందో లేదో అనే భయము వుంది. పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్యను పోగొట్టడానికి కార్యక్రమాలు మన రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో చేయవలసిన అవసరము వుంది. రాష్ట్రస్థాయిలో కూడ కొన్ని కార్యక్రమాలను అమలుచేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వము కూడ యీ సంవత్సరము 85 కోట్లు కేటాయించి, చదువుకొన్న నిరుద్యోగులకు వుద్యోగాలు వసతి కల్పించాలనే చూస్తున్నారు. దానికి కావలసిన కార్యక్రమాలు చెస్తున్నారు. చదువుకొన్నవారికి వుద్యోగాలు యివ్వడములో రూరల్ ఎంప్లాయిమెంటు ప్రోగ్రామ్ అని 3 కోట్ల 15 లక్షలతో అమలు చెస్తున్నాము. జిల్లాకు 15 లక్షల చొప్పున పంచడము జరిగింది. దానివల్ల కొంత వుపయోగము జరుగుతుంది అనుకొంటున్నాను. బేక్‌వర్డు క్లాసెస్‌వారికి కూడ కార్పొరేషను ఏరియాలో స్థలాలు యివ్వాలని, ఇళ్ళు కేటాయించె వాటిలో వాటాలు యివ్వాలని చెప్పారు. హరిజనులకు యిచ్చె ఇళ్ళ స్థలాలలో 15 పెర్సంటు నుంచి 25 పెర్సంటువరకు బేక్‌వర్డు క్లాసెస్ వారికి యిచ్చె అవకాశము వుంది. స్కాలర్‌షిప్స్ యిచ్చెవాటిల్లో కూడ ఏమీ కేటాయించలేదని లచ్చన్నగారు చెప్పారు. అది వాస్తవము కాదు. ఈ సంవత్సరం బడ్జెటులో బ్యాక్‌వర్డుక్లాసెస్‌కు, ఇతర వాటికి కోటి రూపాయలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది అది తప్పకుండా వారికి ఉపయోగపడే అవకాశంవుంది. రూరల్ డ్రింకింగ్ వాటర్ కు ఈ సంవత్సరం మనం కేటాయించినదేగాకుండా యల్. ఐ. సి. నుంచి అప్పుతెచ్చి పెద్ద ఎత్తున కార్యక్రమం చేయాలనుకొంటున్నాము. L I C. వారు 70 లక్షలు ఇవ్వటానికి ఒప్పుకొన్నారు. అదివాలదు యింకా ఎక్కువతేవటానికి ప్రయత్నిస్తున్నాము. గోదావరి బ్యారేజ్ పని మొదలైంది ఈ సంవత్సరం ర్యాలి చిరాజ్ పైన కార్యక్రమం చేపట్టడం జరిగింది, అడ్వాన్సు బెటర్ మెంట్స్‌కు నోటిపై చేశారు. వసూలు జరుగుతున్నది. వసూళ్ళు అయిన తరువాత మిగిలిన కార్యక్రమంకూడా జరుగుతుంది. డ్రయినేజ్ సెస్సుకు సంబంధించి రైతులు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకొన్నా, కోర్టుకొట్టివేసినా, ఈ కార్యక్రమాన్ని జరపాలి, ఆపకూడదు అని చాలామంది సభ్యులుచెప్పారు. ఈ డ్రయినేజ్ సెస్ సెస్‌వేసేరోజు అన్నిపార్టీలవారిని సమావేశపరచి వారి అనుమతితో వేయడం జరిగింది. ఈ కార్యక్రమం చిన్నది కాదు, 45 కోట్లు పెద్ద కార్యక్రమం. ఎన్ని యిబ్బందులున్నా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చే బడితే రైతులు కోర్టుకువెళ్ళి స్టే తెచ్చుకోవడం న్యాయంకాదు, వెంటనే వారు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమాన్ని చురుగ్గా జరపటానికి రైతులు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :— డ్రయినేజ్ సెస్ వేయటానికి అందరు ఆమోదించారని చెప్పారు. మేము ఆమోదించలేదు.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—బెజవాడలో అన్ని పార్టీలవారుతో సమావేశం జరిపాము. మీరు లేరేమో.

శ్రీ బి. నిరంజనరావు :—నేనురాలేదు. ఆమోదించలేదు.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :— పోనిండి ఇక నిజాంసాగర్‌కు గత సంవత్సరం తెలంగాణా డెవలప్‌మెంట్ ఫండ్ నుండి 17 లక్షలు ఖర్చుపెట్టటం జరిగింది. అక్కడ ఎడ్వాన్స్ బెటర్‌మెంట్ వసూలు చేస్తున్నారు. అక్కడ వసూలు చేసే డబ్బు అక్కడే ఖర్చుపెడతామని హామీ ఇవ్వాలని మదన్‌మోహన్‌గారు చెప్పారు. ఏకార్యక్రమానికి అయితే బెటర్‌మెంట్ ఎడ్వాన్స్ వసూలు చేస్తామో, తప్పకుండా ఆ కార్యక్రమానికే కేటాయించటం జరుగుతుంది

ఇక ఎక్సైజుకు సంబంధించిన ఆక్షన్ గురించి కొందరు సభ్యులు ఇదివరకువున్న విధానం మార్చారు అనిచెప్పారు.

ఒక గౌ. సభ్యుడు :—నిజాంసాగర్‌కు సంబంధించి ఓటు ఆన్ అక్కౌంట్‌లో 3 కోట్లు కేటాయించారు. ఇప్పుడు అసలు కేటాయించలేదు. మళ్ళీ ఎడ్వాన్స్ బెటర్ మెంటు అంటున్నారు. పాత ప్రాజెక్టు రిపేర్స్ కోసం వసూలుచేయడం ఏమి న్యాయం?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఎక్కడచేసినా ఒకటే విధానం. ఆనాడు చెప్పింది ఎడ్వాన్స్ బెటర్‌మెంట్ ద్వారా కలెక్టుచేస్తామన్నా ఉద్దేశ్యంతో చూపించబడిందేమో!

ఇక ఎక్సైజు కంట్రాక్టు విషయంలో ఈ మధ్య రి గ్రూపింగ్ చేశారు, చిన్న వారికి ఉపయోగం లేకుండా చేశారనే, వాదం వచ్చింది. మునిసిపాలటీల చుట్టు కారిడార్ ఒకటి ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చినందువల్ల ఆలాచేయడం జరిగింది. మిగిలిన గ్రూప్స్‌ను టచ్ చేయటం లేదు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఇదివరకు వున్నవి కాకుండా వారికిష్టమైన గ్రామాలను చుట్టు కలుపుకొని గ్రూపు చేసుకొంటే దానికి గవర్నమెంట్ ఆమోద ముద్ర వేస్తున్నది దానివల్లస్థానికంగా వున్నగీత పారిశ్రాకులకు ఇబ్బందివస్తున్నది.

శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి :—గత సంవత్సరం మునిసిపాలిటీలు సెపరేటు గ్రూపుగా వున్నాయి. ఇబ్బందిగా వున్నదికనుక వారికి కారిడార్ క్రియేట్ చేయమన్నారు. కనుక మునసిపాలిటీలకు సంబధించినంతవరకు 5 మైళ్ళ కారిడార్ తప్ప మిగినిన చోట్లలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—గ్రామాలుకూడ చేర్చారు. పెద్దపెద్ద కాంట్రక్టర్లకు ఇవ్వటానికి వీలుగా 6 నెలల డిపాజిట్ అనే పద్ధతిని పెట్టారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—గత సంవత్సరం ఆక్షన్‌కురాకుండా కొన్ని గ్రామాలువున్నాయి. గత సంవత్సరం ఆక్షన్ సరిగా కాకుండా 15, 20% తక్కువగా వస్తె గ్రూపుచేస్తె వస్తుందని ఆలోచించాము.

ఒక గౌ. సభ్యుడు :—వరంగల్లులో మునిసిపాలిటీయే గాకుండా చుట్టువున్న గ్రామాలు కలిపారు. రేపు ఎలక్షన్స్‌రాబోతున్నయని పెద్దపెద్ద కంట్రాక్టర్సును ఉపయోగించుకోటానికి అలాచేశారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మునిసిపాలిటీ చుట్టు 5 మైళ్ళ కారిడార్ పెడుతున్నాము. దానిలో కొన్ని గ్రామాలు రావచ్చు.

ముల్కీరూల్స్ గురించి ఇప్పుడే విన్నాము. మునిసిపల్ సిబ్బంది గురించి చాలా మంది చెప్పారు. కమిటి రిపోర్టు ఈ నెలాఖరుకు వస్తుంది, వచ్చిన తరువాత ఆర్థిక సహాయం చేయాలని చూస్తున్నాము.

తెలంగాణా లెక్కలను ఈ సంవత్సరం మొట్టమొదట చేసిప్పుడు చిన్నచిన్న పొరపాట్లు వున్నా రీజినల్ కమిటి వారు, మనం కూర్చుని తేల్చుకోటానికి వీలు వుందని చెప్పాను. గత రెండు సంవత్సరాలుగా ఏవిధంగా ఈ సభలో చర్చలు వస్తున్నయో మనకు తెలుసు. చర్చల సందర్భంగా నిన్న టి. వి. ఎస్. చలపతిరావుగారు. మొదటిసారికాదు. మాపక్షంలో వున్నప్పటి నుండి ఈ నాటి వరకు అదే చెబుతున్నారు. వారు ఏ ఉద్దేశంతో చెప్పిన ప్రజలు ఎలా చూస్తున్నారో మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చెప్పారు. ఈ విధమైన సలహాలు దురుద్దేశంతో, వ్యక్తిగత విషయాలను దృష్టిలో పెట్టుకొని చెప్పే సలహాలవల్ల సాధించ బడేది ఏమివున్నదో తెలిసి కూడా వారు పదేపదే చెప్పటం న్యాయంకాదు. ఏ సమావేశంలో కాని, ఏ బహిరంగ సభలోకాని వారు చెప్పిన విషయాలు అందరకూ తెలుసు. వారి ఉద్దేశాలు ఒకటి చెప్పేది ఒకటి. సదుద్దెశంలో వారు ఏదీ చేయనంతకాలం వారికి రెస్పాన్స్ వుండదు. పురుషోత్తమరావుగారు నిన్న మాట్లాడుతూ కరప్షన్ గురించి చెబుతూ ఒక మంత్రిగారి కుమార్తె పెండ్లి విషయం ప్రస్తావించారు. ఫర్టిలైజర్ విషయం కూడా చెప్పారు. ఇవన్నీ బైటకు తెచ్చి కేసెస్ పెట్టిన తరువాత కూడా ప్రపంచములో వున్న వారందరునూ ఇన్‌వాలూవ్ చేయటం ఏమి న్యాయం? కేసులు పెట్టడము లేదని లేకపోతే యిష్టము వచ్చినట్లు కేసులు పెడుతున్నారని నింద మోపినందువల్ల ప్రయోజనము లేదు. ఏదైనా ఏవరైనా ఎక్కడైనా అన్యాయము చెసినట్లయితే, కరప్షను వున్నట్లయితే యీ ప్రభుత్వము తప్పకుండా చర్య తీసుకుంటుందనే భావాన్ని మీరు వెలిబుచ్చినట్లయితే, మేము చేసే కార్యక్రమానికి బాగా వుపయోగ పడుతుంది. ఆ విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. నరసింగరావుగారు మాట్లాడుతూ తెలంగాణ సమస్యను గురించి ప్రధాన మంత్రిగారు పరిష్కారము చేయడానికి ప్రయత్నము చేస్తుంటే, మీరు యిక్కడ దానికి అడ్డంకులు కల్పిస్తున్నారనే భావాన్ని సూచించారు: కరప్షన్ గురించి మాట్లాడుతూ మిత్రులు పురుషోత్తమరావుగారు చాలా దూరము వెళ్ళారు. అందులో ప్రధాన మంత్రిగారిని కూడా యిన్‌వాల్వ్ చేశారు. అదేమి న్యాయము?

శ్రీ టి. పురుషోత్తమరావు:-- అధ్యక్షా, వారు దానిని ఏదో పొలిటికల్ క్యాపటల్‌గా వాడుకోవడము చాలా శోచనీయంగా వుంది. తెలంగాణ సమస్యను ప్రధాన మంత్రిగారిని కలిపి మాట్లాడ లేదు. కరప్షన్ మీద ఓవర్‌హాల్‌గా కంట్రీమీద మాట్లాడుతూ జనరల్‌గా వచ్చే వాతావరణములో నేను రెఫరెన్సు చెబితే దానిని యిట్లా చిత్రించి మాట్లాడితే అర్థము ఏమి వుంది?

శ్రీ విజయభాస్కరరెడ్డి:— చిత్రించడము గాదు, యధార్థమును చెబుతున్నాను. భావాలు ఏ విధంగా వున్నాయో తెలుసు. మన స్థాయిలో ఏమి మాట్లాడుకున్నాసరే, యీ నాడు వారిని గురించి మాట్లాడడము, దీనిలో తేవడము న్యాయము గాదు. మది స్థాయికి వారి స్థాయికి చాలా తేడా వుంది........

శ్రీ జి. రాజారాం:-(బాల్కొండ) అధ్యక్షా, సభ్యుడు, నేను ఇందిరా గాంధిగారి విషయము మాట్లాడ లేదు, వారిని అగౌరవపరచలేదు, డిస్‌రెస్పెక్టు చేయలేదు అన్నా కూడా అనవసరంగా మళ్ళి పొలిటికల్ క్యాపిటల్ జేస్తూ మాట్లాడు తుంటే You cannot succeed in your attempt.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— ఆ విధంగా జరిగితె సంతోషము. కాని నిన్న చాలా పొరపాటుగా మాట్లాడారనే వుద్దేశాన్ని తమ దృష్టికి తేవలసివుంది....

శ్రీ టి. పురుషోత్తమరావు:— నేను మాట్లాడింది పొరపాటు గాదు, మరొకసారి రెఫరెన్స్ యుక్తంగా చెప్పాను....దానిని సంకుచితంగా....

Mr. Speaker :— I will get the proceedings. The reference to Prime Minister about certain things is not fair; that is what he (the Finance Minister) said.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :- ఏదైనా వారు పొరపాటు అంటున్నారు. సంతోషము మా నాయకురాలను గురించి....

శ్రీ డి. సత్యనారాయణ:— పొరపాటుగా మీకు అర్థము అయింది అంటున్నారు—

Mr. Speaker :— Whatever Mr. Purushothamarao has said - it forms part of the proceedings and I can get the proceedings and inform the House what you have said. With reference to the proceedings, you can verify what Mr. Purushothamarao has said.

Sri K. Vijayabhaskara Reddy :— You can refer it but when he denies, it is a different thing. నేను చెప్పదలచుకున్న పాయింట్ ఏమంటే ఒక ప్రక్కన ప్రధాన మంత్రిగారు చేస్తున్న కార్యక్రమానికి మీరు అడ్డుపడుతున్నారనే మాట, మరొక ప్రక్కన మాకు సెపరేట్ తెలంగాణతప్ప వేరే లేదనే మాట. మీరు ప్రొసిడింగ్స్ తీసి చూడండి. మా విధానములో మార్పు లేదు. ఒకటే విధానము, మొదటి నుండి కూడా రాష్ట్ర సమగ్రత వుండాలనే వుద్దేశము - ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా - ఈ ప్రభుత్వము ఈ పార్టివారు చేస్తున్న విషయము తమకు తెలుసు, ఒక ప్రక్కన వారు చేసే కార్యక్రమాన్ని సమర్థిస్తున్నామని చెబుతూ, పర్సనల్‌గా వ్యూస్ అని తెలంగాణ సెపరేట్ కావడముతప్ప మార్గము లేదని గౌరవసభ్యులు అనడము, వాటిని సమన్వయ పరచడము చాలా కష్టము. ఏమైనా మనమందరము కలిసి రాష్ట్ర సమగ్రతను కాపాడ వలసిన అవసరముంది.

శ్రీ బి. రత్నసభాపతి:— ఒక క్లారిఫికేషన్....సెపరేషన్ కావాలని వారు అడుగు తున్నారు. సెపరేషన్ కాకూడదని మీరు చెబితే సమన్వయపరచడము ఎట్లా? సొల్యూషన్ ఏదో చెప్పకుండా పూరకనే మాట్లాడితే ఎట్లా? We expect the Finance Minister to come out very specifically with a solution.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— సొల్యూషన్ కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మమ్మలను అడ్డము రావద్దని వారు అంటున్నారు, ప్రయత్నాలు మావల్ల జరుగుతున్నాయి. దానికి అడ్డంకులు అంటే, మీ భావాల వెనుకాల వున్నటువంటి ఆంతర్యము గురించి నేను చెబుతాను.

శ్రీ బి. రత్నసభాపతి:— అసలు మాటలే అర్ధము చేసుకోకపోతే భావాల్లోకి ఎట్లా పోయారు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— మాటలు అర్ధముచేసుకునే చెబుతున్నాను.

Sri B. Ratnasabhapathi :— Spell out your solu ıon.

Sri K. Vijayabaskara Reddv : – At the p oper time it will be told. వారు క్లియర్‌గా సెపరేట్ తెలంగాణతప్ప మార్గము లేదని చెప్పారు. ప్యాకేజ్ డీల్ చేశారన్నారు.

శ్రీ జి. రాజారాం:-అధ్యక్షా, అది ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ముఖ్యమంత్రిగారు ఈ సభలోనే ఒకప్పుడు టి.పి.ఎస్. సభ్యులను అభినందిస్తున్నాను, వారు తమ తెలంగాణ వాద నను వదులుకున్నారు అని తమంతట తాముగా ఒక వుపోద్ఘాతాన్ని కలిగించారు. అందుచేత టి.పి.ఎస్. స్టాండ్‌ను వివరిస్తే అందులో తప్పు ఏమి వుంది?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—మీ భావాలు చెప్పడములో తప్పులేదు, స్టాండు క్లారిఫైచేసిన తరువాత, మీ భావాలు మీరు చెప్పుకున్నప్పుడు; మా భావాలు మేము చెప్పు కోడానికి అధికారముంది. యీ సమస్యను తేల్చడానికి ప్రయత్నము చేయడములో.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఎవరి భావాలు వారు చెప్పినప్పటికి When the Prime Minister is seized of the matter ఎవరి అభిప్రాయము వారు చెప్పుకునే అధికారముంది. వారు దానిని అనుసరించి అభిప్రాయాలు చెప్పాలి, పార్టి అభిప్రాయము చెప్పడానికి అవకాశముంది. But the overall matter is under the considera-tion of the Prime Minister.

Sri K Vijayabhaskara Reddy. Everybody is aware of it. చెప్పేదానికి, వుండే భావాలకు మధ్యనగల బేధము గురించి చెబుతున్నాను, దాని గురించి చెప్పడము తప్పితే, ప్రధాన మంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలు తెలుసు, తప్పకుండా ఈ సమస్యను తీర్చాలనే వుద్దేశములో వున్నారు, వారికంటే మేము ఎక్కువ అని మరి వారిపై ఎంత నమ్మకము చూపిస్తున్నారో, ఆచరణలో జరిగేదానికి నిన్నటి స్పీచ్ వుదా హరణ అని చెప్పదలచుకున్నాను. ఏమైనా రాష్ట్ర సమగ్రత కాపాడబడుతుంది.

శ్రీ జి. రాజారాం:—మీ డెలిగేషన్స్ చూపిస్తున్నాయి.

శ్రీ కె విజయభాస్కరరెడ్డి:—డెలిగేషన్స్ చూపిస్తున్నాయి, మీ భావాలు చూచిన తరువాత యిక ఏమి జరుగాలో, చేయాలో ముందు చూస్తారు. ఏమైనా యీ 6 రోజుల చర్చలలో మేము చేసే కార్యక్రమాలకు అందరు బలము యివ్వడమే గాకుండా, చెప్పిన వాటిని చేసి చూపించండి అని చెప్పారు. బ్యాక్‌వర్డ్ క్లాసెస్, షెడ్యూల్డు కాస్టు అండ్ ట్రైబ్స్‌కు సంబంధించినంతవరకు యీ బడ్జెటులో ఏమి చెప్పామో అది చేసి చూపించడము జరుగుతుంది. గత సంవత్సరముకంటే యీ సంవత్సరము పెద్ద ఎత్తున చేయదలచు

కున్నాము. ఇకముందు కూడా పెద్ద ఎత్తున జరుగుతుంది. చెప్పిన మాటలు తప్పకుండా చేసి చూపిస్తాము. ఏదో రాజకీయంగా యితరంగా ఆలోచించకుండా యీ సామ్యవాద స్థాపన ప్రయత్నములో అందరు సహకరించవలసినదిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఈ కరువు పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వము యొక్క ఫుడ్ పాలసి ఏమిటి అనేది చెప్పలేదు. ఏవిధంగా ఆహారధాన్యాలను పంపకము చేయబోతున్నారు? రెండవది, అబ్కారివేలం సందర్భములో చిన్నవారికి యివ్వకుండా పెద్ద వారికి యిచ్చేది సామ్యవాదము అవుతుందా? అసలు గ్రూపు సిస్టం రద్దుచేసి నిరుడిలాగా యిండివిడ్యువల్స్‌కు యిచ్చేది పెట్టాలి. మూడవది, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి హరి జన హాస్టల్స్‌కు 6 కోట్లు కేటాయించామన్నారు, లక్షల రూపాయలు దుర్వినియోగము అవుతున్నాయని యీ సభలో అనేక సందర్భాలలో చర్చకు వచ్చింది. వాటిమీద ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు? ఈ మూడు విషయాలమీద మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— అధ్యక్షా, బంజరు భూములు పంచామని చెప్పారు. రాష్ట్రములో కొన్నివేల ఎకరాలకు సంబంధించి పట్టాలు ఏమో పేద ప్రజల పేరున వున్నాయి, భూములు ఏమో భూస్వాముల ఆక్రమణలో వున్నాయి. భూస్వాముల నుండి లాక్కొని ఒక ఎకరము అయినా పేదప్రజలకు పంచారా? రెండవది, కౌలుదారి చట్టము, సీలింగు చట్టము పెట్టామన్నారు, ఆచరణలో వాటివల్ల రైతులకు ఎక్కడైనా మేలు చేకూరితే ఎంత భూమి యిచ్చారో వివరాలు చెబుతారా?

శ్రీ ఆర్. మహానంద :— రాష్ట్రమంతటా కూడా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడినాయని ప్రభుత్వము గుర్తించింది. 200 రూపాయల లోపువరకు శిస్తు వసూలు చేయవద్దని ఉత్తర్వులు యిచ్చింది. కాని పంచాయతి సమితిలు, కోఆపరేటివ్ సంస్థలు. యిచ్చినటువంటి అప్పులను నిర్బంధంగా వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. దాని వల్ల చాలా యిబ్బంది కలుగుతున్నది. దీని విషయములో ప్రభుత్వము ఏమి ఆలోచన జేస్తున్నది?

శ్రీ పి. సుబ్బయ్య:—రాష్ట్రములో విపరీతమైన కరువు వచ్చిందని చెప్పవలసిన అవసరము లేదు. రెవిన్యూ మంత్రిగారు కలక్టర్స్‌నుండి రిపోర్టుప్ప తెప్పించారు, తరువాత కార్యక్రమము తీసుకోవాలన్నారు. మనకున్నటువంటి 28 మంత్రులలో 21 మంత్రులు 21 జిల్లాలలో తిరిగి కలక్టర్స్‌ను సమావేశపరిచి వివరాలు తీసుకవచ్చి వారము పది రోజులలో దానికి ఒక పగడ్బంధి అయినటువంటి కార్యక్రమము తీసుకోకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. హాహాకారాలు లేస్తున్నాయి. దానికి మంత్రివర్గము ఒక నిర్దిష్టమైన వెంటనే ఎగ్జిక్యూట్‌చేసే ప్రోగ్రాము తీసుకొని యీ సభకు తెలియజేయాలి. దాని గురించి ప్రభుత్వము ఆలోచన చేస్తుందా?

శ్రీ కె. మునుస్వామి:—అధ్యక్షా, హరిజనులకు గిరిజనులకు హావుసింగు స్కీము పెట్టారు. అందుకు ప్రభుత్వం అభినందనీయులు. కాని యీ కాలనైజేషను సెపరేట్‌గా ఉన్నందువలన హరిజనులు సెపరేటుగా ఉండవలసివస్తోంది. కాబట్టి గ్రామాలలో కంబ

యిస్తుగా వుండే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. వారికి స్కాలరుషిప్పులు బోర్డింగు గ్రాంట్సు పెంచాలని కోరుతున్నాను

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్దన్నపేట):—నిన్న తిమ్మారెడ్డిగారి ఎరువుల వ్యవహారం మంత్రిగారు చెప్పినపుడు ముఖ్యమంత్రిగారు అగ్రికల్చరల్ సెక్రటరితో ఎంక్వయిరి చేస్తాం అన్నారు. ఆ రిపోర్టు టేబిలుపయిన పెట్టించాలి.

శ్రీ ఆర్. నరసింహరామయ్య:—ఆస్థి స్వాధీనంలో వున్నవారి భూములు అడవిలో ఉన్నవి పేదలకు సేద్యంచేసుకొనడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా?

శ్రీ మధుసూదనరెడ్డి:—నిజాంసాగరు గురించిన సమాధానం రాలేదు. ఇదివరకు 3 కోట్లు కేటాయించి ఇప్పుడు ఇవ్వకపోవడానికి కారణాలేమి? తరువాత బెటర్‌మెంట్ టాక్సులు ఓల్డు రిపెయిర్సుపయిన బెటర్‌మెంట్ టాక్సు ఎందుకు వేయడం? కొత్తవాటికి బెటర్‌మెంట్ చార్జెస్ వుంటాయి. తరువాత 1947 లో మెడికలుకాలేజి నిజామాబాదులో పెడతాం అన్నారు. ఇంతవరకూ ఏమీ చేయలేదు. పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్సు నిజామాబాదులో కూడ ఓపెను చేయాలి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—రాష్ట్రవ్యాప్తమయిన ముఖ్యమయిన పాలిసికి సమాధానం చెబుతారనుకున్నాను. తిరిగి చెబుతాను. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల చట్టాలు రూపొందాయి. వేతనాలు రివైజు చేయమన్నాము. రివైజుచేసి ఆ చట్టం అమలు జేయడానికి ఏమీ చేయలేదు. లక్షలాది వ్యవసాయ కార్మికుల కనీస వేతనాల అమలుకు చెప్పుకోతగ్గ ఏర్పాట్లు ఏమిచేస్తారు? కేంద్రంలో ముఖ్యమంత్రుల సమావేశంలో కొన్ని గైడులైన్సు ఇచ్చారు. ఆ గైడులయిన్సు ప్రకారం మన రాష్ట్రంలో భూసమస్యలు పరిష్కరించడానికి కుటుంబ నిర్వచనం మార్చడానికి సీలింగ్సు తగ్గించడానికి ఇదమిద్ధంగా మీరు ఎన్నడు ఎప్పుడు సవరణ చట్టంతెస్తారు? యీ సమాధానాలు చెప్పి రాష్ట్రప్రజలను తృప్తిపరుస్తారా లేదా?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అగ్రికల్చురల్ యూనివర్శిటి తెలంగాణలో ఉంది. ఇక్కడ రిజిస్ట్రారులు, డిప్యూటి రిజిస్ట్రారులు ఆంధ్రవారున్నారు. అదొకటి చూడాలి. తరువాత షెడ్యూల్డు కులాలవారికి 2000 రు.లు పెట్టి ఇళ్ళుకడితే అది ఎసెట్‌గా ఉంటుంది కదా.

శ్రీ కె. శాంతయ్య:—తెలంగాణలో హరిజనులకు వెట్టి చాకిరికి ఇచ్చిన ఈనాం భూములు రద్దుపరచే పట్టాలిచ్చినందువలన తెలంగాణాలో వున్న హరిజనులకు యిబ్బంది కలుగుతోంది. కాబట్టి ఈనాం భూములను ఇళ్ళస్థలాలుగా ఉపయోగించుకునేటట్లు ఆర్డరులు యిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—అధ్యక్షా, కరువు గురించి చాలమంది చెప్పారు. రెండుకోట్ల రూ.లతో రిలిఫ్‌వర్క్సు ప్రారంభించారు. కలక్టరులకు అదేలిచ్చారు. బోర్డు మెంబర్సు ప్రతిజిల్లాకు వెళ్ళి అక్కడ పరిస్థితులు గమనించి కార్యక్రమాలు చేస్తారు. తరువాత భూమి ఆక్రమణ విషయంలో లక్షల ఎకరాలు ఇచ్చినప్పుడు ఒకటో ఆరో అక్కడక్కడ ఉండవచ్చును. కొన్నిచోట్ల దురాక్రమణలు వున్నవి. అర్హతలేనివారిని భూమి నుంచి తొలగించమని కలక్టరులకు ఆదేశాలిచ్చాము. 26 లక్షల ఎకరాలు ఏ ప్రభుత్వం

ఇచ్చినదో చెప్పండి. తరువాత బెటర్‌మెంట్‌లేవి నిజాంసాగరు గురించి చెప్పారు. 25 లక్షలు స్పెషల్ డెవలప్‌మెంటుకు పెట్టాము. 15 లక్షలు ఖర్చుచేశాము. అడ్వాన్సు బెటర్ మెంటు నోటిఫయిచేసి ఆ అడ్వాన్సు బెటర్‌మెంటువస్తే రిమోడలింగుకు టాంకుబండు రైజుచేయడానికి కెనాల్సు వైడెనుచేయడానికి చూడాలి. ఇది నిజాంసాగరుకు ప్రత్యేకంగా కాదు. అన్నిచోట్ల వుంది. తరువాత పురుషోత్తమరావుగారు చెప్పారు. తిమ్మారెడ్డిగారి విషయం. అవన్నీ వ్యక్తిగత విషయాలు. ఇక్కడ చెప్పడం భావ్యంకాదు. ఆ రిపోర్టు గురించి డిపార్టుమెంటల్‌గా డిస్ట్రిక్టు మార్కెటింగు సొసైటీవారు విచారణ చేస్తారు. ఆ రిపోర్టు ఇక్కడ పెట్టడం కుదరదు. కోర్టు ప్రాసిక్యూషను పూర్తయినతరువాత ఏమి జరిగిం దనేది కొంతవరకూ చెప్పగలము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—నేను అడిగిన రెండు విషయాలు గురించి చెప్ప లేదు. మా దురదృష్టమా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—దురదృష్టం ఏమీ లేదు. మేము ఎంతో ముందుకు పోయి టెనెన్సిలో లాండు రిఫారమ్సు ఆమెండుచేయడం చిన్న విషయంకాదు. ఉత్తరోత్తరా చేసే కార్యక్రమాలు గురించి మా ముఖ్యమంత్రిగారు చూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:—మినిమమ్ వేజెస్ గురించి వారడిగారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—కొత్తకమిటి వేశారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:—కొత్తకమిటి ఏమి చేస్తున్నారు? ఎప్పుడు వేశారు? బడ్జటు సమాధానం చెప్పేముందు ఆర్థిక మంత్రిగారు సమస్యలు ఆకళింపుచేసుకుని సమా ధానాలు చెప్పాలి గాని సరిగా సమాధానాలు చెప్పకుండా దాటవేస్తున్నారు.

శ్రీ జి. సంజీవరెడ్డి:—అధ్యక్షా, యీ మినిమమ్ వేజెస్ కోసరం కొత్తకమిటి వేశారు. వారు రిప్రజెంటేటివ్సును పంపించారు. ఆ కమిటి మీటింగ్సు జరపడంలో ఆలశ్య మయింది. ఇంప్లిమెంటేషను లాబరు ఇన్‌స్పెక్టరులవలన జరగడం కష్టం. యీ వ్యవ సాయ కార్మికరంగంలో అన్ని ట్రేడ్ యూనియన్సును డెవలప్‌చేయాలని ప్రభుత్వం ఒక పాలసి పెడుతుంది. ట్రేడ్‌యూనియన్సును డెవలప్‌చేసి ఇంప్లిమెంటేషనుచేస్తే బాగుం టుంది. యీ ఇంప్లిమెంటేషను ఎలా జరగాలో ఆల్ ఇండియా సెమినారు జరిగినప్పుడు వారు నిర్ణయానికి రాలేదు. అయితె మన రాష్ట్రప్రభుత్వము అన్ని కార్మికసంఘాలతోను ట్రేడ్ యూనియన్సు పెట్టినట్లయితే ప్రభుత్వం సహకారం చేస్తాం అని చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఇప్పుడు ఆ గ్రూపును వీడదీసి చిన్నవాళ్ళకు ఇస్తాము అన్నారు. కాని పెద్దవాళ్ళకు వస్తున్నారు. మరి దానిని గురించి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:—ముందుగనే మీకు వారు సమాధానం చెప్పారు. వారు చెప్పినది ఏమంటే మునిసిపల్ టౌన్సుకు విత్ ది ఏరియా ఆఫ్ రేడియస్ ఆఫ్ 5 మైల్సు అయితే ఏదోవిధంగా ఇది చేయాలని ఒక పాలసీ ఉందన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—వారు అదనంగా చెప్పినది ఏమంటే వేలంపాటలో తక్కువ అయితే చేర్చమన్నామని అసలు తక్కువైన ఊర్లు చేర్చమంటే దీనికి అంతే లేదు కదా, దానివల్ల అసలు గీత వృత్తివాళ్ళు దెబ్బతింటున్నారు.

మిస్టర్ స్పీకర్:—ఆలోచించండి.

Sri K. Vijayabhasker Reddy:—All-right, Sir.

شری سلطان صلاح الدین اویسی - میں نے پوچھا تھا کہ آپ کے جو

میں اولڈ سٹی کے مسلمانوں کیلئے کیا ہے - اسکا جواب نہیں دیا گیا ہے -

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—వారికి విద్యావిషయంగా అన్ని ఫెసిలిటీస్ ఉన్నాయి. ప్రత్యేకంగా వీరికి నిరుద్యోగ సమస్యను తీర్చడానికి కొన్ని ప్రత్యేకమైన పథకాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:—2 కోట్ల రూపాయలు మీరు ఓట్ ఆన్ ఎక్కౌంటులో ప్రొవైడ్ చేశారు. ఆ డబ్బును గురించి ఇప్పుడు అడుగుతున్నారు. బెటర్‌మెంటు లెవీద్వారా ఆ రెండు కోట్ల రూపాయలు వసూలుచేసి అవసరం అయితే ప్రభుత్వం కూడా కొంత ఖర్చు పెట్టి చేయాలని అన్నానని అంటున్నారు.

శ్రీ మధుసూదనరెడ్డి (కామారెడ్డి):—మెడికల్ కాలేజి గురించి పి.జి. సెంటరు గురించి ఏమీ చెప్పలేదు?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—ప్రభుత్వానికి అదేమీ ఆలోచనలేదు.

శ్రీ మధుసూదనరెడ్డి:—1947వ సంవత్సరంలో ప్రకటించినాసరే ఇప్పుడు ఆలోచన లేదంటున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—నేను అడిగిన దానికి సమాధానం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:—మీరు అడిగినది ఏమిటి?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—1. అగ్రికల్చర్ యూనివర్శిటీ విషయంలో చెప్పాను. 2. హౌసు సైట్సు విషయంలో చెప్పాను.

మిస్టర్ స్పీకర్:—అగ్రికల్చర్ యూనివర్శిటీ ప్రత్యేకంగా తెలంగాణాకు ఏర్పడింది కదా ఆంధ్రనుంచి వచ్చినవారికి ఎందుకు ఎలా చేస్తున్నారని అంటున్నారు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—అగ్రికల్చర్ యూనివర్శిటీ మొత్తం రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక చోటికి కాదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—ఇది మొత్తం తెలంగాణాకే.

మిస్టర్ స్పీకర్:—దేర్ ఈజ్ నో అదర్ సెకండు అగ్రికల్చర్ యూనివర్శిటీ.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు):—తెలంగాణా మిగులు నిధులనుంచి కేటాయించిన 9 కోట్ల రూపాయలలో తెలంగాణా ప్రాంతంలో వెనుకబడిన హరిజనులకు ఒక్క రూపాయి కూడా దొరకడం లేదు. దానిలో 15% హరిజనులకు కేటాయించాలని అడిగాను. దానికి సమాధానంరాలేదు. ఈ బడ్జెట్‌లో 15% తెలంగాణా డబ్బునుంచి హరిజనుల ఇళ్ళస్థలాలకు గాను హరిజనుల అభివృద్ధికిగాను కావాలని అడిగాను. దీనికి సరైన సమాధానంరాలేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—లేదు అధ్యక్షా, తెలంగాణా ప్రత్యేక నిధులనుంచి హరిజనులకు దాదాపు 23 లక్షల రూపాయలు ఇచ్చారని నాకిచ్చిన దానిలో ఉంది. హరిజనులకు కూడా ప్రత్యేకంగా కొంత చూపించారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం):— ఈ డ్రైనేజి స్కీముకు ప్రభుత్వం యీ సంవత్సరం ఎంత ఇవ్వదలచుకొన్నది. దాని తరువాత స్పోర్ట్సు కొన్నిలకు కూడా ఇంతవరకు ఇచ్చిన 6 లక్షల రూపాయలు కాకుండా యీ సంవత్సరం 12 లక్షల రూపాయలు చేయడానికి ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:—3 లక్షల రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగింది. ఎల్.ఐ.సి. నుంచి కొంత అప్పు తేవడానికి ప్రయత్నిస్తున్నాము.

Voting of Demands for GRANTS :

Demand No. XXV-Community Development Projects, National Extension Service and Local Development works.

Rs. 7,16,70,000/-

Demand No. XLII-Municipal Administration.

Rs. 1,63,20,800/-

Mr. Speaker:—I now request the Minister for Panchayati Raj to move the demand.

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy):—Sri, I beg to move: "That the Governmens be granted a sum not exceeding Rs. 7,16,70,000 under Demand No. XXV-Community Development Projects, National Extension Service and Loaal Develapment Works."

I have placed the Statement on the Table of the House.

The Minister for Municipal Administration (Sri N Chenchu-rama Naidu)—Sir, I beg to move: "That the Government be granted a sum not exceeding Rs. 1,63,20,800 under Demand No. XLII-Municipal Administration".

Mr. Speaker:—Motions moved.

I now request the Members to move their cut motions.

DEMAND NO: XXV :COMMUNITY DEVELOPMENT PROJECTS, NATIONAL EXTENSION SERVICE AND LOCAL DEVELOPMENT WORKS.

Sri R. Satyanarayana Raju: Sir I beg to move :

To reduce the allotment of Rs. 7,16,70,000 Community Development Projects, National Extension Service and Local Development works by Rs. 100/-

పంచాయతీరాజ్ అధ్వర్యంలో ప్రాథమిక-సెకండరీ స్కూల్సు నడుస్తున్నందున విద్యాభివృద్ధి కుంటుపడుచున్నందున, విద్యాసంస్థలను వీటి క్రింద తొలగించి విద్యాశాఖకు బదిలీచేయమని చెపుతున్నా ప్రభుత్వం యిందుకు చర్యలు తీసుకోనందుకు—

To reduce the allotment of Rs. 7,16,70,000 Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరు పంచాయతీ సమితిలో సుమారు 10 సంవత్సరాల నుంచి సర్వీసులో వున్న సేవకులు శ్రీ సుంకర నర్సింహరావు, శ్రీ దొమ్మటి సాంబమూర్తిలను వారు సమ్మెలో పాల్గొన్నారన్న కక్షతో సమ్మె అనంతరం సమితి అధ్యక్షులు వారిని పనిలో తీసుకొన నిరాకరించినందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా సత్వర చర్యలు తీసుకోనందున—

Sri G. Rajaram:—I beg to move:

To reduce the allotment of Rs. 7,16,70,000 Community Development Projects, National Extension Service and Local Development Works by Rs, 100/-

To criticise the Government for its failure for not Collecting the surcharge amount from Sri Gudivada Rama chandra Rao, Ex-Serviceman, Mandavalli, Kaikalur Taluk, Krishua District inspite of the assurances given by the Hon. Minister on the floor of the House since 1969.

To reduce the allotment of Rs. 7,15,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

To criticise the Government for having failed in taking criminal action against Sri G. Ramachandra Rao, Ex-Sarpanch of Kandavalli village, Kaikalur taluk and Krishan District, who cheated the State Government as well as the Court in executing a false bond giving surety the land which does not have any right inspite of number of representaions made by the Local people since two years.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

To criticise the Government for its policy of utilizing the entire Panchayat Raj Institutions for its political purpose.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

To criticise the Government for its failure for not providing protected water to rural areas in Telangana Region.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N E.S. and L.D. Works by Rs. 100/-

To criticise the Government for aving hailed in conducting sarpanch election to the Gram Panchayat Mandavalli, Kaikalur

taluk, Krishna District in the vacancy caused due to non-payment of lcans to panchayat Samithi, Kandavali, since 6 months causing dislocation of normal administiation in the village and detrimental to the developmental activities of the village.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P N.E.S. and L.D. Works by Rs. 100/-

To criticise the Government for having failed in getting and communicating the report to Sri T Purushotham Rao, M.L A. since one year as stated by the Special Secretary, Panchayat Raj in his letter No: 2855 Pts -1/70 Dated: 19-8-1970 and letter No: 2855/ Pts.-1/70 Dated: 16-12-1970

Mr. Speaker:—Cut motions moved

Sri B Niranjan Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs, 100/-

Failure of the Government to lanuch the prosection against Sarpanch in Arithannr, Taliapalem and Kamur village Panchayats in Bandar Taluk, Krishan district.

Mr. Speaker:—Cut motion moved.

Sri G. Sivaiah :—Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా కార్వేటినగరం పంచాయతీ సమితిలో పచ్చికపల్లం గ్రామంనుండి ఎర్రమరాజుపల్లి మార్గంగా కర్త్తరపల్లిగ్రామమునకు ప్రభుత్వము రోడ్డు వేయనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S and L. D Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా కార్వేటినగరం పంచాయతీ సమితిలో సురేంద్ర నగరం గ్రామంనుండి కత్తెరపల్లి గ్రామమార్గంగా దేవళం పేట గ్రామమునకు ప్రభుత్వమురోడ్డువేయుటకు ఆలస్యము చేస్తున్నందుకు

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా కార్వేటినగరం పంచాయతీసమితిలోని బలిజకండ్రిగనుండి గంగాధర-నెల్లూరువరకు రోడ్డు రిపేరు మొదలగు పనులు ప్రభుత్వము చేయనందున

To Reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E.S. and L. D Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, కార్వేటినగరం సమితిలోని పాతగుంట గ్రామంనుండి అనుపల్లి గ్రామమార్గంద్వారా చంద్రగిరి రోడ్డువరకు మంచి రోడ్డువేయుటకు ప్రభుత్వము రక్షణ-చర్యలు తీసుకోనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా కార్వేటినగరం పంచయతీసమితియో, సల్లవెంగనపల్లినుండిచెంచుగుడి గ్రామమార్గంగా, పెరుమాళ్ళపల్లి గ్రామంవరకు రోడ్డువేయనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, కార్వేటిసగరం సమితిలోని, సురేంద్రనగరం దేవ సమితినుండి జిల్లాపరిషత్తుకు తీసుకోమని అనేకమార్లు చెప్పుకొన్నా ప్రభుత్వము తగు చర్య తీసుకోనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C· D P. N. E S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా కార్వేటినగరం పంచాయతీసమితిలోని పాతగుంట మొండివెంగన్నపల్లి బ్రాహ్మణపల్లి, చెన్నుగారిపల్లి, చెంచుగుడి, పెరుమాళ్ళపల్లి, వేణుగోపాలపురం, ఎనమలమంద, ఆళ్ళమడుగుదేవళం పేట మొదలగు గ్రామాదుల ప్రాంతాలలో ఉన్న చెఱువులు రిపేరు చేయనందున క్రొత్తచెఱువులు నిర్మించినందున ఈకోతతీర్మానము తీసుకురావడమైనది.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S and L.D. Works by Rs. 100/

చిత్తూరు జిల్లా కార్వేటినగరం పంచాయతి సమితి ప్రాంతములోని, మాంచేడు, పచ్చికపల్లం ఎర్రమరాజుపల్లె చవటగుంజ మొదలగు గ్రామముల ప్రాంతములోని చెరువులు రిపేరు చేయనందునన్ను క్రొత్తచెరువులు నిర్మించుటకు తగు చర్యలు తీసుకోపోవడంతో తగు శ్రద్ధతీసుకోకపోవడము చేతనున్ను ఈ కోత తీర్మానం

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా కార్వేటినగరం సమితి ప్రాంతములోని కొల్లాంగుంట అలత్తూరు అమ్మపల్లి, అన్నూరు, బహదూరివారిపేట, కేశవపురం అగ్రహారం చిన్నదొరవారి కండ్రిగ కార్వేటినగరం గ్రామముల ప్రాంతములోని చెరువు రిపేరుచేయనందున కొత్తచెరువులు నిర్మించుటకు పూనుకోనందున నిరసనగా ఈకోత తీర్మానం

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, కార్వేటినగరం సమితి ప్రాంతములో యున్న సురేంద్రనగరం, డి,ఎమ్. పురం కె. ఎమ్. పురం ఈదువారిపల్లి లక్ష్మీపురం గ్రామముల ప్రాంతములో యున్నచెరువులు రిపేరుచేయనందునన్ను, కొత్తచెరువులు నిర్మించుటకు తగు శ్రద్ధ ప్రభుత్వము తీసుకోనందునన్ను ఈ కోత తీర్మానం

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు సమితిలోని, రాయల చెరువు, కుప్పంబాడూరు తాటితోపు కండ్రిగ, మిట్టికండ్రిగ వరదూల బుట్టరెడ్డికండ్రిగ శీతారాంపురం చిట్టత్తూరు కాశేపల్లి, కమ్మపల్లి నెత్తికుప్పం వేటకుప్పం, అనుపల్లి బొప్పరాజుపల్లి మొదలగు గ్రామాదుల ప్రాంతములో నున్న చెరువులు రిపేరు చేయుటకున్ను కొత్త చెరువులు నిర్మించుటకున్ను ప్రభుత్వము శ్రద్ధతీసుకోనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయితీ సమితిలోని చెన్నూరు గ్రామం దగ్గరపోతున్న నీటివాగుకు ఆనకట్ట కట్టి ఆ ప్రాంతములోని చెరువులకు నీటిసప్లయి చేయడానికి తయారైనస్కీమును, ప్రభుత్వం అమరణలో పెట్టుటకు అలస్యం చేస్తున్నందులకు

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా పుత్తూరు పంచాయతీ సమితిలోని తిరుమంద్యం కాయం మొదలగు గ్రామాదుల చెరువులకు నీరు సప్లయిచేయు స్కీమును తీసుకొనుటకు ప్రభుత్వముఆలస్యం చేస్తున్నందులకు

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతీసమితి ప్రాంతములో యున్న క. వెంకటాపురం,నెన్నూరు,నడవలూరు గంగిరెడ్డిపల్లి, తమ్మపల్లి చన్నూట్టుగుంటరామాపురంగ్రామాదుల ప్రాంతములో యున్న చెరువులు, కాలవలు రిపేరు చేయనందునన్ను కొత్త చెరువులు నిర్మించుటకు తగు చర్యలు ప్రభుత్వము తీసుకోనందునన్ను

To reduee the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచయతీసమితి ప్రాంతములోని పూడి తిరుమంద్యం, కాయం, పత్తిపుత్తూరు, అయ్యన్నగారిపల్లి, రావిళ్ళవారిపల్లి కమ్మపల్లి గ్రామాదుల ప్రాంతములోయున్న చెరువులునిర్మించుటకు తగుశ్రద్ధ ప్రభుత్వము తీసుకోనందునన్ను, యీ కోత తీర్మానం

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతీ సమితిప్రాంతములో నున్న ఎస్. ష్మి పురం పడమాలపేట, కదరి మంగలంపాదిలేడు, టి. సి. అగ్రహారం, కల్లూరు గ్రామాదుల ప్రాంతములోయున్న చెరువులు పూజకాలవలు రిపేరు చేయనందున, కొత్త చెరువులు నిర్మించుటకు ప్రభుత్వం శ్రద్ధతీసుకోనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు సమితిలోని పుత్తూరు నందిమంగలం చర్లోపల్లి ఈశ్వరాపురం తదుకు శ్రీ బొ. రాజపురం బట్టికంద్రిగ గ్రామాదుల ప్రాంతములో యున్న చెరువులవూట కాలువలు రిపేర్లు చేయనందునన్ను కొత్తచెరువులు నిర్మించుటకు తగుచర్యలు తీసికొనుటకు ఆలస్యము చేయుచున్నందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా పుత్తూరు తాలూకాలోని అనేక వందలు గ్రామాదులు మాజి జమీన్ సంస్థలలో వుండినందున ఆ గ్రామాదులతో వేల చెరువులు ఊటకాలువలు గత 70 సంవత్సరాలుగా రిపేరు జరుగలేదు. జమీన్ గ్రామాదులుప్రభుత్వం తీసుకొన్న తర్వాత కూడ చెరువులు కాలువలు రిపేరుజరుగలేదు. ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చినా కూడా తగుచర్యలు తీసుకొనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు సమితిలోని, పుత్తూరు సమితిలోని, పుత్తూరు చర్లోపల్లికి రోడ్డు వేయనందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు, సమితిలోని. నగరి-నాగలాపురంరోడ్డును రిపేరు చేయనందున—

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S and L. D. Works by 100/-

చిత్తూరు జిల్లాలోని, నగరి-నాగలాపురం రోడ్డునుండి, పన్నూరు గ్రామానికి పోవు రోడ్డును రిపేరు చేయనందున—

To reduce the allotment of Rs. 7,16,70,700 C. D. P. N. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పిచ్చటూరు సమితిలోనున్న, చెంబురాజు కండ్రిగ శివగిరి, పన్నూరు రోడ్డును రిపేర్లు జేయనందున

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పిచ్చటూరు సమితిలోనున్న,-పిచ్చటూరు నుండి వెంగాళత్తూరుకు పోవు రోడ్డు రిపేర్లు జేయనందునున్ను, ఆ రోడ్డును జిల్లా పరిషత్తు తీసుకోనందునున్ను

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు పంచాయతి సమితిలోనున్న తడుకు నుండి బాదూరు మార్గంగా అనుపల్లి గ్రామమునకు పోవు రోడ్డును, తక్షణం తగు చర్యలు తీసుకొని, తగు రిపేరు జేయుటకు, ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

రాష్ట్రములో జిల్లాపరిషత్తుల, పంచాయతి సమితుల ఆధ్వర్యము క్రింద పనిజేస్తున్న నీటి పారుదల (Irrigation) పనులకు కావలసిన, అవసరమున్న ధనమును బడ్జెటులో కలుగజేయనందులకు (not provided) నిరసనగా, ఈ కోత తీర్మానం తీసుకురావడ మైనది.

To reduce the allotment of Rs. 7,16,70.000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు తాలూకాలోని, పుత్తూరు, కార్వేటినగరం, కమ్మపల్లి, వడమాలపేట గ్రామాదులకు, త్రాగుడునీరు సప్లయి స్కీములు మంజూరు అయినప్పటికి, Excutive జేయనందుకు, నిరసనగా, ఈ కోత తీర్మానం.

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, కార్వేటి నగరం పంచాయతి సమితి ప్రాంతములోని ప్రాథమిక విద్యాపాఠశాలల భవనములు రిపేరు చేయనందుకు, కొత్త భవనములు నిర్మించనందుకు, నిరసనగా, ఈ కోత తీర్మానం.

To reduce the allotment of Rs. 7,16,70,000 C. D. P. N. E. S. and L. D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతి సమితి లోని, ప్రాథమిక పాఠశాలల భవనములు రిపేరు జేయనందునన్ను, కొత్త భవనములు నిర్మించనందునకు, నిరసనగా యీ కోత తీర్మానం.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతి సమితిలోని, కమ్మపల్లి గ్రామములో ప్రైమరి హెల్త్ సెంటరు భవన నిర్మాణము జేయనందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతి సమితి కార్యాలయం భవనములు కట్టనందున.

To reduce the allotment of Rs. 16,17,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు పంచాయతి ఆధ్వర్యమున యున్న వడమాలపేట - పూడి-వడవలూరు రోడ్డు, కనీసం జిల్లాపరిషత్ అయినా, తక్షణం తీసుకొని, పూర్తి రిపేరు చేయవలయును అని చెప్పినా, ప్రభుత్వము నిర్లక్ష్యము జేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు సమితిలోని, తడుకు నుండి, శ్రీ బొమ్మరాజపురం గ్రామమునకు రోడ్డు రిపేరు జేయనందున,

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు పంచాయతి సమితిలో, వడమాలపేట నుండి పాడరేడు గ్రామ మార్గంగా టి. పి. అగ్రహారం, కల్లూరు గ్రామమునకు, రోడ్డు వేయనందుకుగాను,

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, పుత్తూరు పంచాయతి సమితిలో, పూడి రోడ్డు నుండ, తిరుమండ్యం గ్రామ మార్గంగా, తడుకు గ్రామంకు పోవురోడ్డు రిపేర్సు ప్రభుత్వము జేయనందున.

To reducs the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు పంచయతి సమితిలోని, కుప్పంబాతూరు నుండి, తాడితోపు కండ్రిగ, మిట్టకండ్రిగ, పరదూల గ్రామములు మార్గంగా మిట్టరెడ్డి కండ్రిగను కలుపుతూ, శీతారాంపురం గ్రామమునకు రోడ్డు వేయుటకు ప్రభుత్వం తగు చర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరు జిల్లా, చంద్రగిరి పంచయతి సమితిలోని, తిరుచానూరు నుండి, పానకం గ్రామమునకు రోడ్డు వేయుట తగు చర్య తీసుకోనందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100,-

చిత్తూరు జిల్లా, నగలాపురం - సత్యవేడు - టి. పి. కోటమార్గం - రోడ్డును, సత్యవేడు పంచాయతి నుండి, జిల్లాపరిషతు ఆధ్వర్యం క్రిందకి తీసుకొనక పోవడం - రిపేర్సు చేయక పోవడానికి, నిరసనగా.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, చంద్రగిరి పంచాయతి సమితిలో, గాజుల మండల గ్రామం నుండి, అత్తూరు గ్రామ మార్గంగా పుత్తూరు సమితిలోని కల్లూరు గ్రామం వరకు రోడ్డు వేయుటకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

చిత్తూరుజిల్లా, చంద్రగిరి తాలూకాలోనున్న, రంగపేట గ్రామమునుండి భీమవరం గ్రామ మార్గంగా, కామవరం కొత్తపేట గ్రామమునకు పోవు రోడ్డు రిపేరు చురుకుగా జరగనందున.

Mr. Speaker :— Cut Motion moved.

Sir K. Butchaiah :— Sir, I beg to move :—

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L D. Works by Rs. 100/-

పాత మద్రాసు రోడ్డునుంచి మై. 3/2 నుంచి విజనంపాడు చేకుళ్లమూడి కొల్ల పాడు వంగిపురం గోగులమూడి వరకు రోడ్డు గవర్నమెంటు తీసుకొనమని గత రెండు సంవత్సరాలనుంచికూడ వుత్తరప్రత్యుత్తరాలు జరుగుచున్నను ఇంతవరకు సదరు రోడ్డుతీసు కొననందున.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P N.E.S and L.D. Works by Rs. 100/-

గుంటూరుజిల్లా, చిలకలూరిపేట - రక్షిత మంచినీటి పథకము మంజూరయి డబ్బు కేటాఇంచినప్పటికి పని ప్రారంభించనందుకుగాను.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs 100/-

గుంటూరు - ఒంగోలు జిల్లాలకు చెందిన పూనూరు, పసుమర్రు రోడ్డు మంజూరు జేసినప్పటికి పని ప్రారంభించునందుకుగాను,

To reduce the allotment of Rs. 7, 16, 70,000 C.D.P.N.E.S and L.D. Works by Rs. 100/-

గుంటూరుజిల్లా - నాదెళ్ళ పంచాయతి సమితికి చెందిన పురుషోత్ పట్నము నుండి కోటప్పకొండవరకు గల జిల్లాపరిషత్తురోడ్డును ప్రభుత్వంవారు తీసుకొననందుకుగాను.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N E.S. and L.D, Works by Rs. 100/-

ఒంగోలుజిల్లా, సంతమాగులూరు పంచాయతి సమితిలో అసంపూర్తిగాయున్న యద్దన పుడి పోలూరు గ్రామముల రక్షిత మంచినీటి పథకములను పూర్తిచేయనందుకుగాను.

To reduce the allotment of Rs. 7,16,70,000 C,D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

ఒంగోలు జిల్లా, సంతమాగులూరు పంచాయతి సమితికి చెందిన మార్టూరు ప్రాథ మిక ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణముము పూర్తి జేయనందుకుగాను.

Mr. Speaker :— Cut Motion moved.

Sri R. Mahananda:—Sir I beg to move:

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D.P.N.E.S. and L.D. Works by Rs. 100/-

ప్రభుత్వం నిత్యం మంచినీటి కొరతతో బాధపడు ప్రాంతాలకు నీటిసప్లయికి ప్రాధాన్యం యివ్వకపోగా ముఖ్యంగా ఒంగోలుజిల్లా, దర్శి, పొదిలి, మార్కాపురం, కనిగిరి తాలూకాల విషయంలో ప్రభుత్వం నిదరారణ చేసినందుకు.

To reduce the allotment of Rs. 7,16,70,000 C.D P.N.E.S. and L.D. Works by Rs. 100/-

ఒంగోలుజిల్లా దర్శి తాలూకాలోని ఫ్లోరిన్‌తో బాధపడు పుల్లిగల్లు, వెల్లంపల్లి, చలి వేంద్ర, వెంకటాపురం, లంకోజనపల్లి గ్రామాలకు మంచినీటిని సప్లయి చేయనందుకు.

Mr. Speaker:—Cut motions moved.

DEMAND: XVII - MUNICIPAL ADMINSTRATION

Sri R. Satyanarayana Raju; Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులను యింతవరకు ఎంప్లాయీస్‌గా గుర్తించనందు లకు నిరసనగా.

To reduce the allotment of Ra. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాలిటిలో మున్సిపల్ కార్మికులకు ప్రభు త్వము గతంలో రు. 30000లు గ్రాంటు యిండ్లస్థలాలకు మంజూరు చేసినా యింతవరకు స్థలాలు యివ్వనందుకు సదరు గ్రాంట్సును మున్సిపాలిటీవారు యితర పద్దులకు ఖర్చుచేసి నను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా చర్యలు తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

ప. గోదావరిజిల్లా పాలకొల్లు మున్సిపాలిటీలో 12 మంది టెంపరరీ కార్మికులను సమ్మె అనంతరం పనిలో తీసుకొన నిరాకరించిన చర్యను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినా వారిని యింతవరకు పనిలో పెట్టుకొననందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

రాష్ట్రములోని మున్సిపల్ కార్మికులకు సమ్మెకాలంలో జీతాలు యిచ్చే చర్యలు తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

ప. గోదావరిజిల్లా నర్సాపురం మున్సిపాలిటిలోని మున్సిపల్ వర్కర్సుకు యిండ్ల స్థలాల నిమిత్తం రు. 30000లు గ్రాంటు ప్రభుత్వం 5,6 సం.ల క్రితం యిచ్చినను ఇంత వరకు మునిసిపాలిటీవారు యిండ్లస్థలాలకు ఆ డబ్బు ఖర్చుపెట్టకుండా యితర పద్దులకు డైవర్టుచేసి ఖర్చుపెట్టిన పద్ధతికి నిరసనగా.

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

పాలకొల్లు మున్సిపల్ కార్మికులను 12 మందిని సమ్మెలో పాల్గొన్న కారణంగా మున్సిపాలిటీవారు వారిని పనిలో ప్రవేశపెట్టుకొనలేదు. వారి పోస్టు లేవని చెపినా నాగు

సుమారుగా 3 సంవత్సరములుగా చేయుచున్నవారిని పనిలోకి తీసుకోమని కోరటం గురించి.

Mr. Speaker:—Cut motion moved.
Sri B Niranjan Rao: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

For not providing assistance to Machilipatnam Muuicipality to increase the drinking water supply.

Mr. Speaker:—Cut motion moved.
Sri G. Rajaram: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20.800 Municipal Administration by Rs. 100/-

To criticisa the Government for having failed from the attempts of illegal occupation Government Play Ground in S. No: 139 Girls Primary School Ameerpet, Hyderabad by one Sri Parmanand Sanghi inspite of so many ropresentations made by the important local persons. leading to corruption at the level of Municipal Corporation Officials, causing great inconvenience to the public.

Mr. Speaker:—Cut motion moved.
Sri G. Sivaiah: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

రాష్ట్రములోని మునిసిపాలిటీలలో పనిచేయు పాకీపనివారు మొదలైన కార్మికులను నాల్గవతరగతి ఉద్యోగులుగా ప్రభుత్వము పరిగణించనందుకు నిరసనగా యీ కోత తీర్మానము.

Mr. Speaker:—Cut motion moved.
Sri Poola Subbaiah: Sir I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

For not conceding to grant special leave for contingency and work-charged establishement emplopees in various Municipalities of our State, in tune with what was granted for the N.G.O's and teachers for the strike period.

Mr. Speaker:—Cut motion moved.

Sri G. Rajaram: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,63,20,800 Municipal Administration by Rs. 100/-

To criticise the Government for its failure for not providing loans to the Municipalities in Telangana area to implement the schemes for the benefit of public.

To reduce the allotment of Rs. 1.63,20,800 Municipal Administration by Rs. 100/-

To criticise the Government for not providing adequate funds and for not releasing the grants to the Municipalities under teaching grnts, causing unrest among the teachers who are working under Municipal Administration.

Mr. Speaker:—Cut motions moved.

STATEMENT REGARDING THE REVISED TAXI FARES

ట్రాన్స్పోర్టు శాఖమంత్రి (డాక్టర్ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య):— ఇటీవల ఈ పెట్రోలు ప్రైసెస్ ఎక్కువ అయిందని టాక్సీ వాళ్ళు, ఆటోరిక్షావాళ్ళు మాకు ఫేర్సు పెంచాలని రిప్రజెంటేషను చేయడం, అదేకాకుండా కొన్ని స్ట్రయిక్సు కూడా జరగడం మనం చూశాము. ఇవన్నీ మేము ఆలోచనచేసి ఇతర స్టేట్‌లలో కూడా ఏమి చేసినారని అన్నీ తెప్పించుకొని ఆలోచన చేసి ఇప్పుడు ప్రభుత్వము ఇన్‌క్రీజ్ చేయడానికి ఒక డెసిషనుకు వచ్చింది. అది మీకు చదివి వినిపిస్తాను. Sir, ఇప్పుడు టాక్సీ కాబ్సు అప్‌టు 18 హెచ్.పి. ఎగ్సిస్టింగు 40 పైసలు పెర్ కిలోమీటరు ఉంది. దానిని మేము 50 పైసలు చేశాము. మినిమమ్ 75 పైసలు ఉంటే ఇప్పుడు మినిమమ్ 80 పైసలు చేశాము. Taxi cabs above 18 హెచ్.పి. ఇప్పుడు ఎగ్సిస్టింగు 50 పైసలు పెర్ కిలోమీటరు. దాన్ని 60 పైసలు చేశాము. తరువాత మినిమమ్ 1-00 ఉంది. ఇప్పుడు దానిని 1-10 పైసలు చేశాము. Taxi cabs of Station wagon type above 18 హెచ్.పి. 60 పైసలు ఎగ్సిస్టింగు పెర్ కిలోమీటరు. దానిని 70 పైసలు చేశాము. తరువాత మినిమమ్ 1-25 పైసలు ఉంటే దానిని 1-35 పైసలు చేశాము. ఆటో రిక్షా ఇప్పుడు 25 పైసలు పెర్ కిలోమీటరు ఉంది. దానిని ఇప్పుడు 30 పైసలు చేశాము. మినిమమ్ 25 పైసలు ఉంటే దానిని ఇప్పుడు మినిమమ్ 30 పైసలు చేశాము. There is no change in the existing waiting and luggages for all the categories. ఇప్పుడు టాక్సీలలో అంబాసిడరు కార్సులో ఇన్‌క్లూడింగు డ్రైవర్ ఫైవ్ పాసింజర్సును తీసుకొని పోవాలని నియమం ఉంది. దాన్ని ఇపుడు సిక్సు పాసింజర్సు వరకూ చేశాము. This is the announcement, Sir.

Annual Finanual Statement (Budget) for 1971-72

Voting of Demands for GRANTS :

Demand No. XXV-Community Development Project's National Extension Service and Local Development works.

Rs. 7,16,70,000/-

Demand No. XLII-Municipal Administration.

Rs. 1,63,20,800/-

శ్రీ కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్):— మునిసిపల్ డిమాండుపైన నా అభిప్రాయం తెలియజేస్తున్నాను. మన ఆంధ్రప్రదేశ్‌లో మునిసిపాలిటీల పరిస్థితి చాలా దురవస్థలోనై ఉన్నాయని పదేపదే చెప్పడం జరుగుతోంది. ఎన్నిసార్లు యీ డిమాండుపైన మాట్లాడినా మునిసిపాలిటీల పరిస్థితిని బాగుపరచడం యీ ప్రభుత్వం చేయడంలేదు. ఈ మునిసిపాలిటీలు యీ రోజు they are the seperate children of Andhra Pradesh ప్రభుత్వం యీ మునిసిపాలిటీలపట్ల ఎందుకు పక్షపాతం చూపుతున్నారో అర్థం

కావడంలేదు. ఈనాడు 20% of the total population యీ మునిసిపాలిటీలో నివసిస్తూ వుంటారు. State revenues major portion 70, 80% యీ municipal urban population నుంచి వస్తుంది. Sales tax, Income tax, entertainment tax urban population నుంచి ఎక్కువ వస్తుంది. అటువంటి ప్రాంతాలను ప్రభుత్వం యీ విధంగా ఎందుకు neglect చేస్తున్నదో సమాధానం దొరకడం లేదు. మంత్రిగారి బడ్జెట్ 164 లక్షలు వారు అడిగినారండి. మొత్తము 82 మునిసిపాలిటీలు వున్నాయి. అంటే మొత్తం ప్రతి మునిసిపాలిటీకి 2 లక్షల చొప్పున వస్తుంది. మునిసిపల్ కార్పొరేషన్ గ్రాంటు కలిపి ఉంటుంది అనుకుంటాను. 30, 40 లక్షలుపోతే రెండు లక్షలు కూడా ఒక మునిసిపాలిటీకి average న రాకుండా ఉంది. ఇంత తక్కువ మొత్తం provide చేస్తూ యీ ఎడ్మినిస్ట్రేషన్ ఎట్లా నడుపుతున్నారు. ఎందుకు నడుపుతున్నారు? వారికి ఎందుకు తోచడంలేదని నేను మనవి చేస్తున్నాను. ప్రతిదానికి డబ్బులేదు అంటున్నారు. ఎడ్యుకేషన్‌కు అవుతోంది కదా? ఇరిగేషనుకు డబ్బు ఖర్చుపెడుతున్నారు కదా? మన ఆదాయం సరిపోవడం లేదు. ఉన్నదానిలో importance చూసి allocation చేయాలి. ఈ మంత్రిగారికి శ్రద్ధలేదా? Department వాళ్ళు శ్రద్ధచూపించడం లేదా? Cabinet ని ఒప్పించలేకపోతున్నారా? వారు ముఖ్యమంత్రిగారిని ఒప్పించలేకపోతున్నారా? అనే అనుమానం నాకు కలుగుతోంది. 14 కోట్ల రూపాయలదాకా motor vehicles tax క్రింద వారికి income వస్తూండేది. Road tax ఉంది, octroi tax ఉంది. Toll tax ఉంది. Terminal tax ఆంధ్రలో ఉంది. దానిని abolish చేశారు, Professional tax మీద తక్కువ income వస్తోంది. మునిసిపాలిటీలలో ఉండే resources ప్రభుత్వం తీసుకొని Compensation క్రింద ఏదైవాని కళ్ళుతుడిచినట్లు తక్కువ గ్రాంటులు యీ మునిసిపాలిటీలకు యివ్వడం జరుగుతోంది. ఇది చూస్తే చాలా సిగ్గుగా ఉంది పట్టణాలలో ప్రజలు ఎక్కువగా ఉంటారు. Industrial workers ఎక్కువగా ఉంటారు. వారి సౌకర్యాలపట్ల Careless attitude ఎందుకు చూపిస్తున్నదో తెలియకుండా వుంది. పట్టణాలలోగత 10 సంవత్సరాలలో 84% population increase అయింది. Area పెరిగింది దానికి తగ్గ income గురించి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చి 25, 26 సంవత్సరాలు అయినా పట్టణాల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. High Power Committee ని వేసాము అంటున్నారు. High power report ఆగస్టునెలలో వచ్చింది కోటిరూపాయలు అదనంగా పెట్టినాము అని రిపోర్టులో తెలియజేసారు. ఇంతవరకు ఉన్నటువంటి కమిటీ రిపోర్టులేక యీ High power committee ని వేసారా? ఈకమిటీ రిపోర్టు మెరుగ్గా ఉంటుందా? Local finance enquiry commission అని 1956 సంవత్సరంలో సెంట్రల్ గవర్నమెంటు ఒక కమిటీని ఏర్పాటుచేసినది. దాని తరువాత taxation enquiry committee ని 1955 లో ఏర్పాటుచేశారు. Rural urban relationship committee వచ్చింది. ఈ మునిపాలిటీల పరిస్థితి ఏవిధంగా బాగుచేయాలి వనరులు ఏవిధంగా అభివృద్ధిచేయాలి? ఈ పరిస్థితి అద్వాన్నంగా ఉన్నదని దేశం అంతా తిరిగి క్షుణ్ణంగా experts report తయారుచేసి State Government Central Government ను అనుసరించాలని రికమెండేషన్ చేస్తె దానిని బుట్టదాఖలాచేసి ఇంకొ కమిషను పెట్టాము అంటున్నారు. ఇదంతా delaying tactics గా మాత్రం నాకుతెలుస్తోంది. ఈ మునిసిపానిటీల పరిస్థితిబాగుచేయాలని ప్రభుత్వంవారికి ఉన్నట్లు

తోచదు. మునిసిపాలిటీలో డబ్బువారి జీతాలకు సరిపోవడంలేదు. వారిమెవలప్‌మెంట్ పనులకు ఏ మాత్రం డబ్బు మిగలడంలేదు. మరో interesting విషయం ఏమిటంటే దీనికి Ministry ఉంది. ఇట్లా భారతదేశంలో యితరరాష్ట్రాలలో లేదు. పెద్ద Directorate అట్టహాసంగా ఉంది. డైరెక్టర్ ఉన్నారు. సిబ్బందిఉన్నారు డబ్బు లేదు. కాబట్టిపనిలేదు. ఇద్దరు Regional Directors ను ఏర్పాటు చేసారు. ఇద్దరు Deputy Directors ఒకరు కర్నూలులో ఉంటారు మరొకరు విజయవాడలో ఉంటారు Hyderabad లో Regional Director ను వెయ్యాలని ఆలోచన ఉన్నది. కొంత కాలం Additional Director post ఉండేది. ఈ posts ఏమిటి? ఎందుకోసం మీరువేస్తున్నారు? ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉన్నదా లేదా director గా ఉన్నటువంటి వారు సమర్థంగా యీ పని చేసుకోలేరా? ఈ Municipality ని సూపర్‌సేడ్ చేయడం చార్జిషీట్స్ యివ్వడంయిదేవారివని ఈ సిబ్బందిని ఆఫీసర్లను అనవసరంగా పెంచుతున్నారు డబ్బులేనప్పుడు జీతాలకే డబ్బుసరిపోనప్పుడు యీ సిబ్బందినిపెంచడం ఎందుకు ? 1968 లోమునిసిపాలిటీస్ పరిస్థితి Regional committee చెప్పారు. ఈ Regional committee report ప్రకారం వారి ఆదాయం వారి staff కిచ్చే జీతాల కంటే తక్కువగాఉంది. Municipalities లోకూడా సిబ్బంది పెంచడం జరుగుతుంది. ఈ Municipalities యొక్క రోడ్లను వారినే maintain చేయమంటున్నారు కాని ఈ రోడ్లపై నడిచే Vehicles income మాత్రం ప్రభుత్వం తీసుకొంటామంటారు. ఈ మునిసిపాలిటీలను పూర్తిగా నిస్సహాయస్థితిలో ఉంచివారికి income లేకుండా చేసింది. Drainage underground Hyderabad లో తప్పితే ఎక్కడలేదు. బహుశా విజయవాడలో ఉంటే ఉండవచ్చును. open drains Municipality వారు take-up చేసామనరు Municipalties sanitation చూస్తేఎక్కడకు పోయినా ముక్కు మీద వేలు వేసుకొనే పరిస్థితి ఉంది. పరిశుభ్రతలేదు. water supply విషయంలో 80% of the total population కు యీ సదుపాయం లేదు. ఈరోజు లెక్కల ప్రకారం చూస్తే, ఒక వ్యక్తికి 8 గ్యాలన్లు వాటర్ మునిసిపాలిటీల ద్వారా వస్తున్నది. న్యాయంగా 40 నుంచి 60 గ్యాలెన్లు ప్రతి వ్యక్తికి నీటిసరఫరా కావాలి. ఇంత మీగర్‌గా సప్లయిచేస్తే ఎట్లా? ఇక్కడ హైదరాబాదు పట్టణములోనే చూడండి. ఒక లోకాలిటీలో ఉంటే ఇంకొక లోకాలిటీలో ఉండవు. పబ్లిక్ టాప్స్ దగ్గర మేము చూస్తున్నాము. వందలకొలది ప్రజలు బిందెలు పట్టుకొని తెల్లవారుజామున 4 గంటలనుంచి కాచుకొని ఉంటారు. అటువంటి పరిస్థితి యీ సిటీలోనే ఉంటే, ఇంక ఇతర మునిసిపాలిటీలలో ఎటువంటి పరిస్థితులు ఉంటాయో ఊహించుకోవచ్చు. ఇతర డిస్ట్రిక్ హెడ్‌క్వార్టర్సులో చూడండి. విజయవాడలో ఇప్పటికీ వాటర్ ప్రాబ్లమ్, ఒంగోలులో వాటర్ ప్రాబ్లమ్ వున్నది. తిరుపతిలో వాటర్ ప్రాబ్లమ్ ఇప్పటికీ ఉంటున్నది. కాకినాడలో కూడ అదే ప్రాబ్లమ్ వున్నది. బహుశా యిప్పుడు ఇంకా పెరుగుతున్నది. డిస్ట్రిక్ హెడ్‌క్వార్టర్సు మునిసిపాలిటీలలో పరిస్థితి ఈవిధంగా ఉంటే ఇక థర్డుగ్రేడ్ మునిసిపాలిటీలు, చిన్న చిన్న మునిసిపాలిటీలు వీటిలో ఎంతటి అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయో, అక్కడ ప్రజలు ఎంత బాధపడుతున్నారో అనేటటువంటి ఆలోచన కూడ లేకుండా మనము ఏవిధంగా మన వ్యవహారాన్ని సాగిస్తూ పోతున్నామో ఒకసారి మీ దృష్టికి తెస్తున్నాను. తెలంగాణాలో పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా వున్నది. ఆంధ్రలో ఇంతకు పూర్వము ఏదో కాస్తా చేసినారు. ఎందుకంటే అక్కడ 70, 80 సంవత్సరాలు, వంద సంవత్సరాలనుంచి ఉన్నటువంటి

మునిసిపాలిటీలు వున్నాయి. ఇక్కడేమో అంత వయస్సుగలవి లేవు. ఇదివరకు హైదరాబాదు గవర్నమెంటు ఉన్నపుడు ఏమిచేసేవారు. ఏ డెవలప్మెంటు వర్కు ఇచ్చినా, వాటర్ వర్కుగాని, డ్రైయినేజ్ వర్కుగాని ఏది ఇచ్చినా, 75 పర్సెంటు గ్రాంటుగా ఇచ్చి, 25 పర్సెంటు ఏమో లోనుగా ఇచ్చేవారు. ఎందుకోసమంటే ఆ మునిసిపాలిటీకి స్తోమతలేదు. మరి కనీసం ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము తీసుకోండి. 30 లక్షలు, 40 లక్షలు అవుతుంది ఒక మునిసిపాలిటీకి. ఎంత చిన్నదైనా, అంతకు తక్కువైతే సరిపోదు. మరి 30, 40 లక్షలు ఒక అయిటంపైన మునిసిపాలిటీ తీసుకొని, మెయిన్‌గా, ఆ ఇన్‌స్టాల్‌మెంట్సు ఎట్లా కట్టగలుగుతారు? వాటిపైన ఇంటరెస్టు ఎట్లా కట్టగలుగుతారు? ఆ మునిసిపాలిటీయొక్క స్తోమత చూడకుండా ప్రభుత్వము ఈ స్కీముకు 100 పర్సెంటు లోను ఇస్తాము, గాని గ్రాంటు ఇవ్వమని అంటున్నారు. మరి ప్రభుత్వానికి ఆ మునిసిపాలిటీ పట్ల ఎంత ఉదారస్వభావమని చెప్పాలో తెలియడం లేదు. మద్రాసులో కంపోజిట్ స్టేట్‌లో ఉన్నప్పుడు 75 పర్సెంటు గ్రాంటు, 25 పర్సెంటు లోను ఉండేది అప్పుడు. హైదరాబాదు గవర్నమెంటు ఉన్నప్పుడు, నైజాము గవర్నమెంటు ఉన్నపుడు కూడ అదే పద్ధతి వుండేది. కాని ఆంధ్ర రాష్ట్రము ఏర్పడిన తరువాత, ఆ పద్ధతి తీసివేసి 100 పర్సెంటు లోను అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడ అదే పద్ధతి ఏర్పడింది. మనము ఏదైనా మంచి పద్ధతి వుంటే తీసుకోవడంలేదు. ఏదైనా చెడ్డది వుంటే దానిని మాత్రము ఇన్‌సిస్టు చేయడము మనకు పరిపాటి అయింది. ఇది చాలా తప్పుడు విధానము. దీనివలన ఏ మేజర్ వర్కు కూడ ఏ మునిసిపాలిటీ తీసుకోలేనటువంటి పరిస్థితిలో వుంటుంది. కనుక ఇదివరకు ఉన్నటువంటి పద్ధతినే తిరిగి రివైవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత, అధ్యక్షా, మునిసిపాలిటీలకు మిగిలిందల్లా ఒక ప్రాపర్టీ టాక్సు. ఎంటర్‌టెయిన్మెంటు టాక్సును గవర్నమెంటు కలెక్టుచేసి అందులో 90 పర్సెంటు ఇస్తుంది, 10 పర్సెంటేమో ఖర్చుల క్రింద తీసుకొంటుంది. ఈ రెండు టాక్సులే మునిసిపాలిటీకి మిగిలినాయి. ఇపుడు ఈ ప్రాపర్టీ టాక్సుకు ఏమి చేస్తున్నారంటే, రెంటల్ వాల్యూ తీసివేసి క్యాపిటల్ వాల్యూ వేశారు. దానివలన, కొత్త కన్‌స్ట్రక్షన్సుకు ఇన్సెంటివ్ లేకుండా అయింది. ఎవరు కొత్తగా కట్టరు. క్యాపిటల్ వాల్యూమీద తీసుకొని టాక్సు తీసుకోవడం మొదలుపెడితే ఆ వున్న ఇళ్ళు అమ్ముకోవలసిన పరిస్థితి వస్తుంది. తరువాత, అన్ని ప్రాంతాలలోను మీరు ఒకే స్టాండర్డు, ఒకే రేటు వేయడం అంటే, హైద్రాబాదులో ఒక పరిస్థితి ఉండవచ్చు, గుంటూరులో ఇంకొక పరిస్థితి వుండవచ్చు. విజయవాడలో ఇంకొక పరిస్థితి వుండవచ్చు. ఒకే పద్ధతిలో ఈ క్యాపిటల్ వాల్యూ అనే పద్ధతి తీసుకొని వచ్చినారు. ఈ క్లర్కుస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్సు, వీరందరికి థర్డు గ్రేడ్ ఎవాల్యుయేషన్ ఆఫీసర్సుకు ప్రమోషన్సు ఇచ్చి అన్ని మునిసిపాలిటీలకు ఆదేశాలు పంపించి 6 నెలలలో యీ అసెస్మెంటు కంప్లీటు చేయాలన్నారు. వారికి యిదివరకు అనుభవములేదు, ఆ పనిచేసినవాళ్ళు కారు వారు. దానివలన అది ఒక పెద్ద మెస్ చేసిపెట్టారు. దానితో ఒక పెద్ద గోలరావడం, ఆ తరువాత హైకోర్టుకు పోవడం, హైకోర్టు స్టే ఇవ్వడము, ముఖ్యమంత్రిగారి దృష్టికి రావడం, ఆయన కూడ ఇది ఆపండి అని చెప్పడం జరిగింది, ఇదేనా, యీమునిసిపాలిటీసుకు ఉన్నటువంటి ప్రాపర్టీ టాక్సు వ్యవహారము దానిని బాగుచేయడానికి పోయి, హనుమంతుని చేయడానికి పోయి కోతిగా తయారుచేసినట్లుగా యీ విషయము తయారైంది. దీనిని ప్రభుత్వము తిరిగి ఆలోచించాలి. ఎందుకంటే, ఇళ్ళలో స్వంతంగా కట్టుకొన్నవాడు ఉంటేనేమో ఎక్కువ టాక్సు ఇవ్వవలసియుంటుంది,

రెంటుకు ఇచ్చినటువంటి ఇళ్ళకేమో తక్కువ టాక్సు వుంటుంది. మరి ఈ డిస్క్రిమినేషన్ ఏమిటో అర్థంకావడం లేదు. ఇదివరకు కొంతమంది వారి తాతల తండ్రుల ప్రాపర్టీ సంపాదించి కట్టించినటువంటి ప్రాపర్టీగా అని ఉండవచ్చు. కనుక ఇది డిస్క్రిమినేషన్ అవుతుంది. ఏదో ఒక యూనిఫారం పాలసీ పెట్టవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. తరువాత మునిసిపాలిటీలకు సంబంధించి ఒక ఆశ్చర్యకరమైన విషయము వున్నది. మునిసిపాలిటీ ఏదైతే రివిన్యూ వసూలుచేస్తుందో రోజురోజుకు అది గవర్నమెంటు ట్రెజరీసులో జమకట్టవలసి యుంటుంది. మునిసిపాలిటీవారు తమ పేరట అవి బ్యాంకులో పెట్టుకోడానికి వారికి అధికారము లేదు. గవర్నమెంట్ ట్రెజరీలో పెట్టి, అవసరమైనప్పుడు అక్కడనుంచి డ్రాచేస్తూ వుండాలి. బ్యాంకులో వేసుకుంటే ఏదో కొంత ఇంటరెస్టు అయినా వస్తుంది కదా? ఆ ఇంటరెస్టు కూడా వాళ్ళ రివిన్యూమీద లేకుండా చేయడానికి, ఈ గవర్నమెంట్ తమ అవసరాలను చూచుకోవడం, తమ వేస్ అండ్ మీన్స్ చూచుకోవడం కోసం అని గవర్నమెంట్ ట్రెజరీసులో వాళ్ళ డబ్బు కట్టాలని అంటున్నారు. తరువాత ఈ మునిసిపాలిటీసు ఒక్కొక్కసారి లోన్సు తీసుకొంటారు, వాటర్ సప్లయికని, రోడ్సు డెవలప్మెంట్సుకని, ఇంకేదైనా ప్రాజెక్టుసుకోసమని. 20 లక్షలు, 30 లక్షలు, 10 లక్షలు ఈ విధంగా లోన్సు తీసుకొంటారు. ఇది కూడ గవర్నమెంట్ ట్రెజరీలో జమకట్టాలి. అవసరమున్నప్పుడు అక్కడనుంచి డ్రా చేసుకోవాలి. గవర్నమెంటేమో వాడుకొంటుంది, మునిసిపాలిటీ ఏమో దానికి ఇంటరెస్టు కట్టాలి. రేపు ఏదైనా ... స్కీము కొరకు తీసుకొని, ఆ స్కీము ఒకవేళ టెక్నికల్ కారణాలవల్ల ఆగిపోతే, అప్పుడు ఆ డబ్బు ఏమో గవర్నమెంట్ ట్రెజరీలోనే వుంటుంది, దానికి ఇంటరెస్టు ఏమో మునిసిపాలిటీ కట్టవలసి యుంటుంది. కొన్ని మునిసిపాలిటీలు కొన్ని ఇన్వెస్టుమెంట్సు చేస్తున్నాయి. నేషనల్ డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్సు కొనడం, స్మాల్ సేవింగ్సు వేయడం ఇట్లాంటివి కొన్ని ప్రోత్సాహంచేసి మరి ఈ డెవలప్మెంటుకు గవర్నమెంట్ లోన్సుకు కూడ మునిసిపాలిటీలు సబ్‌స్క్రైబ్ చేయమని ఆవిధంగా చేయించినటువంటి పరిస్థితులు కూడ వున్నాయి. ఇది చాలా విచిత్రకరమైన విషయము; చాలా దురదృష్టకరమైన పరిస్థితి. కనుక వారి డబ్బు వారు బ్యాంకులో వేసుకుని దాని ఇంటరెస్టువారు తీసుకొనేటటువంటి ఏర్పాటు యీ ప్రభుత్వము చేయవలెనని కోరుతున్నాను. వారి పట్ల ఇటువంటి అన్యాయమైన పద్ధతులు అవలంబించడం మంచిదికాదని నేను మనవి చేస్తున్నాను.

తరువాత యీ మునిసిపాలిటీలలో స్కూల్సు నడుపుతారు. చాలావరకు ప్రయిమరీ స్కూల్సు వుంటాయి, కొన్నిచోట్ల హైస్కూల్సు కూడ వుంటాయి. వాటి పరిస్థితి చెప్పుకోడానికి సిగ్గుగా వుంటుంది. అవి క్యాటల్ షెడ్సుమాదిరిగా వుంటాయి. క్లాస్ రూమ్సుగా వుండవు. చిన్నచిన్న రూములు, ఒక్కొక్క రూములో 3, 4 క్లాసులు కలిసి వుంటాయి. అందులో 60, 70 మంది పిల్లలు వుండేటటువంటి పరిస్థితి వుంది. వారికి కావలసిన ఎక్విప్మెంటు లేదు, వారికి కావలసిన ఫర్నిచరు లేదు; పిల్లలు కూర్చోడానికి స్థలము వుండదు. మరి ఆవిధంగా స్కూల్సు నడపించుకొంటున్నారు. ఒక ఉపాధ్యాయుడు ఒక ఆఫీసరుతో అన్నాడట—తల్లిదండ్రులేమో ఇంటిలో పిల్లలు గొడవచేస్తారని, వారిని బడికి పంపితే వారి గోల తగ్గుతుందని వారిని ఏవిధంగా అయితే గొడ్లను తెల్లవారి బయలుకు తోలి సాయంత్రము యింటికి తోలుకొని వస్తారో ఆవిధంగానే ఈ పిల్లల పరిస్థితి వున్నది. వారికి చదువు సంధ్య మేము చెప్పడంలేదు, వారు నేర్చుకోవడంలేదు అని ఒక ఉపాధ్యాయుడు ఒక ఆఫీసరుతో అన్నాడట. అది అక్షరాలా నిజమని మనవిచేస్తున్నాను. మరి ఇటువంటి పరిస్థితులలో మునిసిపాలిటీలు ఎందుకు యీ స్కూల్సు నడపడం,

ఎందుకు వారిపైన యీ బాధ్యత పెట్టడము, మరి యీ ప్రభుత్వము ఎందుకు తీసుకోదు అని? పోనీ వారి గ్రాంటు ఇస్తారా ? దానికి స్టాచూటరీ ప్రొవిజన్ వున్నది. గవర్నమెంటు 50 పర్సెంటు యివ్వాలని వున్నది. దానిక్రింద ఇవ్వవలసింది రెండు కోట్లు బకాయీలు వున్నాయి. అటువంటి పరిస్థితులలో మునిసిపాలిటీలలో టీచర్సుకు జీతాలు ఇవ్వలేనటువంటి పరిస్థితులలో స్కూల్సు నడుస్తూ వున్నాయి. యీ విషయం గురించి అసెంబ్లీలో ఎన్నోసార్లు ఎంతోమంది సభ్యులు గొడవచేశారు. ఇది మునిసిపాలిటీలకు ఒక క్రానిక్ కండీషన్ అలుపోయింది. ప్రభుత్వము రెండు కోట్ల రూపాయలు బకాయీలు పెట్టుకొని ఇక్కడ కదలకుండా మెదలకుండా హైదరాబాదులో కూర్చుని ఉపన్యాసాలు చెప్పి ప్రజలను మోసముచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అనేదటువంటి మాట నేను గట్టిగా మనవిచేయదలచుకొన్నాను. మరి ఏమిటి, వారికి ఆ స్టాచుటరీ ప్రొవిజన్ కూడ ఇంప్లిమెంట్ జేయకుండా, అది మీ పైన ఉండేటటువంటి ఆబ్లిగేషన్ కూడ కాదని ఏదో దొంగతిరుగుడు సమాధానాలు చెప్పి, ఆ రిపోర్టు రాలేదని యిదిరాలేదని, ఏదోఒక నెపము పెట్టుకొని ఈ మునిసిపాలిటీలను ఎందుకు ఈ విధంగా బాధలకు గురిచేస్తున్నారని అడుగుతున్నాను. మునిసిపాలిటీస్ యొక్క అడ్మినిస్ట్రేటివ్ సెటప్ గురించి మనవి చేస్తాను. మునిసిపాలిటీస్‌ను నడపటానికిని కమీషనర్స్‌ను ఏర్పాటు చేసినారు. ఈ కమీషనర్స్‌కు వారి క్రింద ఉద్యోగుల పైన ఆఫీసర్స్ పైన డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ తీసుకొనటానికి అధికారం లేదు. అక్కడ ఇంజనీర్ ఉంటారు. అతడు చీఫ్‌ఇంజనీర్ అధికారానికి లోబడి ఉంటాడు. డాక్టర్ ఉంటాడు. ఆయన డి.ఎం.ఎస్. అధిసత్యం క్రింద ఉంటాడు. అందువల్ల అక్కడ ఉన్న ఆఫీసర్స్ కమీషనర్ కంట్రోలు లేకుంటా ఉంటారు. కమీషనర్‌కు వారిపైన డిసిప్లినరీ యాక్షన్ తీసుకొనటానికిగాని డిస్మిస్ అయినా జేయడానికిగాని రిమూవ్ జేయటానికిగాని అధికారం లేదు. అతనికి వారినుంచి ఎక్స్‌ప్లెనేషన్‌అయినా అడిగే అధికారం ఉన్నదో లేదో తెలియదు. ఆయన మాట వినని ఆఫీసర్స్‌ను ఆయన క్రింద పెడుతున్నారు. డబ్బులేని మునిసిపాలిటీలను నడిపే బాధ్యత కమీషనర్ పైన పెడుతున్నారు. ఆఫీసర్స్ ఎవరు పొరపాటు చేసినా, అనాథరైజ్డ్ ఎక్స్‌పెండిచర్ చేసి, ఏదైనా పొరపాటు ఉంటే మునిసిపల్ కమీషనర్‌పైన సర్చార్జి వేయాలని మన ప్రభుత్వం ఒక శాసనం చేశారు. కమీషనర్ జీతమునుంచి కట్ చేస్తారు. కమీషనర్‌పైన అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు ఉండదు. వారు కమీషనర్ మాట వినరు. వారు పేరెంట్ డిపార్టుమెంట్స్ మీద చూస్తూవుంటారు. ఆఫీసర్స్ సరిగా చేయకపోతే కమీషనర్‌మీద సర్చార్జి వేయాలంటే డబ్బుకట్టలేక ఎంతోమంధి కమీషనర్స్ ఇంకోచోటకు ట్రాన్స్‌ఫర్ అయిన పరిస్థితి ఉంది. ఎంతోమంది కమీషనర్స్‌కు రిటైర్‌అయిన తర్వాత పెన్షన్ సెటిల్‌మెంట్ కాలేదు. కొంతమంది పెన్షన్ సెటిల్‌మెంట్ కాకుండానే చనిపోయిన సంఘటనలు ఉన్నవి.

ఈ శాసనం సరిచేయటానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయరుఅని అడుగుతున్నాను. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌ను చైర్‌మన్ ఒకవైపు లాగుతూఉంటారు. ఎలక్టెడ్ మెంబర్స్ ఇంకోవైపు లాగుతూఉంటారు. అక్కడ అంతా పాలిటిక్స్‌తో కూడినటువంటి వ్యవహారం ఉంటుంది. కమీషనర్‌కు అధికారం లేకుండా డబ్బులేకుండా అడ్మినిస్ట్రేషన్ నడపమంటే చాలా హాస్యాస్పదంగా ఉంది. నేను ఒక సూచన చేస్తున్నాను. రివాల్వింగ్ ఫండ్ అనో, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ అనో ఇతర రాష్ట్రాలలో ఉన్నట్లు

మనరాష్ట్రంలో ఏర్పాటుజేసి రెమ్యూనరేటివ్ స్కీమ్సు, మార్కెట్స్ కట్టడము, ముఖ్యమైన సెంటర్స్‌లో బ్లాక్స్ కట్టి రెంట్‌కు ఇవ్వటము — మునిసిపాలిటీలకు పర్మినెంట్ అదాయం రావటంకోసం అటువంటి స్కీము చేయటానికి ఒక రివాల్వింగ్‌ఫండ్ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ అని ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.పబ్లిక్‌హెల్త్ శానిటేషన్‌కూడ మునిసిపాలిటీయే చూడవలసిఉంది, మలేరియా, కలరా ఇటువంటి ఎపిడమిక్స్‌ను చెక్ చేయవలసిన బాధ్యత మునిసిపాలిటీపై ఉంది. కాని వారికి స్టాఫ్ లేదు. ఇవాళ ప్రతి పట్టణంలో ఫుడ్ ఎడల్టరేషన్ బాగా జరుగుతున్నది. ఎడల్టరేషన్ లేకుండా ఏ వస్తువు ప్రజలకు అందటంలేదు. అది చూడటానికి ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్, స్టాఫ్ కావలసివున్నది. కాని ఆస్టాఫ్ లేదు. ఆ స్టాఫ్ ఇవ్వటానికి తగినంత ఫైనాన్స్‌స్ లేవు. అంతా భగవంతుని పేరుమీద యీ వ్యవహారం నడుస్తున్నది. ఆంధ్రలో 10 వేలమంది పాపులేషన్‌కు ఒక ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అని ఒక రేషియోఉంది. ఆంధ్రలో కొంతమంది అయినా ఉన్నారు, తెలంగాణాప్రాంతంలో 50 వేల పాపులేషన్‌కు ఒకడు కూడ ఫుడ్ ఇన్స్‌పెక్టర్ లేని పరిస్థితి వుంది. ఈ పరిస్థితి మెరుగు పర్చవలసిఉంది. స్ట్రీట్‌లైటింగ్ అన్ని చోట్ల ఇబ్బందిగా వుంది. కన్‌సర్‌వెన్సీ స్టాఫ్ సరిగాలేదు. మెకనైజ్డ్ కన్‌సర్‌వెన్సీ అరేంజిమెంట్స్ లెవు. మిడ్‌యీవల్‌ఏజస్‌లో వున్న కన్‌సర్‌వెన్సీ సిస్టమ్ ఇప్పటికీ వున్నది. క్లోజ్డ్ లారీస్‌లో తీసుకువెళ్లటమన్నది లేదు. ప్రజలను దుర్వాసనకు కష్టాలకు గురిజేస్తున్నాము. ఒక్క మునిసిపాలిటీలోకూడ మంచిగా స్లాటర్‌హవుస్‌లేదు. హైదరాబాద్ సిటీలో స్లాటర్ హవుస్ దుర్గంధమైనది ఉంది. మోడరన్‌గా, మంచి వసతులతో ఉన్న స్లాటర్‌హవుస్ లేదని మనవిచేస్తున్నాను. మునిసిపాలిటీస్ క్రింద స్కూల్సు వుంచకుండా ప్రభుత్వంవారు తీసుకొంటే బాగుంటుంది. మునిసిపాలిటీలు ఆ భారాన్ని భరించలేవు. వైజాగ్ టౌన్ ప్లానింగ్ ట్రస్ట్ ఏర్పాటు చేసినారు. వారుకొన్ని ఇండ్లు కట్టడం కోసమని బలవంతంగా ప్రయివేట్ పార్టీస్‌నుంచి లాండ్ ఎక్వయిర్ చేయటం అందులో కొంతభాగంలో ఇండ్లు కట్టడం, కొంత భాగాన్ని ప్లాట్స్ చేసి కొంతమందికి ఇవ్వటం, వారేమొ అందులో ఇండ్లు కట్టకుండా దానిమీద స్పెక్యూలేషన్ బిజినెస్ జరిపి మళ్ళీ వారు ప్లాట్స్ ఇతరులకు అమ్ముకోవటం జరుగుతున్నది. అది నిజమేనా? ప్రయివేట్ పార్టీస్‌ను డిప్రయివ్‌చేసి శాసన బలంతో బలవంతంగా వారినుంచి స్థలం తీసుకొని ప్లాట్స్‌జేసి మీకుకావలసినవారికి ఆప్లాట్స్ అలాట్ చేయటం వారు ఆ కండిషన్స్ ఫుల్‌ఫిల్ జేయకుండా పోవటం జరుగుతున్నది. ఆంధ్రలో ఉన్న మునిసిపాలిటీలు కంటె తెలంగాణాలో ఉన్న మునిసిపాలిటీలు ఇంకా బాక్ వర్డు స్థితిలో వున్నవి. వీరికి అసలు రిసోర్సెస్‌లేవు. తెలంగాణాలో 7,8 మునిసిపాలిటీలలో ఇన్‌కమ్‌కంటె ఖర్చు ఎక్కువ వుంది. 68 రిపోర్టు ప్రకారం డస్ట్‌ప్రూఫ్ రోడ్స్ ఆంధ్ర ప్రాంతంలో 1942 కిలోమీటర్సు పొడుగు వేసినారు. తెలంగాణాలో 106 కిలోమీటర్సు మాత్రమే వేయటం జరిగింది, ఒక్క గుంటూరు మునిసిపాలిటీలో వేసిన దాంట్లో సగం మొత్తం తెలంగాణాలో వేశారన్నమాట. తెలంగాణాలో యీ విధంగా బ్యాక్‌వర్డునెస్ వుంది. మొత్తం మునిసిపాలిటీల పరిస్థితి అధ్వానంగావుంది. ఆ అధ్వాన్న పరిస్థితిలో ఇంకా అధ్వాన్నంగా తెలంగాణా మునిసిపాలిటీలు వున్నవి. వాటిని బాగు చేయటానికి వాటి అడ్మినిస్ట్రేషన్ చక్కదిద్దటానికి ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషనుకు సంబంధించి రెండుమాటలు చెబుతాను, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ పరిస్థితి మనకు బాగాతెలుసు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 15 సం. లు అయింది. ఇది కేపిటల్‌సిటీ. ప్రభుత్వం యీ కార్పొరేషన్‌కు "ఇదిగో కోటి రు.లు ఇస్తున్నాము,

డ్రయినేజ్‌కోసం వాటర్‌సప్లయికోసం, రోడ్సుకోసం పెంపుతీసుకోండి" అని ఉదార స్వభావం చూపించలేదు, ఎప్పుడో నిజాంగవర్న మెంట్ ఏ గ్రాంట్ ఇచ్చిందో, అంతే గ్రాంటు 20 లక్షలు యీ ప్రభుత్వం ఇచ్చారు. క్రిందటి సంవత్సరం 40 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ఎనౌన్స్ చేసింది. తెలంగాణా తగాదాలలో వాటిచి తీసుకోమని తర్వాత అన్నారు. గవర్న మెంట్ చెప్పిన స్కీముకు అ డబ్బు ఖర్చుపెట్టమంటే తమఇష్టంవచ్చిన స్కీములకు వారు ఖర్చుపెడతామన్నందున వారు అప్పుడు ఇవ్వలేదు. ఇపుడు 30 లక్షలు ఇస్తామని యీ డిమాండులో సెలవిచ్చారు. ఇదివరకు 40 లక్షలు ఇస్తామన్నారుకదా. ఇప్పుడు 10 లక్షలు తక్కువచేసి 30 లక్షలు ఎందుకు చేయవలసి వచ్చింది? కార్పొరేషన్ ఆర్థికసరిస్థితి బాగాలేదనే విషయం మనకుతెలుసు. మునిసిపల్ కార్పొరేషన్‌లో కరప్షన్‌అన్ని లెవెల్స్‌లో ఎక్కువ అయిపోయిందనే విషయం మన అందరకు తెలును. కంట్రాక్టర్స్‌కు, యింజనీర్స్‌కు డైరక్టర్స్, సూపర్‌వైజర్స్ వీరందరికి హేడే అని మనవిచేస్తున్నాను. డబ్బులు యిచ్చుకుంటేనే ఏదైనా పని జరిగేటటువంటి పరిస్థితి యున్నది గాని లేకపోతే చేసేపరిస్థితి లేదు, ఎలక్టెడ్ వింగ్ వద్దు. స్పెషల్ అఫీసర్‌ను పెట్టి కార్పొరేషన్‌ను ఉద్ధరిస్తాము అని అన్నారు. మంచిపని జరుగుతుంది అనుకొన్నాము అనుభవం గలవ్యక్తి యిదివరకు కమిషనర్‌గా పనిచేసిన శాస్త్రిగారిని స్పెషలు ఆఫీసర్‌గా వేశారు. అందరము అనుకొన్నాము. రెండు సంవత్సరాలలో కొంత అయినా ఈ సిటి అభివృద్ధి చెందుతుంది. మొట్టమొదటలో ఆయన బాగానే మొదలు పెట్టినారు. మార్నింగు 5 గంటలకు లేవడం యిన్‌స్పెక్షన్ చేయడం. దానిలో పనివారందరు హడలిపోయారు. స్వీపర్స్ 7 గంటలకు 8 గంటలకు వారి ఇష్టంవచ్చినట్లి కనబడేవారు. వీధులలో ఈయన తిరుగుతున్నాడనే భయంతో ఎవరి డ్యూటికివారు సరిగా రావడం జరుగుతోంగి. అడ్మినిస్ట్రేషన్ టిప్‌టాప్‌గా జరిగింది. ఆయన మళ్ల రొటీన్‌లో పడ్డాడు. కార్పొరేషన్‌లో వ్యవహారంకూడ రొటీన్‌లో పడ్డది అని మనవిచేస్తున్నాను. ఆయన ఎప్పుడు చూచినా ఫైల్‌లో మునిగి పోయి ఉంటాడు. ఎప్పుడు చూచినా ఆయనకు ఈ మినిష్టర్స్ పనిచెప్పడమే. సెక్రటేరియట్‌కు పోవడం. అసెంబ్లీకి పోవడం. ఈ పనికోసం ఇంకో ఆఫీసర్‌ను పెట్టికొనిలేకపోతే శాస్త్రిగారిని ప్రత్యేకం ఈ పనికోసం పెట్టుకొని అక్కడ ప్రజల అవసరాలు తీర్చడం కోసం యింకెవరనైనా ఏర్పాటు చేస్తే బాగావుంటుంది. ఆయనను ఇక్కడ కూర్చోనీయకుండా చేయనీయకుండా డబ్బే యివ్వకుండా పనిచేయాలనే పరిస్థితి వచ్చినది. ఒక విషయాన్ని గురించి ప్రభుత్వాన్ని స్పెషల్ అఫీసర్‌ను అభినందించదలచుకొన్నాను. లాస్ట్‌యియర్ ఫ్లడ్స్ వచ్చినప్పుడు ప్రజలు ఇబ్బందులకు గురిఆయినప్పుడు వెంటనే తక్షణమే ప్రైమ్‌లీ యాక్షన్ తీసుకొని ప్రభుత్వంవారు కార్పొరేషన్‌వారు ప్రజల దగ్గరకు పోవడం వీలైనంత సహాయం వారికి అందజేయడం, వారికి రక్షణ కలిగించడం జరిగింది. పనిచేశారు. అది వారి కనీసధర్మం. ప్రభుత్వంగా కాకుండా హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్ మీదచేసినారు. మంచిగా రిపోర్ట్సు తయారుచేసి తెలివిగా చాకచక్యంగా సెంట్రల్‌గవర్నమెంటుకు రిపోర్టు పంపి నాలుగున్నర కోట్ల రూపాయలు మునిపిపల్ కార్పొరేషన్‌కు వచ్చేటట్లు వారుచేసినారు. శాస్త్రిగారు ఎక్కువగా కృషిచేసినారు. ఇంజనీర్స్ ఎక్కువ కృషిచేసినారు. వీరందరు కృషిచేసి ఈ సిటికి ఈ ప్రభుత్వం చేయలేనటువంటి సహాయాన్ని సెంట్రర్ గవర్నమెంట్ నుంచి తీసుకువచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను, ఆ నాలుగున్నర కోట్ల రూపాయలు వచ్చినాయి. వాటిని ఏదోవిధంగా ఆడ్డగోలుగా ఖర్చుపెట్టకుండా ఒకస్కీము వేసి, సిటిలో

కంప్లీటుగా డ్రెయినేజ్ బాగుచేయండి. వాటర్ డ్రెయిన్‌గాని, సీవేజ్ డ్రెయిన్‌గాని మొత్తం బాగుచేయండి. శాస్త్రిగారు వచ్చిన తరువాత ఇంకో మంచిపని జరిగింది. మెయిన్ రోడ్సు బాగుపడుతున్నాయి. తిరగడానికి వీలు పడుతున్నాయి కౌన్సిలర్సు ఉన్నప్పుడు లోకాలిటి రోడ్సు చూసినారుగాని మెయిన్‌రోడ్సు వారు పట్టించుకోలేదు. లోకాలిటిస్ పైననే కాన్‌సన్‌ట్రేట్ చేసేవారు. మెయిన్‌రోడ్సు 10,15 సంవత్సరాలనుంచి నెగ్‌లెక్టె కావడం టరుగుతున్నది. ఈ మధ్య మెయిన్‌రోడ్సు బాగుపడడం అనేది చూస్తున్నాము. స్లమ్ క్లియరెన్స్ అనేది ఉన్నది ఎక్కడో ఒకచోట ఒకప్రాంతం తీసుకోండి. కొంత ఓల్డు సిటిలో ఖర్చుపెట్టండి. కొంత సికిందరాబాద్‌లో ఖర్చుపెట్టండి. మీరు తెచ్చి నడబ్బు గౌలిగూడాలో అఫెక్టెడ్ పీపుల్‌కు ఇచ్చేది కాకుండా కాంప్రహెన్సివ్ ప్లాన్ వేసి చేయాలని కోరుతున్నాను. ఒకనెల లోపల ఖర్చుపెట్టాలని టెండర్స్ ఇచ్చారట. నాలుగు లక్షలు 5 లక్షలు పనులు ఇచ్చి ఒకనెలలో ఖర్చుపెట్టమని చెపితే ఖర్చుఅయినా కాకపోయినా రిపోర్ట్సు తయారు అవుతాయి. ఆ విధంగా కాకుండా జాగ్రత్తగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతపెద్ద మొత్తం ఈ సిటీకి ప్రప్రథమంగా దొరికింది. దానిని ఉపయోగించుకొని కాపిటల్ సిటిని బాగుచేయడం కోసం వారుకృషిచేయాలని మనవి జేస్తున్నాను, మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరపాలని నేను గట్టిగా వారిని కోరుతున్నాను. ఇప్పుడు నార్మల్సి ఏర్పడ్డది.ఏ అవకతవకలు గందరగోళాలులేవు. కార్పొరేషన్ లేకపోవడం వల్ల ప్రజలు చాల బాధలకు గురి అవుతున్నారు. ఏ వ్యక్తి ఏ ఆఫీసర్‌ను కలవడానికి వీలు లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఎక్కడో మోరీతట్టుకొన్నది అంటే ఆ డ్రెయిన్ తీయలంటే ఏ యింజనీర్ దగ్గరకో పోవడం అనేది ఉంటుంది కౌన్సిలర్స్ వెళ్ళి యివన్నీ చూచుకొనేవారు రాజకీయకారణాలచేత, హైదరాబాద్ ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ పక్షంవారు గెలవలేరు అనేభావం వారిమనస్సులో తట్టి ఏదోసాకుచూపి కార్పొరేషన్‌ను సూపర్‌సీడ్ చేయడం జరిగింది చేసినారు, ఆ క్రెడిట్ మీకే దక్కింది. ఒక సంవత్సరం అయిపోయింది. ఇప్పుడు ఎలక్షన్స్‌కు నార్మల్ పరిస్థితులు వున్నాయి, రెండు సంవత్సరాలపాటు ఏదైతే యాక్ట్ చేసినారోదానికి ఈసెషన్‌లో అమెండ్‌మెంట్ తీసుకువచ్చి ప్రజాస్వామికమైన కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి కార్పొరేషన్‌ను చేయాలి అని నేను ఖచ్చితంగా యీ ప్రభుత్వమును కోరుతున్నాను. వారు చేయకపోతే యీ ట్విన్‌సిటీస్ ప్రజలపట్ల చాల అన్యాయం చేసినవారు అవుతారని మనవి చేస్తున్నాను. హైదరాబాద్ కార్పొరేషన్‌కు రీజినల్ కమిటినుంచి ఎప్పుడు దమ్మిడి ఇవ్వలేదు. ప్రభుత్వము రూరల్ పాప్యులేషన్ వైపు పక్షపాతం చూపిస్తున్నది. రీజినల్ కమిటివారు పల్లె ప్రాంతం ప్రజలే అంటున్నారు. నాకేమి వారిపైన వ్యతిరేకం లేదు. రూరల్ పాప్యులేషన్ చాల కాలంనుంచి బాధలకు గురి అయినవారు. వారికి చేయవలసిందే. ఇక్కడ ఉన్నటువంటివారికి కూడ అంతో యింతో సదుపాయం చేయవలసిన బాధ్యత మీకు వున్నదని గుర్తు చేస్తున్నాను. కనీసం కోటిరూపాయలు అయినా రీజినల్ కమిటి హైదరాబాద్ సిటికి యివ్వాలని, వారికి ఏర్పడ్డటువంటి సర్‌ప్లసెస్‌లో పెద్దభాగం యీ సిటినుంచి వచ్చినదని మనవి చేస్తున్నాను. ఈ రోజు తెలంగాణా రెవెన్యూలో పెద్ద భాగం యీ పట్టణ ప్రజలనుండి వస్తున్నది. దానిలో వారికి షేర్ యున్నది. అది యివ్వాలని మెహర్బానీగా అడగడంచుకోలేదని చెపుతున్నాను. తమరు కూడ ఈ విషయం ఎన్నోసార్లు శ్రద్ధ తీసుకొన్నారు. తీర్మానాలు పాస్ చేయిస్తున్నారు మీ పక్షాన. అందరికి చెప్పినారు కూడ. ఆ ప్రయత్నం ఫలించలేదు. ఇది అన్యాయమని మనవి చేస్తున్నాను.

తెలంగాణ శాసనసభ్యులము అందరము కూడ కనీసం ఒక కోటిరూపాయలు అయినా ఈ పట్టణాన్ని బాగుచేయడం కోసం ఆ సర్‌ప్లస్‌నుంచి యివ్వాలని కోరుతున్నాము. నల్లకుంట లాండ్‌కు సంబంధించి 50 పైసల చొప్పున బీదప్రజలకు హరిజనులకు పంచాలు అని ఒక తీర్మానం తీసుకు వచ్చి చేశారు. ఈ మంత్రిగారు ముఖ్యమంత్రిగారు, స్పెషల్ ఆఫీసర్‌గారు అందరుపోయి అక్కడ ఏదో మీటింగ్ పెట్టారు. ఇదివరకు యిదే తీర్మానం కార్పొరేషన్‌చేస్తే కార్పొరేషన్ దుబారా చేస్తున్నది. మునిసిపల్ కార్పొరేషన్ కాస్ట్లీ లాండ్ అంతా ప్రజలకు యిచ్చేయమంటోంది, తప్పు పని చేస్తున్నదని - This is one of the main reasons in superseding the corporation ఇప్పుడ సంవత్సరం - అయిన తరువాత వీరికి ఆ పని మంచి పని అని తోచినది. బీదప్రజలకు, హరిజనులకు ఆ కార్పొరేషన్ రిజల్యూషన్ ఆయినా అమలు చేయమని జి.ఒ. చేసినారు. ఏమిటి ఈ ప్రభుత్వం చేస్తున్న పని? ఆ కార్పొరేషన్ రిజల్యూషన్ అమలు చేయాలని జి.ఒ. చేసినారు. ప్రభుత్వం పిచ్చిగా వ్యవహరిస్తున్నారా? ఇది తప్పు చేస్తున్నారని లోకనాథం రిపోర్టులో మెయిన్‌చార్జిగా కార్పొరేషన్‌పైన పెట్టినారు. సూపర్‌సీడ్ చేయడంకోసం. అప్పుడు ఆ రిపోర్టు ననుసరించి తప్పులు చేస్తున్నారని సూపర్‌సీడ్ చేసినారు. ఇప్పుడు ఆదే రిజల్యూషన్‌ను యింప్లిమెంట్ చేయమని గవర్నమెంట్ జి.ఒ. చేసినది. హరిజనులకు రిజిష్టర్‌చేసి యివ్వమన్నారు. హట్స్‌సొసైటి ప్రెసిడెంట్ పేరున రిజిష్టర్ చేశారు. పైకి తక్కువ డబ్బు తీసుకుంటున్నారనేమాట వింటున్నాము. అటువంటి పరిస్థితికి ఎందుకు ప్రభుత్వం ఆస్కారం యిచ్చినది? గవర్నమెంటు జి.ఒ.కు వ్యతిరేకంగా మునిసిపల్ కార్పొరేషన్ రిజల్యూషన్‌కు వ్యతిరేకంగా గవర్నమెంటు ఆ పని ఎందుకు చేసినది? అని అడుగుతున్నాను. పంచాయితీరాజ్ ఏ ఉద్దేశ్యంతో మొదలు పెట్టినామో, కమ్యూనిటి డెవలప్ మెంట్ ఏ ఫిలాసఫి అయితే దానివెనకాల ఉన్నదో అది పూర్తిగా డిఫీట్ అయిపోయింది. పంచాయితిసమితులలో డబ్బు లేవు. ఆకారం మాత్రం మిగిలిపోయింది. జీతాలు యివ్వడం తప్ప యింకొక పని చేయడంలేదు. మోటార్‌లలో ఎక్కి తిరగడం తప్ప యింకో పనివారికి మిగిలిపోలేదు. ఆఫీసర్‌లకుగాని ఎవరికి గాని డబ్బే లేనప్పుడు యింత పెద్ద సిబ్బంది పెట్టుకొని యింత టాప్‌హెవి అడ్మినిస్ట్రేషన్ ఎందుకు పెడుతున్నారని అడుగుతున్నాను. పంచాయితి సమితులకు అసలే పని లేకుండాపోయింది. త్రిటయర్ పద్ధతి తీసివేసి ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్నవాడిని కాబట్టి, డిసెంట్రలైజేషన్‌లో విశ్వాసం ఉన్నవాడిని కాబట్టి బొత్తిగా పంచాయితీరాజ్ కాన్సిల్ చేయమని, అబాలిష్ చేయ మని చెప్పనుగాని పంచాయితి సమితులను మాత్రం తీసివేయండి. వృధా ఖర్చు అయి పోయింది. పంచాయితీలలో జగడాలు ఎక్కువ అయిపోతున్నాయి. కాంప్‌లు పెట్టడం, పొలిటికల్ స్ట్రయిక్స్, కిలొసల్ వేస్టు ఆఫ్ మని జరుగుతున్నది. అవి తీసివేసి పంచా యితీలను స్ట్రెన్‌దెన్ చేయండి. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను వెంటనే వేయండి. విలేజ్ లెవెల్ ఆఫీసర్స్‌ను ఎవరినో పంపిస్తామన్నామని అన్నారు. అది కాలేదు. గ్రూప్ ఆఫ్ విలేజెస్ కలిపి కొంత టాక్సెస్‌వేసి కలెక్షన్ బాగా చేసి ఆ గ్రామాలను బాగు చేయడం కోసం ప్రయత్నం ప్రభుత్వం చేయడంలేదు. ఊరికే ఏదో మంజూరు యిస్తున్నారు. పంపిస్తున్నారు. 71/2 కోట్ల రూపాయలు మంజూరు అడిగారు. మనకు 21 జిల్లాలు వున్నవి. ఒక్కొక్క జిల్లాకు 35 లక్షలు యావరేజ్‌గా పడుతున్నది. ఆ 35 లక్షలతో 25 లక్షలు జీతాలకు పోతాయి. 10 లక్షలు డెవలప్‌మెంట్ కోసం. ఏమి చేస్తారు? 25 లక్షలు జీతాలకు పెట్టి సిబ్బందిని పెంచుతున్నారు. ఎందుకు యిదంతా చేయడం ప్రజల

డబ్బు దుబారాచేయడం దేనికోసం? ఎలక్షన్‌కోసం యిబ్బంది ఉండి ఏవిధంగా చేస్తారోగాని కనీసం ముందుగా ఆలోచించి మంచి మార్గాన పడేయడంకోసం చేయాలి. జీతాలు తీసుకొని ఆఫీసర్‌లు తిరగడం, మేము సమితి ప్రెసిడెంట్‌లమని, పంచాయితి సర్‌పంచ్‌లమని చెప్పుకొని తిరగడానికి తప్ప పొలిటికల్‌గా ఉపయోగపడడం తప్ప దీనివల్ల సమాజానికి దేశానికి ఉపయోగం పోయిందని మనవి చేస్తున్నాను. ఎలక్షన్స్‌కూడ బ్రాడ్ వేస్‌చేయండి. కొద్దిమందిని తీసుకునిపోయి కాంపులలో బలవంతంగా పెట్టిన పరిస్థితి యున్నది. నాబోటి వాడిని పట్టుకుపోలేరు గాని బలవంతంగా కాంప్‌లతో పెట్టే పరిస్థితులు వున్నాయి. మనకు తెలుస్తున్నది. కాబట్టి అటువంటి పరిస్థితులు మార్చడం కోసం ప్రయత్నం చేయాలి అని వారికి ఉదారంగా గ్రాంట్స్ యివ్వాలి ఉన్నంతకాలం అని మనవి చేస్తున్నాను. ఇంక appointments కు సంబంధించి, selections పెట్టలేదు చాలా కాలంనుంచి. ఎందుకు పెట్టడం లేదు? ఎవరికో ఒకరికి యిచ్చేస్తే క్రిటిసిజమ్ వస్తుంది, వారికి కావలసిన వారిని పెట్టుకుంటారు అనే మాట వస్తుంది కాబట్టి. వెంటనే Selection committees ను appoint చేయవలసిందిగా కోరుతున్నాను. పంచాయితీరాజ్ యిన్‌స్టిట్యూషన్స్‌ను యే వుద్దేశంతోనయితే తీసుకున్నారో ఆ వుద్దేశాన్ని పూర్తిచేయండి. అవసరమయితే ఇంకా ఎక్కువ డబ్బును కేటాయించండి. ప్రజల డబ్బు దుబారా కాకుండా చూడండి, యీ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మీకు హృదయపూర్వకధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :—అధ్యక్షా, తమరుదయతో నాకుఅవకాశంయిచ్చినందుకు ముందు నాధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈసభవారియెదుట రెండుపద్దులున్నాయి. మొట్టమొదట మునిసిపాలిటీస్ గూర్చిరెండుమాటలు చెబుతాను మునిసిపల్ మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దును నేనుబలపరుస్తున్నాను. వారు కొన్ని మంచిపనులు చేశారని, అందుచేత వారిని అభినందిస్తున్నాను. నేను పల్లెటూరిలో పుట్టాను. మునిసిపాలటీలలోని అనుభవం నాకుతక్కువ. మంచిపనులు చేసినప్పుడు తప్పకుండా చెప్పుకోవాలి. నాకుతెలిసినంతవరకు, మా పశ్చిమగోదావరిజిల్లా ఏలూరుతాలూకాకు సంబంధించి—ఏలూరు పట్టణం సగం పట్టణం low lying area లోవున్నది. రెండుదుక్కుల వర్షం వస్తే వీధులన్నీ మునిగిపోయిప్రజలునానా అవస్థ పడడం జరుగుతున్నది. అటువంటిచోట్ల డ్రెయినేజి సిస్టం కొరకు ప్రభుత్వం వాని సహాయ సహకారులతో కృషిచేస్తూవచ్చారు. ఏలూరు పట్టణంలో నీటికొరతను solve చేయడానికి గాను చెరువును లోతుచేయడమొకటి, రెండవది రిజర్వాయర్ ఒకటి అక్కడ ఒక సంవత్సరంలో పూర్తిఅవుతుందనుకుంటాను. దానిని కూడా చేస్తున్నారు సంతోషం. ఒక విషయం యీ సందర్భములో తమదృష్టికి తీసుకువస్తాను. ఈ మునిసిపాలిటీస్ బాగుపడాలనే అందరికివుంది. అక్కడవున్నా ప్రజానీకం, తమకు కావలసిన సదుపాయాలన్నీ — మునిసిపాలిటీస్, సాధ్యమైనంతవరకు ప్రజాప్రతినిధులు తమ క్షేమం గూర్చిఆలోచించి చేస్తారని వారిఆశ. కాని, అనుకున్నంతగా జరగడంలేదు. ఆయితే, ప్రజాస్వామికంలో—ప్రాధమిక దశలో యిటువంటి అవాంతరాలు వస్తూనేవుంటాయి. ఈ మునిసిపల్‌కౌన్సిలర్స్‌గా వచ్చేవారిలో శ్రద్ధచేసేవారు తక్కువ రెండవది—మునిసిపాలిటీస్‌మీద ఎప్పుడు చూసినా యీ సభలో ఒక వివాదంలేవదీస్తారు. రెంటల్ బేసిస్సా; కాపిటల్‌బేసిస్సా ఏవిధంగా వసూలుచేస్తారు ఇండ్లమీద? అని. ఏ పన్నూ కట్టకుండా వుండాలనే ప్రతివాడికి ఉంటుంది. అది సహజం. అందుచేత, ఆ బేసిస్, యీ

బేసిస్ అని అనుకుంటూ అసలు మునిసిపాలిటీకి డబ్బుకట్టకపోతే దానితోబాటుగా సదుపాయాలు జరగాలని కాంక్షవుండడంవలన యీ దౌర్బల్యానికి దారితీస్తున్నది. కాని, మునిసిపాలిటీలకు కట్టవలసిన పన్ను వారు కడుతున్నారా? ఒక హైపవర్ కమీషన్‌ను తీసివేశారు వారిచేత నిర్మొగమాటంగా చేయించి, పరిస్థితినిగూర్చి సరియైన అవగాహన తీసుకుంటేతప్ప మునిసిపాలిటీలు సరిగా తమ కార్యక్రమాలను నిర్వహించడానికి మనమేమి చేయలేమని నేను భయపడుతున్నాను. మునిసిపాలిటీల వనరులు పెంచడానికి ప్రయత్నించాలి.

రెండవది మునిసిపల్ స్కూల్సు కొన్నివున్నాయి. అయితే, మునిసిపల్ ఆక్టు ప్రకారంగా ఎడ్యుకేషన్ వారి రెస్పాన్సిబులిటి కాబట్టిజీతాలువారేఇచ్చుకోవాలి అన్నారు. ఇవి రెండు మూడు రకాలుగా వున్నాయి. కొన్నిస్కూల్సు యిదివరకు ప్రైవేటు యాజమాన్యం క్రిందవున్నప్పుడు తీసుకొని స్పెషల్‌ఫూల్‌గా కొన్నాళ్ళుపెట్టి అటుతరువాత మనమే హాండోవర్ చేశాము. మరికొన్ని స్కూల్సు వారికివారే తీసుకొన్నారు. అటు తరువాత, అవి మునిసిపాలిటీస్‌కు హాండోవర్ కావడం జరిగింది. డి. పీ. ఐ. గారు మామూలుగా ఎడ్యుకేషనల్, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కోడ్ క్రింద తక్కిన స్కూల్సు అన్నీకూడా పంచాయితీరాజ్ ద్వారా — అంటే జడ్. పిస్‌ద్వారాయిస్తున్నారేగాని, మునిసిపల్ ఏరియాలో వుండే స్కూల్సుకుఅడగ్గా అడగ్గాజీతాలు పేరుకుపోగా, ఇక్కడికి టెలిగ్రామ్సురాగా వారునిరసనవ్రతాలతో చచ్చిపోతున్నారు అనిచెప్పినప్పుడు మాత్రమే ఏదోకాస్త దయాదాక్షిణ్యంక్రింద పడేస్తున్నారు. అలాకాకుండా యీస్కూల్సు విషయంలో కూడా రెగ్యులర్‌గా వారికి రావలసినడబ్బును ఎడ్యుకేషన్ పద్దుక్రిందచేర్చి వారునెలనెలా సంప్రదింపులు, రాయభారాలు పంపించే అవస్థలేకుండా చేయడం చాలాఅవసరం. అదేగాకుండా, యీస్కూల్సుకు సరియైన బిల్డింగులు లేవు. ఎవరయినా ఒక యజమాని గనుక నేను స్కూల్సుపెడతాను అంటే, ఎడ్యుకేషనువారు రికగ్నిషన్ యిచ్చేముందు అనేక రకాలైన కోరికలు, కండిషన్స్ పెడుతూ వుంటారు. కాని, యీ స్కూల్సు మాత్రం చూడడానికి కూడా వీలులేని, దుర్భరమైన దుర్గంధభూయిష్టమైన పరిసరాలలో వున్నాయి. వీటికి బిల్డింగ్సు కట్టడానికి మునిసిపాలిటీస్‌వద్ద డబ్బువుండదు. ఎవరయిన వున్నావారు కలసివస్తారా అని అంటే అటువంటిఐక్యమత్యం కనబడదు. అందుచేత, బిల్డింగ్సుగూర్చి శ్రద్ధచేయాలని మనవిచేస్తున్నాను. కేవలంటీచింగుకు సంబధించిన వనరులు లేకపోయినా, యీ బిల్డింగ్సులో, పిల్లలంతా ఒకచోటవుంటారు కాబట్టి, వారికి కావలసిన కనీస సదుపాయలు, డ్రింకింగ్ వాటర్ సప్లయి, లేక వారి కాల్స్ ఆఫ్ నేచర్‌కు కావలసిన సదుపాయాలుకూడా లేకుండా,పిల్లలందకి యిది రాంగ్‌ఫుల్‌కన్‌ఫైన్‌మెంటా ? అనేపద్ధతిలో, అటుపంటి వాతావరణంలో వుండడం మంచిదికాదు. దీనిని గురించికూడా పట్టించుకోవాలి, మునిసిపాలిటీస్‌లో చాలా పేద ప్రజానీకం వుంటారు. ఈ పేదప్రజానీకానికి ఏవిధమైన సదుపాయం జరగాలన్నప్పటికి కూడా, మనం ప్రత్యేకమైన శ్రద్ధచూపితేతప్ప జరగవు. మీకు తెలుసు—చిన్నచిన్న బజార్లలో కొట్లువున్నాయి; వీటిని ఎవరయినా అడిగినప్పుడు, పెద్దరెంట్స్ యిచ్చినప్పుడుతప్ప యివ్వరు. మనస్థలాలలోవున్న కొట్లను మనవెంటతిరిగే వారికి ధారాదత్తంచేసి, వారిపేర కొట్లుపెట్టుకొంటూ, వారి దగ్గర సబ్-లీజ్ చేయించుకొని వీరువుంటున్నారు. ఇదిచాలా తప్పు. పేదవాడికి యివ్వవలసివచ్చినప్పుడు ఎంక్రోచ్‌మెంట్ ఆక్టుఅడ్డువస్తుంది. కాని మనకు కావలసిన వారు మాత్రం కావలసినచోట, గుడిశెలుపెట్టి హౌస్‌పెట్టి రెంటవుట్

చేస్తే,దానికి అభ్యంతర పెట్టకుండా, మనం చూస్తూకూర్చుంటాము. ఇదిచాలాతప్పు. ఇటు వంటి ఎన్నోఎంక్రోచ్‌మెంట్స్ యీనాడు మునిసిపల్ లిమిట్స్‌లోవున్నాయి. వాటివల్లబాగు పడేవారు మనచుట్టూతిరిగేవారు అయినప్పుడు, చూసే ప్రజలు దీనిపై ఏమనుకుంటారో, ఏ విధంగా వ్యాఖ్యానిస్తారోకూడా గమనించడం చాలా అవసరం.

తాడేపల్లి గూడెంలో-మీకు తెలుసు-కలెక్టరు, నిప్పులాంటి మనిషి చాలా నిర్మొగ మాటస్థుడు. అన్ని ఎంక్రోచ్‌మెంట్సురిమూవ్ చేశారు చాలా సంతోషం. రోడ్డుకు అడ్డం వచ్చినప్పుడు అదిప్రజానీకపు, సాముదాయకపు ప్రయోజనంకొరకు అయినప్పుడు తప్ప కుండా తొలగించాలి. చాలా మంచిదే. దానిమీద కొంతమంది వెస్టెడ్ యింటరెస్ట్స్‌వున్న వారు హైకోర్టుకు వెళ్ళారు. అదికూడా చూశాము హైకోర్టుకూడ ప్రజలయొక్క అవసరమే గొప్పది, ప్రజలక్షేమమే గొప్పది అని కొట్టిపారేశారు. కాని మార్జిన్‌లోనేమీకు ఎంక్రోచ్ మెంట్‌లేకుండా వేసుకొంటామని అడిగితే పర్మిషన్ ఇవ్వరు. ఇదివరకు పి. డబ్ల్యు. డి. వారు ప్లాట్స్‌వేసియింత ఆనియిచ్చేవారు. అట్లాయిప్పుడు యివ్వడంలేదు. చిన్న కర్రతో కట్టుకొని మంగలిషాపో, మాదిగషాపో పెట్టుకుంటాము, లేకకూరగాయలు అమ్ముకుంటాము తద్వారా బ్రతుకుతాం అని అంటే దారిచూపించమని వేడుకుంటే పేదవారికియివ్వరు; పెద్ద వారికి మాత్రం యివ్వడం జరుగుతున్నది. ఇదిచాలా అన్యాయం. తాడేపల్లిగూడెంలో మార్కెట్ కావాలనుకొన్నాం. మార్కెట్‌లో చక్కగా బిల్డింగ్సు కట్టుకుంటే దానిపైమంచి ఆదాయం వస్తుందని, అది స్వంతంగా తన కాళ్ళపై తాను నిలబడడానికి అవకాశం కలుగు తుందని మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారితో పునాదివేయించారు. కాని పునాది ఏ ముహూర్తాన వేశారోగాని, పునాది పునాదిగానేవుండిపోయింది. ఎప్పుడు చూసినా ప్లాన్ తయారు కాలేదు అనడమే. ఛేర్మెన్ తయారు చేయాలంటే ఆఫీసు తయారు చేయదు. ఇదేమి ఆఫీసో తెలియదు. కాగితాలు కదలవు. ఎందుచేత? కారణం ఏమిటో మాకేతెలి యడంలేదు. వారు ఏల్. ఐ.సి. నుంచికాని మరొక విధంగా కాని అప్పుతీసుకొని కట్టి నట్లయితే రెంటల్స్‌వల్ల నికరమైన సుస్థిరమైన ఆదాయం వస్తుంది. సౌండ్‌స్కీమ్సు అని చెప్పినప్పటికి ఎందుకు జరగడం లేదు. మూడవ గ్రేడు మునిసిపాలిటీ ఐనతాడేపల్లిగూడెం లో డ్రింకింగ్ వాటర్ సప్లయికోసం ఎన్ని సంవత్సరాలుగానో ప్రయత్నంచేస్తుంటే ఇప్పు డిప్పుడే శ్రీకారం చుట్టారని తెలుస్తున్నది. సగరుడు చేసిన ప్రయత్నం వంటిది చేయ వలసివస్తున్నది. పేద ప్రజానీకానికి కొట్లుఇవ్వడం విషయిం మునిసిపాలిటి వారు కొంత విచారణ చేయాలి. కేవలం సోషలిజం మాటలు చెబితే లాభంలేదు. పెద్దవారికి చేసే సదు పాయాలు కొద్దిఐయినా తగ్గించండి. వాళ్ళుఅడుక్కుతినడంలేదు. వారికి ఇంకాలక్షాధికారులు చేసే పద్ధతికాకుండా పేదవారుకూడా బ్రతికేలా, లివ్ అండ్ లెట్ లివ్ పాలసీని అమలు చేస్తారని అనుకుంటాను. చాకలి పనిచేసే వారు బట్టలు ఉతక్కపోతే మన పరిస్థితితెలుసు వారికి కావలసిన లాండ్రి పెట్టుకొడానికి వాషింగ్ హట్‌ఏర్పాటుచేయండి అంటే మునిసి పాలిటిలలో ఏమి ప్రయత్నంచేయరు? పల్లెటూళ్ళలో చాకలికి చెరువు ఇవ్వాలంటే ఇవ్వరు. నీళ్ళువారేపెట్టుకుంటారు. చక్కగా గుడ్డలుఉతికి ఆరవేస్తారు. ఇప్పుడేమి చేస్తున్నారు ? కొల్లూరులోఉండే దుర్భరమైన వాసనతోఉతికితెస్తున్నారు. వారెటువంటిచోట్ల ఆరవేస్తున్నారో మీరుచూసేఉంటారు. స్థలం కావాలని అడిగితేతప్పు. కాని మనకు ఇస్త్రీమడత సరిగా లేకపోతే కోపం వస్తుంది. చాకలి చక్కగా చేయాలికాని సదు పాయం చేయ డానికిలేదు. హేల్త్‌వారు చెరువు ఇస్తామని జి. వో. ఇచ్చారు. అది అట్లాగే

ఉంది. జి. వో. ఇచ్చారని 20 సంవత్సరాలుగా ఉంది. పంచాయతీలో ఒక చెరువు
చాకలి వానికి ఇచ్చి చక్కటి నీటిలో ఉతికి బట్టలు అప్పగించే సౌకర్యం
చేయమంటే ఎందుచేతనో అదిచెయడానికి ప్రభుత్వం నోచుకోడంలేదు. ఒకందుకు
అభినందించాలి. ముఖ్యమంత్రిగారు చిన్నచిన్న పనులు చేసేవారికి చాకళ్ళకు మంగళ్ళకు
వృత్తిపన్ను తీసివేసారు. చాలా సంతోషము. వారికిచేసే మహోపకారం అదే. ఈ
సందర్భములో పల్లెటూళ్ళలో చెరువులు కేటాయించడం పట్టణాలలో వాషింగ్ సౌకర్యము
ఏర్పాటు చేయడం కాని చిన్న కొట్లు కట్టి ఇవ్వడం కాని చేయాలని మనవి చేస్తున్నాను.
ఇటీవల పదికోట్ల రూపాయిలు మన రాష్ట్రము మొత్తముమీద ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయికి
వినియోగించబోతున్నారని నాకు తెలిసింది. ప్రతి జిల్లాకు 50 లక్షలవరకు యిస్తారని నాకు
తెలిసింది. ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీములు తయారు చేసేటప్పుడు ఏ ప్రాతి
పదికమీద తయారు చేస్తున్నారో అర్ధంకావడం లేదు. ఒక గ్రామానికి ఇవ్వాలి. మరొక
చోట ఇవ్వనక్కరలేదని కాదు. స్కీము తయారైన తరువాత మైంటెనెన్స్ ఖర్చు పల్లె
టూళ్ళలో పంచాయతీలు పెట్టుకోగలవా లేదా అనేది చూడకుండా ప్రొటెక్టెడ్ వాటర్
సప్లయి చేస్తున్నారు. నిజానికి మునిసిపాలిటీలలో సీవేజ్ వాటరును మంచి నీరుగా చేయ
డానికి మంచి ప్రణాళికలు వేసుకుంటే ఏ ఆదాయం లేకుండానే మునిసిపాలిటీలలో బంగా
రముచేసే పద్ధతి ఉంది.. న్యూట్రిషన్ ప్రోగ్రాం క్రింద చిన్న పిల్లలకు కాస్త లడ్డూలమాదిరి
చేయించి పెడుతున్నారు. లడ్డూలు కాదు కాని ఎదో కలిపి జేయిస్తున్నారు. ఇది మిడ్ డే
మీల్స్ కాదు. దీనిక్రింద పర్ కేపిటా పిల్లవానికి 12 పైసలు పడుతోంది అంటున్నారు. ఇది
చాలా చిన్న మొత్తమని అనుకుంటున్నాను. ఇండియా గవర్నమెంట్ ఇచ్చేదే తక్కువ
అనుకుంటాను. 76 వేల మంది పిల్లలను కవర్ చేయాలి అంటున్నారు. నాకు లెక్కలలో
అంత ప్రవీణతలేదు కాని భాగించి చూసాను. రు. 20 లు పర్ కేపిటా సంవత్సరానికి
పడింది. ఇందులో ఏమి న్యూట్రిషన్ ఇవ్వగలరు? తల్లులకు కూడా ఇవ్వాలి అన్నారు.
ఇందులోనే కాస్టు ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ కూడా పోవాలి. ప్రభుత్వం కూడా కొంత కలిపి
ఎక్కువగా ఇస్తే ఇదే సోషలిజానికి గట్టి పునాది. పేదవారికి దిక్కూ మొక్కూ లేనివారికి
వారిని కూడా పరిగణనలోనికి తీసుకుంటాము, వారు కూడా ఇందులో భాగస్వాములే అనే
సెన్స్ ఆఫ్ పార్టిసిపేషన్ రావాలంటే ఇది చాలా మంచి పద్ధతి. కేంద్రప్రభుత్వం ఇచ్చే
డబ్బుకు రాష్ట్రప్రభుత్వం కూడా కొంతవేసి కలిపి భవిష్యత్తులో పిల్లలకు పాలు కూడా
ఇస్తే బాగుంటుంది. ఈ కార్యక్రమాలను ప్రధమంగా ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వాన్ని
అభినందిస్తున్నాను. ఇద్దరు మంత్రులు ప్రణాళికల విషయములో మంచి శ్రద్ధ చూపిస్తు
న్నారు. వారు ప్రజానీకంలో చాలాకాలం అనుభవం గడించినవారు. ఈ కార్యక్రమాలను
ఇంకా చురుగ్గా సాగిస్తారని ఆశిస్తూ ఈ పద్దులను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. బుచ్చయ్య (చిలకలూరిపేట):—అధ్యక్షా, మునిసిపాలిటీలు, పంచాయతీ
రాజ్ పద్దులపై కలిపి చర్చ జరుగుతున్నది. ఆంధ్రదేశములో డ్రయినేజి వసతి కలిగిన
మహాపట్నం హైదరాబాదు తప్ప మరొకటి లేదు. విజయవాడలో డ్రైనేజి స్కీము
అమలుచేసి చాలా రోజులైనది. కాని ఇంతవరకు కాలేదు. గుంటూరులో పునాది వేసారు.
పని ప్రారంభించలేదు. ఏనాడో మొదలుపెట్టిన డ్రైనేజి స్కీములు పూర్తికాకపోగా చేయ
వలసిన పనులు చాలా ఉన్నాయి. పరిపాలనా నిర్వహణలోపంవల్ల కాని అదనులో ప్రారం
భము చేయనందున కాని ఎక్కువ డబ్బు కావలసి వస్తున్నది. పని ప్రారంభించిన వాటి
నైనా పూర్తిచేస్తారనే నమ్మకం కనపడడంలేదు. చిలకలూరిపేట మునిసిపాలిటీకి మంచి

నీటిపథకం మంజూరైనది. ఎల్.ఐ.సి. వారు ఒప్పుకున్నారు. డబ్బు కేటాయించారు. కాని పని ప్రారంభించలేదు. ఆ విషయమై శ్రద్ధ తీసుకోవాలని మునిసిపల్ మంత్రిగారిని కోరుతున్నాను. పంచాయతీరాజ్ వ్యవస్థలో పూర్వం స్వతంత్రం రాకపూర్వం స్థానిక సంస్థలకు వున్న అధికారాలు కూడా యీనాడు లేవు. డెవలప్‌మెంట్ కమిటీలని పెట్టి వికేంద్రీకరణ పద్ధతి అంటూ జిల్లా కలెక్టర్లను తిరుగులేని అధినేతలుగా చేసారు. సమాజ వికాసానికి సంబంధించిన పనులన్నింటికి కలెక్టరుగారు అధికారై వున్నారు. పూర్వం జిల్లా బోర్డుకు వుండే అధికారాలు యీనాడు జిల్లా పరిషత్తులకు లేవు. కలెక్టర్లకే అధికారం ఉన్నప్పుడు పంచాయతీ సమితులకు జిల్లా పరిషత్తులకు ఎన్నికలు లేకుండా కలెక్టర్లకు అప్పగిస్తే సరిపోతుంది. రివెన్యూవారు తమ విధులను విస్మరించి డెవలప్‌మెంట్ యాక్టివిటీస్‌లో కాలం వెళ్ళబుచ్చుతున్నారు. కలెక్టర్లకు రివెన్యూ అధికారాలను అప్పగించి స్థానికసంస్థలకు సంబంధించి జిల్లాబోర్డు అధికారాలను పునరుద్ధరణ చేయాలని కోరుతున్నాను. పంచాయతీ సమితులలో పని తక్కువ, సిబ్బందికి ఖర్చు ఎక్కువ. సిబ్బందికి ఎక్కువ భాగము ఖర్చు అవుతున్నది. పని తక్కువ పనికి కేటాయించే డబ్బు తక్కువ. ఈ విధానం రద్దుచేసి అవసరమైనంతవరకు సమితులను కూడా రద్దుచేసి తాలూకా స్థాయిలో కమిటీలను ఏర్పాటుచేస్తే మంచిదని నా ఆలోచన. పంచాయతి సమితి క్రింద మైనరు యిరిగేషను పథకాలు పెట్టారు. వాటికి డబ్బు లేదు. 50 లక్షలు కేటాయించాం అన్నారు, 20 జిల్లాలకు. 50 ఎకరాలకు పైబడిన ఆయకట్టు పనులు పి.డబ్ల్యు.డీకి స్వాధీనంచేస్తే ఎక్కువ ఉపయోగకరంగా వుంటుంది. పంచాయతులు సమాజవికాశ పనులు చేసుకోవాలంటే డబ్బులేదని చెప్పేదానికంటె వారికి కావలసిన ఆర్థికసహాయం పంచాయతి ప్రాతిపదికగా తీసుకుని సహాయము చేయాలి. జిల్లాపరిషత్తులకు సెకెండరీ ఎడ్యుకేషను సమితులు ప్రాథమిక విద్య సక్రమంగా అమలు పరచడంలేదు. వాటిని సరిదిద్దాలి. కరువు విపరీతంగా ఉంది 2 కోట్లు కేటాయించాం అన్నారు. ఆ డబ్బు సక్రమముగా రాజకీయ వివక్షత లేకుండా సక్రమంగా వినియోగం చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా, జాతిజనకుడు పూజ్య బాపూజీ ఆశించినది గ్రామస్వరాజ్యం. భారతదేశానికి గ్రామం పునాది. గ్రామానికి మంచి జరగాలంటే పంచాయతి వ్యవస్థను కేంద్రభూతంగా తీసుకున్నాం. అయితే ప్రస్తుతం పంచాయత్ వ్యవస్థలో పంచాయత్‌కు ఉన్న ఆర్థిక ఒనరులు చాలా పరిమితంగా వున్నాయి. ఈ ఒనరులను మరింత ఎక్కువచేయడం చాలా అవసరం. ఈ పద్దును మన గ్రామ అవసరాలతో పోల్చిచూచినట్లయితే ప్రభుత్వ సహాయం చాలా పరిమితంగా వుందని చెప్పాలి. అయితే గ్రామాలలో మధ్య యింటర్‌లింక్స్ ముఖ్యమైన రహదారులుగాని విద్యాసౌకర్యంగాని చిన్న నీటివసతులు గాని యిలాంటివి సమితులకు డీసెంట్రలైజ్ చేయడం జరిగింది. కాని సమితుల పరిస్థితి చూస్తే అసలే ఏ మాత్రమూ ఆర్థిక ఒనరులులేవు. జిల్లా పరిషత్తు ప్రభుత్వం యిచ్చే గ్రాంట్సు సమితుల సిబ్బందికే సరిపోతుంది. సమితి చేయవలసిన పనుల నిర్వహణకు ఆస్కారం కనపడడంలేదు. అందువల్ల సమితులు కీలకస్థానం అనుకుంటే గ్రామాభివృద్ధికి ఈ సమితులయొక్క ఆర్థిక ఒనరులు మరింత పెంచడానికి ప్రయత్నం చేయాలి. నీటితీరువ మినహాయించి భూమిశిస్తు, పంచాయతులకు గాని సమితులకుగాని కేటాయించినట్లయితే ఈనాడు జరుగుతున్న సమాజవికాస కార్యక్రమాలు అమలుపరచడానికి

వీలవుతుంది. ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్సు ద్వారా మాత్రమే నడిచిపోతుందంటే వీలు పడదు. గ్రామీణ వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి సావకాశం ఉండదు. గ్రామాలలో హరిజనులకోసం లాండ్ అక్విజిషన్ జరుగుతున్నది. అది మంచిది. ఇండ్ల స్థలాలు యిచ్చిన తరువాత ఆ కార్యక్రమము చాలదు. ప్లాట్సు విభాగం చేయడం, రోడ్సు వేయాలి పల్లపు భూములుకాకుండా చూడాలి. విద్యుచ్ఛక్తి సౌకర్యము కలిగించాలి. మంచినీటి సౌకర్యము కలుగజేయాలి. అవి లేకపోతే అక్కడ యిండ్లు ఉన్నప్పటికీ ప్రయోజనము లేదు. ఇవన్నీ కావాలంటే పంచాయతికి డబ్బుండాలి. అవి లేనందువల్ల పంచాయతులు కార్యక్రమము పూర్తి చేయలేకుండా వున్నాయి. పంచాయత్స్‌కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సును ఏర్పాటు చేశారు. వాటికున్న తక్కువ మొత్తము వారి జీతాలకు సరిపోతుంది. దానిని పంచాయత్స్ భరించలేకుండా వున్నవి. వాటికి తగిన ఒనరులైనా యివ్వాలి లేనపక్షాన నీటితీరువ మినహాయించి భూమిశిస్తు యావత్తు తప్పకుండా పంచాయత్స్‌కు యిస్తే వాటి ఆర్థిక స్తోమతు పెరిగి అనుకున్న కార్యక్రమాలకు ప్రభుత్వ సహాయము హెచ్చుగా లేకుండా అమలు పరచడానికి అవకాశము వుంటుంది. ఒక గ్రామము నుంచి మరొక గ్రామానికి లింకురోడ్సు వేయాలంటే కంట్రిబ్యూషను ఎంతో యివ్వవలసి వస్తున్నది. హరిజనవాడలు చిన్న గ్రామాలుంటాయి. ఆదాయంలేని గ్రామాలు కంట్రిబ్యూషను యివ్వడానికి ఎట్లా సాధ్యం అవుతుంది. అందుచేత కంట్రిబ్యూషను విధిగా కంపల్సరీగా యివ్వాలనే సూత్రం దయచేసి తగ్గించాలని మనవిచేస్తున్నాను. అక్కడ వుండే పరిస్థితులను బట్టి అక్కడ వుండే ఒనరులను బట్టి అవకాశము ఉంటే పీపుల్స్ కంట్రిబ్యూషను తీసుకోవచ్చు. పీపుల్స్ కంట్రిబ్యూషను లేనంతమాత్రము చేత రోడ్ల సౌకర్యం వర్తించకూడదనే నిబంధనను తొలగించాలని మనవిచేస్తున్నాను. మంచినీటి వసతి విషయములో ఎల్.ఐ.సీ. నుంచి తీసుకున్న కార్యక్రమాలు చాలా విస్తృతముగా జరుగుతున్నాయి. అందుకు యీ శాఖను నిర్వహిస్తున్న మంత్రిగారిని అభినందించవలసి ఉంది. అయితే యిందులో కూడా ఒక పద్ధతి ఉన్నట్లు కనిపిస్తున్నది. ఎల్.ఐ.సీ. నుంచి జిల్లా పరిషత్తుకు అప్పు యిస్తున్నారు. జిల్లాపరిషత్తు మొత్తముమీద 10 వేల జనాభా 9 వేల జనాభా, 8 వేల జనాభా గల ఏరియాను జనాభా ప్రాతిపదికమీద అమలు పరచబోతున్నారని తెలుస్తున్నది. సమితిని కేంద్రంగా తీసుకోవాలి. అది సౌలభ్యముగా వుంటుంది. ఎందు చేతనంటే 10 వేల జనాభా ప్రాతిపదిక సరిగా వుండదు. అందుచేత సమితి కేంద్రముగా తీసుకుని ఆ పద్ధతిని అమలు చేయడానికి ప్రయత్నము చేయాలని నేను మనవిచేస్తున్నాను. జిల్లాపరిషత్తుల సంగతి చూస్తే వాటికి అధికారాలు చాలా తక్కువగా వున్నాయి. నిజానికి శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు ఉన్నారు. వికేంద్రీకరణ సిద్ధాంతం ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైనది. అయినప్పుడు శాసనసభ్యుల యొక్క అర్హత ఏమిటి, సమతి అధ్యక్షుల అర్హత ఏమిటి, వాటికి మించిన అధికారాలు కలెక్టర్లకు ఉన్నాయి. అలా కాకుండా కలెక్టర్లకు అధికారాలు తగ్గించాలి. ఎందుచేతనంటే ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రజాప్రతినిధుల యొక్క సంఘాలు పని చేయడానికి సిద్ధముగా ఉన్నప్పుడు కలెక్టర్లకు అధికారాలు పెంచి ఆయన యిష్టమైతే అలాట్మెంట్ యివ్వడము, లేకపోతే తీసివేయడం, స్టాండింగ్ కమిటీకి అధ్యక్షతవహించడం. జిల్లాపరిషత్తు అధ్యక్షుని ప్రజా ప్రతినిధులు ఎన్నుకుంటే స్టాండింగ్ కమిటీకి జిల్లా కలెక్టరు ఎందుకు అధ్యక్షతవహించాలో నాకు అర్థంకావడం లేదు. అందువల్ల కలెక్టర్ల అధికారాలను పరిమితం చేయాలని మనవి చేస్తున్నాను. ఇటీవల రూరల్ ఎంప్లాయి

మెంటు ప్రోగ్రాం క్రింద సెంట్రల్ గవర్నమెంట్ 3 కోట్ల రూపాయలు ప్రతి జిల్లాకు 12 లక్షలు 15 లక్షలో కేటాయించినట్లు నివేదికలో ఉంది. వాటిని ఖర్చు పెట్టే అధికారం కలెక్టరుకు ఉందని చెప్పడములో జిల్లాపరిషత్తు ఏమయినది, సమితి ఏమయినది, ప్రజా ప్రతినిధులు ఏమయినారని ప్రశ్నించదలచుకున్నాను. అందుచేత జిల్లాలలో ఏదో ఒక యూనిట్ కాకుండా ప్రతి గ్రామంలో అనెంప్లాయిమెంట్ ఉంది. సమితిలో డెవలప్మెంట్ కార్యక్రమాలు కావాలి. అందుకు ప్రతి సమితికి కంటెంజెంటుగా వందమందికి తక్కువ కాని సిబ్బంది దృఢగాత్రులైన యువజనం ప్రతి ఒక్కరికి 100 రూపాయలకు తక్కువ కాకుండా వేతనం ఏర్పాటుచేసి డెవలప్మెంటులో జరగవలసిన పనులు బావులు, కంకర రోడ్లు వేయడం మొదలైన అభివృద్ధి కార్యక్రమాలలో ప్రభుత్వ సిబ్బంది క్రింద సూపర్వైజర్సు అసిస్టెంట్ యింజనీర్సు క్రింద ఏర్పాటుచేసి పనులు చేయిస్తే కాంట్రాక్టర్సుకు పోయే పర్సంటేజి బాగా మిలుగుతుంది. ఆ మిగిలిన డబ్బుతో డెవలప్మెంట్ వర్క్సుకు ఎక్కువ ఖర్చు పెట్టడానికి అవకాశము ఉంటుందని సవినయంగా మనవి చేస్తున్నాను. అందుచేత ఒక పర్మనెంట్ స్టాఫ్ ప్రతి సమితికి ఉండితీరాలి. ఆ విధముగా అయితే గ్రామాలలోని అనెంప్లాయిమెంట్ కొంతవరకు తగ్గుతుందని మనవి చేస్తున్నాను. అనధికారులను సమీకరించితే డబ్బు దుర్వినియోగం కాకుండా దుబారా కాకుండా చూడడానికి అవకాశము వుంటుందని మనవిచేయ దలచుకున్నాను. ఈ సందర్భములో పట్టణాలకు సంబంధించి ఒక విషయము చెప్పవలసి ఉంది. విజయవాడ పట్టణ బృహత్తర ప్రణాళిక ఉంది. చాలా సంతోషము. విజయవాడ పట్టణ స్థితిచూస్తే డ్రెయినేజీ లేదు. రోడ్సు సరిగా వుండవు. మంచినీటివసతి చిట్టచివరి భాగానికి ఏమీలేదు. అలాంటి పరిస్థితులలో సమీపములో ఉన్న గుణదల, పటమట గ్రామాలను విజయవాడలో చేర్చుకోవాలని టౌన్ ప్లానింగ్ వేశారు. ఆ రెండు గ్రామాలు నీటివసతిలో రోడ్ల విషయములో, డ్రెయినేజి విషయములో యితరత్రా సౌకర్యాల విషయములో సెల్ఫ్ సఫిషియెంటుగా ఉన్నాయని మనవి చేస్తున్నాను. ఇటీవల పటమట లక్ష 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము ఏర్పాటు చేశారు. చక్కగా నీటిసరఫరా చేస్తున్నారు. అలాంటి సందర్భములో మునిసిపాలిటీలో కలపాలనే ప్రయత్నం విరమించాలని మనవిచేస్తున్నాను. అందరూ వ్యవసాయదారులు. ఈ వ్యవసాయదారుల భూములన్నీ పబ్లిక్, సెమి పబ్లిక్ క్రింద డిక్లేర్ చేసినట్లు వింటున్నాము. ఎకరము . భూమి కొనుక్కోవాలన్నా, అమ్ముకోవాలన్నా, ఇళ్ళస్థలము కొనుక్కోవాలన్నా, అమ్ముకోవాలన్నా ముందు మునిసిపాలిటీ పెర్మిషన్ తీసుకొన్న తరువాతనే ట్రాన్సాక్టు చేసుకొనే అవకాశము వున్నట్లు కన్పిస్తున్నది. పబ్లిక్, సెమి పబ్లిక్ అని రైతుల భూములన్నింటిని యీ రకముగా నిబంధనలకు లోను కాకుండా చేసి ఆ 2 గ్రామాలను విజయవాడ మునిసిపాలిటీలో కలపకుండా యధాతధముగా పంచాయతీలుగానే వుంచాలని మనవిజేస్తున్నాను. జాతీయ జీవనములో గ్రామాలకు వున్న ప్రాధాన్యత చెడకుండా, ఐక్యత చెడకుండా అభివృద్ధి చేయడానికి ఆర్థిక సహాయము బాగా చేయవలసి వుంటుంది. అప్పుడే ఆ వ్యవస్థ సుందరముగా వెలయడానికి అవకాశము వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సి. కేసవరావు (సంతనూతలపాడు): — అధ్యక్షా, మునిసిపల్ అడ్మినిస్ట్రేషను రోజురోజుకు అధ్వాన్న పరిస్థితికి దిగజారిపోతోంది. డ్రింకింగ్ వాటరు సప్లయి

విషయములో ఎక్కడ చూసినా ఎప్పుడో కొన్ని సం.ల క్రితము తయారుచేసిన స్కీములు తప్ప ప్రస్తుత జనాభా పెరుగుదల దృష్ట్యా చేయబడిన స్కీములు కావు. అందువల్ల పట్టణాలలో ప్రతి యింటికి కావలసిన మంచినీటి సరఫరాను ఏ మునిసిపాలిటీ కూడ చేయలేకపోతున్నది. మునిసిపాలిటీలు కుళాయి వేసుకోవాలంటే రు. 250/ ల నుంచి రు. 500/ల వరకు డొనేషను అని తీసుకొంటున్నవి. మునిసిపల్ టేప్ నుంచి యింటిలోకి పంపు వేసుకొనడానికి దాదాపు రు. 150/లు ఖర్చు అవుతుంది. ఇదంతా ఇంటి యజమానే పెట్టుకొనవలసి వస్తున్నది. ఈ డొనేషను పద్ధతి ఒకచోట కాదు. ప్రభుత్వములో అన్నిచోట్ల వుంటున్నది. ఎడ్యుకేషను డిపార్టుమెంటులో ఏ స్కూలులో సీటు కావాలన్నా విద్యార్థుల దగ్గరనుంచి వందల రూపాయలు తీసుకొంటున్న విషయము తెలిసినదే. నీరు యిస్తున్నాము, పంపులు యిస్తున్నామని డొనేషను తీసుకొని 2, 3 సం.లు దానిపైన వచ్చే వడ్డీతో కొన్ని మునిసిపాలిటీలు బ్రతుకుతున్నవి తప్ప పంపులు యిచ్చిన పాపాన పోలేదు. ఇక రోడ్స్ విషయము. ఎంత అధ్వాన్నస్థితిలో వున్నవో చెప్పడానికి వీలులేదు. గ్రామాలలో నయము. సర్పంచ్ మంచివాడు అయితే గ్రామానికి కావలసిన రోడ్సు వేసుకొనడము, బావులు బాగుచేసుకొని గ్రామానికి సరిపోయిన నీరు యివ్వడము చేస్తూ వుంటారు. విజయవాడలో గాని, గుంటూరులో గాని రోడ్ మీదకు కారులో వెడితే మంచిగా తిరిగి యింటికి వస్తామని చెప్పడానికి లేదు. గజము లోతు గుంటలు వున్నవి. వర్షాకాలములో గుంటలు పడి ఎన్నో కార్సు విరిగి యాక్సిడెంట్సు జరిగిన సందర్భాలు వున్నవి. వర్షాలు పడినపుడు ఏర్పడిన గుంటలు ఫోటోలు పత్రికలలో కూడ వచ్చినవి. డబ్బు మాత్రము అంతా అయిపోతున్నది. వృత్తి పన్ను, విద్య పన్ను, నీటి పన్ను, కన్సర్వెన్సీ పన్ను అని అనేక పన్నులను మునిసిపాలిటీవారు వసూలు చేస్తున్నారు. యన్.జి.జి.ఓ.లు సమ్మె చేసినపుడు పాకీ వారు పనికి రాకపోతే ఎవరో మనుష్యులచేత పని చేయించామని చెప్పి రోజుకు రు. 1000/లు డ్రా చేసిన మునిసిపాలిటీలు వున్నవి. మునిసిపల్ చైర్మన్, కమీషనరు ఏకమై దొంగ రసీదులు సృష్టించుకొని ఆ డబ్బు అంతా కాజేసిన విషయము ప్రభుత్వానికి తెలియకపోలేదు. మునిసిపల్ చైర్మన్‌గాని కౌన్సిలర్స్ గాని ఒక్కొక్కరు ప్రభుత్వ డబ్బును దోచుకొని తింటున్నారు. ఈ విధంగా దోచుకొని తిన్నపుడు ప్రజల సౌకర్యము ఏవిధంగా చూస్తారని అడుగుచున్నాను. హానెస్టు స్పెషల్ ఆఫీసరు వున్న మునిసిపాలిటీలు బాగుపడినవి కాని కౌన్సిల్స్ వున్నచోట్ల పరిస్థితి అధ్వాన్నముగా వుంటున్నది, ఎన్నికలలో ఒక్కొక్క ఓటుకు రు. 20 లు యిచ్చి కొనుక్కొని వస్తారు. వారిమీద దయతోగాని, ప్రేమతోగాని ఓటర్లు ఓటు చేయరు. ఎక్కువగా డబ్బు ఖర్చుపెట్టి వస్తారు. దానిని రాబట్టుకొనడానికి యే విధంగా మునిసిపాలిటీల డబ్బును దుర్వినియోగము చేయాలో చూస్తారు. ఇదివరకు 3 సం.ల టరమ్ వుండేది దానిని 5 సం.లు చేశారు. ఈ 5 సం.లలో మునిసిపాలిటీల ధనాన్ని ఏ విధంగా దుర్వినియోగము చేయాలనే ప్రయత్నము చేస్తున్నారు. ప్రజా రక్షకులు ప్రజాభక్షకులు అయినారని చెప్పడానికి వెనుకాడడము లేదు. ఎన్‌క్రోచ్‌మెంట్సు. ప్రభుత్వములో వున్నవారికి కాని వ్యక్తి ఆక్రమిస్తే నానా అవస్థలు పెడుతున్నారు. కోర్టుకు లాగుతారు. వారిని పెట్టే కష్టాలు అంతా యింతా కాదు. మునిసిపల్ కౌన్సిలర్స్, వారి స్నేహితులు, బంధువులు ఆక్రమించుకొనడానికి ఏమీ అడ్డంకులు లేవు. చెరువులు ఆక్రమించుకొన్నా ఏవిధమైన యిబ్బందులు ఉండవు. వారిని అనేవారు లేరు. ప్రభుత్వానికి నష్టమును కలుగచేస్తున్నారు. పట్టణాలలో వీధులు ఊడ్చేవారు సాధారణముగా యానాదివారు అయి ఉంటారు. వారికి ఉండడానికి

ఇళ్ళుకట్టించి యివ్వడము లేదు. హరిజనులకు ఇళ్ళుకట్టించి యిస్తున్నామని చెబుతున్నారు. స్కావింజెర్స్‌చేత మునిసిపాలిటీలలో చాకిరీ చేయించుకొంటున్నారు కాని వారికి వుండే వసతి మాత్రము చూడడము లేదు. వారి లొకాలిటీస్‌లో నీటి పంపులు ఉండవు. సరియైన రోడ్స్ ఉండవు. ముళ్ళకంచెలు వున్నచోట చిన్నచిన్న గుడిసెలు వేసుకొని బ్రతుకు తున్నారు. వారి స్థితి చూడాలని మునిసిపల్ శాఖామంత్రిగారిని కోరుచున్నాను. పంచాయతీరాజ్‌లో అనేక ఉద్యోగాలు వస్తున్నవి. హరిజన క్రైస్తవులు హయ్యర్‌గ్రేడ్, సెకండరీగ్రేడ్ ట్రయినింగ్ అయి టీచరు ఉద్యోగముకోసము ఎదురుచూస్తూ ఉంటారు. కాని వారికి ఉద్యోగాలు లేవు. పంచాయతీ సర్పంచ్ యే పెద్ద కులమువారో ఉంటారు. వారి బావమరదులకు, వారి భార్యకు సంబంధించిన బంధువులకు ఉద్యోగాలు దొరుకుతాయి. ముందుగా ఉద్యోగములో వేసుకొని తరువాత రెగ్యులరైజు చేయడానికి చూస్తూ ఉంటారు. జిల్లాపరిషత్తులలో సెలక్షను కమిటి వుంటుంది. దానిలో కలెక్టరు, జిల్లాపరిషత్తు చైర్మన్, పంచాయతీ సమితి ప్రెసిడెంటు సభ్యులు. కలెక్టరు ఏమీ పట్టించుకోడు అనుకోండి. జిల్లా పరిషత్తు చైర్మన్, సమితి ప్రెసిడెంటు యిద్దరూ కలసి ఏకమై వారికి యిష్టము వచ్చినట్లుగా లంచాలు తీసుకొని ఉద్యోగులను వేసుకొంటున్నారు. హయ్యర్‌గ్రేడ్, సెకండరీగ్రేడ్ పాస్ అయిన పేద ప్రజలకు ఉద్యోగాలు దొరకడము లేదు. కమ్యూనల్ రొటేషనులేదు. రిజర్వేషను పాటించడములేదు. హరిజనులకు, గిరిజనులకు చేస్తున్నామంటున్నారు. గత 5, 6 సం.లలో హరిజనులకు గిరిజనులకు ఎన్ని ఉద్యోగాలు యిచ్చారు అని పంచాయతీరాజ్ లోని అన్ని ఆఫీసులనుంచి లెక్కలు తెప్పించి టేబుల్‌పైన పెట్టాలని మనవిచేస్తున్నాను. హరిజన వాడలకు ఎలక్ట్రిసిటీ వేయాలని ఎన్నోసార్లు చెప్పటం జరిగింది గ్రామాలలో ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో ఎలక్ట్రిసిటి ఉంటుంది. కాని హరిజనవాడలో మాత్రంవుండదు. హరిజనవాడలకు ఎలక్ట్రిసిటి ఇవ్వమని కోరితే స్థంబాలులేవని సాకులు చెబుతున్నారు. ఏ పత్రికచూచినా ఈ మంత్రి హరిజనుల గురించి చెప్పారు. ఆ మంత్రి హరిజనులకు పట్టాలు ఇచ్చారు, ఈ మంత్రి ఇండ్లు కట్టిస్తున్నారు అనివుంటుంది తప్ప వాస్తవంలో ఏమీ జరగటంలేదు, గత 4 సంవత్సరాలలో హరిజనులకు చేసిన సదుపాయలు, హరిజన వాడలకు ఎన్నిటికి ఎలక్ట్రిసిటి ఇచ్చారో లెక్కలు ఇవ్వవలసిందిగా కోరుతూ సెలవుతీసు కొంటున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్య శ్రేష్టి (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, ఈ డిమాండులను నేను బలపరుస్తున్నాను. సమాజం అభివృద్ధి కావాలి, దేశం అభివృద్ధి కావాలని మనని వాదం గ్రామాభ్యుదమే దేశాభ్యుదయం అనేసూక్తి ఆనుసరించిచూస్తే ఈనాడు గ్రామాలలో వున్న రహదారి సౌకర్యాలుకాని, విద్యా వైద్యసౌకర్యాలు చూస్తే జాతి ఎంత వెనుకబడి వున్నదో అర్థమవుతుంది. ఈ డిమాండులోవున్న, కోట్ల 16 లక్షల 70 వేలలో 4 కోట్లు ప్రజల అభివృద్ధిని సాధించడం ఎట్లాసాధ్యమో అర్థంకావటం లేదు. సమాజం అభివృద్ధి లోనికి రావాలంటే గ్రామాలలోని ప్రజానీకం అన్నిరంగాలలో అభివృద్ధి పొందాలి. ఒక గ్రామంనుండి ఇంకోగ్రామం పోవాలంటే రహదారి సౌకర్యాలులేవు. "దారి దొంగలు లేని వూళ్ళన్నా మన వూళ్ళు దమ్మిడీకి కొరగావన్నా" అని ఆనాడు బ్రిటిష్ వారి రోజుల్లో పాడుకొన్న కీర్తనలు యింకా పాడుకోవలసిన దుస్థితిలోనే మనం వున్నందుకు విచారిస్తు న్నాను. కృష్ణాజిల్లాలోని విస్సన్నపేట, తిరువూరు, నూజివీడు, మైలవరం, జగ్గయ్యపేట, చల్లకల్లు, నందిగామ ప్రాంతాలు చాలా వెనుకబడివున్నాయి. కృష్ణాజిలా అభివృద్ధిపొందిన

జిల్లా ధనాగారం అంటారు. ఇంటిపేరు కస్తూరివారు, ఇంటిలో ఏదోవాసన అన్నట్లుగా కాగితాలమీన ఏదో కన్పించ వచ్చుకాని వాస్తవంగా తినడానికి ఒకపూట తిండి లేని ప్రాంతాలు వున్నాయని మనవిచేస్తున్నాను. ఈ ప్రాంతంలో రోడ్లు వేయాలంటే నూటికి 17 రూపాయల 50 పైసలు ప్రజలు, పంచాయితీలు కలసి విరాళం ఇవ్వాలన్నారు. తరువాత దానిని రూ, 8-75 పైసలకు తగ్గించారు, అది ఎవరు ఇవ్వాలో ఆ జి. ఓ. లో లేదు. అదికంగా ఆ ప్రాంతాలవారు ఇవ్వలేని స్థితిలో వున్నారు. కనుక ఆ జి. ఓ.ను తొలగించాలని కోరుతున్నాను. వెనుకబడిన మెట్టప్రాంతాలలో లాండ్ రెవెన్యూలో 1 రూపాయికి 6 పైసలు సెస్‌వసూలు చేస్తున్నారు. ఒక్కొక్క సమితికి 15,20 వేల కంటే మించదు. దానిలో ఎన్నిరోడ్లు వడలేదో ఆలోచించాలి కనుక ఈ సెస్‌ను పూర్తిగా సమితులలో ఇచ్చి లాండ్ శిస్తును సమితులకు ఇస్తే బాగుంటుంది. సమితులలో విస్తరణ శాఖాధికారివున్నారు. ఆయన ఏప్ ప్రాంతాలలో ఎప్పుడెప్పుడు టూర్ చేస్తారో ఎవరికి తెలియదు. ఆయన డైరి సమితి మెంబరుకు పంపిస్తే వారిపర్యటన కార్యక్రమం తెలుకోటానికి వీలుంటుంది. అలాగే ఆయన వెళ్ళినప్పుడు సర్పంచ్‌లలో సంతకాలు తీసికోవాలని నిబంధన పెట్టకపోతే.అవిస్తరణాధికారి సక్రమంగా పనిచేయడు? ఆవిధంగా తగిన ఉత్తర్వులు ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

నందిగామ సమితిలో loans Inspector వున్నారు. ఆయన దాదాపు 10,20 వేలు వసూలు చేసి రిజిష్టరులో నమోదు చేయలేదు. ఇప్పటికి 3 సంవత్సరాలైనా అయనపై కేసు పెట్టరు, ఆయనపై త్వరగా చర్యలు తీసుకొని రైతులు కట్టినట్లుగా రికార్డులో నమోదు చేయాలని కోరుతున్నాను. ఇక ఎన్నికల వ్యవహారం చూస్తే గ్రామ పంచాయితి ఎన్నికలు, తరువాత సమితి ఎన్నికలు, ఆ తరువాతి పరిషత్తు ఎన్నికలు ఇలా సంవత్సరం పొడవునా ఎన్నికల కార్యక్రమం తప్ప మరోటి కన్పించటం లేదు. ఇదివరలో వెంగళరావు కమిటీవారు కొన్ని సూచనలు చేశారు. వారు చెప్పినట్లుగా ఎన్నికలు జరిపిస్తే ఒక్కరోజులో ముగుస్తాయి. వాటిని అమలు చేయాలని పంచయతీరాజ్ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. గ్రామాలలో ఇంటిపన్ను తోపాటు గ్రంథాలయ సెస్ అని వసూలు చేస్తున్నారు, ఆసెస్‌ను L. L. A. వారు జమ కట్టనికారణం చేత గవర్నమెంటునుండి L. L A. కి వచ్చే Grant రాకుండా కుంటు పడుతున్నది. గవర్నమెంటువారు పంచాయతిలకు యిచ్చేటటువంటి మ్యాచింగ్ గ్రాంట్స్‌గాని, ల్యాండ్ రెవిన్యూ సెస్సులుగాని సర్‌చార్జిలుగాని-యిచ్చేటటువంటి మొత్తానికి ఎల్.ఎల్.ఎ. వారికి మినహాయించి ఆసెస్సునుఅడ్జెస్ట్‌చేస్తే గ్రంధాలయాలు బాగుపడతాయని మనవి చేస్తున్నాను. మున్సిపాలిటివారున్నారు. విజయవాడ మున్సిపాలిటీవారు, గ్రంథాలయాలకు, సెస్సులు వసూలుచేసి కృష్ణాజిల్లా ఎల్.ఎల్.ఎ. కు కట్టని కారణంగా 2 లక్షల 50 వేల రూపాయాలు యీనాటికి బాకివున్నారు. ఈ 2 లక్షల 50 వేలు బాకివున్నకారణముచేత, ప్రభుత్వము నుండి వచ్చేటటువంటి 2 లక్షల 50 వేలు రూపాయలు నష్టపడిపోతున్నారు, అంటే మొత్తము 5 లక్షలు, పుస్తకాలు కొనవలసివుంటే, కొనడానికి వీలు లేకపోవడమేగాక, ఎల్.ఎల్.ఎ. లో పనిచేసే ఉద్యోగులకు దాదాపు 4 నెలల నుండి జీతాలు లేక అలమటించి పోతు పోతున్నారు. ఈ విషయం గురించి మున్సిపాలిటి మంత్రివర్యులు శ్రద్ధతీసుకుంటారని విశ్వసిస్తున్నాను. ఈ విధమైన సూచనను అమలు జరుపుతారని విశ్వసిస్తూ సెలవు తీసుకుంటున్నాను....

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, పంచాయతి రాజ్యములో పంచాయతి మిగిలింది. రాజ్యముపోయింది, అసలు ప్రజలుకోరే పంచాయతి రాజ్యము యిదిగాదు. ఇదికేవలము పాలకుల కొరకు, వారి అధికారాన్ని పదిలంగా పది సంవత్సరాలపాటు నిలబెట్టుకొనేదానికి ఉపయోగపడే అంతస్తులుగా యీ సమితిలు, కో-ఆపరేటివ్స్, జిల్లాపరిషత్తులు వ్యవహరిస్తునారయి, ఇది ఉన్నటువంటి పరిస్థితి. ఈ పంచాయతి నిర్వహణలో ఉండేటటువంటివి. మచ్చుకు ముఖ్యమైన కొన్ని విషయాలను హౌజ్ దృష్టికి తీసుకువస్తాను.... ఒకటి, మొట్ట మొదటగా, పంచాయతిరాజ్ రావడము టీచర్స్ స్వాతంత్ర్యము హరించుక పోవడము, దేశానికి ర్మాతలను తయారుచేయవలసిలటువంటిఉపాధ్యాయుల నోళ్ళుకట్టివే యబడ్డాయి. విద్యా బోధన జరుపకున్నా, పంచాయతి సమితి ప్రసిడెంటుచుట్టూతిరిగేవారికి ప్రమోషన్స్ రావడము, అన్ని వ్యవహారాలుసక్రమంగా జరిగిపోతున్నాయి. అలాగాకపోతే వారికి ట్రాన్స్ ఫర్స్ ఇది చాలావిచిత్రంగాఉంది, ఈ ట్రాన్స్ఫర్ గోల మంత్రిగారి దృష్టికి ఎన్నో పర్యాయాలు తీసుకరావడముజరిగింది. కాని వారుకూడా యీలోపభూయిష్టమైనయంత్రాంగములో భాగస్వాములు గాబట్టిఏమిచేయలేని పరిస్థితిలో ఉన్నారు. అంతేగాదు, సమితి అధికారులకు టీచరుకు సరిపోకపోతే, ఉపాధ్యాయుడు ఒకచోట ఉపాధ్యాయిని మరొక చోట, ఆవిడ అల్లూరులో అయితే మొగడు మోతుకూరులో అన్నట్లుగా ఉంటుంది; యీ పరిపాలనా వ్యవహారము. మూడు సంవత్సరాలు గాకున్నా, సమితి అధికారులు కోరితే ట్రాన్స్ఫర్స్‌చేయడము జరుగుతున్నది. దీనివల్ల, ఉపాధ్యాయులకు మనఃస్థిమితము లేక పోవడము, దానితో విద్యావిధానము దెబ్బతినడము జరుగుతున్నది. అందుకని పాలకులు దానిని గమనించి ఒకనిర్దిష్టమైన కార్యక్రమాన్నిచేపట్టాలి. లొసుగుల కార్యక్రమము దేశానికిచేటుఅని మనవిచేస్తున్నాను. తరువాతవారిజీతాల విషయము, బ్రతకలేకబడిపంతులు అని ఒకసామెతఉంది. నెలలతరబడి వారికిజీతాలురావు. వారికి మనోనిబ్బరము వుండి వారువిద్యను ఎట్లాప్రబోధము చేయగలరో ఒకసారి ఆలోచించండి. ఏదిఆడిగినా సమితిల్లోడబ్బుఉండదు, వాస్తవము, డబ్బులేని సమితిలలో పరిపాలనా నిర్వహణ ఇప్పుడుండే 324 సమితిలోనిపరిపాలనా నిర్వహణకు మినహా అభివృద్ధి కార్యక్రమాలకు వుండేమొత్తాలు చాలాస్వల్పము. అందువల్లయీ పద్ధతి మార్చివేయండి. వాటికి ఆర్థికపరిస్థితినిచేకూర్చే విధంగా వ్యవహరించాలి. ఎట్లా ? ల్యాండ్ రెవిన్యూలో కొంతభాగమువాటికి యివ్వండి బడ్జెటుకేటాయింపులలో అభివృద్ధి కార్యక్రమాలకు ఏక్కువ యివ్వండి. అదిచాలకపోతే ఎల్.ఐ.సి. నుండి యితర బాంక్సునుండి డబ్బుతీసుకరాండి. గ్రామాలు బాగుపడితే తప్ప దేశముబాగుపడదు. అందువల్లనే, గ్రామరాజ్యము, శ్రేయోరాజ్యము, రామరాజ్యముఅని చెప్పారు. కాని యిప్పుడు జరుగుతున్నది ఏమిటి? అంతా తలక్రిందులే. దానిని సరిదిద్దాలనికోరుతున్నాను అసలు యిప్పుడు వాస్తవంగా జరుగుతున్నదేమంటే, ప్రజల మనస్సులో ఉన్న అభిప్రాయము ఏమంటే, పంచాయత్ రాజ్ అంటే పదిమందికలసి పంచుకొనితినే రాజ్యమనేదితప్ప మరొకటికాదని ఈ విధానమును అరికట్టి సక్రమమైన విధానాలతో కొనసాగించాలని కోరుతున్నాను. అది నా విజ్ఞప్తి, హెచ్చరిక కూడా. పోతే మున్సిపాలటీస్ గురించి చెప్పాలి. సామర్ల కోట మున్సిపాలటి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిచేతిలోఉంది. ఆదివచ్చిన పాపము, 1953 వ సంవత్సరము నుండి, మేజర్ పంచాయతిగా వున్న రోజుల నుండి ఇప్పటి దాకా కమ్యూనిస్టు అభ్యర్థి ప్రెసిడెంటుగానో చైర్మన్‌గానో కొనసాగబడుతున్నారంటే. అక్కడ ప్రజల యొక్క అభిప్రాయానికి

-యిది ప్రబల నిదర్శనము గాదా అని ప్రశ్నిస్తున్నాను. దానిపైన షో-కాజ్ నోటీసు, మరి ఏ మంత్రి నిఘాపడిందో గాని నాకు తెలియదు, దానిపైన షో-కాజ్ నోటీసు, దానిలోపలి అంశాలను చూస్తే, చాలా పేలవంగా, ఉద్దేశపూర్వకంగా యిచ్చినట్లు అగుపడుతుంది, ఇర్రెగ్యూలారిటీస్ - అలా గనుక చూస్తే, పాలకుల ఆధ్వర్యములో నడుపబడే మున్సిపాలిటీస్‌లో ఉండే అవకతవకలను దృష్టిలోపెట్టుకుంటే, మరి దీనిని గనుక ఒక ప్రమాణముగా తీసుకుంటే, ఒక్క పాలకవర్గ మున్సిపాలిటిలో వున్న చైర్మన్ ఒక్క నిముషము కూడా పరిపాలనలో కొనసాగడానికి వీలు లేకుండా పోతుంది. షో-కాజ్ నోటీసు విషయములోకి పోదలచుకోలేదు, మంత్రిగారు యీ విషయాన్ని బాగా తిలకించాలి. ఏ మంత్రి నిఘా యీ మున్సిపాలిటిపైన పడిందో తెలియదుగాని, ధర్మాన్ని న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవహారించాలని చెబుతున్నాను.అలా చేయకపోతే, యిప్పటికే ప్రభుత్వముతో పక్షపాతముతో వ్యవహరిస్తున్నది ప్రజలు అనుకుంటున్నారు, కాబట్టి, దానిని త్రిప్పికొట్టి న్యాయంగా వ్యవహరించాలని, మేము న్యాయము చేస్తున్నామని చూపెట్టాలని చెబుతున్నాను. ఆ షో - కాజ్ నోటీస్‌ను వెంటనే వుపసంహరించుకోవాలి. కావలసివస్తే ఆ విషయాలను గురించి దర్యాప్తు చేయండి, అంతేగాని ఆ మున్సిపాలిటీని రద్దుచేయడము ప్రజాస్వామ్యానికి చేటు అని మనవిచేస్తున్నాను. అంతేగాదు, 67 లో కొన్ని పంచాయతీలను మున్సిపాలిటీస్‌గా కన్వర్టుచేశారు, వాటికి డబ్బులేదు, రోడ్లు వేయడానికి లేదు నీటివసతిలేదు, కేవలము స్టాఫ్ నిర్వహణకు కూడా యిబ్బందిగా వుంది చాలా మున్సిపాలిటీస్‌లో అందుకని వాటిని వెంటనే పంచాయతిలుగా కన్వర్టు చేయండి, ఏందుకంటే మీరు డబ్బుయివ్వలేరు, ఈ మున్సిపాలిటీస్‌లో టీచర్స్‌కు యివ్వవలసినవి చాలా ఏరియర్స్ వున్నాయని ఏన్నోసార్లు యీ సభలో వచ్చింది, తరువాత కొద్దిగా యిచ్చామన్నారు, అలాంటి పరిస్థితులలో యీ మున్సిపాలిటీస్‌ను పెంచే కార్యక్రమము ఎందుకుతీసుకున్నారో అర్థము కావడము లేదు. ఆర్థికంగా లోపభూయిష్టంగా వున్నవాటిని మేజర్ పంచాయతీలుగా కన్వర్టు చేయడము చాలా సబబు అయిన విషయము. ఇకపోతే, టీచర్స్ సెలక్షన్ జిల్లాపరిషత్తుల్లో, సమితులలో చాలా అన్యాయంగా జరిగిపోతున్నది. అందువల్ల నా సూచన ఏమంటే, యిప్పుడు పెరిగే నిరుద్యోగాన్ని ఆపేదానికి యీ ప్రభుత్వము మారితేతప్ప సాధ్యము గాదు. కాబట్టి వున్నంతలో ఏమిటి న్యాయము అంటే ఒక సీనియారిటిని బేస్ చేసుకోండి. 65 లో బి. ఇ. డి. పాసుఅయిన అతనికి వుద్యోగము యివ్వండి, అంతేగాని మొన్న 71 లో పాసు అయిన వాడికి వుద్యోగము యిస్తే ఎట్లా? 65 లో పాసు అయినవాడు పడిగాపులు కాస్తూ వుసూరుమని తిరుగుతూ ఆఖరుకు యింతేనా అనే నిరుత్సాహానికి గురిఅవుతాడు, కాబట్టి మీరు ఉద్యోగము యిచ్చేటప్పుడు స్ట్రిక్టుగా సీనియారిటిని చూడాలి స్ట్రిక్టు సీనియారిటివుండాలి. 1965,66,67,68,69,70 ఈ సంవత్సరములలో పాసయినవారికి ఆ ప్రకారంగా సినియారిటి లిస్టుతయారుచేయకపోతె వీరికి అన్యాయం జరుగుతుంది. ప్రజల ఆగ్రహానికి మీరుగురవుతారని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— పోస్టులు శాంక్షనయిన ఇస్తారు.

శ్రీ సి. సుబ్బయ్య:— నేను పేకంట్రిగేడు బి. ఇ. డి. గురించి చెబుతున్నాను. రోగానికి సరయిన డయాగ్నసిజు లేకుండా మందు ఇస్తే ఆ మందు వృధా-రోగి చస్తాడు. యీ పంచాయితీ విధానం మార్చాలి. పంచాయతిసమితి ప్రెశిడెంటునుగాని జిల్లాపరిషత్తు

అధ్యక్షునిగాని ఎన్నుకునే విధానానికి స్వస్తిచెప్పి ప్రజాస్వామికంగా తాలూకా కౌన్సిలు 5 వేలజనాభాకు పెట్టి ఆ తాలూకా కౌన్సిలును జిల్లాపరిషత్తుకుగాని జిల్లాకౌన్సిలుకుగాని అటాచ్ చేసి జిల్లా పరిషత్తు అధ్యక్షులను ఎన్నుకునేట్లుగా వ్యవహరిస్తే తప్ప దానికి అనుగుణంగా చట్టాలు సవరిస్తేతప్ప ప్రయోజనంలేదు. ఇలాగే కొనసాగేకంటె రద్దుచేయడం మంచిది ఇవన్ని ఆలోచించి పరిష్కరించేట్లుగా చూడాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. మునుస్వామి:—అధ్యక్షా, సమాజాభివృద్ధి కార్యక్రమాలు, జాతీయవిస్తరణ కార్యక్రమాలు 1971-72 చూస్తే చాలనిండుగా ఉంది. ఇది బలపరుస్తున్నాను. కాని ఒక సందేహముంది. ఇన్ని అభివృద్ధి ప్రణాళికలు ప్రస్తుతదేశ వాతావరణాన్నిబట్టి చూస్తే ఇవన్ని ఇంప్లిమెంటు చేసే పరిస్థితి మన రాష్ట్రప్రభుత్వానికి ఉన్నదా అని అనుమానంగ ఉంది. ఎందుకంటె పాకిస్థానీయులు పోరుకు కాలుదువ్వుతూ మన పొలిమేరులో యుద్ధ భేరీలు మ్రోగిస్తున్నారు. తెలంగాణప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నాయకత్వము మారాలనే దృక్పథంతో తెలంగాణవారు తహతహ లాడుతున్నారు. మాకు మెజారిటి ఉంది నాయకత్వాన్ని మార్చే అవకాశం మైనారిటికి లేదని ఆంధ్రసభ్యులు చెబుతున్నారు. యీ సంవత్సరం సందిగ్ధమయిన సంవత్సరంగా తయారయినది. యీనాడు మా పదవులు ఉంటాయా పోతాయా అనే అనుమానంతో మంత్రులున్నారు. దేశం ఏమయిపోతుందో, వర్షములులేక ప్రకృతివిరుద్ధంగా తయారయినది. దేశం ఏమయిపోతుందో అని ప్రజానీకం భయపడుతున్నారు. ఇక ఆరుమాసాలలో 72లో ఉన్న యీ బడ్జటు పూర్తిచేయగలమా, దాని దృష్ట్యా ప్రజలకు అభివృద్ధి ప్రణాళికలు అందించగలమా అనే అనుమానం ఉంది. యీ రాజ్యాలుపోయినా రాజులు మారినా ప్రజానీకం ఉంటుంది. అలాంటి ప్రజానీకానికి ప్రభుత్వం సమకూర్చే సౌలభ్యంగురించి చెప్పదలచాను. యీనాడు వికేంద్రికరణ చేస్తూ పరిపాలన అధికారం అందుబాటులో ఉంటే ప్రజలు వారి సమస్యలు ఎప్పటికప్పుడు తీర్చుకునే అవకాశం ఉండేది. యీ పంచాయతిరాజ్యం సక్రమంగా ఉండి ఎడ్మినిస్ట్రేషను లెవెలు బాగుంటే యీ ప్రణాళికలు ఫలితాలిస్తాయి కాని యీ పంచాయతీ రాజ్యపాలన ద్వంద్వపాలనలాగుంది. మనం శాసనాలు చేస్తున్నాం, అభివృద్ధి ప్రణాళికలుచేసి, జిల్లాలకు పంపిస్తున్నాము. జిల్లా పరిషత్తులలో ఎవరికి నోరు, అధికారంకలవారు వారికి అండగా ఉన్నారో ఆ ప్రాంతాలు డెవలప్ అవుతున్నవి. ప్రజలు ఎంత మొరపెట్టుకున్నా వారికి నోరు లేకపోతే వారి ప్రాంతాలు అభివృద్ధి కావు. సత్యవీడు తాలూకా గురించి మేము ఎంత చెప్పుకుంటున్నా అక్కడ ఒక ఇంచి కూడ జిల్లా పరిషత్తు రోడ్డువేయలేదు. ఇలాగ రోడ్డుల డెవలప్‌మెంటుకు మంజూరుచేసిన డబ్బు ఉపయోగపడకపోతే అవి యెప్పుడు బాగుపడతాయి. ప్రయిమరి హెల్తు సెంటర్సు 1967లో మంజూరు చేశారు. ఇంతవరకు కన్‌స్ట్రక్టు కాలేదు. ప్రొటెక్టెడ్‌వాటర్ స్కీము నేను పుట్టకముందునుంచి డబ్బుకట్టి స్పిల్ ఓవరు వర్కున్నగా తయారయినది. మంత్రిగారు తప్పక చేస్తాం అన్నారుగాని ఇవి ఇంకా పెండింగులోనే ఉన్నాయి. అవి త్వరగా జరిగేటట్లుగా చూడాలి. అధికారులకు అనధికారులను సమన్వయపరిస్థితి ఉండాలి. ఎవరో చెబితే బి.డి.ఒ.ను ట్రాన్సుఫరుచేస్తారు. ప్రతిమంది ప్రజలకు అందుబాటులో ఉండి యీ పథకాలకు డబ్బు వచ్చింది యీ పనులు చేద్దాం అని ప్రజలతో సన్నిహితంగా ఉంటే ఆయనకు ట్రాన్సుఫరు వస్తుంది. ఒక ఉదాహరణ చెబుతాను. బి.డి ఒ. జీపులో వస్తున్నాడు. అప్పుడు ప్రెశిడెంటు చెట్టుక్రింద నిలబడి ఎవరితోనో మాట్లాడుతున్నాడు. బి.డి.ఒ. జీపులోనుంచి ఏమండి నేను వెడుతున్నాను మీరూ

వస్తారా అని అడిగితే, ఆయన క్రిష్టియను, జీపు దిగివచ్చి అడగలేదని ఆయనను అక్కడ నుంచి ట్రాన్సుఫరు చేయించారు. ఆ బి.డి.ఒ. భార్యకూడ అక్కడ పనిచేస్తోంది. కష్టపడి అక్కడకు ట్రాన్సుఫరు చేయించుకుంటే క్రిష్టియను అని జీపు దిగివచ్చి మాట్లాటలేదని ట్రాన్సుఫరు చేయించారు. యీ నవనాగరికయుగంలో ఇలాగ ఉంటే ఎప్పుడు న్యాయం కలుగుతుంది. తరువాత మిత్రులు కలక్టరులకు పవర్సు తగ్గించమన్నారు. అది జరిగితే గోవిందార్పణం. కలక్టరుతో అయ్యా ఇలాగుంది అని చెబితే కనీసం ఒక జిల్లా అయినా వెళ్ళి పేదలకు సౌకర్యాలు కలుగచేస్తున్నారు. ఆ పవర్సు తగ్గించి అనధికారులకు పవర్సు ఇస్తే రాజ్యం ఎలాగుంటుందో చెప్పలేము. ముఖ్యంగా ప్రణాళికలకు డబ్బు ఉంది. ఈక్యు వలుగా ఇంప్లిమెంటేషను జరగడంలేదు. ప్రతిదానికి ఇంప్లిమెంటేషను ఆర్గనైజేషను ఉంటే సక్రమంగా జరుగుతుంది. ప్రతి శాసనసభ్యులు రాష్ట్ర అభివృద్ధి గురించి సూచనలు చేస్తున్నారు. మనం శాసనాలు పాస్ చేస్తున్నాము. సక్రమంగా ఇవి నిర్వహిస్తున్నారా లేదా అనేదానికి పరిశీలక వర్గం లేకపోతే ఇది నేతి బీరకాయవంటి ప్రజాస్వామ్యమవుతుంది. అందుకని నేను ఇంప్లిమెంటేషను ఆర్గనైజేషనుద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్నది లేనిది పరిశీలించేట్లుగా చూడాలని కోరుతూ తమకు ధన్యవాదాలర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, అసలు ఈ పంచాయతీరాజ్ అని ఎవరు పేరు పెట్టారో కాని ఆ పేరుమాత్రం దానికి తగినట్లుగానే ఉంది. గ్రామాలలో పంచాయత్‌రాజ్ అంటే తగాదాలని అర్థం ఉంది. ఇది తగాదాల రాజ్యంగా తయారైందన్నమాట. అంతే కాదు అసలు ఈ తగాదాలు పంచాయతీ రాజ్యం వచ్చిన తరువాత బాగా సెరగడమేకాకుండా ఇది కేవలం నిర్వహిస్తున్న పాత్ర ఏమంటే వెనుకటికి యీ నిజాం ప్రభుత్వంకాలంలో రాజుకు సన్నిహితులుగా ఉన్నవారికి, వాళ్ళదగ్గర బంధువులకు, వారికి సేవచేసేవారికి జాగీర్లు, ఈనాములు, అగ్రహారాలు, మక్తాలు ఇలాంటివి ఇచ్చేవారు. ఇప్పుడు అదే పద్ధతులలో యీ ప్రభుత్వం నడుస్తున్నది. వారు అప్పుడు జాగీర్లు ఇస్తే ఇప్పుడు కార్పొరేషనులు. ఇప్పుడు అగ్రహారాలు, మక్తాలు ఇస్తే ఇప్పుడు పరిషత్తులు, సమితులు, కోఆపరేటివ్ బ్యాంకులు అటువంటివి, అప్పుడు ఈనాములు ఇస్తే ఇప్పుడు ఒక హాస్టలైనా ఇచ్చివుండే పద్ధతికొరకే దీనిని రూపొందించారని చెప్పవలసి వస్తుంది. అయితే అప్పటి ప్రభుత్వం తరతరాలుగా ఉండేది కనుకు ఆ జాగీరు కూడా వంశపారంపర్యంగా ఉండేది. ఇప్పుడు ఈ ప్రభుత్వం 5 సంవత్సరాలు కనుక ఈయన పిరియడు కూడా అంతేకాలం. ఆయన వంశపారంపర్యంగా ఉంటాడు కనుక కొంచెం నెమ్మదిగా దోచేది. ఇప్పుడు 5 ఏళ్ళలో ముగించుకొని పోవాల కమక మొత్తం ఉన్నది ముగించుకొనిపోయే పద్ధతి సహజంగా ఇమిడి ఉంది. వాస్తవంగా అది మనం చూస్తున్నాము. అందుకనే దీనిని మొట్టమొదట అసెంబ్లీకి వచ్చినప్పుడే ఇది పంచుకొనే రాజ్యం అని చెప్పడం జరిగింది. దీనిలో అన్నింటి కంటె ముఖ్యమైనది ఒకటి ఉంది. సర్పంచి అనే ఆయన గ్రామానికి ప్రథమ పౌరుడు. మిగిలినవారందరికీ పౌరసత్వం కాపాడవలసినవాడు. ఆయన ఎన్నికైన రోజునే అక్కడనే సంతలో గొడ్డునుపట్టుకొని త్రాళ్ళతో బంధించి తీసుకొనిపోయినట్లు తీసుకొనిపోయి ఏదో కొట్టులో బంధిస్తే ఎన్నికలు అయ్యేదాకా చచ్చినట్లు పడి ఉండే పద్ధతిలో ఉంది. మరి అటువంటి వ్యక్తి పౌరసత్వము ఏమి రక్షిస్తాడు అనే సమస్య మీకూ తెలుసు. నేను ఇదే శాసనసభద్వారా ఎన్నికలలో జరిగిన కొన్ని విషయాలు అందరి దృష్టికి తీసుకొని రావడం

జరిగింది. నక్రేకల్ సమితి ఎన్నికలలో మేమంతా సరిగా 11 గంటలకు వెళ్ళి కూర్చుంటే ఆ అధ్యక్షుడు అప్పుడే 12-15 నిమిషాలు అయింది కోరంలేకుండా సభ వాయిదాపడ్డది మీరు వెళ్ళిపోవచ్చును అని సమాధానం చెబితే అక్కడ ఉన్న అధికారి బి డి.వో ఏమీ మాట్లాడలేదు. అప్పుడు మేము ఏమయ్యా మీ గడియారంలో 11 గంటలు అయినది, నువ్వేమీ మాట్లాడకుండా మౌనముద్రదాల్చుకొని వుంటే ఎలా అన్నాము. అయన ఏమి అనగలడు. అధికారి వున్నా లాభంలేదు. అట్లాగే మరొక చోట పంచాయతీ సర్పంచి ఎన్నికలకు ఆఫీసరు పోతూ వుంటే నడవలో బి.డి.వో గారు పిలుస్తున్నారని చెప్పి జీపులో కూర్చోబెట్టుకొని ఎత్తుకుపోయి ఆయనను కిడ్నాఫ్ చేశారు. అసలు ఎన్నికలు జరిపే అధికారికే దిక్కులేదు. ఇక అన్నింటికంటే ఎన్నికలు జరపడానికి దిక్కు ఏమున్నది. డైరక్టుగా ప్రజలు ఎన్నుకొనే పద్ధతికాకుండా యీ ఇన్‌డైరక్టు ఎన్నికలు పెట్టడంద్వారా ఇది కేవలం తగాదాలకు, ఎత్తుకొని పోవడానికి ఆస్కారం వుంది. సర్పంచ్‌ల సీతమ్మోరు శర తప్పించదలచుకొంటే వెంటనే డైరక్టు ఎలక్షన్సు పెట్టడమేనేది ప్రధానమైన మార్గం. అంతేకాకుండా ఈవేళ ఇందులో కేటాయించిన కేటాయింపులు చూసినా అది వాస్తవంగా సమితులకు వస్తున్న బడ్జెట్ చూసిన పెద్ద పంచాయతీ బోర్డుకంటే ఏమీ ఎక్కువలేదు. అటొచ్చి కరువైనా రావాలి లేకపోతే రుణాల కమిటీనుంచి డబ్బు అయినా దొరకాలి. అటువంటి ప్రత్యేకమైన గ్రాంటు వస్తేనేగాని పని లేదు. సమితులలో ఊరికే కూర్చొని ఈగలను తోలుకొనే పరిస్థితి జరుగుచున్నది. అచ్చట 10, 16 వి.యల్.డబ్ల్యులు. 7 ఎక్స్టెన్షన్ ఆఫీసరులు, బి.డి.ఓ అందరూ కలసి జీపుకు మాత్రం సంవత్సరానికి 10 వేల రూపాయలు రిపేరు అయ్యేట్లు చేస్తారు. ఈ డబ్బు కేవలం వృధా ఖర్చు అని మాత్రం మనవి చేస్తున్నాను. అందుకని కనీసం యీ సమితులు రద్దు అయినా చేయండి లేకపోతే ఆ రెవిన్యూను కూడా దీనికి జమచేసి విలేజి రికార్డు అనేది ఎఫెక్టివ్‌గా వుండేట్లు యీ వి.యల్.డబ్ల్యులను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లుగా చేసి రెండు అధికారాలు ఒకరికి ఇస్తే బాగుంటుంది. అప్పుడు కొంతకాకపోయినా కొంత అయినా మార్పు చేయడానికి వుపయోగం వుంటుంది. ఆ విధంగా అయినా చేయండి లేకపోతే ఏమీ ప్రయోజనం లేదు. అసలు ప్రధానంగా సమితులు అనగానే అందరికీ కాంట్రాక్టులు అని ఎదురుగా కనిపిస్తున్నాయి. ప్రతి సమితి ప్రెసిడెంటు చుట్టూ కాంట్రాక్టర్లు 10 మంది, 15 మంది పోగగుతారు వాళ్లది అసలు రాజ్యం. ఎవడిది బలమో వాడిది రాజ్యం అనే పద్ధతులలో మొన్నటి ఎన్నికలు జరిగినాయి. తీరా వాళ్ళు అనుకున్నవాళ్ళు కాకుండా ఎవరో ఎన్నిక అయితే నీవే మాపార్టీ ఏదొడ్లో కట్టినా మాటాడ్లొ ఈనినట్లే లెక్క అని చెప్పి ఒక ముద్ర కొట్టిరావడం జరిగింది. ఆ విధంగా వచ్చిన తరువాత యీ 10 మంది నేను ఇంత ఖర్చుపెట్టి వచ్చాను నా ఖర్చు వెళ్ళాలి కనుక ఈ వచ్చినవి నాకింత నీకింత అని పంచుకొనడం తప్ప మరో మార్గంలేని పరిస్థితి వచ్చింది. అందుకే దీనిలో డెవలప్‌మెంటు లేదు. ఇటువంటివన్నీ ఈవేళ పంచాయతీరాజ్‌లో జరుగుతున్నాయి. ప్రధానంగా కాంట్రాక్టులు, చాలా అన్యాయంగా వున్నాయి. గత సంవత్సరంచేసిన రోడ్డు ఈ సంవత్సరం కనిపించకుండా పోతున్నది. చెరువేస్తే తెగుతుంది ఏడాది తిరక్కుండా. ఇక పంతుళ్ళ విషయంచూస్తే అంతూ పొంతూ లేదు. నిన్న శాసనసభలోనూ వచ్చింది. నేను ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఇది సెన్సెస్ ఇయర్ గనుక ఎవరినీ ట్రాన్సుఫర్ చేయవద్దని సెన్సస్ డైరక్టరు ఆర్డర్సు వున్నాయి. గవర్నమెంటు జీ.ఓ పంపినప్పటికీ, కలెక్టర్లు ఆదేశించినప్పటికి ఇష్టం వచ్చినట్లు వందలాది ట్రాన్సుఫర్సు జరుగుతున్నాయి. పోనీ ఏడాదికి ఒక సమయంలో ఆరంభంలో జరిగి

ఊరుకుంటాయా అంటే ఏడాది పొడుగునా జరుగుతూ వుంటాయి. ఇక నెలకు పరీక్షలు వున్నాయి అనగా పంతులుపోతే ఈ వచ్చిన కొత్త పంతులకు పిల్లవాడు తెలియదు. పిల్లగానికి పంతులు సంగతి తెలియదు. అందుకని పిల్లగానికి ఆ పనే లేకుండా పోయింది. ఈ ట్రాన్స్‌ఫర్సు తల తోకలేకుండా జరుగుతున్నాయి. కాబట్టి పంతుళ్ళు చదువు చెప్పేది మానుకొని నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. నాయకులకు కాకా పట్టే వాళ్లుగా సిద్ధమై వీళ్ళంబడివాళ్ళు తిరుగుతున్నారు. నేనొక వుదాహరణ చెబుతాను. సెవెంతు క్లాసు పాసైన అతను హెడ్‌మాష్టరుగా వున్నాడు. మెట్రిక్యులేట్సు, బి.ఏ ట్రైనీసు అసిస్టెంట్స్‌గా వున్నారు. అలా వుండడానికి కారణం అతను నాయకునికి అనుకూలం కనుక. ఇక ఆయన వీళ్ళను ఏమి కంట్రోలు చేయగలడు. ఆయన చదువు సంగతి ఎమి అడుగుతాడు. ఇలాంటివి ఎన్నో వుదాహరణలు మనకు సమితులలో కనిపిస్తాయి. అందుకనే భావితరాల వారైనా బాగుపడాలంటే ఈ ఎడ్యుకేషను సిమితులనుంచి తీసివేయడం చాలా వుపయోగమని మనవి చేస్తున్నాను. ఈ కాంట్రాక్ట్సు కూడా రద్దుచేసి అసలు డిపార్టుమెంటల్‌గానే చేసే పద్ధతిని పెడితే బాగుంటుంది. ఇప్పుడు ఇంజనీరింగు పాసై నిరుద్యోగులుగా వున్నవారికి పని చూపించడానికి వీలు అవుతుంది. ఈ మధ్య వున్న దళారీలను పోగొట్టకలుగుతాము. ఈ సమితులలో పంచాయతీరాజ్‌వల్ల డెవలప్ అయినవి విలేజెస్ కాదు. క్లబ్బు, బార్‌షాప్సు, సినీమాలు, లాడ్జింగులు మాత్రం బ్రహ్మాండంగా డెవలప్ అయినాయి. ఈ పంచాయతీరాజ్ కేవలం తగాదాలు పెంచడానికి, పంచుకొని తినడానికి, ఈ కాంట్రాక్టర్లయొక్క క్వాలిటీ తగ్గించడానికి ఏర్పడ్డది గనుక దీనిని ఎంత తొందరగా వదిలితే అంత మంచిదని చెప్పి సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ (ఏలూరు) :— అధ్యక్షా, యీ మినిసిపాలిటీడిమాండును నేను బలపరుస్తున్నాను. సాధారణంగా Municipalities అంటే Municipal సంఘాలని అర్థం. కాని యీ అర్థం డిక్షనరీలో తీసేసి మునిసిపాలిటీలు అంటే మురికి కూపాలు అని చేరిస్తే బాగుంటుంది. మన ఆంధ్రదేశంలో 42 మునిసిపాలిటీలున్నాయి. ఒకటి రెండో మునిసిపాలిటీలు తప్ప మిగతావన్నీ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. Democrocy set-up లో కొన్ని అవలక్షణాలు కనబడుతున్నాయి. అసలేకోతి ఆ కోతి కల్లుత్రాగితే, నిప్పు త్రొక్కితే, తేలుకుడితే ఎట్లాఉంటుందో అదే పరిస్థితిలో Democracy ఉంది. మాలాపైలను జాగీర్ల క్రింద యిచ్చారని రాఘవరెడ్డిగారు చెప్పారు. మొన్న Election లో జరిగినాయి. ఎవరోయిచ్చినదికాదు. మొన్న ఎలక్షన్సులో ప్రజల కమిటీలను ఎన్నుకొన్నారు ప్రజలెన్నుకున్నసమితులు అధికారంలోకి వచ్చాయి. Electionలోవారు వచ్చారు. ఇక్కడ కుయ్యో మొర్రోమంటే ఏమిలాభం మిమ్మల్ని పంచాయితీలలోను, పార్లమెంటు ఎన్నికలలోనూ త్రిప్పికొడితే దానికి మీరు వక్రభాష్యాలు చెబితే.

ఒక గౌరవసభ్యుడు :—టూరిస్టు బస్సుల విషయంలో లంచాలుతీసుకొన్నారు.

శ్రీ ఎమ్. వెంకటనారాయణ :—మీరులంచాలు యిస్తు ఇతరలుకూడా యిచ్చారనుకుంటాను. పచ్చకామెర్లవారికి అంతా పచ్చగానేకనబడుతుంది. మా కళ్ళఅద్దాలు పెట్టి చూడండి. మానియోజకవర్గంకు సంబంధించిన మునిసిపాలిటీవారు కాబట్టి యీవిషయం చెబుతున్నాను. ఏమైనా యీ Municipality set-up లో మన అధికారులు పెడా

లోచన పట్టించినా ఏమి జరిగినా, అధికారులను అనకతప్పదు. మిత్రులు చెప్పినట్లు అన ధికారులు చెట్టాపట్టావేసుకొని చేదోడు వాదోడుగా ఉంచేతప్ప Democracy నడవదు. ఇది ఒక విషవలయం. ఈ విషవలయంలో ఎవరు చేరినా తప్పుగానేఉంటుంది. ఒక తప్పుకునాలుగుతప్పలు చేయవలసి ఉంటుంది. మునిసిపాల్టీలు మురికి కూపాలుగాఉన్నాయి. వాటిని స్వర్గతుల్యాలుగా చేసుకోవాలి. మాఏలూరు మునిసిపాలిటికి సంబంధించినంతవరకూ L.I.C. వారు ప్రభుత్వహామీమీద లోనుయిస్తే దానిని ఖర్చు పెట్టేయోగ్యతలేదు. కార ణం పార్టీలే ఆంధ్రదేశంలో మా మానిసిపాలిటి చాలా విచిత్రమైన పరిస్థితిలో ఉంది, పోయిన 5, 6 మాసాల క్రితం no-confidence రావడం అది Technical గా పోవడం జరిగింది. అది High Court లో పెండింగులో ఉంది 24 మంది కౌన్సి లర్స్‌లు ఒకటిగా ఉండడం, 12 మంది ఒకటిగా ఉండడం కౌన్సిల్ తీర్మాలను బుట్టదాఖలు చేయడం, చేర్మెన్ చిత్తం వచ్చినట్లు చేసే విచిత్ర పరిస్థితిలో ఉంది. Majority చేసినది అక్కడలేదు. ఒక రోడ్డువేయడంకాని, ఒక టాప్ వేయడంలోగాని, ఇంటిస్థలాలు హరి జనులకు యివ్వాలంటే గాని కౌన్సిల్‌లోపెట్టాలంటే పెట్టలేని పరిస్థితిలో ఉంది. మంత్రి గారికియిదివరకే యీవిషయంలోవిన్నవించాను. ప్రజాస్వామ్యంలోచట్టాలుబట్టి 12 మంది నాయకుడు అయినవాడు మా మునిసిపాల్టి లోనేగాక ఏ మునిసిపాల్టీలో అయినాసరే Majority పక్షం చేసిన తీర్మానాలు rule outచేసి అయన చిత్తంవచ్చినట్లు చేయడం అన్నది మంచిపనికాదు. దానివల్ల పట్టణానికి చాలా నష్టం జరుగుతోంది. Administration కు నష్టం జరుగుతోంది . ఈ మధ్య కమ్మరి కుమ్మరి మొదలగువారికి వృత్తిపన్నుల మరద్దుచేశారు, గోల్డుస్మిత్స్ ఉన్నారు. వాళ్ళకు యీ పన్ను మినహాయించలెదు. మరచి నట్టుభావించి మరల జ్ఞాపకంచేస్తున్నాను. గోల్డు కంట్రోలువల్లఅసలె వారికిపనులు పోయి నాయి. 30 లక్షల రూపాయలలో under ground drainage scheme జరిగింది పట్టణానికి సగంవైపు జరిగింది. మిగాతా వైపు జరగ లేదు. ఇదంతా Administrative లోపం. దానిని మొత్తం సరిదిద్దవలసిన అవసరం ఉంది. మిగాతా వివరాలకు పోకుండా under-ground draniage scheme ను ఏర్పాటు చేయా లని కోరుతున్నాను. Drainage ఏర్పాటు చేసినప్పుడు కనక్షన్ తీసుకోలేక పోతున్నారు. 5,6 వందల మందిమాత్రం తీసుకున్నారు. దీనికి కారణం ఏమటంటే సామాన్య గృహ స్తులు 5,6 వందలు చెల్లించలేక పోతున్నారు. కాబట్టి ఏబ్యాంకులద్వారానో లోను ఇచ్చే సదుపాయం కల్పించే, దీనిని తిరిగి House tax collect చేస్తున్నప్పుడు దానితోపాటు తీసుకునే సదుపాయం కలుగజేయాలి. 30,40 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఊరు కుంచే లాభంలేదు. వారికి బ్యాంకు సౌకర్యం కలుగజేస్తేతప్ప ఏమీ లాభంలేదు లేకపోతే ఇంటిలో ఈగలమోత బయట పల్లకి మోతలాగా ఉంటుంది. దానితోబాటు ఏలూరు పట్టణానికి సంబంధించినంతవరకు పోరంబోకు స్థలాల విషయంలో ఏమీ అభ్యంతరం లేని వాటిలో దాదాపు 5,6 వేల మంది పేద ప్రజను నివసిస్తున్నారు. వాళ్ళను రెవిన్యూ అధికారులు లేచి పొమ్మంటున్నారు. ఆ స్థలాలు ఊరికిదూరంగా ఉన్నాయి. Non-objectionble lands లో ఉన్నవారికి వెంటనే పట్టాలు యివ్వాలి. ఆగస్టు 15 న డిప్యూటీ చీఫ్ మినిష్టరు గారిద్వారా కొన్ని పట్టాలు పంచి పెట్టడానికి ప్రయత్నాలు జరుగు చున్నవి. కలెక్టరుగారు సదుపాయాలు చేస్తున్నారు. మళ్ళీ మునిసిపాలిటీ తీర్మానం దీనికి కావాలని అన్నారు. అది అనవసరం. తగాదావల్ల కొన్నిముందు కొన్నివెనుక

మునిసిపాలిటి వారుచేస్తున్నారు. వారికి 3,4 మాసాలు గడువు పెడుతున్నారు. Municipal Services కు సంబంధించినంతవరకూ National employees వాళ్ళు వ్రాసారు. వాళ్ళ విషయంలో చిన్న in convenience తెలుసుకోవలసిందిఉంది. 18-6-1971 సంవత్సరంలో Selection grade rules తయారుచేసాం కాని దానిమీద ఎట్లాంటి నిర్ణయం చేయలేదు. G. O. No. 42 g Misc. దాని మీద మీరు పరిశీలన చేయాలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో శానిటరీ మెయిస్త్రీసు సభ్యత్వం విషయంలో ఇదివరకు ఏమీ నిర్ణయించలేదు. వాళ్ళకు సభ్యతము కూడా ఇస్తామని అర్. ఒ. సి. 212/1970. ఆర్. ఒ. సి. 37353/10 డి. 2. లో ఈ విధంగా కొన్ని అనామలీసు జరగడం అనే టువంటిది అటు ఉద్యోగులకు, ఇటు డిపార్టుమెంటుకు, ప్రభుత్వానికి కూడ మంచిదికాదు అని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఈ మధ్య డౌట్‌కు సంబంధించి మునిసిపాలిటీలకు రెండుకోట్ల రూపాయలు అలాట్‌చేశారు ప్రభుత్వమువారు. ఈ డి మాండు అంతా కలిపితే కోటి, 63 లక్షలు అంటే, 83 మినిసిపాలిటీలకు ఈ మొత్తము చాలా తక్కువ. ఒక్కొక్క మునిసిపాలిటీకి 2 లక్షల రూపాయలు ఇచ్చినట్లుగా అవుతుంది. ఇది ఏ మాత్రము సరిపోరు, మరి పంచాయతీరాజ్‌కు ఏడున్నర కోట్లు ఇస్తే, మాకేమో ఒకటిన్నర కోట్లు ఇచ్చారు. అయితే వారికి ఇవ్వవద్దుఅనికాదు. కాని దానిలో కనీసం నాల్గవ వంతు అయినా మాకు ఇవ్వాలి. లేకపోతే ఈ డ్రాట్ యొక్క ప్రభావము పట్టణాలలో పేద ప్రజానీకము మీద కూడ పడుతుంది. పూర్వము ఇట్లాగే లక్ష, 83 వేల రూపాయలు అప్పుడు ఉన్నటువంటి కలెక్టరుగారు బస్తీలలో కొన్ని పనులు చేయించి అనెంప్లాయిమెంటు సాల్వ్ చేశారు. ఆవిధంగా మాకు కూడ ఈ డ్రాట్ కొరకు 2 కోట్లు రూపాయలు 83 మునిసిపాటీలకు ఇచ్చినదాంట్లో కొంత అలాట్ చేయవలసిందిగా, దానిని మళ్ళీ పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా, ఈ పంచాయతీ రాజ్‌కు సంబంధించిన బడ్జెటును చూస్తే, ఈ పంచాయతీ రాజ్ శాఖమంత్రిగారి, తరువాత ఆ శాఖక్రింద ఉన్నటువంటి కార్యదర్శులు వారి నైపుణ్యము ఏమి దీనిలో కన్పడడంలేదు. అసలు పంచాయతీ రాజ్‌లో నాకు 8 సంవత్సరాల అనుభవము ఉన్నది. నేను సమితి అధ్యక్షులుగా ఉన్నాను. ఈ పద్ధతి ప్రకారం ఉంటే ఎమిప్రయోజనము లేదు. నేను మొదటినుంచి కూడ మనవిచేస్తున్నాను. ఎగ్జిక్యూటివ్ పవర్సు పంచాయతీ సమితి ప్రసిడెంటుకు ఉండకూడదని, ఈ పద్ధతి ప్రకారము నడపదలచుకొంటే, ఈ పంచాయతి సమితి అధ్యక్షులకు కావలసివస్తే మీరు జీపు ఇవ్వండి, గ్రామ సేవికలు వాళ్ళకు ఒక బుర్రకథ నేర్పి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా సహకారము సేకరించడానికి, ప్రజలను ఉత్తేజపరచడానికి జీపు ఉపయోగించండి. అది మంచిదేగాని, ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రాతినిధ్యము ఉండేటటువంటి ఈయనే అధికారిగా ఉండి, ఈయనే కాన్ఫిడెన్షియలు వ్రాయడం, అమలుజరపడం, ఉత్తరాలు వ్రాయడం, ఈ పద్ధతి గనుక అయితే చాలా కల్మషభూయిష్టంగా జరుగుతుంది. తమరు నిలువుదోపిడి వినిసూ చూచారా లేదో, అదే పరిస్థితే వీరివిషయంలో కూడవుంది.

పూర్వ కాలములో ఉండేటటువంటి నిజాయితీ కలిగినటువంటి పంచాయితీ రాజ్ రావాలంటే, ఈ అధికార వికేంద్రీకరణ రావాలి. సమితి ప్రసిడెంటుకు, ఈ ఆధికారులకు మధ్య ఈ వ్యత్యాసాలు ఉండితీరాలి లేకపోతే ప్రయోజనంలేదు. రెండవది, ఇక్కడ ఇచ్చినటువంటి గ్రాంట్సు గనుక చూస్తే, వచ్చేటటువంటి దాంట్లో మూడుపాళ్ళు ఉద్యోగస్తుల జీతాలకు సరిపోతుంది, ఒక భాగమేమో ప్రజాహిత కార్యలకు ఉపయోగపడుతుంది, వీరిచ్చిన లెక్కల ప్రకారం చూస్తే, మనరాష్ట్రంలో 58 వేలు మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ ఉంటే, సర్కిల్ సిస్టం ప్రకారము 5 ఏళ్ల కొకసారి 11 వేలు తీసుకొంటారని వారే చెప్పారు. వీరు ఇచ్చిన గ్రాంట్సు ప్రకారము డివైడ్ చేస్తే, ఒక సోర్సుకు 350 రూ. లు అవుతుంది. దీనివల్ల ఏమి ఉపయోగము ఉన్నది? పూర్వము జమీందారీ కాలములో చెరువుల మీద ఒక తట్టమట్టి వేయలేదని ఏడుస్తూ ఉంటే, మరి ఈ పంచాయతీ రాజ్ పెట్టిన తరువాత కూడ ఈ విధంగా మీగార్ గ్రాంట్సు ఇచ్చినందువలన ఏమి ప్రయోజనము? రెండవది, ఇప్పుడు గ్రామాలలో ఏలాంటి అభిప్రాయము ఉన్నదంటే, ఈ ఇచ్చిన డబ్బువీరు జీపులలో తిరగడానికి సరిపోతుందని. ఇంకొకటేమిటంటే, కొన్ని దురలవాట్లు కూడ అలవాటు అవుతున్నాయి. లోగడ కూడ చెప్పాను. ఈ గ్రామ సేవికలు, ముఖ్యసేవికలు వీరందరిని వెంటబెట్టుకొని ఊర్లకు పోతున్నారు. వీరంతా ఫేసు పవడరు రాచుకొని, పెదవులకు రంగువేసుకొని నానా రకాలుగా ఉండే కొత్తరకాల డ్రెసస్‌లో తయారైనందున దానివలన పిల్లలు చెడిపోవడానికి పనికివస్తుంది గాని న్యాయంగా ఎక్కడైతే వెనుకబడిన గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు సాగించాలో అదేమి జరగడంలేదు. తరువాత ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి విషయంలో ఇటీవల మంత్రిగారు రెండు మూడు చోట్ల కాన్ఫరెన్సులు పెట్టారు. ఈ కాన్ఫరెన్సులతో సరిపోదు. ఎక్కడైతే నీరు దొరుకుతున్నదో అక్కడనే ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి అంటున్నారు. తరతరాల నుంచి నీరులేకుండా అవస్థపడుచున్న చోట్ల, న్యాయంగా తీసుకోవలసిన చోట్ల ఇవి తీసుకోవడంలేదు. లోగడ మనవిచేశాను. ఒంగోల్ జిల్లాలో ఒక బెల్టు ఏరియాలో క్లోరైన్ ఉన్నది. ఇది దాదాపు 50,60 గ్రామాలలో ఉన్నది. ఈ విషయం గురించి చెప్పుకొంటే విచారించే దిక్కులేదు. తరువాత సముద్రం ప్రక్కన ఉండే ప్రదేశాలలో బోరు వెల్సు వేస్తె, 20,30, అడుగులలో నీరు వచ్చే అవకాశము వున్నది, మేము బోరు వెల్సు వేస్తున్నాము అంటున్నారుగాని ఇప్పుడు దర్శి తాలూకాలో ఈనాడు 4,5 గ్రామాలలో విచారించండి, అక్కడ లారీలలో నీరు ఇప్పటివరకు కూడా సప్లయి చేస్తున్నారు అంటే, ఇంతటి దుర్గతి పడితే, మరి ఈ కొద్ది గ్రాంటుతో ఏమి చేస్తారు? అందువల్ల వీటికి ఎక్కువ గ్రాంట్సు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. తరువాత ఏదో మంగలివాళ్లకు, చాకలివాళ్లకు ప్రొఫెషన్ టాక్సు తీసివేశామని అంటున్నారు. మరి ఇంటి పన్ను తీస్తున్నారు. ప్రక్కన ఒరిస్సాలో ఇంటిపైన లేదన్నారు. ఇక్కడేమో గ్రామాలలో ఉండేవారికిమాత్రము ప్రొఫెషన్‌టాక్సు, లేదంటున్నారు, బస్తీలలో వున్న వాళ్ళను అక్కడ చాకలి, మంగలివాళ్ళను దృష్టిలో పెట్టుకొని టాక్సుతీసివేస్తె, వందల వేల కుటుంబాలు ఈనాటికి కూడ పిడికెడన్నముతోటి బ్రతికేటటువంటి వారు వున్నారు. ఈరోజు

వాటి యింటికి పంచయితీ పన్ను వేసేటటువంటి అవకాశము ఉన్నది. దీని విషయం కూడ ప్రభుత్వము ఆలోచించాలి. ఇంక ఉద్యోగస్తులలో, కొంతమంది ఉద్యోగులు గవర్నమెంటు ఉద్యోగులుకాదు అనేటటువంటి విచక్షణ ఉన్నది. ఈ వి. ఎల్. డబ్ల్యుసులో గాని సి. డి. సెటప్‌లో గానివున్నటువంటివారిని దాంట్లో రెండంతస్తులుపెడితే, వీటన్నింటికి సర్వీసు కండిషన్సు, రూల్సు ఒకటిగానే వుండాలికదా. ఒకవేళ ఢిల్లి గవర్నమెంటును ప్రత్యేకంగా గ్రాంట్సు కోరినా గవర్నమెంటు అది చాలెన్జ్ చేస్తున్నారు. ఈ ఉద్యోగులలో కూడ క్యాటగరీసులో వ్యత్యాసాలు లేకుండా చేయాలని మనవిచేస్తున్నాను. ఈ ఉద్యోగాలకు సంబంధించి డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీసు అన్నారు. ఇదికూడ ఫార్సు, మెజారిటీకి సంబంధించినటువంటి వారు చెయిర్మెన్‌గా వుంటారు. వారు ఒక మెంబరును ఎన్నుకుంటారు, కలెక్టరు అంటారు, సాధారణంగా కలెక్టరు రాడు. ఆయన పి.ఎ. ను పంపిస్తాడు, సరే ఆయన వస్తే 4 పేర్లు చెప్పుతారు, లేకపోతె వీరిద్దరే పంచుకొంటారు. ఇతరత్రా ఏమిజరగడంలేదు అందువల్ల ఈ సెలెక్షన్ అనేది ఎవరిచేతిలో వుండకూడదు. ఎద్దైనాసరే జిల్లాపరిషత్తుకు సంబంధించినదిగాని, ఏదైనాగాని, మీరు ఎంప్లాయిమెంటు ఆఫీసు పెట్టారు, సీనియారిటి ప్రకారంగా తీసుకోవాలి అనేటటివంటి పద్ధతైనా పెట్టాలి లేకపోతే కనీసం కలెక్టరుకైనా ఇస్తే, కొంత అయినా న్యాయం జరగడానికి వీలుంటుంది కాని ఈ నాన్-అఫిషియల్స్ చేతులలో పడితే అసలు న్యాయం కరగడం లేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు వికేంద్రీకరణ విషయంలో ప్రసిడెంటుకు మధ్య, బి. డి. ఓ.కు మధ్య వికేంద్రీకరణ జరగకపోతె, దానికి ప్రభుత్వమువారికి ఇష్టము లేకపోతె, కనీసం ఈ విద్యను అయినా వారినుంచి తప్పించండి. అక్కడ విద్యా విధానము చాలా లోపభూయిష్టంగా తయారైంది. 6×3 అంటే 19 అనేవిధంగా ఈరోజు ఈ విద్య తయారైంది. కనుక ఈ విద్యను వారినుంచి తప్పించాలి. తరువాత ఇంకొకటి కూడ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి, అక్కడ చిన్న చిన్న ఉద్యోగస్తుల విషయంలో ఏదైనా జరిగితే అక్కడ సమితి ప్రపిడెంటు చెప్పాడని దానికి గవర్నమెంటు స్టే ఇస్తే, ఆ స్టేను అమలుజరిపే టటువంటి స్థితి లేకుండా వున్నది. మంత్రిగారు ఇచ్చినటువంటి పుత్తరువులను అక్కడ వుండే టటువంటి బి.డి.ఓ ప్రసిడెంటు అమలు పరచవద్దన్నాడని అవి అమలు జరగకపోతె, గవర్నమెంటు నుంచి 1,2 సార్లు ఉత్తరువులు పోతె కూడ అమలు జరగగపోతె ఇక మీ అడ్మినిస్ట్రేషన్ ఎట్లా నడుస్తుంది. హైకోర్టుకు పొమ్మంటారు. దానికి ఎవరిస్తారు డబ్బు? ఇంత అన్యాయము, లోపభూయిష్టంగా జరుతూ వుంటుంది. అందువల్ల దీనిని కూడ పరిశీలించాలి. ఇక మునిసిపాలిటీసు గురించి, రెండు మాటలు మనవిచేస్తున్నాను.

(The House then adjouned till Half Past Eight of the clock on Monday the 9th August, 1971)

APPENDIX—I

STATEMENT OF THE MINISTER FOR PANCHAYATI RAJ ON THE DEMAND FOR GRANTS FOR COMMUNITY DEVELOPMENT PROJECTS, NATIONAL EXTENSION SERVICE AND LOCAL DEVELOPMENT WORKS, 1971-72.

DEMAND No. XXV Rs. 7,16,70,000

Sri T. Ramaswamy (Minister for Panchayat Raj)

Mr. Speaker, Sir,

I rise to present the Budget Demand No. XXV under Community Development Projects, National Extension Service and Local Development works for the year 1971-72. The total demand under this head is Rs. 7,16,70,000.

The details of the provisions under this demand are noted below:

37. Community Development Projects, National Extension Service and Local Development Works	Budget Estimate 1971-72
A. Community Development Projects (Plan)	Rs.
m. Grants-in-aid—Contributions,—Grants-in-aid to Zilla Parishads and Panchayat Samithis	
(i) Community Development (Normal) ...	1,41,08,000
B. National Extension Service (Non-Plan)	
p. Recurring Expenditure on personnel retained on N.E.S. pattern ...	4,54,00,000
C. Local Development Works (Plan) (Well construction Programme)	
i. Grants-in-aid to Zilla Parishads ...	77,35,000
D. General	
Training Schemes—Other Schemes	
(i) Orientation and Study Centre, Rajendranagar (Non-Plan) ...	1,50.000
(ii) Grants-in-aid to Panchayat Samithis (Non-Plan) ...	60,000
(i) Applied Nutrition Programme (Plan) ...	32,11,000
(ii) Composite Programme for Women and Pre-School Children. Encouragement of economic activities of Mahila Mandals (State Plan) ...	3,48,000

37. Community Development Projects, National Extension Service and Local Development Works		Budget Estimate 1971-72
		Rs.
(iii) Composite "Programme for Women and Pre School Children. Encouragement of economic activities of Mahila Mandals (Centrally Sponsored)	...	1,30,000
(iv) Composite Programme for Women and Pre-School Children, demonstration feedings (Centrally sponsored scheme)	...	1,78,000
(v) Incentive awards to Yuvak Mandals in Non-Applied Nutrition Programme Blocks (Centrally sponsored)	...	3,50,000
Total	...	7,16,70,000

The Hon'ble Members are aware that the Community Development Programme is being implemented by the Samithis and Parishads under the provisions of The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959. Apart from dealing with the programmes included in the present demand, I would like to mention briefly some of the important schemes also which are under implementation by the Panchayat Samithis and Zilla Parishads and for which provisions have been made under various other demands.

Formation of New Zilla Parishad and two new Panchayat Samithis:

Consequent on the formation of a new district with Ongole as its Head Quarters with effect from 2-2-1970, a Zilla Parishad has been constituted for that district with effect from 7-4-1970. Consequently, the re-organisation of blocks had to take place in Guntur, Nellore and Kurnool districts and new Panchayat Samithis have been constituted for Guntur district, one at Nallapadu and another at Bapatla, bringing the number of Panchayat Samithis in the State to 324. These two blocks came into being on 9-4-1970 when Panchaynt Samithis were constituted for them.

Elections to Panchayati Raj bodies:

The second ordinary elections to Gram Panchayats in the State were held during June, 1970. Elections were completed in all the Gram Panchayats except in about 100 gram panchayats, where the eleetions could not be conducted due to the stay orders of the High Court or the non-expiry of the existing term of office, etc.

With a view to eliminate exercise of pressures, elections to all panchayats in a block were completed on a single day employing

personnel from outside the Samithi only. An expenditure of Rs. 71.68 lakhs has so far been incurred on the Panchayat elections.

Of the 324 Panchayat Samithis in the State, elections were held to Gajapathinagaram Panchayat Samithi in April, 1970 and for many others ,in July, 1970. In a few Panchayat Samithis elections had to be postponed for various reasons, such as stay orders by the High Court, want of quorum at election meetings, etc. Elections were completed in all these Panchayat Samithis except Yellandu Panchayat Samithi (Khammam District) where due to the High Court's injunction orders on certain Sarpanches, there was no quorum for the conduct of the election meeting, The High Court has since disposed of the Writ petitions and given its judgement and elections for Panchayat Samithi, Yellandu will be conducted soon.

Zilla Parishad elections were completed in August, 1970 in all districts except Khammam. Elections for Khammam Zilla Parishad were completed in October, 1970, after the disposal of the Writ petition.

Training Programmes :

Gramsevaks Training Centres :

Consequent to the Pre-service Training Programme for V.L Ws. being suspended. the staffing pattern of the four Gramasevaks Training Centres at Samalkot, Bapatla, Srikalahasti and Rajendranagar has been revised abolishing some surplus posts, The four Gramasevaks Training Centres and the two Home Science Wings attached to the Grama Sevaks Training Centres at Samalkot and Rajendranagar are now imparting Higher Training and Refresher Training to V.L.Ws, Refresher Training to Grama Sevikas and Orientation Training to A.N.P. workers. In the current year, women workers required for composite programme for women and pre-school children will be given training for a period of three months in the Home Science Wing.

A sum of Rs. 14.16 lakhs has been provided during 1971-72 for the various training programmes.

Orientation and Study Centre, Rajendranagar:

The Orientation and Study Centre, Rajendranagar has been renamed as 'State Institute of Community Development and Panchayati Raj' and is being continued this year also with the non-Plan ad-hoc assistance of Rs. 1.50 laks given by the Government of India. This institution continues to impart training to District Officers, Block Development Officers, Extension Officers and Samithi Presidents.

Minor Irrigation :

Minor Irrigation Programme under the control of the Panchayat Raj Institutions comprises of:—

(i) Normal maintenance and repairs of Minor Irrigation sources (non-plan scheme).

(ii) Restoration of breached and abandoned Minor Irrigation Sources (Plan scheme).

The Panchayati Raj Institutions are entrusted with the maintenance of tanks having an ayacut of 200 acres and below in the Andhra area and 100 acres and below in the Telangana area.

There are 58,706 Minor Irrigation sources in the State under the maintenance of the Panchayati Raj Institutions with a total ayacut of 16 33,000 acres. All Minor Irrigation sources in a Panchayat Samithi are divided into five groups and every year Minor Irrigation sources in one group are taken up for repairs. As per this cycle system, each Minor Irrigation source will be eligible for ordinary repairs once in 5 years, and roughly 11,700 Minor Irrigation sources with an ayacut of 3.26 lakhs acres would be taken up for maintenance and repairs every year. A sum of Rs. 40.00 lakhs is provided in the Budget for 1971-72.

For the restoration of breached and abandoned Minor Irrigation sources with an ayacut of 25 acres and less, a sum of Rs. 25.00 lakhs has been provided in the Normal Plan Budget for 1971-72, apart from the provision of Rs. 15.00 lakhs under Special Telangana Development schemes and Rs. 12.80 lakhs under Special Development schemes for Rayalaseema area.

Communications:

The following are the amounts of grants-in-aid provided for 'Communications' in Panchayat Samithis and Zilla Parishads during 1971-72:—

	(Rs. in lakhs)
Non-Plan Schemes :	
1. Maintenance grant	... 151.00*
2. Improvement of roads leading to sugar cane areas	... 50.00@
3. Central Road fund	... 3.00
Plan Schemes :	
1. Spillover road works	... 10.00
2. Road works recommended by the Andhra Pradesh Regional Committee	... 100.00

Besides the above amounts, Rs. 15.00 lakhs have been provided for the development of Rayalaseema region.

---

* A sum of Rs. 7.076 lakhs will be transferred to R & B Department towards proportionate funds for maintaining the roads transferred to R & B Department.

@A sum of Rs. 10 lakhs will be transferred to PWD (R & B) towards improving R & B roads in sugar factory areas.

Matching Grants :

Under the Scheme of Matching Grants, where the collection of taxes by the Panchayats is 75% of the entire tax demand of Panchayats excluding the arrears, 7½% of the collection would be given as Matching Grant to the Gram Panchayats in Circar districts of Andhra region and 10% to the Gram Panchayats in the Rayalaseema and the Telangana districts and also the Gram Panchayats in the Tribal areas in the Andhra area. In addition, a matching grant of 1% for every increase of 5% collection over the limit of 75% would be given to the Panchayats. A provision of Rs. 20 00 lakhs has been made in the Budget Estimate for 1971-72.

Applied Nutrition Programme:

The Applied Nutrition Programme, a Centrally sponsored scheme, now covers 70 Panchayat Samithis in our State. The UNICF is supplying various items of equipment viz., Incubators, Brooders, Grinder-cum-hammer Mills for producing poultry feed etc., to the A.N.P. blocks. Under the Fisheries Programme, Marine Fisheries Development has been taken up in five A.N.P. Blocks and UNICF have supplied equipment such as Nylon Twine

Nets, Buck Engines, etc. Under the supervision of Mahila Mandals, a feeding programme for School Children, Nursing and pregnant women using eggs, Vegetables and fish produced in block poultry units, school gardens and tanks is being continued. The provision made in the Plan Budget for this programme in 1971-72 is Rs. 31.11 lakhs.

Rural Water Supply:

Draw Wells:

At the beginning of 1969-70 there were 13,233 villages and hamlets requiring drinking water facilities. During 1969-70 and 1970-71, 5,212 wells, including bore wells were completed. Thus 8,011 villages were without wells. However, as a result of a thorough and systematic survey conducted during 1970-71 there are now 9,355 villages and hamlets where there is scarcity of drinking water. The increase is due to inclusion of hamlets which were previously omitted. Sinking of wells in 9,355 villages will be completed in the first instance and work in other villages will be taken up only thereafter.

Instruction have been issued to give priority for Harijan and Scheduled Tribe villages and hamlets in providing drinking water wells by including them as Category I.

It is proposed to complete draw wells and bore wells in 3,000 villages this year. A sum of Rs. 90.88 lakhs is provided

under Plan and Non-Plan for this purpose. With the completion of these 3,000 villages, all villages with a population of 500 and above will be provided with drinking water facilities.

Rigs Programme :

So far, the UNICEF have provided 10 Rigs to Andhra Pradesh, 4 in May, 1968 and 6 in 1970-71. As a result, considerable head-way was made in the direction of rural water supply in chronically drought affected areas. So far, 1,212 bore wells have been completed. It is proposed to complete 500 bore wells in Kurnool, 655 in Nalgonda and 420 in Cuddapah districts. At present five Rigs are working in Kurnool district, four in Nalgonda and one in Cuddapah district. 15 more Rigs are expected from UNICEF. It is proposed to take up during the next two or three years, drilling of bore wells in Chittoor, Guntur, Hyderabad, Mahabubnagar, Ongole and Nellore districts also.

Protected Water Supply Programme :

Of the 272 Protected Water Supply Schemes taken up so far for execution, 183 schemes have been completed and 89 schemes are in progress. A provision of Rs. 50.00 lakhs is made in the State Budget for this purpose for the current year.

In addition to the 89 spill over schemes referred to above, it is expected to take up in the next two or three years a good number of schemes depending upon availability of financial assistance from the Life Insurance Corporation.

P.W S. Schemes in 58 former Town Committees :

Protected Water Supply schemes in 58 former Town Committees of Telangana Region were sanctioned in 1965 at an estimated cost of Rs. 407.78 lakhs. The revised cost of the programme is now estimated to be Rs. 546.28 lakhs. 29 of the 58 schemes have so far been completed. 16 Schemes are under execution. 13 schemes are under investigation. The provision of Rs. 90 00 lakhs made for the purpose in 70-71 was fully utilised. For the current year, the Andhra Pradesh Regional Committee has tentatively allotted an amount of Rs. 90.00 lakhs under Special Telangana Development Schemes.

Crash Scheme for Rural Employment :

With a view to afford relief from acute unemployment and under-employment in rural areas, the Government of India have decided that a scheme for the execution of essentially labour intensive projects in all the districts of the State should be implemented This scheme is designated as 'Crash Scheme for Rural Employment'.

This is a centrally sponsored scheme. It has a two-fold purpose. Firstly, employment should be provided to about 1,200

persons on an average continuously for two working seasons of ten months in a year in every district. Seconly, each project should produce works or assets of a durable nature in consonance with local development plans. The rate of wage to be paid to the persons employed shall be equal to the off season rate for agricultural labourers in the district and shall not in any case exceed Rs. 100 per month or Rs. 3 per day. The work projects will be implemented by the Collectors.

Our State has been given an amount of Rs. 319.00 lakhs for the current year, 1971-72. An amount of about Rs. 15 lakhs (Rs. 12.00 lakhs towards wages and Rs. 3.00 lakhs towards material and equipment) has to be spent in each district. This scheme is likely to be continued till the end of the Fourth Plan.

Additional Funds to Panchayat Samithis and Zilla Parishads for Developmental Activities:

To promote the developmental activities of the Panchayat Samithis and Zilla Parishads, Government issued orders permitting them to utilise before 31-3-1972 the lapsed unspent balances with them under various purposive grants upto a maximum of Rs. 1.00 lakh in the case of each Panchayat Samithi and Rs. 5 00 lakhs in the case of each Zilla Parishad on the following items :—

(i) Drinking water supply schemes;
(ii) Construction of school buildings;
(iii) Rural Communications;
(iv) Provision for amenities in Harijan cheries and slum areas; and
(v) Women and Child Welfare prog ammes.

In cases where the Panchayat Samithis and Zilla Parishads have no lapsed unspent balances or such balances are less than the maximum amount mentioned above, the Government have released the deficit to make the maximum of Rs 1.00 lakh and Rs. 5.00 lakhs respectively. The amount released for this purpose is Rs. 314.79 lakhs.

Exemption of Profession Tax and Licenee Fees on certain weaker sections of society like Barbers, Washermen, etc.

The Association of Potters, Barbers, etc., have represented to the Government that the Panchayat authorities are demanding profession taxes as well as licence fees from them and that their professions are less remunerative which would not permit them to make payments by way of taxes in any manner and, therefore, requested the Government to exempt their professions from payment of profession taxes and licence fees.

The Government have exempted these professions from the payment of profession taxes. The Government have also exempted hair dressing saloons, laundries, basket and mat-making and pot-making trades from payment of licence fees in Gram Panchayats of the State with effect from 1-4-1971. The Government have further decided to compensate the Gram Panchayats for the consequential loss of revenue involved.

APPENDIX II

1971-72 సంవత్సరానికి మునిసిపలు పరిపాలనకు సంబంధించిన డిమాండు వివరణ

మునిసిపలు పరిపాలన డిమాండు నెం.XLII

శ్రీ ఎన్. చెంచురామానాయుడు (మునిసిపల్ పరిపాలన మంత్రి) :—
సభాపతి మహాశయా,

1971-72 సంవత్సరానికి మునిసిపలు పరిపాలనకు సంబంధించిన XLII నెంబరు డిమాండును సమర్పిస్తున్నాను.

మునిసిపాలిటీలు

2. రాష్ట్రంలో ఇప్పుడు 82 మునిసిపాలిటీలు ఉన్నాయి. అవి వాటి ఆదాయాన్ని బట్టి 5 గ్రేడులుగా వర్గీకరించబడినాయి. సెలెక్షను గ్రేడు 4, స్పెషల్ గ్రేడు 9. 1 వ గ్రేడు 13, 2 వ గ్రేడు 15, 3 వ గ్రేడు 41 మునిసిపాలిటీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ మునిసిపాలిటీల చట్టం 389 వ విభాగంక్రింద కొత్తగూడెం ప్రకటిత ప్రాంతాన్ని ప్రభుత్వం 1-4-1971 తేదీ లగాయతు 1 వ గ్రేడు మునిసిపాలిటీగా ఏర్పాటుచేసింది. ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, రామవరం గ్రామాలు ఈ ప్రకటిత ప్రాంతములో చేరిఉన్నాయి.

మునిసిపలు ఆర్థిక వనరుల పరిశీలన నిమిత్తం ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చేయడం

3. రాష్ట్రంలోని మునిసిపాలిటీలన్నిటికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిశీలించేందుకు, వాటి ఆర్థిక వనరులనుగురించి పరిశీలన జరిపేందుకు మునిసిపాలిటీల, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుయొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చే నిమిత్తం ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకుగాను ప్రభుత్వం 7-11-1970 తేదీన ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేసింది. 1971 ఆగస్టు ఆఖరునాటికి సంఘం తన నివేదికను సమర్పించగలదని ఆశించబడుతున్నది. ఈ సంఘం సిఫార్సులను అమలుపర్చడం కోసం 1971-72 బడ్జెటు అంచనాలలో రూ. 1-00 కోటి సమకూర్చబడింది.

ఎన్నికలు

4. బొబ్బిలి మునిసిపలు కౌన్సిలు మామూలు ఎన్నికలు 1967 లో జరిగాయి. ఆ ఎన్నికలు చెల్లవని నిర్ణయిస్తూ, ఆంధ్రప్రదేశ మునిసిపాలిటీల చట్టం 10, 11 విభాగాల ననుసరించి క్రొత్త ఎన్నికలు జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ హైకోర్టు ఆదేశించింది.

హైకోర్టు ఆదేశాల ప్రకారం బొబ్బిలి మునిసిపాలిటీని వారులుగా తిరిగి విభజించి క్రొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి. నరసరావు పేటమునిసిపాలిటీలోని వార్డులను తిరిగి విభజించడం, సీట్లను ప్రత్యేకించడానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సీట్లను ప్రత్యేకించేందుకు, మునిసిపలు కౌన్సిలుసభ్యుల సంఖ్యను నిర్ణయించేందుకుగాను ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. క్రొత్తగా ఏర్పాటుచేసిన మంగళగిరి మునిసిపాలిటీకి, బొబ్బిలి, నరసరావుపేట మునిసిపాలిటీలకుఎన్నికైన కౌన్సిళ్ళను 1-10-1971 నుండి అమలులోనికి తేవడానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

5. ఆ విధంగా రాష్ట్రంలోని 82 మునిసిపాలిటీలలో మూడు మునిసిపాలిటీలు అంటే బొబ్బలి, నరసరావుపేట, మంగళగిరి స్పెషల్ ఆఫీసర్ల నియంత్రణ క్రింద ఉన్నాయి. మిగతా 79 మునుసిపాలిటీలకు ఎన్నికైన కౌన్సిళ్ళుపనిచేస్తున్నాయి.

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను

6. హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు ఎన్నికైన కౌన్సిలర్లపదవీ కాల పరిమితి 1970 ఆగస్టు 2 వ తేదీ అపరాహ్నముతో ముగిసింది. కార్పొరేషను పరిపాలనా వ్యవస్థను దృఢతరంచేసే నిమిత్తం ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసరును నియమించింది. వివిధరంగాలలో కార్పొరేషను కార్యకలాపాలు విస్తృత పరచబడ్డాయి. హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాలలో మున్నెన్నడు రానంతతీవ్రంగా 1970 సెప్టెంబరు మాసంలో వరదలువచ్చాయి. ఇందుమూలంగా జంటనగరాలలో నివసించేవారికి కలిగిన కష్టనష్టాలను నివారించే నిమిత్తం ప్రభుత్వం పెక్కుచర్యలు తీసుకున్నది. హైదరాబాదు, సికింద్రాబాదు మునిసిపలు హద్దులలోపలి మురుగుపారుదల ఏర్పాటును గురించి జలమార్గాలకు గట్లు పోయడంవంటి సంరక్షక పనులనుగురించి పరిశీలన జరపడానికి; వర్షాలమూలంగా మళ్ళీ మళ్ళీ నష్టం సంభవించకుండా చూసే నిమిత్తంవాటిని పటిష్ఠంచేసి బాగుపర్చేందుకుగాను సిఫార్సులు చేయడంకోసం ప్రభుత్వం ఒక సంఘాన్నికూడా నియమించింది. 1971 జూనులో ఈ సంఘం నివేదికను సమర్పించింది. అదిప్రభుత్వ పరిశీలనలోఉన్నది. హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాలలో వరదసహాయక చర్యలునిర్వహించేందుకు తోడ్పడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరినందున కేంద్రప్రభుత్వం రూ. 434.70 లక్షల మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి ముందుకు వచ్చింది. ఇందులో చాలామొత్తం 1970-71 లో హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను అదీనంలో ఉంచబడింది. మిగతాపైకం 1971-72 లో మంజూరు చేయబడుతున్నది. హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో ప్రత్యేకాభివృద్ధి పనులు చేపట్టే నిమిత్తం 1971-72 లో రూ, 30 లక్షల మొత్తం కేటాయించబడింది. కనీ వినీ ఎరుగని వరదలమూలంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తుచేసే పనిని ముమ్మరంగా కొనసాగించే నిమిత్తం 1970 అక్టోబరులో హైదరాబాదు మునిసిపలు కార్పొలేషను ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది.

పట్టణాలలోని మురికిపేట ప్రాంతాలలోగల పిల్లలకు ప్రత్యేక బలవర్ధకాహార పథకం

7. పట్టణాలలోని మురికిపేట ప్రాంతాలలోగల పిల్లలకోసం ప్రత్యేక బలవర్ధకాహార పథకాన్ని భారత ప్రభుత్వం మంజూరు చేసింది. మన రాష్ట్రములో 0-3 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకు పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చేందుకు యీ పథకం ఉద్దేశిస్తున్నది. ఈ పథకం హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను (సికిందరాబాదుతో సహా)లో అమలు పరచబడింది. రాష్ట్రంలోని పట్టణాలన్నిటియందలి మురికిపేట ప్రాంతాలలోగల 25,750 మంది పిల్లలకోసం ఈ పథకాన్ని అమలుపర్చాలని కేంద్రప్రభుత్వము నిర్ణయించింది. కాగా ఈ లక్ష్యాన్ని అధిగమించి 39,139 మంది పిల్లలకు యీ పథకం ద్వారా పుష్టికరమైన ఆహారము సమకూర్చబడింది. ఈ పథకానికి మంజూరయిన మొత్తములో కొంతపైకము మిగులగలదని ఆశించినందున 1970-71లో విజయవాడ, గుంటూరు, కర్నూలు, వరంగల్లు మునిసిపాలిటీలలోగల మురికిపేట ప్రాంతాలలో కూడా ఈ పథకము అమలుపర్చబడింది. ఈ పథకాన్ని 1971-72 లో కొనసాగించేందుకుగాను భారతప్రభుత్వము రూ 15.64 లక్షల మొత్తాన్ని సమకూర్చింది. ఇందుమూలంగా 76,000 మంది పిల్లలకు ప్రయోజనం చేకూరగలదు. ఈ పథకం 6 సంవత్సరాల వయస్సువరకు బడికి వెళ్ళని పిల్లలకు, గర్భిణి స్త్రీలకు, బాలింతలకు విస్తరింపజేయబడింది.

మునిసిపాలిటీలకు గ్రాంట్లు, పరిహారాలు

8. రాష్ట్రములోని మునిసిపాలిటీలకు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు తోలుపన్ను, వాహనాలపన్ను పరిహారాలు ఏటా చెల్లించబడుతున్నాయి. ఇందునిమిత్తం 1971-72 బడ్జెటు అంచనాలో రూ 26,21,400 లు కేటాయించబడింది. ఈ ఖాతాక్రింద మునిసిపాలిటీలకు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు చెల్లించదగిన పరిహారపు మొత్తాలను రెండింతలుగా చెల్లించాలనీ, అదనపు మొత్తాలను మురికిపేటల బాగుసేతకు సంబంధించిన ప్రత్యేక పథకాలకయ్యే ఖర్చుల నిమిత్తం కేటాయించాలని సంకల్పించబడింది. ఇందునిమిత్తం 1971-72 బడ్జెటు అంచనాలో రూ 26,21,400 లు అదనంగా సమకూర్చబడింది.

9. మోటారు వాహనాల లైసెన్సుల రుసుము మూలంగా ఆదాయంలో ఏర్పడే నష్టానికిగాను ఆంధ్రప్రాంతంలోని 47 మునిసిపాలిటీలకు పరిహారం చెల్లించడము జరుగుతున్నది. 1971-72 బడ్జెట్ అంచనాలో రూ 73,300 లు కేటాయించబడింది.

10. తెలంగాణ ప్రాంతంలోని 14 మునిసిపాటీలకు ఆక్ట్రాయి పరిహారము చెల్లించడము జరుగుతున్నది. దీనికిగాను 1971-72 బడ్జెట్ అంచనాలో రూ 9.18 లక్షలు సమకూర్చబడింది.

11. సైకిళ్ళపైన, యజమాని స్వయంగా నడుపుకునే రిక్షాలపైన మునిసిపాలిటీలు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను చేసే పన్నువిధింపును 1—4—1969 లగాయితు రద్దుచేయడం జరిగింది. మంగలి, చాకలి, మేదరి కుమ్మరి వృత్తిపనివారిపై వృత్తిపన్ను విధింపు, క్షౌరశాలలు, లాండ్రీలపైన, బుట్టలు, చాపలతయారీ, కుమ్మరిపనుల పైన మునిసిపలు కౌన్సిళ్లు లైసెన్సు రుసుము విధింపును 1—4—1971 లగాయితు

రద్దుచేయడం జరిగింది. పై పన్నులు. రుసుముల రద్దువలన మున్సిపలు కౌన్సిళ్ళకు వచ్చిన నష్టాన్ని భర్తీ చేయడానికి గాను 1971-72 బడ్జెటు అంచనాలో రూ 30.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

12. వేతనపు స్కేళ్ళ సవరణ నిమిత్తం 1-4-1967 నుండి ప్రతి మున్సిపాలిటీకి అడ్ హాక్ గ్రాంటును చెల్లించడాన్ని కొనసాగించడానికి నిర్ణయించబడింది. ఇందుకుగాను 1971-72 బడ్జెట్ అంచనాలో రూ 844 లక్షల హెచ్చింపు మొత్తం కేటాయించబడింది. మున్సిపలు ఉద్యోగుల వేతనపు స్కేళ్ళను 19-3-1969 నుండి సవరించడం జరిగింది. ఈ సవరణవల్ల మున్సిపాలిటీలకయ్యే అదనపు ఖర్చులో 50 శాతాన్ని భరించడానికి నిర్ణయించబడింది. 1970-71 సంవత్సరానికి సంబంధించిన గ్రాంట్లు 1971-72 లో చెల్లించదగివుంటాయి. ఈ కార్యం నిమిత్తం 1971-72 బడ్జెట్ అంచనాలో రూ 24.00 లక్షల మొత్తం కేటాయించబడింది.

నీటి సరఫరా మురుగు పారుదల పథకాలు

13. 1970-71 ఆఖరు నాటికి రాష్ట్రంలోని హైదరాబాదు మున్సిపలు కార్పొరేషనుకు, 82 మున్సిపాలిటీలలోను 45 మున్సిపాలిటీలకు శుభ్రపరచిన నీటి సరఫరా సదుపాయాలు ఏర్పాటు చేయబడినాయి. ఆ విధంగా రాష్ట్రములోని మొత్తం మున్సిపలు జనాభాలో 3.74 మిలియన్ల మందికి లేదా 80.7 శాతం మున్సిపలు జనాభాకు ఈ సదుపాయాలు కల్పించబడినాయి. హైదరాబాదు మున్సిపలు కార్పొరేషనులోను, విజయవాడ, ఏలూరు మున్సిపాలిటీలలోను భూగర్భ మురుగుపారుదల సౌకర్యాలు కొంతవరకు కల్పించబడ్డాయి. 1966-67, 1967-68, 1968-69, 1969-70—ఈ నాలుగు వార్షిక ప్రణాళికలలోను, నిధుల కొరతవల్ల క్రొత్త పథకాలేవీ చేపట్టడానికి వీలుకాలేదు. మూడవ ప్రణాళికనుండి వున్న బకాయి పథకాలకు మాత్రం నిధులు సమకూర్చబడ్డాయి. 1970-71 వార్షిక ప్రణాళికలో, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో బకాయి పథకాలపై వినియోగించే నిమిత్తం పట్టణ నీటి సరఫరా పథకాలకోసం మున్సిపాలిటీలకు ఋణాలు మంజూరు చేయడానికీ, రాయలసీమ ప్రాంతానికి మాత్రం ప్రత్యేకంగా కేటాయించబడిన రూ 3.00 లక్షల వాటా మొత్తాన్ని వినియోగించడానికి రూ 15.00 లక్షల మొత్తం కేటాయించబడింది. అంతేకాకుండా యీ ఏడాది ప్రణాళికా కేటాయింపును మున్సిపాలిటీల స్వవాటా క్రింద పరిగణిస్తూ, ఆంధ్ర ప్రాంతంలోని పథకాలకోసం జీవిత భీమా సంస్థనుండి ఋణ సహాయం కూడ సమకూర్చబడింది. 22 క్రొత్త నీటి సరఫరా పథకాలు, 5 బకాయి పథకాలకోసం 1971-72 ప్రణాళిక బడ్జెట్‌లో రూ 40.00 లక్షల మొత్తం కేటాయించబడింది. హైదరాబాదు మురుగు పారుదల ఏర్పాటును మెరుగుపరచడానికి కూడ కేటాయింపు చేయబడింది.

14. 1970-71 లో, గద్వాల, నారాయణపేట, సిద్ధిపేట, భువనగిరి, బోదన్, జగిత్యాల మున్సిపాలిటీలలో నీటి సరఫరా పథకాలకోసం తెలంగాణా ప్రాంతీయ సంఘం రూ 8.00 లక్షల మొత్తాన్ని కేటాయించింది. ప్రభుత్వం, తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి

పథకాలక్రింద గ్రాంటుగా రూ. 0.96 లక్ష మొత్తాన్ని కూడ కేటాయించింది. ఈ మొత్తం జనగాం నీటి సరఫరా పథకంకోసం వినియోగించడానికి ఉద్దేశింపబడింది. 1971-72 సంవత్సరములో, తెలంగాణా ప్రాంతములోని నీటి సరఫరా పథకాలకోసం తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పనుల క్రింద రూ. 5.15 లక్షలను కేటాయించవలసిందిగా ప్రాంతీయ సంఘాన్ని కోరడము జరిగింది. 1970-71 ఆఖరునాటికి తెలంగాణాలో 25 పథకాలు ప్రారంభించబడినాయి. 20 పథకాల పని జరుగుతున్నది. 13 పథకాలు పరిశీలనలో వున్నాయి. ఈ కార్యం నిమిత్తం 1971-72 బడ్జెట్ అంచనాలో రూ. 90.00 లక్షల కేటాయింపు చేయబడింది.

15. రూ. 530.00 కోట్ల రాష్ట్ర నాల్గవ పంచవర్ష ప్రణాళిక క్రింద, పట్టణ నీటి సరఫరా, మురుగు పారుదల శుభ్రత పథకాలకోసం కోస్తా జిల్లాలకు రూ. 3.22 కోట్లు, రాయలసీమకు రూ. 1.63 కోట్లు, తెలంగాణాకు రూ. 3.41 కోట్లు, మొత్తం రూ. 8.26 కోట్ల వ్యయం కేటాయించబడింది. 4 వ ప్రణాళికకాలములో ప్రతిపాదించబడిన పథకాల వ్యయంలో 2/3 వ వంతు మేరకు జీవిత భీమా సంస్థ యిచ్చే ఋణం ఇందులో చేరుతుంది. 4 వ ప్రణాళిక ఆఖరునాటికి రాష్ట్రములోని 82 మున్సిపాలిటీలలోను 64 మున్సిపాలిటీలు శుభ్రపరచిన నీటి సరఫరా పథకం క్రిందికి వస్తాయనీ, రాష్ట్రములోని మొత్తము మున్సిపలు జనాభాలో 4.103 మిలియన్లు లేదా 90 5% మున్సిపలు జనాభాకు నీటిసరఫరా సౌకర్యము లభిస్తుందనీ ఆశించబడుతున్నది. పై వాటికి అదనంగా తెలంగాణా ప్రాంతంలో ప్రణాళిక వెలుపల మరో మూడు పథకాలు పూర్తి అవుతాయి.

మున్సిపలు ఉద్యోగుల సర్వీసు నిబంధనలు

16. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని మున్సిపాలిటీలలో పనిచేసే సిబ్బంది యొక్క సర్వీసు నిబంధనలు వేరువేరుగా వుంటూనే వచ్చాయి. రెండు ప్రాంతాలలోని సిబ్బంది వ్యవస్థా స్వరూపం ఒకటిగా లేదు. తెలంగాణా మున్సిపాలిటీలలోని వ్యవస్థా స్వరూపాన్ని ఆంధ్ర ప్రాంతములో వున్న వ్యవస్థాస్వరూపంతో సమానంచేసే ఉద్దేశముతోను, మున్సిపలు పరిపాలనను మెరుగుపరచే ఉద్దేశంతోను ఆంధ్ర ప్రదేశ మున్సిపాలిటీల చట్టం 80 (i) విభాగంక్రింద మేనేజర్లు, రెవిన్యూ అధికార్లు, అక్కౌంటెంట్లు, అప్పరు డివిజను గుమాస్తాలు, లోయరు డివిజను గుమాస్తాలు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లతో కూడిన "ఆంధ్రప్రదేశ్ మున్సిపలు సబార్డినేటు సర్వీసు" అనే పేరుతో రాష్ట్రములో ఏకీకృత మున్సిపలు సర్వీసును ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించి యీ విషయంలో మున్సిపలు కౌన్సిళ్ళ అభిప్రాయాలేమిటో తెలియజేయవలసిందిగా కోరడం జరిగింది. మున్సిపలు కౌన్సిళ్ళు తమ అభిప్రాయాలను తెలిపాయి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

17. 13-6-1969 తేదీగల ఆర్థిక (పి.సి.) శాఖ యమ్. యస్. నెం. 173 జి.వోలోను, 13-4-1970 తేదీగల ఆర్థిక (పి.సి.) శాఖ యమ్. యస్. నెం. 105 జి. వో. లోను, 23-6-1971 తేదీగల ఆర్థిక (పి.సి.) శాఖ యమ్. యస్. నెం. 207 లోను ప్రభుత్వోద్యోగులకు మంజూరు చేసిన సవరించిన వేతనపు స్కేళ్లు, ఇంటి అద్దె అలవెన్సు రేట్లు, సెలెక్షను గ్రేడు, 2 వెయిటేజిలను అదే తరగతుల మున్సిపలు ఉద్యోగులకుకూడ వర్తింప జేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. 23-6-1971 తేదీగల ఆర్థిక (పి.సి.)

శాఖ యమ్ యస్. నెం. 204 జి.వో., 23-6-1971 తేదీగల ఆర్థిక (పి.సి.) శాఖ యమ్. యస్. నెం. 205 జి.వో.లలో ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరుచేసిన కరువు భత్యంలో నెలకు రూ. 6.00 ల అడ్‌హాక్ పెరుగుదలను నగరభత్యం రేట్లను, మున్సిపాలిటీలతో సహా స్థానిక సంస్థలకుకూడ వర్తింపజేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

18. 1961 ఏప్రిల్ మొదటి తేదీ లగాయతు మున్సిపలు ఉద్యోగులందరికి పింఛను పథకం విస్తరింపజేయబడింది. ఈ విషయమై జారీచేసిన నియమావళి ప్రకారం లోకల్ ఫండ్, పరచాయతీరాజ్ అక్కౌంట్ల ఎగ్జామినరు మున్సిపలు ఉద్యోగుల పింఛను క్లెయిములను పరిష్కరించగలరు. పింఛను, గ్రాట్యుయిటీ కార్యాలనిమిత్తం కరువు భత్యంలో కొంత భాగాన్ని కరువు వేతనంగా పరిగణించాలని కూడా నిర్ణయించబడింది. మున్సిపలు వుద్యోగులకు యీ సదుపాయము ఇవ్వడమువల్ల పింఛను మొత్తాలను లెక్క కట్టడంలో వారు ప్రభుత్వోద్యోగులతో సమానంగా వుంటారు.

19. మున్సిపాలిటీలలోని వుద్యోగుల సంక్షేమాభివృద్ధికోసమూ, వారికి పరీక్షల యంత్రాంగాన్ని సమకూర్చడానికీ, వారి కష్టనిష్టురాలను పరిశీలించి తీర్చేనిమిత్తము, ప్రారంభంలో సెలెక్షను గ్రేడు, స్పెషల్ గ్రేడు, ఒకటవ గ్రేడు మున్సిపాలిటీలలో పనిచేసే మున్సిపలు వుద్యోగులకోసం ఆంధ్రప్రదేశ మున్సిపలు ఉద్యోగుల సంయుక్త సిబ్బంది సంఘాన్ని 1969-70 లో ప్రభుత్వము ఏర్పాటు చేసింది. ఈ పథకాన్ని తరువాత ఇతర మున్సిపాలిటీలకు విస్తరింపజేసే విషయము పరిశీలించబడుతుంది.

సమిష్టి శ్రేయోనిధినుంచి ఋణాల మంజూరు

20. 1958 ఆంధ్రప్రదేశ పట్టణ ప్రాంత (ఆస్తిపన్నుపై సర్‌ఛార్జి) చట్టములోని 6 వ విభాగము (3)వ ఉపవిభాగము క్రింద ఏర్పాటు చేయబడిన సలహా సంఘము 1-4-1970 వ తేదీన సమావేశమై, మున్సిపలు సమిష్టి శ్రేయోనిధినుంచి కొన్ని మున్సిపాలిటీలకు ఋణాల మంజూరును సిఫారసు చేసింది. ఈ సిఫారసులు అంగీకరించబడ్డాయి. 1970-71 లో వివిధ కార్యాల నిమిత్తం 16 మున్సిపాలిటీలకు రూ 8.00 లక్షల మేరకు ఋణాలను మంజూరు చేయడం జరిగింది.

21. అవసరంలో వున్న మున్సిపాలిటీలకు మున్సిపలు సమిష్టి శ్రేయోనిధి క్రింద మరో రూ. 10.00 లక్షల మొత్తాన్ని విడుదలచేసే ప్రతిపాదన పరిశీలనలో వున్నది.

పట్టణ ప్రణాళిక

22. మంజూరైన పట్టణ ప్రణాళికా పథకాలు 45 వున్నాయి. వీటి అమలు వివిధ దశలలో వున్నది. 52 మున్సిపాలిటీలకు సంబంధించిన సవివరమైన పట్టణ ప్రణాళిక పథకాలు 175 వున్నాయి. క్షీణదశలోనున్న ప్రాంతాలలోను, సాంద్రత అధికంగా వున్న ప్రాంతాలలోను ఏ భాగానికి ఆ భాగంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. పట్టణ అభివృద్ధి కార్యక్రమానికిగాను మున్సిపాలిటీలకు ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నది. 1971-72 లో రూ. 0.63 లక్ష కేటాయించబడింది.

23. లక్ష జనాభా దాటినట్టి హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్లు, గుంటూరు పట్టణాలకు సంబంధించి మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో బృహత్ ప్రణాళికలు తయారుచేసే కార్యక్రమం ప్రారంభించబడింది. నాలవ ప్రణాళికలో బృహత్

ప్రణాళికలు తయారుచేయడానికి ఎన్నికచేసిన పట్టణాలలో కాకినాడ, రాజమండ్రి, ఏలూరు. మచిలీపట్నాలకు సంబంధించి ముందు కార్యక్రమం చేపట్టబడింది. ఈ నాలుగు పట్నాలలో సర్వేపని పూర్తి అయింది. నెల్లూరు, కర్నూలు, కొత్తగూడెం, నిజామాబాదు, తెనాలి, తిరుపతి, మంచిర్యాల్‌లలో కూడ సర్వేపని పూర్తి అయింది. ఒంగోలులో సర్వే పని త్వరలో పూర్తవుతుందని ఆశించబడుతున్నది. మహబూబ్‌నగర్ పట్టణానికి బృహత్ ప్రణాళిక తయారుచేయడానికిగాను 1971-72 సంవత్సరంలో సర్వేపని చేపట్టబడింది.

24. హైదరాబాదు, వరంగల్లులకు సంబంధించి బృహత్ ప్రణాళికలకు తుదిరూపమిచ్చి మంజూరునిమిత్తం ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అవి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నాలకు ప్రభుత్వం బృహత్ ప్రణాళికలు మంజూరు చేసింది. గుంటూరు బృహత్ ప్రణాళిక ప్రస్తుతం గుంటూరు కలెక్టరువద్ద పెండింగులో వున్నది. ఈ సంవత్సరాంతం లోపుగా ఇది తుదిరూపం పొంది, మంజూరు ఉత్తరువులు జారీకాగలవని ఆశించబడుతున్నది. ఏలూరు బృహత్ ప్రణాళిక మున్సిపలు కౌన్సిలు పరిశీలనలో ఉన్నది.

25. ఈ క్రింది పట్టణాలకు సంబంధించిన బృహత్ ప్రణాళికల రచన వివిధ దశలలో ఉన్నది :

(1) రాజమండ్రి
(2) కాకినాడ
(3) మచిలీపట్నం
(4) నెల్లూరు
(5) కర్నూలు
(6) తెనాలి
(7) తిరుపతి
(8) నిజామాబాదు
(9) కొత్తగూడెం
(10) మంచిర్యాల

బృహత్ ప్రణాళికలు తయారుచేయడానికి 1971-72కై బడ్జెట్ అంచనాలో రూ. 5.50 లక్షలు కేటాయించబడింది.

26. 1970-71 లో పట్టణ ప్రణాళిక శాఖ పై పని గాక, మూడు సవివరమైన పట్టణ ప్రణాళికా పథకాలను తయారుచేసి అందించింది. మునిసిపాలిటీలకు చెందిన పథక ప్రాంతాలలో 27 తాత్కాలిక లే అవుట్లను, పథకేతర ప్రాంతాలలో 98 లే అవుట్లను కూడ అందజేసింది. అంతేగాక జిల్లా పరిషత్తు కార్యాలయాలు, పాఠశాలలు, ప్రజారోగ్య

కేంద్రాలు మున్నగువాటి భవనాలు, మురికిపేటల బాగుసేత పథకం క్రింద గృహాలకు, ఊడ్పు పనివారి గృహాలకు నమూనాలు, మధ్యాదాయ వర్గాల గృహ నిర్మాణం పథకాలు, స్వల్పా దాయ వర్గాల గృహనిర్మాణ పథకాలు—వీటికోసం మొత్తం 106 నమూనాలనుకూడ తయారుచేశారు. రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం క్రింద అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో సాంఘికసేవల సర్వేపనికి పట్టణ ప్రణాళిక శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. పట్టణ ప్రణాళికశాఖ గ్రామీణ గృహనిర్మాణ ప్రాజెక్టు పథకం క్రింద, 217 గ్రామాలలో యీ పథకాన్ని అమలుచేస్తున్న వివిధ పంచాయితీ సమితులకు సహాయం చేయడం కొనసాగిస్తుంది. ఈ పథకం క్రింద ఎన్నికచేసిన గ్రామా లకు 1970-71 సంవత్సరంలో 8 బృహత్ ప్రణాళికలు తయారుచేయబడ్డాయి. 1971-72లో యీ పథకానికి రూ. 1.5 లక్షలు ఋణం గ్రాంటుగా సమకూర్చబడింది. రాష్ట్రం అంతటికీ పట్టణ ప్రణాళిక కార్యకలాపాలను విస్తరింపచేసే నిమిత్తం 1971-72 వ సంవత్సరంలో రూ. 11.03 లక్షలు కేటాయించబడింది.

పట్టణప్రాంత అభివృద్ధి

27. 1961 లో మునిసిపాలిటీలందు ఈ పథకం ప్రవేశపెట్టబడింది. ఈ పథకం క్రింద మార్కెట్లు, కొట్లు, దుకాణాలు, కబేళాలు మున్నగు ప్రతిఫలదాయకమైన పథకాలు చేపట్టడంకోసం మునిసిపాలిటీలకు ఋణాలు మంజూరు చేయబడ్డాయి. 1969-70 సంవ త్సరం వరకు మార్కెట్ల నిర్మాణంకోసం 63 మునిసిపాలిటీలకు, దుకాణాల గదులకోసం 27 మునిసిపాలిటీలకు, కొట్లకోసం 24 మునిసిపాలిటీలకు, కబేళాలకోసం 23 మునిసిపాలి టీలకు, బంకులకోసం 4 మునిసిపాలిటీలకు, బండ్ల స్టాండులకోసం 3 మునిసిపాలిటీలకు, చాకిరేవుల నిర్మాణముకోసం 13 మునిసిపాలిటీలకు, ఆరుబయలు రంగస్థలంకోసం ఒక మునిసిపాలిటీకి రూ. 37.36 లక్షల మొత్తం మంజూరు చేయబడింది.

28. 1970-71 సంవత్సరానికి మునిసిపాలిటీలకు ఋణాలు మంజూరు చేయడం కోసం రూ. 10 లక్షల మొత్తం కేటాయించబడింది. బంకులు కొట్లు, దుకాణాల గదులు, కబేళాల నిర్మాణంకోసం 21 మునిసిపాలిటీలకు ఈ మొత్తం మంజూరు చేయబడింది. రాయలసీమ అభివృద్ధి పథకం క్రింద కర్నూలు మునిసిపాలిటి అవసరాలను తీర్చే నిమిత్తం యీ కేటాయింపు రూ. 11.5 లక్షలకు పెంచబడింది. అదేవిధంగా, రూ. 10.00 లక్షల మొత్తమును 1971-72 బడ్జెట్ అంచనాలలో ఈ నిమిత్తమై కేటాయించబడింది.

పట్టణ ప్రణాళిక మండలులు

29. విశాఖపట్టణములోని పట్టణ ప్రణాళికమండలి గృహనిర్మాణ పథకాలను, రోడ్ల అభివృద్ధి పథకాలను రూపొందించి వాటిని అమలుపరచడం కొనసాగిస్తున్నది. విశాఖ పట్టణానికి ఈ మండలి బృహత్ ప్రణాళికను తయారుచేసింది. దానిని ప్రభుత్వం మంజూరు చేసింది. మండలి చేపట్టిన వివిధ పథకాలనిమిత్తం మండలికి 1970-71 సంవ త్సరంవరకు రాష్ట్రప్రభుత్వంనుండి రూ. 15.00 లక్షల మొత్తం గ్రాంటుగాను, రూ. 1.22

లక్షలు ఋణంగాను, జీవిత భీమా సంస్థనుండి రూ. 106.35 లక్షల మొత్తం ఋణంగాను మంజూరు చేయబడింది. ఈ మండలి 554 ఎకరాల ప్రాంతాన్ని సేకరించింది. దానిలో 204 ఎకరాల ప్రాంతాన్ని అభివృద్ధి పరచింది. 1.602 ఎకరాల ప్రాంతాన్ని సేకరించి అభివృద్ధిపరచే నిమిత్తం ప్రతిపాదనలు ప్రారంభించబడ్డాయి. మండలి ఇంతవరకు స్వల్పాదాయవర్గంక్రింద 103 గృహాలు, మధ్యాదాయవర్గాలక్రింద 50 గృహాలు నిర్మించింది. లాభదాయకమైన కార్యక్రమాల క్రింద సెంట్రల్‌జైలు ప్రాంతంలో నగరకేంద్ర కాంప్లెక్సును, కార్యాలయాల వసతినిమిత్తం పెక్కు అంతస్తులుగల భవనాలు నిర్మించడానికి సంకల్పించింది. ఈ కాంప్లెక్సులో ఆధునికమైన దుకాణాలకు ఏర్పాటు వుంటుంది. అవి అద్దెకు ఇవ్వబడతాయి. ఉక్కు కర్మాగారం స్థాపన మూలంగా గృహాలకు పెరుగుతున్న గిరాకీని తట్టుకునేందుకు తక్కువ ఖర్చుతో 200 గృహాలు, స్వల్పాదాయ వర్గాలకు 100 గృహాలు, 50 మధ్యాదాయవర్గం గృహాలు నిర్మించడానికి మండలి సంకల్పించింది.

30. మంజూరైన బృహత్ ప్రణాళికలో తెలిపిన ప్రతిపాదనను అమలు పరచడానికి విజయవాడకు పట్టణ ప్రణాళిక మండలిని ఏర్పరచేందుకు ప్రభుత్వం సూత్రప్రాయముగా ఆమోదించింది.